సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
ఆదివారం
4 డిసెంబర్ 2016

హై హై నావికా

నేడు నావికా దినోత్సవం





చైర్మన్‌తో ముఖాముఖి



నూకారపు సూర్యప్రకాశరావు
చైర్మన్, సూర్య తెలుగు దిన పత్రిక

ప్ర: ఇంధనం, నీటివనరుల కొరత తీవ్రస్థాయిలో ఉన్నాయి. రోజురోజుకూ సహజవనరులు తరిగిపోతున్నాయి. జనాభా మాత్రం రెట్టింపవుతోంది. రాబోయే తరం ఊహించుకుంటేనే భయం వేస్తోంది. సౌరవిద్యుత్ పట్ల ఇంకా ప్రజలలో పూర్తి స్థాయి అవగాహన లేదు. పవన విద్యుత్ వలన కలిగే ఉపయోగాలు కూడా జనాలకు తెలియదు. జనాలకు అర్థం అయ్యేలా అవగాహన కల్పిస్తే బాగుంటుంది?

– ఎన్.సురేష్, జగ్గయ్యపేట

జ: సౌరవిద్యుత్ ఉత్పాదనవల్ల అనేక సౌలభ్యాలు ఉన్నాయి. సౌరశక్తి పుష్కలం... అనంతం. కాబట్టి, ఎక్కువ తక్కువ వంటి వినియోగ సమస్యలు ఎదురు కావు. వాడుకున్నవారికి వాడుకున్నంత. ప్రస్తుతం దేశంలో 65 శాతం విద్యుత్తు శిలాజ ఇంధనాల ద్వారానే ఉత్పత్తి అవుతోంది. ఈ పరిస్థితి ఇక ముందూ కొనసాగే అవకాశముంది. భవిష్యత్తులో శిలాజ ఇంధనాలు తరిగిపోతే విద్యుత్ కష్టాలు అనివార్యమవుతాయి. అందువల్ల విద్యుత్ సుస్థిరతకు పునరుత్పాదక ఇంధన వనరుల వినియోగం తప్పనిసరి. అందుకు పవన, సౌర విద్యుత్తులే ఇప్పుడున్న ప్రత్యామ్నాయాలు. పవన విద్యుత్తులో ప్రపంచంలో మన దేశం అయిదో స్థానంలో ఉంది. సుమారు 23 వేల మెగావాట్ల పవన విద్యుత్ స్థాపక సామర్థ్యం దేశంలో ఉంది. అలాగే 750 గిగావాట్ల సౌర విద్యుత్ ఉత్పాదనకు అవకాశం ఉందన్నది అంచనా. సూర్యకిరణాల వేడి కారణంగా ఆరుబయట ఆరేసిన తడి వస్త్రాలు పొడి అవుతాయి. అలాగే, సౌరఫలకాలు సౌరశక్తిని పీల్చుకుని విద్యుత్తును ఉత్పత్తి చేస్తాయి. వేడి నీటి కోసం సౌరశక్తి వాటర్ హీటర్స్ గురించి మనకు తెలిసిందే. కర్బన ఉద్గారాలతో పర్యావరణనికి ఏర్పడుతున్న ముప్పు నేపథ్యంలో పునరుత్పాదక ఇంధన వనరులను వినియోగించుకోవడంపై ఇప్పుడు అందరి దృష్టి పడింది. 2008 జూన్‌లోనే నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ వాతావరణ మార్పులను దృష్టిలో పెట్టుకుని జాతీయ కార్యాచరణ ప్రణళికను ఆవిష్కరించారు. అందులో తొలి ప్రాధాన్యం సౌర విద్యుత్ ఉత్పాదనకు ఇచ్చారు. జవహర్‌లాల్ నెహ్రూ జాతీయ సౌర విద్యుత్ మిషన్‌ను ఏర్పాటు చేశారు. కాక పోతే, అప్పటి 20 వేల మెగావాట్ల లక్ష్యం ఇప్పుడు లక్ష మెగావాట్లు అయింది.

ప్ర: మూలిగే నక్కపై తాటిపండు పడ్డ చందాన అసంఘటిత రంగ కార్మికులపై నోట్ల రద్దు ప్రభావం తీవ్రంగా కనిపిస్తోంది. దేశంలోనే అధికశాతం కార్మికులు అభద్రతాభావంతో పనిచేస్తున్నారు. వారిపై నోట్ల రద్దు ప్రభావం ఏ మేరకు ప్రభావం చూపవుంది?వారి సంక్షేమానికి ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవాలి? సంక్షేమ పథకాలు ఎలా అమలుచేయాలి?

–కె.రాధిక, కాకినాడ

జ: అసంఘటిత రంగ కార్మికులకు ఆర్థిక ప్రయోజనాలు, నగదు రహిత సేవలను అందుబాటులోకి తెచ్చేందుకు వీలుగా బ్యాంకు ఖాతాలపై విస్తృత ప్రచార కార్యక్రమం ఇటీవల దేశ వ్యాప్తంగా ప్రారంభమైంది. దేశంలో 47 కోట్లమంది కార్మికులు ఉన్నారు. వీరిలో సంఘటిత రంగంలోనివారు కేవలం ఎనిమిది కోట్లు. మిగిలిన 39 కోట్ల మంది అసంఘటిత రంగ కార్మికు లేనని జాతీయ నమూనా సర్వే తాజా నివేదికలో వెల్లడించింది. స్వాతంత్ర్యం లభించి ఏడు దశాబ్దాలు గడచినా ఏ దేశంలో లేని విధంగా అసంఘటిత రంగంలో ఇంత పెద్దయెత్తున కార్మికులు ఉండటం సంక్షేమంలో వెనకబాటుతనాన్ని సూచిస్తోంది. జీడీపీలో ఈ రంగం వాటా 62.3 శాతంగా ఉన్నా, కార్మికులకు సామాజిక భద్రత లేకపోవడం పెద్దలోటు. నల్లధనాన్ని అరికట్టడానికి కేంద్రం పెద్దనోట్లను రద్దు చేయడం అసంఘటిత రంగంపై కొంతప్రభావం చూపింది. వారికి వూరట కలిగించేలా బ్యాంకు ఖాతాల నమోదుపై తాజాగా చెతన్య కార్యక్రమం చేపట్టడం ఆశావహ పరిణామం!

పెద్దనోట్ల రద్దు తరవాత అసంఘటిత రంగ కార్మికులు నేరుగా వేతనాలు పొందలేని పరిస్థితి ఏర్పడింది. బ్యాంకు ఖాతాలు లేకపోవడం సమస్యగా మారింది. వారందరి పేర్లు నమోదై, నగదు రహిత సేవలు అందుబాటులో ఉంటే ఎలాంటి సమస్యలు ఉండేవి కావు. కొత్తగా పనులు పొందడానికి వారు ఇబ్బందులు పడుతున్నారు. వీటన్నింటిని కేంద్రప్రభుత్వం గుర్తించి, వారికోసం పెద్దయెత్తున బ్యాంకు ఖాతాల నమోదు కార్యక్రమాన్ని చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వాల తరపున జిల్లా కలెక్టర్లు, ప్రధాన బ్యాంకు మేనేజర్లు, కార్మిక శాఖ అధికారులు ఇందులో పాల్గొని కార్మికులను చైతన్యపరచాలి. కేవలం మొక్కుబడిగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించకుండా కార్మికహితం కోసం దీనిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి. ఎలాంటి ఆంక్షలు లేకుండా వారందరికీ బ్యాంకు ఖాతాలివ్వాలి. అవసరమైతే ఇంటింటికీ తిరగాలి. బ్యాంకు ఖాతాలతో పాటు వారి సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నడుంబిగించాలి. ఇందుకోసం బలమైన వ్యవస్థను రూపొందించాలి. 2004లో అసంఘటిత కార్మికుల కమిషన్ ఏర్పాటైనా, అది మొక్కుబడిగానే మిగిలింది. కార్మికులందరిని ప్రభుత్వపరంగా నమోదు చేసి, అన్ని పథకాల పరిధిలో చేర్చాలి. దేశంలోని 39 కోట్ల అసంఘటిత రంగ కార్మికుల్లో కేవలం తొమ్మిది కోట్ల మందే వివిధ పథకాల కింద నమోదై ఉన్నారు. అందరికీ అన్ని ప్రయోజనాలు చేకూర్చడం వల్ల వారితో పాటు దేశానికీ మేలు జరుగుతుంది. అందరికీ గుర్తింపు కార్డులు ఇచ్చి పని భద్రత కల్పించాలి. కనీస వేతనాలు కచ్చితంగా అందేలా చూడాలి. సామాజిక భద్రత కింద పింఛన్, పిల్లలకు విద్యాసదుపాయం ఉపకార వేతనాలను మంజూరు చేయాలి. వివాహ సమయాల్లో సాయం అందించాలి. మహిళా కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. ఆరోగ్య బీమా పథకాన్ని కార్మికులందరికీ విస్తరించాలి. సార్వత్రిక సంఖ్యతో వారికి స్మార్ట్‌కార్డులు అందుబాటులోకి రావాలి. వేతనాలు బ్యాంకు ద్వారా చెల్లించే ఏర్పాట్లు చేయాలి. అసంఘటిత కార్మికులకు సమగ్ర ప్రయోజనాలు కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తప్పనిసరి. అందుకువీలుగా ప్రస్తుత చట్టాల్లో సంస్కరణలు తేవాలి. అన్ని రాష్ట్ర ప్రభుత్వాలను, యాజమాన్యాలను. లబ్ధిదారులను ఇందులో భాగస్వాములను చేయాలి.

మెయిల్ అడ్రస్
SPR publications, Surya Soudha, Plot.No: 185,
M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar,
Chandanayak Thanda, Madhapur, Opp: Hi-Tech City, Hyderabad - 500 072

లెజెండ్




ప్రఖ్యాత శాస్త్రవేత్త బెంజిమన్ ఫ్రాంక్లిన్ భవనాలమీద పిడుగులు పడకుండా రక్షణ కొరకు లైట్నింగ్ రాడ్ కనుగొని మానవజాతికి మహోపకారం చేశాడు. కానీ మతగురువులు అమెరికాలోనూ, ఇంగ్లండులోనూ పెద్ద దుమారం లేపారు. ఫ్రాంక్లిన్ కొంప ముంచేశాడని గగ్గోలు పెట్టారు. ఫ్రాంక్లిన్ దేవుని ఆజ్ఞకు భిన్నంగా నడుస్తున్న నాస్తికుడని తిట్టిపోశారు. ప్రపంచంలో పాపాలు చేసేవారిని, దుర్మార్గులను శిక్షించడానికి దేవుడు పిడుగులను పంపి వారిని, వారి ఆస్తిని ధ్వంసం చేస్తుంటాడని క్రైస్తవ మతగురువుల వాదన. ఈనాడు ఎత్తయిన బిల్డింగులు, భవంతులపై పిడుగుపడి ధ్వంసం కాకుండా ఫ్రాంక్లిన్ రూపొందించిన కడ్డీని ఇంటికి పైన ఎత్తుగా బిగించి, దానిని ఒక రాగితీగద్వారా భూమిలోకి కనెక్ట్ చేయడం వల్ల పిడుగు పడినప్పుడు మనుషుల ప్రాణాలకు, బిల్డింగుకు నష్టం కలుగకుండా ఆ పిడుగులో వున్న ఎలక్ట్రిసిటీ భూమిలోకి వెళ్లిపోతుంది. అది శాస్త్రీయ రంగంలో ఒక గొప్ప విజయం. ఫ్రాంక్లిన్ గాలిపటం ఎగురవేసి, పిడుగులో ఎలక్ట్రిసిటీ వుందని నిరూపించాడు.

పిడుగులో విద్యుత్ కనుగొన్న
బెంజిమన్ ఫ్రాంక్లిన్

భూకంపాలు, పిడుగులు వంటివి అన్నీ పాపులను శిక్షించడానికి దేవుడు ఉపయోగించే మార్గాలని అమెరికాలో బోస్టన్‌లో మతగురువు ప్రైన్ వక్కాణించాడు. ఫ్రాంక్లిన్ పిడుగులను అదుపులోపెట్టి భూమిలోకి పంపించబట్టే దేవునికి కోపం వచ్చి కొన్ని ప్రాంతాలలో భూకంపాలను మరింత పెంచాడని మత గురువైన ప్రైన్ తన అజ్ఞానాన్ని, ఆక్రోశాన్ని వెళ్ళ గ్రక్కాడు.

ఒక ప్రక్క మతగురువులు ఇలా తిట్టిపోస్తూ ఉంటే, మరోపక్క ఎలక్ట్రిసిటీపై ఫ్రాంక్లిన్ జరిపిన పరిశోధన ప్రజలకు, శాస్త్రజ్ఞులకు నూతన ఉత్తేజాన్ని ఇచ్చింది. 18వ శతాబ్దంలో నిత్యజీవితంలో ఫ్రాంక్లిన్ రూపొందించిన లైట్నింగ్ రాడ్‌ను అమెరికాలో ఎత్తన భవనాల అన్నింటిపైన అనతికాలంలోనే బిగించి వాటిని పిడుగులనుండి రక్షించుకున్నారు. ఈ విధంగా మతమౌఢ్యంపై సైన్సు మరో ఘనవిజయాన్ని సాధించింది. మరి ఈనాడు ప్రపంచమంతా చాలా ఎత్తన చర్చిలపై, దేవాలయాలపై, మసీదులపై, ఇతర బిల్డింగులపై అన్నింటికంటే ఎత్తుగా ఫ్రాంక్లిన్ కనుగొన్న లైట్నింగ్ రాడ్‌ను బిగించి, తద్వారా సైన్సు సాధించిన విజయంతో తమ మత స్థానాలను కూడా కాపాడుకుంటున్నారు. మత గురువు ప్రైన్ లాంటి వారు చెప్పినట్లు పాపం పెరిగినప్పుడు దేవుడు శిక్షించడానికి పిడుగులను సాధనంగా వినియోగించినట్లయితే, ఆ పవిత్ర మత భవనాలపై లైట్నింగ్ రాడ్‌ను బిగించారంటే ఈనాటి మతాలు ఏ స్థాయిలో ఉన్నాయో ఊహించవచ్చు.

బహుముఖ ప్రజ్ఞాశాలి: దేవుడు తన ఆలయాలను సైన్స్ పరికరం లేకుండా రక్షించలేడా? బహుముఖ ప్రజ్ఞాశాలి అయిన బెంజిమన్ ఫ్రాంక్లిన్ అమెరికాలోని బోస్టన్ పట్టణంలో 1506 జనవరి 17న జన్మించాడు. 17మంది పిల్లలున్న ఆ కుటుంబంలో తను 14వ బిడ్డ. పేదరికంతో స్కూలు ఫీజు కట్టలేక ఫ్రాంక్లిన్‌ను 10వ ఏటే స్కూలు మాన్పించి, అతని తండ్రి పనిలో పెట్టాడు. తండ్రితో కలిసి కొవ్వొత్తులు తయారు చేశాడు. అది నచ్చక ప్రింటింగ్ ప్రెస్‌లో చేరి తీరిక సమయాలలో కష్టపడి చదువుకున్నాడు. అతని ఆత్మకథ అమెరికన్ సాహిత్యంలో ఒక విశిష్ట గ్రంథం. అది అతని రచనా నైపుణ్యానికి నిదర్శనం. 18 ఏళ్ళ వయస్సులో బోస్టన్ నుండి ఫిలడెల్ఫియా వచ్చిన ఫ్రాంక్లిన్‌ను రాష్ట్ర గవర్నర్ ప్రింటింగ్ ప్రెస్ నైపుణ్యం పెంచుకోమని ఇంగ్లండు పంపించారు. ఇంగ్లండునుండి తిరిగి వచ్చి ఫిలడెల్ఫియాలో పెన్సిల్వేనియా గెజిట్ అనే పత్రిక ప్రారంభించారు. తన 42వ ఏట వ్యాపారాన్ని వదిలి సైన్స్ పరిశోధనకు పూర్తి సమయాన్ని వినియోగించాడు. ఎలక్ట్రో స్టాటిస్టిక్స్‌లో ఎనలేని కృషి చేశాడు. విశ్వవిఖ్యాతి చెందాడు. ఇంగ్లండులోని ఆక్స్‌ఫర్డ్, సెయింట్ ఆండ్రూస్ యూనివర్శిటీలు అతని సైన్స్ పరిశోధనలు పరిశీలించి డాక్టరేట్ ఇచ్చి గౌరవించాయి. బ్రిటన్‌లో రాయల్ సొసైటీ సభ్యుడయ్యాడు. అమెరికా స్వాతంత్ర్య ఉద్యమంలో ముఖ్యపాత్ర వహించి అమెరికన్ డిక్లరేషన్ ఆఫ్ ఇండిపెండెన్స్ రూపొందించిన కొద్ది మందిలో ముఖ్యుడయ్యాడు. ఫ్రాన్స్‌లో రాయబారి అయ్యాడు. ఫ్రాంక్లిన్ పెన్సిల్వేనియా యూనివర్శిటీని స్థాపించాడు. బాని సత్వ నిర్మూలనకు అమెరికా కాంగ్రెస్ సభ్యుడుగా కృషి చేశాడు. శాస్త్రవేత్తగా, విద్యావేత్తగా, రాజకీయ నాయకునిగా మత మౌఢ్యంపై, మూఢనమ్మకాలపై రాజీలేని పోరాటం కొనసాగించిన ప్రముఖునిగా ఖ్యాతి గడించిన ఫ్రాంక్లిన్ 1790లో మరణించాడు. కాని, ఈనాటికీ ఆయన కనుగొన్న లైట్నింగ్ రాడ్ సగర్వంగా సైన్స్ ముఖ్యం, మౌఢ్యం కాదు అని అందరికీ జ్ఞాపకం చేస్తూ ఫ్రాంక్లిన్ ఖ్యాతిని దశదిశలా వ్యాప్తిచేస్తోంది.



విద్యుచ్ఛక్తి ఉనికి: క్రీ.పూ. 600 సం. లో గ్రీసు దేశంలో థేల్స్ అనేశాస్త్ర వేత్త మొదట విద్యుచ్ఛక్తి ఉనికిని గుర్తించాడు. ఆ దేశంలో (సీమ గుగ్గిలం) ను చెట్ల యొక్క రెసిన్ నుండి తయారుచేసేవారు.

శిశువు హాయిగా నిద్రించే ఉయ్యాల, మృతుడు శాశ్వతంగా నిద్రించే సమాధి, ఈ రెంటిపైనా మెరిసే తార మానవుడి ఆశ. -అరవింద యోగి


చెల్లని నోటు

అబద్దాలు బ్రద్దలవడం సహజం
హృదయాలూ బ్రద్దలవు
తాయా!? విడ్డూరంగా లేదు?
అద్దానికి నాకూ మధ్య
ఒక అబద్ధం, ఎల్లప్పుడూ
తచ్చాడుతూనే ఉంటుంది?
ఎన్నో అద్దాల్ని చూచాను
ఎన్నో హృదాయాల్ని
స్పృశించాను
అద్దానికి మచ్చలు, పగుళ్ళు
నాయి గాని
హృదయానికి పగుళ్ళ దాఖలా
ఎక్కువ కనిపించలేదు!
అయినా
మాసిన గడ్డం తూగాడే నిషా
హృదయాన్ని పగల
గొట్టుతున్నట్లు
ఓ బలమైన ఆరోపణ
దొంగనోటులా
సభ్య సమాజంలో చెలామణి
అయిపోతూ ఉంది!
నిజానికి కన్నీళ్ళు గార్చిన
హృదయమైన, ఎప్పుడు
పగిలింది, గనుక?
సరే, అలానే కానిద్దామా
అందమైన అబద్ధం కలకాలం
దాచుకుంటూ!
ఒక్క క్షణం ఈ పగుళ్ళ అబద్దాన్ని
గట్టునెట్టి ఆత్మపరిశీలన
గావించుకుని
అసలు యధార్థాన్ని
మాట్లాడుకుందామా!?
అవునూ
హృదయ పగిలేంత స్పందన,
ఏముంటుంది, ఎదలో?
స్త్రీని ప్రత్యర్థిగా చపడం మినహా!

– మహమ్మద్ ఖాన్, బి.ఎ,
కవి, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్,
విఘ్నేశ్వరా రైస్ మిల్ వీధి,
సనత్‌నగర్, విజయవాడ – 7
సెల్: 9440137475



రన్నింగ్ వాయిస్



పజిల్స్ పెంచాలి

ఈ వారం వింతలు విశేషాలు ఎంత గానో బాగున్నాయి. వాస్తు సమాధానాలు సంతృప్తికరంగా ఉంటున్నాయి. న్యూమరాలజీ ద్వారా సమస్యలను పరిష్కరించుకుంటున్నాము. చక్కని శీర్షికను ఇలాగే కొనసాగించండి. పిల్లల పేజీలు పెంచితే బాగుంటుంది. ఎక్కువగా పజిల్స్ ఇస్తే మరింత బాగుంటుంది.

–హేమంత్, మౌలాలి

కలర్ పేజీలు

కవర్ పేజీ కథనం సందర్భోచితంగా ఉంటోంది. పబ్లిక్‌ను ఇన్‌వాల్వ్ చేసే శీర్షికలు ఇస్తే బాగుంటుంది. అలాగే పాఠకుల అనుభవాలతో కూడిన ఓ శీర్షిక నిర్వహించండి. యూత్‌ను ఎంకరేజ్ చేసే శీర్షికలు, ఆడవారికి నచ్చే ఐటమ్స్ అన్నీ కవర్ అయితే సండే మరింత జనరంజకంగా ఉంటుంది. అన్నీ కలర్ పేజీలలో ఉండేలా చూడండి.

వింతలు విశేషాలు

ఈ వారం వింతలు విశేషాలు ఎంత గానో బాగున్నాయి. వాస్తు సమాధానాలు సంతృప్తికరంగా ఉంటున్నాయి. న్యూమరాలజీ ద్వారా సమస్యలను పరిష్కరించుకుంటున్నాము. చక్కని శీర్షికను ఇలాగే కొనసాగించండి. పిల్లల పేజీలు పెంచితే బాగుంటుంది. ఎక్కువగా పజిల్స్ ఇస్తే మరింత బాగుంటుంది.

–వెంకట్, గొల్లపూడి

'కూని'రాగాలు

పరిష్కారం సమస్య జటిలమైనప్పుడే..!
ప్రభావితం మనిషి ఆదర్శవంతుడైతేనే..!!

మనసులేని మనుగడ భారమైనది..!
వయసులేని ఉద్రేకం క్షణికమైనది..!!

సమాజహితంతో ఉనికి సార్థకం..!
కల్మషం కరుగబెడితేనే మానవత్వం..!!

సంబరాలతో మననంలో ఉన్నట్టు..!
అంబరాలతో కాలం మూడినట్టు..!!

కరుగుతున్నకాలం కారణం తెలుపదు..!
విరుగుతున్నమనసు వివరం అడగదు..!!

- కూనిరెడ్డి శ్రీనివాస్

ఆ మాత్రం తెలియదా?

'ఉప్మాలో ఇంత పొడవైన వెంట్రుక వచ్చింది . అంటే దీనర్థం ఏంటయ్యా?' కోపంగా అడిగాడు అప్పారావ్.
'ఆ మాత్రం తెలియకపోతే ఎలా సార్..అది ఆడవాళ్లు చేసిన ఉప్మా' తాపీగా బదులిచ్చాడు సర్వర్

ధర తగ్గనీ..!

పార్కులో ఇద్దరు ప్రేమికులు మాట్లాడుకుంటున్నారు.
'ఇంతకీ నా మెడలో తాళి ఎప్పుడు కడతావ్?' అడిగింది ప్రియురాలు
'బంగారం ధర కాస్త తగ్గాక ఆలోచిద్దాం' చెప్పాడు ప్రియుడు.

నిర్దోషి..

'నువ్వు రెండు పెళ్లిల్లు చేసుకున్నావని రుజువు కాలేదు. కాబట్టి నిన్ను నిర్దోషిగా విడుదల చేస్తున్నాను. నువ్వు ఇంటికెళ్లొచ్చు' జడ్జి తీర్పిచ్చాడు.
' ఆ ఇద్దరు ఇళ్లలో ఎవరింటికెళ్లాలి' అని అసహనంగా అడిగాడు ముద్దాయి

ధర తగ్గనీ..!


పార్కులో ఇద్దరు ప్రేమికులు మాట్లాడుకుంటున్నారు.
'ఇంతకీ నా మెడలో తాళి ఎప్పుడు కడతావ్?' అడిగింది ప్రియురాలు
'బంగారం ధర కాస్త తగ్గాక ఆలోచిద్దాం' చెప్పాడు ప్రియుడు.

ఫ న్ చ్





నా రు



జ్ఞానం, విజ్ఞానం సంపాదించుకోవాలని అందూ అభిలషించేవారే. అయితే వాటికి మూల్యం చెల్లించడానికి ఇష్టపడేవారెవ్వరూ లేరు. -జువెనల్

వైవిధ్యమైన కథ, కథనాలతో తెరకెక్కిన చిత్రాలు ప్రేక్షకుల విశేష ఆదరణతో సిరీస్‌గా రూపొంది సంచలనాలు సృష్టిస్తున్నాయి. వీటిల్లో కొన్ని కమర్షియాలిటీకి పెద్ద పీట వేస్తే, మరికొన్ని మానవ సంబంధాల ప్రాధాన్యంతో ప్రేక్షకులను అలరించాయి. 'ద కరాటే కిడ్' సిరీస్ రెండో కోవకి చెందిన సిరీస్. జీవితంలో విజయం సాధించాలనుకునే ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిగా నిలిచిన 'ద కరాటే కిడ్' సిరీస్ గురించి ఈ వారం హాలీవుడ్ బ్లాక్ బస్టర్ మూవీ...





పిల్లలను పెద్దలను ఆకట్టుకునే ది కరాటే కిడ్

మార్షల్ ఆర్ట్స్ నేపథ్యంలో సాగే చిత్ర సిరీస్ ఇది. అమెరికాకు చెందిన స్క్రీన్‌ప్లే రైటర్ రాబర్ట్ మార్క్



కామెన్ ఈ సిరీస్ సృష్టికర్త. కుంగ్ ఫూ, కరాటే వంటి యుద్ధవిద్యలు చుట్టూ తిరిగే ఈ సిరీస్‌లో ఇప్పటి వరకు 5 సినిమాలొచ్చాయి. 1984లో తొలి సినిమా విడుదలైంది. విమర్శకుల ప్రశంసలతోపాటు విశేష ప్రేక్షకాదరణ పొందింది. కలెక్షన్ల పరంగానూ సత్తాచాటింది. సిరీస్ మొత్తం 62 కోట్ల డాలర్లను వసూలు చేసింది. పలు సమస్యలను ఎదుర్కొనే మార్షల్ ఆర్ట్స్ విద్యార్థి, మాస్టర్ చుట్టూనే ఈ సిరీస్ మొత్తం తిరుగుతుంది.

ద కరాటే కిడ్:

ఈ చిత్ర సిరీస్‌లో వచ్చిన తొలి చిత్రమిది. 1984లో విడుదలైన ఈ చిత్రానికి జాన్ జి అవిల్డ్‌సన్ దర్శకత్వం వహించారు. ఉద్యోగం కోసం తల్లితో కలిసి న్యూ జెర్సీ నుంచి కాలిఫోర్నియాకు వస్తాడు డానియల్. తల్లికి మంచి జాబ్ దొరుకుతుంది. ఓ రోజు చిన్న వివాదం కారణంగా కరాటే స్కూల్ విద్యార్థులంతా ఏకమై డానియల్‌ని కొడుతుంటారు. అది చూసిన మార్షల్ ఆర్ట్స్ మాస్టర్ మియాగి అతన్ని రక్షిస్తాడు. వారిని ఎదుర్కోవడానికి కరాటే నేర్చుకోవాలనుకుంటాడు. అందుకోసం మియాగి వద్ద శిష్యుడిగా చేరి మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ తీసుకుంటాడు. అద్యంతం కఠినంగా సాగే శిక్షణలో కష్టపడి నెగ్గుతాడు. మార్షల్ ఆర్ట్స్‌లో ప్రొఫెషనల్‌గా తయారై తన ప్రత్యర్థుల భరతం పట్టడమనే ఇతివృత్తంతో ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. మార్షల్ ఆర్ట్స్ అంటే కరాటే ఒక్కటే కాదు, చాలా అంశాలున్నాయని, అది జీవితాన్ని నేర్పిస్తుందని తెలిపే ఈ చిత్రం విశేష ప్రేక్షకాదరణ పొందడంతోపాటు విమర్శకుల ప్రశంసలందుకుంది. ఇందులో డానియల్ పాత్రలో రాల్ఫ్ మచ్చియో, మియాగి పాత్రలో పాట్ మోరిటా నటించారు. దాదాపు 90 మిలియన్ డాలర్లను వసూలు చేసిన ఈ చిత్రం సహాయనటుడి విభాగంలో ఆస్కార్‌కు నామినేట్ అయ్యింది.

ద కరాటే కిడ్ 2

'ద కరాటే కిడ్' చిత్రానికి కొనసాగింపుగా దర్శకుడు జాన్ జి.అవిల్డ్‌సన్ 1986లో ఈ చిత్రాన్ని రూపొందించారు. మార్షల్ ఆర్ట్స్ మాస్టర్ మియాగి వద్ద డానియల్ ట్రైనింగ్ తీసుకుంటుంటాడు. అదే సమయంలో మియాగి తండ్రి చనిపోతాడు. అప్పుడు తన పాత ప్రేమ జ్ఞాపకాలు డానియల్‌కు గుర్తుకొస్తుంటాయి. ప్రేమతోపాటు ఓ ప్రత్యర్థి కూడా తరచూ ఇబ్బంది పెడుతుంటాడు. మరి ఆ ప్రత్యర్థిని ఎదుర్కొని తన ప్రేమను ఎలా సక్సెస్ చేసుకున్నాడనే ఇతివృత్తంతో ఈ అమెరికన్ మార్షల్ ఆర్ట్స్ చిత్రాన్ని రూపొందించారు. 115 మిలియన్ డాలర్లను వసూలు చేసి కమర్షియల్‌గా మంచి విజయం సాధించింది. ఇందులో డానియల్ పాత్రలో రాల్ఫ్ మచ్చియో, మియాగి పాత్రలో పాట్ మోరిటా తమదైన ప్రత్యేక నటన కనబర్చి ఆకట్టుకున్నారు. డానియల్ ప్రియురాలి పాత్రలో నోబు మెక్‌కార్తీ నటించారు. అది అస్కార్‌కు సైతం నామినేట్ అయ్యింది.

ద కరాటే కిడ్ పార్ట్ 3

'ద కరాటే కిడ్' చిత్రానికి రెండవ సీక్వెల్‌గా రూపొందిన చిత్రమిది. జాన్ జి.అవిల్డ్‌సెన్ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం 1989లో విడుదలైంది. తన కరాటే స్కూల్‌ను పాడు చేసినందుకుగానూ డానియల్, మాస్టర్ మియాగిపై కక్ష్య

ద కరాటే కిడ్ పార్ట్ 3
'ద కరాటే కిడ్' చిత్రానికి రెండవ సీక్వెల్‌గా రూపొందిన చిత్రమిది. జాన్ జి.అవిల్డ్‌సెన్ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం 1989లో విడుదలైంది.

తీర్చుకోవాలని ప్రత్యర్థి జాన్ క్రీసె ప్లాన్ చేస్తాడు. అందుకు కరాటే ఎక్స్‌పర్ట్, బడా వ్యాపారవేత్త టెర్రీ సహకారం తీసుకుంటారు. వీరిద్దరూ కలిసి కరాటే టోర్నమెంట్‌లో డానియల్‌ని ఓడించాలని పన్నాగం పన్నుతారు. కానీ మియాగి ఇచ్చిన ప్రోత్సాహంతో డానియల్ వారిని ఎలా ఓడించాడనేదే ఈ చిత్రం. క్రీడా స్ఫూర్తినిచ్చే చిత్రంగా నిలిచిన ఈ చిత్రంలో డానియల్ పాత్రలో రాల్ఫ్ మచ్చియో, మియాగి పాత్రలో పాట్ మోరిటా అద్భుతంగా నటించారు.

ద నెక్ట్స్ కరాటే కిడ్..

డానియల్‌ని విజయవంతంగా కరాటే విన్నర్‌ని చేసిన తర్వాత మియాగి తన స్నేహితుడైన సైనికాధికారిని కలుస్తాడు. ఆ టైమ్‌లో రెండో ప్రపంచ యుద్ధం జరుగు తుంటుంది. తన మనవరాలు చాలా ఇబ్బందులు పడుతుందని, ఆమెకు కరాటే శిక్షణ ఇవ్వమని ఆ సైనికాధికారి మియాగికి చెబుతాడు. జూలీ స్కూల్లో తోటి విద్యార్థులతో, ఇంట్లో బామ్మతో, బయట వ్యక్తులతో మానసికంగా, శారీరకంగా ఇబ్బందులు పడుతుంటుంది. ఈ సమస్యలన్నింటిని సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు మియాగి ఆమెను మానసికంగా ధృడపర్చడంతోపాటు, కరాటే వంటి మార్షల్ ఆర్ట్స్ నేర్పించి ధైర్యవంతురాలైన అమ్మాయిగా తీర్చి దిద్దడమే ఈ చిత్ర ఇతివృత్తం. క్రిస్టోఫర్ కెయిన్ దర్శకత్వంలో 1994లో రూపొందిన ఈ అమెరికన్ మార్షల్ ఆర్ట్స్ చిత్రం విమర్శకుల ప్రశంసలందుకుంది. ఇందులో జూలీ పాత్రలో హిల్లరీ స్వాంక్, మియాగి పాత్రలో పాట్ మోరిటా అద్భుత మైన నటనతో ఆకట్టుకున్నారు.



ద కరాటే కిడ్

ఇది 1984లో జాన్ జి అవిల్డ్‌సెన్ దర్శకత్వంలో వచ్చిన చిత్రానికి రీమేక్. ఉద్యోగం కోసం తల్లి హెన్సన్‌తో కలిసి చైనా వస్తాడు టీనేజ్ కుర్రాడు స్మిత్. అక్కడ బుల్లీ అనే గ్యాంగ్‌చేత దాడికి గురవుతాడు స్మిత్. దాదాపు చనిపోయే పరిస్థితి నుంచి మెల్లగా మార్షల్ ఆర్ట్స్ మాస్టర్, థెరపిస్ట్ హన్ సమక్షంలో కోలుకుంటాడు. అతని వద్దే ఉంటూ మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ తీసుకుంటాడు. అత్యంత కఠినమైన పరిస్థితుల్లో శిక్షణ ఇస్తుంటాడు హన్. మరి ఆ



కఠిన పరీక్షలను నెగ్గి ప్రొఫెషనల్ మార్షల్ ఆర్ట్స్ వ్యక్తిగా తన ప్రత్యర్థులను ఎదుర్కోవడమనే ఇతివృత్తంతో రూపొందించిన చిత్రమిది. హెరాల్డ్ జ్వార్ట్ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం 2010లో విడుదలైన మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. ఇందులో మాస్టర్ హన్ పాత్రలో జాకీ చాన్, స్మిత్‌గా ప్రముఖ హాలీవుడ్ నటుడు విల్‌స్మిత్ తనయుడు జాడెన్ స్మిత్ నటించడం విశేషం.

మేధస్సును గురించి గొప్పగా చెబుతుంటారు అందరూ. కాని మానవ జీవితాన్ని నడిపించేది అదృష్టమే కాని మేధస్సు కానేకాదు. -సి.సి.రో



ఒకప్పటి సీనియర్ నటుడు ఎన్‌టీఆర్ అడవి రాముడు సినిమా నుంచి నేటి తరం మహేష్‌బాబు నటించిన బ్రహ్మోత్సవం దాకా నాలుగు దశాబ్దాల పాటు తెలుగు సినిమా రంగంలో తిరుగులేని రికార్డులు నెలకొల్పారు కోటగిరి వెంకటేశ్వరరావు. ఆయన ఎడిటింగ్ చేసిన చిత్రాలలో అధికశాతం విజయాన్ని మూటగట్టుకున్నవే కావడం విశేషం. ఐదు సార్లు ఉత్తమ ఎడిటర్‌గా నంది అవార్డులు అందుకున్న కోటగిరి వెంకటేశ్వరరావు గురించి తెలుసుకుందామా...



ఎడిటింగ్‌లో నాలుగు దశాబ్దాల కోట(గిరి)









కోటగిరి వెంకటేశ్వరరావు గారి పూర్వీకులు జమీందారు దగ్గర దివాన్లుగా పనిచేశారు. వీరికి ముగ్గురు అన్నయ్యలు మరియు ఇద్దరు అక్కయ్యలు. అందరికన్నా కోటగిరి గోపాలరావు పెద్దవాడు. చిన్నతనంలోనే తండ్రి మరణించడంతో అన్నగారే ఇంటి బాధ్యతలను చూశారు. బ్రతుకు తెరువు కోసం మద్రాసు చేరి, జమిందారు గారి స్టుడియోలో ఆదుర్తి సుబ్బారావు లాంటి వారి సినిమాలకు ఎడిటింగ్ చేస్తుండేవారు.

చదువు మీద శ్రద్ధ తగ్గి పదవ తరగతి పాసైన తర్వాత వెంకటేశ్వరరావు కూడా మద్రాసు చేరి మొదట ఒక స్టిల్ పొటోగ్రాఫర్ దగ్గర సహాయకునిగా చేరారు. తర్వాత ఎడిటింగ్‌లో చేరి అన్నయ్య దగ్గర పనిలోని మెలకువలు నేర్చుకున్నాడు. గోపాలరావు గారు అప్పుడు కె.రాఘవేంద్రరావు గారి అడవి రాముడు (1977) సినిమా కోసం పనిచేస్తుండగా తను కూడా రెండు పాటల్ని ఎడిట్ చేసి సహాయం చేశారు. ఇదే తన మొదటి సినిమాగా టైటిల్స్‌లో చూపించారు.



రాజమౌళి వద్ద శిష్యరికం: రాఘవేందర్రావు గారి సినిమాలతో పాటు, బి.గోపాల్, భారతీ రాజా, ఎన్టీరామారావు మొదలైన ఎందరో సినీ దర్శకుల మరియు నిర్మాతల చిత్రాలకు పనిచేశారు. ఎస్.ఎస్.రాజమౌళి దర్శకుడిగా స్థిరపడక ముందు ఇతని దగ్గర ఒక సంవత్సర కాలం ఎడిటింగ్ నేర్చుకున్నారు. వీరు ఆంధ్రప్రదేశ్ ఫిలిం ఫెడరేషన్ ప్రెసిడెంట్‌గా ఏకగ్రీవంగా ఎన్నికై ఆరు సంవత్సరాలుగా ఎన్నో సమస్యలను సమర్ధవంతంగా పరిష్కరించారు. ఈ సంస్థ కోసం విరాళాలు పోగు చేసి స్వంత ఆఫీసును నిర్మించారు. సహధర్మచారిణి సుజాతను పెళ్ళిచేసుకున్నారు. వీరికి ఇద్దరు అమ్మాయిలు.

పురస్కారాలు: 2004 : సై సినిమా కోసం నంది ఉత్తమ ఎడిటర్ గా ఎంపికయ్యారు.

2005 : సుభాష్ చంద్రబోస్ సినిమా కోసం పనిచేసి నంది ఉత్తమ ఎడిటర్ గా ఎంపికయ్యారు.

2007 : యమదొంగ సినిమాకి నంది ఉత్తమ ఎడిటర్ గా ఎంపికయ్యారు.

2009 : మగధీర సినిమా కోసం పనిచేసి నంది ఉత్తమ ఎడిటర్ గా ఎంపికయ్యారు.

2010 : డార్లింగ్ సినిమాకి నంది ఉత్తమ ఎడిటర్ గా ఎంపికయ్యారు.

తనతో ఎడిటింగ్ సమస్యల్ని సామరస్యంగా పరిష్కరించుకుంటారు మన దర్శకులు అంటారు తల పండిన ఎడిటర్ కోటగిరి వెంకటేశ్వరరావు. ఆయన కె. రాఘవేంద్రరావు దగ్గర నుంచి నేటి ఎస్ ఎస్ రాజమౌళి వరకూ రెండు తరాల దర్శకులని, ఎడిటింగ్‌లో మూడు యుగాల టెక్నాలజీ నీ చూశారు. అవి మూవీయోలా, స్టెయిన్ బెక్, ఎవిడ్ ఎడిటింగ్ పద్ధతులు.

ఎడిటింగ్‌లో తొలి రెండు యుగాలు:

ఎడిటింగ్‌లో తొలి రెండు యుగాలైన మూవీయోలా, స్టీన్ బెక్ రోజుల్లో నెలల తరబడి ఫిలిం రీళ్ళని కత్తిరించుకుంటూ, అతికించుకుంటూ ఉండేవాళ్లమని అంటారు కోటగిరి. ఇప్పుడు ఎవిడ్ విధానంతో 15 రోజుల్లో ముగించేస్తున్నామన్నారు. ప్రసాద్ ల్యాబ్స్‌లో ప్రశాంతంగా కన్పించే కోటగిరి, మగధీరలో ఒక్క ఆ సంక్షుభిత శత శత్రు సేన వధ మెగా సీనుకే రోజుల తరబడి ఎడిటింగ్ చేస్తూంటే, మళ్ళీ పాత రోజులు గుర్తొచ్చా యన్నారు. మనోనేత్రమే ఎడిటర్‌కి అనివార్య మవుతోంది. గ్రాఫిక్స్ కాలం డిమాండ్ చేస్తున్న అదనపు యోగ్యత ఇది.

మూవీయోలా కాలంలో మొత్తం సినిమా షూట్ చేసి ఇచ్చాక, ఆప్టికల్స్ భాగాల్ని తర్వాత చిత్రీకరించి పంపేవారు. అవెలా ఉంటాయోనని ఊహించుకుంటూ గడిపేవాళ్ళం అంటారు కోటగిరి. ఇప్పుడు తిరగబడింది. ఇప్పుడు ముందుగానే బ్లూ మ్యాట్‌లో గ్రాఫిక్స్ అవసరమైన భాగాల్ని చిత్రీకరించేసి, ఎడిటింగ్‌కి పంపిస్తున్నారు. దీంతో ఆ బ్లూ మ్యాట్ నేపద్యంలో, ఎదురుగా లేని దృశ్య విశేషాల్ని మేము కూడా అంతర్నేత్రంతో చూసి, అ ప్రకారం ఎడిటింగ్ చేయాల్సి వస్తోంది అని వివరించారు కోటగిరి. ఎందుకిలా? అనడిగితే, ఇలా కాకుండా సినిమా షూట్ చేసినట్టే గ్రాఫిక్స్ భాగాల్ని కూడా పూర్తి స్థాయిలో చేస్తే, ఎడిటింగ్‌లో కోట్లాది రూపాయలు నష్టపోతారు కాబట్టి! అన్నారు. కనుక ఈ రియల్స్ (అంటే ఎడిట్ చేసిన బ్లూ మ్యాట్ వెర్షన్)నే గ్రాఫిక్స్‌కి పంపిస్తారన్నారు.

అడవిరాముడితో ప్రస్థానం: 1977లో రాఘవేంద్రరావు తీసిన అడవిరాముడుకి పాక్షికంగా ఎడిటింగ్ చేసే అవకాశం కల్పించడంతో, అప్పటిదాకా అసిస్టెంట్‌గా వున్న కోటగిరి, ఎడిటర్‌గా ప్రమోటయ్యారు. ఆ తర్వాత వేటగాడు నుంచీ మొదలు పెట్టి చేసిన వందలాది సినిమాల్లో 80 శాతం రాఘవేంద్ర రావువే. ఇంకా సింగీతం శ్రీనివాసరావు, కె. కోదండ రామిరెడ్డి, బి. గోపాల్, కె. బాపయ్య, ఎస్ ఎస్ రాజమౌళి మొదలైన ఎందరో అగ్రదర్శకుల సినిమాలకి ఎడిటర్‌గా ఉంటూ వచ్చారు. డిజిటల్‌లో ఎడిటింగ్ పద్ధతిని 1987లో అమెరికాలో విలియం జె. వార్నర్ ప్రవేశపెట్టాడు. దాన్ని ఎవిడ్ అన్నాడు. అలా 1992లో కిల్ ఆల్ ది లాయర్స్ మొదటి ఎవిడ్ ఎడిటెడ్ సినిమా అయింది. అప్పట్నించీ ప్రపంచ వ్యాప్తంగా ఎవిడ్ లోనే సినిమాలు ఎడిటింగ్ జరువుకుంటూ వస్తున్నాయి.

ఈ విధానమేమిటో వివరించారు కోటగిరి. మొదట ల్యాబ్ కొచ్చిన నెగెటివ్‌ని డెవలప్ చేస్తారు.దాన్ని ఎడిటింగ్‌కి పంపిస్తారు. ఇవి 400 అడుగుల నిడివి చొప్పున మేగజైన్స్‌గా వుంటాయి. 4, 5 మేగజైన్స్ చొప్పున కలిపి ఒకటిగా చేసి, టెలిసినీ అనే యంత్రంలో లోడ్ చేస్తారు. ఇక్కడ అసిస్టెంట్లు కలర్ కరెక్షన్ , లైటింగ్ కరెక్షన్ వగైరా పూర్తి చేసి, డివి కామ్ కేసెట్ లో రికార్డు చేసి ఎవిడ్ విభాగానికి పంపిస్తారు. ఇక్కడ మళ్ళీ అసిస్టెంట్లు ఆ షాట్స్ లో ఓకే చేసిన టేక్స్ ని క్లాప్ బోర్డు రిఫరెన్సుగా తీసుకుని, వరుసక్రమంలో పేర్చి, నగారా నుంచి తీసిన సౌండ్ ని కలిపి ఎడిటర్ కి అందిస్తారు. అప్పుడు దర్శకుడితో కూర్చుని ఎడిటర్ తన పని ప్రారంభిస్తాడు.

నూజివీడు నుంచి అసలు ఎడిటర్ అవుదామని మద్రాసు వెళ్ళ లేదీయన. అక్కడి వాహినీ స్టూడియోలో అన్నగారైన సుప్రసిద్ధ ఎడిటర్ కోటగిరి గోపాలరావు తనని స్టిల్ ఫోటోగ్రాఫర్స్ మోహన్ జీ– జగన్ జీ ల దగ్గర పెట్టించారు. కానీ ఆ డార్క్ రూమ్ లోనే తన జీవితం గడిచిపోవడం ఇష్టంలేక వచ్చేసి అన్నగారి సరసన చేరి, కాలక్రమంలో ఎడిటర్‌గా రూపాంతరం చెందారు. సై, సుభాష్ చంద్ర బోస్‌లతో బాటూ మగధీర కీ నంది అవార్డు లందుకున్న కోటగిరి ప్రస్తుతం ఐదారు సినిమాల ఎడిటింగ్ పనులతో బిజీగా వున్నారు.

తెలుసుకోండి'లా'

గృహహింస చట్టం పరిధులు



ప్ర: 2008 సంవత్సరంలో పెద్దల సమక్షంలో మా బంధువైన ఒక వ్యక్తితో నా వివాహము జరిగినది. 6 నెలల తరువాత మా ఇద్దరిమధ్య కొంత భేదాభిప్రాయం రావడంతో నన్ను మా పుట్టింటికి పంపించాడు. తరువాత అతను ఎక్కడో వేరే పెళ్లి చేసుకున్నాడని తెలిసింది. నాకు నా భర్త చేసిన మోసాన్ని వివరిస్తూ ఒక న్యాయవాది ద్వారా గృహహింస చట్టం క్రింద 2009లో వేసిన కేసులో ఇంతవరకు నాకు ఎలాంటి మనోవర్తిగాని, ఉండడానికి నివాసము గాని లభించలేదు. దీనితో నేను కృంగిపోయి ప్రతివారిని సలహ అడుగుతున్నాను. ఇప్పటివరకు నలుగురు న్యాయవాదులను సంప్రదించాను. ప్రతీచోటా అందరికీ అడిగినంత డబ్బులు ఇచ్చుకుంటూ వస్తున్నాను. ఇదేమిటి అని అడుగగా నీయొక్క ఈ.గ.ఇ లో నివాసము అడుగలేదు అని కొంత, తాత్కాలిక మనోవర్తి అడగలేదు అని, నీకు ఏమి రావు అని కొంత... ఇలా రకరకాలుగా చెప్పుచున్నారు. అయితే మా అత్తమామల సొంత ఇల్లు ఉంది. ఆ ఇంట్లో నివాసం ఉండడానికి నేను ఎలాంటి చర్య తీసుకోవచ్చు? ఈ విషయంలో నా పరిధులేమిటి? వివరించండి.

–నళిని, రాజమండ్రి

జ: మీ పెళ్లి పెద్దల ద్వారా జరిగినదా లేదా ప్రేమపెళ్లి చేసుకున్నారా అన్నది ముఖ్యం కాదు. పెళ్లి జరిగినదా లేదా అనేదే ముఖ్యం. దీనికి గల అధారాలు, సాక్ష్యాలు ఉన్నాయా? లేవా? అన్నది మాత్రమే ముఖ్యం. గృహహింస చట్టం రాకముందే విడిపోయినప్పటికీ ఈ చట్టం కింద భరణం పొందే అధికారం ఉందని కోర్టు పేర్కొంది. ఢిల్లీకి చెందిన ఒక జంటకు సంబంధించిన వైవాహిక కేసును పరిష్కరిస్తు జస్టిస్ అల్తావాస్ కబీర్, జస్టిస్ జె.చలమేశ్వర్‌లతో కూడిన ధర్మాసనం ఈ మేరకు రూలింగ్ ఇచ్చింది. అదే విధముగా భర్త నుంచి విడిపోయిన భార్యకు భర్త ఇంట్లో ఉండే హక్కు ఉందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అదే విధముగా భార్యకు దీని కింద రక్షణ లభిస్తుంది. ఈ మేరకు ఢిల్లీ హైకోర్టు వాదన సబబే అని పేర్కొంది.

ఢిల్లీకి చెందిన ఒక జంటకు సంబంధించిన వైవాహిక కేసును పరిష్కరిస్తు జస్టిస్ అల్తావాస్ కబీర్, జస్టిస్ జె.చలమేశ్వర్‌లతో కూడిన ధర్మాసనం ఈ మేరకు రూలింగ్ ఇచ్చింది. అదే విధముగా భర్త నుంచి విడిపోయిన భార్యకు భర్త ఇంట్లో ఉండే హక్కు ఉందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.



అదే విధముగా భార్యకు తన నివాసంలోని గణనీయ భాగాన్ని కేటాయించల్సిన బాధ్యత భర్తపై ఉంటుందని వివరించింది. వి.డి. భానోత్ భార్య సవితా 2006 నవంబర్ 29న గృహహింస నిరోధక చట్టంలోని సెక్షన్ 12 కింద మేజిస్ట్రేట్ ఎదుట ఒక పిటీషన్ దాఖలు చేశారు. దీంతో భావో త్ నివాసంలోని మొద టి అంతస్తులో ఉండేందుకు వీలు కల్పిం చాలని మేజిస్ట్రేట్ అదేశించారు. దాని ఆధారముగానైనా సరే పెండింగ్‌లో వున్న డి.వి.సి అనగా గృహహింస నిరోధక చట్టం గల కేసులో తాత్కాలికమైన పిటీషన్స్ మూడు. ఒకటి ఖ్ణటజీర్షుజ్ఞీ్చ. రెండవది పోలీసు రక్షణ. మూడవది మీ యొక్క అత్తమామల ఆస్తి అనగా ఇంట్లో ఉండటానికి వసతి అని మూడు పిటిషన్స్ వేసి న్యాయస్థానమునకు నమ్మదగు విధముగా చెప్పి కోర్టు ద్వారా ఆర్డర్స్ తీసుకొని వెళ్ళగలరు. అలాంటి అర్డర్స్ లేకుండా చట్ట విరుద్ధమైన పనులు చేయరాదు. కావున మీరు నేను చెప్పినట్లు 3 పిటిషన్స్ ద్వారా అర్డర్స్ తీసుకొని నచో మీ భర్త ఎక్కడ వున్నా, తప్పక న్యాయము జరుగును. అదేవిధముగా మీ భర్త రెండవ పెళ్ళి చేసుకొనినట్లు అధారాలు ఉంటే మాత్రమే కేసు పెట్టగలరు. అధారాలు లేకుండా కేసు పెట్టవద్దు.

ప్ర: 2006లో ఒక వ్యక్తి తో వివాహేతర సంబంధం ద్వారా ఒక బాబుకు తల్లినయినాను. అతను నన్ను పెండ్లి చేసుకుంటానని చెప్పి మోసం చేసినాడు. అతనికి అంతకు ముందు హైదరాబాద్‌లోని ఒక అమ్మాయితో పెద్దల సమక్షములో పెండ్లి అయినట్లు, అతనికి ముగ్గురు కొడుకులు కూడా ఉన్నారని తెలసినది. నేను మోసపోయానని గమనించిన వెంటనే... మా దగ్గరలోని పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినాను. కానీ, ప్రయోజనం లేకపోయినది. దీనికి కారణం అతనికి డబ్బు, రాజకీయం అండగా ఉన్నాయి. ప్రస్తుతం నా పిల్లవాన్ని పోషించడం చాలా కష్టంగా ఉన్నది. ఇక్కడ పెద్దలు కూడా నాకు ఎలాంటి న్యాయం చేయడం లేదు, అదేమి అనగా నీవు వివాహేతర సంబంధం ద్వారా పిల్లవాన్ని కనడం నేరం. అతనికి ముందుగా పెళ్ళి అయినట్లు విచారణ చేయకుండా ఎలా ఈ పని చేసినావు అని నన్నే తిట్టుచున్నారు. దీనికి న్యాయ పరిష్కారం చెప్పగలరు.

– రేవతి, నల్లగొండ జిల్లా

జ: ఇలా చాలామంది మోసపోవడం తరువాత బాధపడడం, అనేక రకములుగా జరుగుచున్నవి. దీనికి కారణం అమ్మాయి తొందరప డటం, అదే విధంగా ఇలా మోసగాళ్ళకు బుద్ధి చెప్పలేకపోవడం. అలాగే మన చట్టాలు మన కు సహకరించకపోవడం. ఇలా అనేక రకములుగా అడవాళ్ళు మోసపోవడం జరుగుచున్న ది. అయిన మీరు అధైర్యపడకుండా ధైర్యంగా మీదగ్గరలోని జిల్లా శిశు సంక్షేమ శాఖ ఏజెన్సీ ద్వారాగాని లేక నేరుగా మీ దగ్గరలో కోర్టులో ని ఉచిత న్యాయసేవా కేంద్రములో గాని సంప్రదించి మోసపూరితమైన కేసు (క్రిమినల్) పెట్టుచూ సెక్షన్ 125 క్రిమినల్ ప్రొసీడింగ్ రూల్స్‌లోని సబ్‌సెక్షన్ (బి) క్రింద వివాహమై నా, కాకున్నా... స్వయం పోషణ చేసుకో లేని, పైన రుగా ఉన్న తన సక్రమ లేక అక్రమ బిడ్డకు, అక్రమ సంబంధ మైన... అనగా తల్లికి బిడ్డకు నెల పోషణ, రక్షణ, నివాసం కోసం భరణ పోషణ అనగా నెలసరి రేటు చొప్పున మెజి స్ట్రేటు ఉత్తరువు నీయవచ్చు.

లక్కీ నంబర్

ఏ పనీ సవ్యంగా సాగడం లేదు

నా పేరు ఎమ్. మహేష్. డేట్ ఆఫ్ బర్త్ 8-5-1988. చదువులో ఏకాగ్రతలేదు. చదువుసాగడంలేదు. ఏదీ కూడా కలిసిరావడంలేదు. నాకు సరైన మార్గం చూపించండి.

మహేష్, హైదరాబాద్

మహేష్ అనే పేరులో 6, 3 అనే సంఖ్యలు ఉన్నాయి. అందువలన జీవితం ఆరు మూడు అవుతున్నది. అంటే రెండూ కూడా విధ్వంసం నంబర్లే. మీ పేరులో మహేష్‌కు ముందు ఎమ్ అనే ఇనీషియల్‌ను చేరిస్తే 31వ నంబర్ వస్తుంది. దీనిని డెత్ నంబర్ అని అంటారు. అందుకని మీరు మీ పేరును ఇక నుండి **MAAHESH** గా మార్చుకుని వాడుకోండి. ఈ పేరులో అత్యంత ప్రభావం గల 24 నంబర్ చేర్చడం జరిగింది. దీనికి జతగా ఇంటిపేరులోని ఇనీషియల్ ఎమ్ కూడా పేరుకుముందు వాడుకోవచ్చు. దాని వలన 28వ నంబర్ వస్తుంది. 6,7 మీ అదృష్ట సంఖ్యలు. ఇలా మార్చుకుంటే మీరు కోరుకున్న విజయాలు మీ తలుపు తడతాయి. ఉన్నత విద్యావంతులు కాగలరు.

★★★

నా పేరు మోకిలి రాజు. పుట్టిన తేదీ 8-1-1975. నేను ఎంతగా కష్టపడినా సరైన ఫలితం ఉండటంలేదు. నా మానసిక ఆరోగ్యం సరిగాలేదు. అన్నీ సమస్యలే. నాకు దయచేసి ఏదైనా మార్గం చూపించగలరు.

మోకిలి రాజు హుజూరాబాద్

మోకిలి రాజు అనే పేరులో బ్లాస్టింగ్ నంబర్ ఉంది. అది వ్యతిరేక ప్రభావం చూపే సంఖ్య. సంఖ్యాశాస్త్రం ప్రకారం దాని ఫలితం చాలా తీవ్రంగా ఉంటుంది. మీరు మీ పేరు న ం **MOKILLE RAZU** గా 41 రోజులు 41 సార్లు 5 కోర్సులుగా రాసుకోండి. 2,5 మీ అదృష్ట సంఖ్యలు. ఇక నుండి మీరు ఎక్కడ రాసినా ఇలానే రాసుకోండి. మీ జీవితం అంతా అదృష్టదాయకంగా సాగుతుంది. మీ మానసిక అనారోగ్యం కూడా కుదటపడుతుంది. ఆర్థికంగా నిలదొక్కుకుంటారు.

★★★

నా పుట్టిన తేదీ 4-3-1975. నా పేరు సతీష్. చేస్తున్న ఉద్యోగంలో ఎదుగుదల లేదు. అన్నీ కూడా రివర్స్‌గా జరుగుతున్నాయి. అనుకున్నది ఒకటి అయింది మరొకటి అన్నట్టుగా ఉంది. ఏ పనీ కూడా సవ్యంగా సాగడంలేదు. అన్నీ సమస్యల మయం. సరైన మార్గం చూపించండి.

సతీష్, నిజామాబాద్

సతీష్ అనే మీ పేరులో రివర్స్ నంబర్ 12 ఉంది. అందు వలనే మీకు అలా జరుగుతోంది. ఇక నుండి మీ పేరును **SATTISH** అని 21 సార్లు 10 కోర్సులుగా రాసుకోండి. 3,7 మీ లక్కీనంబర్లు. ఇలాచేస్తే మీ జీవితం అంతా సుఖమయంగా సాగుతుంది. మీరు అనుకున్న పనులు...మీ ధ్యేయం నెరవేరుతాయి. కష్టాలన్నీ కడతేరుతాయి. జీవితంలో రెండవ అధ్యాయాన్ని చవిచూస్తారు.

★★★

నేను మహబూబ్‌నగర్‌లో స్టేట్ గవర్నమెంట్ ఉద్యోగిగా చేస్తున్నాను. నా పేరు సి సాంబమూర్తి. డేట్ ఆఫ్ బర్త్ 6-4-1953. చిన్నప్పటి నుండి నాకు ఆర్థిక ఇబ్బందులే. సంతానం కూడా లేదు. చేస్తున్న ఉద్యోగంలో ప్రమోషన్ లాంటివి కూడా లేవు. వెంటవెంటనే రకరకాల జబ్బులు వచ్చి కోలుకోలేనివిధంగా జీవితం తయారయింది. క్రమంగా జ్ఞాపకశక్తి తగ్గిపోతోంది. ఆఫీసులో కూడా ఇతర ఉద్యోగస్తులతో ఇమడలేకపోతున్నాను. దగ్గరి బంధువులు మూర్తి అని...ఆఫీసులో సాంబమూర్తి అని పిలుస్తుంటారు.

సి. సాంబమూర్తి, మహబూబ్‌నగర్

మూర్తి అనే పేరులో 'ఆత్మబలిదానం' అనే 33వ నంబర్ ఉన్నది. మననుండి లాభం పొంది మనకు నష్టం కలిగించే నంబర్ అది. దీని ప్రభావం వలన మీ వద్ద డబ్బులు తీసుకున్నవాళ్లు తిరిగి మీకు ఇచ్చే పరిస్థితి ఉండదు. పైగా మీకు ఇతరులు డబ్బు ఇస్తే...విపరీతమైన ఒత్తిడిచేసి తీసుకుంటుంటారు. మీ మొత్తం సి. సాంబశివరావు అనే పేరులో "ట్రాడింగ్ ఓవర్ ది లాసెస్" అనే ప్రభావం చూపే 45వ నంబర్ ఉంది. దాని చెడు ప్రభావం వలనే మీకు అన్నీ అలా జరుగుతున్నాయి. మీ సంతకంలో కూడా ఒవెల్స్1 కాన్సొనెంట్స్ 6 ఉన్నాయి. వీటిని విధ్వంసకరమైన జంట అని అంటారు. ఆ జంట నంబర్ల వలనే మీరు అనారోగ్యంపాలవుతున్నారు. మీకు లాస్ ఆఫ్ మెమొరీ కూడా దాని ప్రభావం వలనే. అందుకనే మీరు ఇక నుండి **SAMBBAMURRTHI** గా మీ పేరును రాసుకోండి. దానికి 37 అనే ప్రభావవంతమైన నంబర్‌ను జతచేయడం జరిగింది. 4,1,5 మీ లక్కీనెంబర్లు. 37ను హై పొటెన్సియన్సీ నెంబర్ అంటారు. దీనివలన ఇంతకుముందు మీకు జరిగిన బ్యాడ్‌నెస్ అంతా కూడా తొలగిపోతుంది. మీరు సంపూర్ణ ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడుపుతారు. అదృష్టవంతంగా సాగిపోతుంది.

★★★

నా పేరు చలపతిరావు. 2-3-1966 లో పుట్టాను. నాకు చేతనైనంతలో సాయం చేస్తూనే ఉంటాను. నాకు అంతా కూడా పనిగట్టుకుని అన్యాయం చేస్తున్నారు. తెలిసి నేను ఎవరికీ హాని చేయలేదు. చేసే ఉద్యోగంలో డెవలప్‌మెంట్స్ ఏమీ లేవు. నాతోటి వారంతా ఇలా వచ్చి అలా ఎదుగుతున్నారు. నేను మాత్రం చేరినప్పుడు ఏ స్థాయిలో ఉన్నానో ఇప్పుడు కూడా అదే స్థాయిలో కొనసాగుతున్నాను. ఇంట్లో కూడా అన్నీ సమస్యలే. తగిన సూచనలివ్వగలరు.

చలపతిరావు,నల్గొండ

చలపతి అనే పేరులో సంఖ్యాశాస్త్రం ప్రకారం చెడు ప్రభావం చూపించే నంబర్ 31 ఉంది. దీనిని డెత్ నెంబర్ అంటారు. ఆ నంబర్ ప్రభావం వలనే మీ జీవితం ఇలా ఒడిదుడుకులలో సాగుతోంది. అయితే మీరు ఇఏఅ ఔ్కఅఃజీగా మీ పేరును మార్చుచేసుకుంటే దాని మొత్తం సంఖ్య 35 వస్తుంది. దాని ప్రభావం వలన ఇకముందు మీ జీవితంలో ముందుకు దూసుకెళతారు. ఇంట్లో సమస్యలు అన్నీ పరిష్కారం అయి ఆనం దంగా జీవిస్తారు. 2,8 మీ అదృష్ట సంఖ్యలు. మీరు చేసే సహాయ కార్యక్రమాలే మిమ్మల్ని నిలబెడతాయి. ఎన్ని కష్టాలొచ్చినా మీరు అనుకున్నది మా త్రం చేయండి. ఎప్పుడూ ఒకరికి సాయం చేస్తే భగవంతుడు మనకు వేరేరకంగా సాయమందిస్తాడు.

అంతా నిన్ను అవమానిస్తున్నప్పుడు, వినయంగా వుండడం మంచిది కాదు. కానీ అందరూ నిన్ను ప్రశంసిస్తున్నప్పుడు వినయంగా వుండడం మాత్రం చాలా అరుదయిన విషయం. -సెయింట్ బెర్నార్డ్



బుల్లి తెర పై అప్పటి అందాలు

ఇద్దరూ హీరోయిన్లే...ఇద్దరికీ సినిమాల్లేవు... సెకండ్ ఇన్నింగ్స్ కోసం ఎదురు చూస్తున్న వారే! ఇద్దరికీ పెళ్ళి అయి పిల్లలున్నారు. కాకపోతే రంభ విడాకులు పొందాలని చూస్తోంది. స్నేహకు అలాంటి ఆలోచన లేదు. ఈ ఒక్కటి తప్ప ఇద్దరూ సేమ్ టూ సేమ్. రంభ మాత్రం వెండితెర కన్నా బుల్లి తెరే బెటర్ అనుకుంది. ఓ ఛానల్‌లో డ్యాన్స్ కాంపిటీషన్‌కు జడ్జిగా వ్యవహరించేందుకు రెడీ అయిపోయింది. ఈ షోకు మరింత ఆకర్షణ తెచ్చేందుకు నిర్వాహకులు స్నేహను కూడా రంగంలోకి దింపారు. అంటే రంభతో పాటు స్నేహ కూడా జడ్జిగా వ్యవహరిస్తుందన్నమాట! కాకపోతే ఇక్కడ చిన్న చిక్కు ఉంది అంటున్నారు సినీ జనాలు. రంభ అయితే మంచి డ్యాన్సర్ కాబట్టి జడ్జిగా నూటికి నూరుపాళ్ళూ న్యాయం చేయగలదు. స్నేహకు డ్యాన్స్ తెలిసినా అంత పాపులర్ కాదు. అలాంటి స్నేహ డ్యాన్సులు చూసి ఎలా జడ్జిమెంటు ఇవ్వగలుగుతుంది? అన్నదే కొందరి అనుమానం.



ఒకప్పటి హీరోయిన్ రంభ అంటే తెలుగు ఫిలిం ఇండస్ట్రీలోనే కాదు తమిళ్ హిందీ, మలయాళం భాషలో కూడా ఆమెకు చాలా పేరు ఉంది .తన గ్లామర్‌తో పాటు నటనతో కూడా కుర్రకారుకు మతులు పోగొట్టే అందం ఆమెది. ఆరోజుల్లోనే రంభ తన డాన్స్‌తో బాలకృష్ణ చిరంజీవి లాంటి అగ్రహీరోలతో నటించడమేగాక... మంచి డాన్సర్స్‌కి కూడా గట్టి పోటీని ఇచ్చేది . 90ల్లో టాలీవుడ్‌లో అగ్ర హీరోయిన్‌గా వెలిగొందిన హీరోయిన్స్‌లో రంభ ఒకరు. అగ్ర హీరోలందరితో నటించిన అనుభవం ఆమెది. అందానికి తగ్గ అభినయంతో అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకుంది. అనేక సూపర్ హిట్ చిత్రాల్లో నటించి మెప్పించింది. చిరుతో సమానంగా స్టెప్పులేసి అలరించింది. అందుకే టాలీవుడ్‌లో రంభ స్టార్ హీరోయిన్‌గా వెలిగింది. దశాబ్ధ కాలం పాటు లీడింగ్ లేడీగా దూసుకుపోయింది.

బహుభాషా నటి:

తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మళయాల,భోజ్ పురి భాషల్లో నటించింది. రీసెంట్ పాస్ట్ లో తారక్, బన్నీ చిత్రాల్లో ఐటెమ్ సాంగ్స్ చేసి మెరుపులు మెరిపించింది. పెళ్లి తర్వాత పూర్తిగా నటనకు దూరమైంది. చాలా కాలం తర్వాత రంభ టాలీవుడ్‌కి తిరిగొస్తోంది. అయితే అది వెండితెరపైకి కాదు.. బుల్లితెర మీద. ఓ ప్రైవేట్ చానల్‌లో ప్రసారం కానున్న డ్యాన్స్ షోకి ఆమె గెస్ట్‌గా వ్యవహరించనుందట. రంభ రీఎంట్రీ ఇప్పుడు టాలీవుడ్‌లో ఆమె ఫ్యాన్స్‌కు నిద్ర కరువు చేస్తోంది. స్మాల్ స్క్రీన్ పై ఆమెను చూడటానికి ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

ఇప్పుడు సినిమాలు తీయడం ఆపేసిన రంభ చివరిగా తెలుగులో నటించిన సినిమాలు మాత్రం రెండు అందులో ఒకటి యంగ్ టైగర్ ఎన్టీఆర్ నటించిన యమదొంగ కాగా మరొకటి స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్ నటించిన దేశముదురు మూవీ ఈ రెండు మూవీస్ బాక్స్ ఆఫీస్ వద్ద కలెక్షన్స్ వర్షాన్ని కురిపించాయి అప్పట్లో... ఈ రెండు మూవీస్‌లో స్పెషల్ సాంగ్స్‌లో కూడా రంభనే నటించారు . యంగ్ టైగర్ ఎన్టీఆర్ యమదొంగ మూవీ లో నాచోరే నాచోరే సాంగ్ కి డాన్స్ చేసి సూపర్ అనిపించుకున్న రంభ అల్లు అర్జున్ దేశముదురు మూవీ లో అట్లాంటోడే ఇట్లాంటోడే సాంగ్‌కి డాన్స్ చేసి వావ్ అనిపించింది. ఆమధ్యన డైరెక్టర్ రాఘవేంద్రరావు షో... సౌందర్య లహరి ప్రోగ్రాంకి రంభ గెస్ట్ గా వచ్చింది .అందులో సుమ అడిగిన ప్రశ్నకి రంభ దిమ్మ తిరిగే సమాధానం ఇచ్చింది. సుమ టాలీవుడ్‌లో ఉన్న బెస్ట్ డాన్సర్స్ ఎన్టీఆర్ అల్లు అర్జున్‌లతో మీరు డాన్స్ చేశారు కదా ? ఈ ఇద్దరిలో ఎవ్వరు బెస్ట్ డాన్సర్ అని అడిగిన ప్రశ్నకి రంభ తక్కువ ఆలోచించకుండా ఎన్టీఆర్ అని చెప్పేసి షాక్ ఇచ్చింది. ఎన్టీఆర్ ఏ ఎందుకు అని అడిగిన సుమకు రంభ ఎన్టీఆర్ స్టెప్ అలా చూసి ఇలా వేస్తాడు ఎంత కష్టమయిన స్టెప్ అయినా టైం తీసుకోడు . తనకి ఆ సాంగ్ టైం లో కాలు నొప్పి వచ్చినా కూడా అలానే డాన్స్ వేశాడు .మైకల్ జాక్సన్ గొప్పా లేక ఎన్టీఆర్ గొప్పా అని నన్ను అడిగితే ఎన్టీఆర్ అనే సమాధానం చెప్తా అని చెప్పేసింది.

> లేడీ సూపర్‌స్టార్ నయనతార నాయకిగా నటించనున్న ఈ చిత్రంలో స్నేహ ఒక ముఖ్యపాత్రను పోషించనున్నారట. వివరాల్లోకెళితే తనీఒరువన్ వంటి బ్లాక్‌బస్టర్ చిత్రాన్ని అందించిన దర్శకుడు మోహన్‌రాజా తాజాగా శివకార్తికేయన్ హీరోగా చిత్రం తెరకెక్కించడానికి సిద్ధమయ్యారు. ఈ చిత్రాన్ని ప్రస్తుతం రెమో చిత్రాన్ని నిర్మిస్తున్న 24 ఏఎం.స్టూడియోస్ అధినేత ఎండీ.రాజా నిర్మించనున్నారు. ఇందులో శివకార్తికేయన్, నయనతార జంటగా నటించనున్నారు. ఈ చిత్రంలో నటి స్నేహ ఒక కీలక పాత్రను పోషించనున్నారట.

కథానాయికగా అలరించిన రంభ ప్రస్తుతం బుల్లితెరపై సందడి చేయనుంది. నటనతోపాటు డాన్స్‌లోనూ కొత్త ఒరవడి సృష్టించిన ఈమె ఇప్పుడు తమ ప్రతిభను కనబర్చేందుకు వస్తోన్న యువ డాన్సర్లకు న్యాయనిర్ణేతగా వ్యవహరించనున్నారు. జీ తెలుగులో అన్ని వయసులవారికి వేదిక కాబోతున్న 'ఎబిసిడి' ప్రోగ్రామ్‌కు ఆమె జడ్జిగా వ్యవహరిస్తుందని జీ తెలుగు ప్రతినిధి ప్రకటనలో పేర్కొన్నారు.

సెకండ్ ఇన్నింగ్స్:

అగ్రహీరోల సరసన నటించి మెప్పించిన ఓ వెలుగువెలిగిన నటి రంభ. వివాహం తర్వాత రెండో ఇన్నింగ్స్ ప్రారంభించ లేదు. అయితే కారణమేదైనా కావొచ్చు.... మరో సారి యాక్టింగ్ చేసేందుకు రెడీ అవుతోంది. అయితే ఈ సారి బిగ్ స్క్రీన్‌పై కాకుండా.. బుల్లితెరపై కనిపించేందుకు సిద్ధమవుతోంది. మొన్నటిదాకా వెండితెరపై సందడి చేసిన రంభ.. తాజాగా జీ తెలుగు ఛానల్‌లో ప్రసారమవుతున్న ఏబీసీడీ (ఎనీబడీ కెన్ డ్యాన్స్) ప్రోగ్రామ్‌లో న్యాయనిర్ణేతగా వ్యవహరించ బోతోంది. హీరోయిన్‌గా ఉన్న రోజుల్లో రంభ డ్యాన్సులతో కుర్రకారును ఆకట్టుకుంది. అందుకే ఆమె డ్యాన్స్ ప్రోగ్రామ్‌కు జడ్జిగా వ్యవహరించనుంది. డ్యాన్స్‌లో రంభ స్టైల్ చాలా బాగుంటుందని అందుకే ఆమెను జడ్జిగా ప్రకటించినట్లు నిర్వాహకులు అంటు న్నారు. రాబోయేరోజుల్లో వెండితెరపై రంభ రీఎంట్రీ ఇచ్చినా ఆశ్చర్యపోనక్కర్లేదంటున్నారు సినీ విశ్లేషకులు.

తెలుగు తెర ముత్యాలముగ్గు స్నేహ:

స్నేహ మళ్లీ వరుసగా తెరపై కనిపించబోతున్నారు. ఇంతకు ముందు పక్కింటి అమ్మాయిగా మనందర్నీ అలరించిన స్నేహ ఆ తరువాత భక్తిరస పాత్రల్లోనూ అద్భుత నటనతో రక్తికట్టించారు.అలాంటి మంచి నటి మూడేళ్ల క్రితం నటుడు ప్రసన్నను ప్రేమించి పెళ్లి చేసుకుని నటనకు దూరం అయ్యారు. ఇది ఆమె అభిమానులకు నిరాశ కలిగించిన అంశమే అవుతుంది. అలాంటి వారికి స్నేహ మళ్లీ చిన్న గ్యాప్ తరువాత ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారన్నది తాజా వార్త. గత ఏడాది పండంటి బిడ్డకు జన్మనిచ్చిన స్నేహ మళ్లీ రీఎంట్రీ అవుతున్నారు. ఇప్పటికే మలయాళంలో అక్కడి సూపర్‌స్టార్ మమ్ముట్టికి జంటగా గ్రేట్‌ఫాదర్ అనే చిత్రంలో నటిస్తున్నారు. తాజాగా తమిళంలో నటించడానికి పచ్చజెండా ఊపారన్నది తాజా సమాచారం.

అయితే ఇందులో స్నేహ కథానాయకిగా నటించడం లేదట. లేడీ సూపర్‌స్టార్ నయనతార నాయకిగా నటించనున్న ఈ చిత్రంలో స్నేహ ఒక ముఖ్యపాత్రను పోషించనున్నారట. వివరాల్లోకెళితే తనీఒరువన్ వంటి బ్లాక్‌బస్టర్ చిత్రాన్ని అందించిన దర్శకుడు మోహన్‌రాజా తాజాగా శివకార్తికేయన్ హీరోగా చిత్రం తెరకెక్కించడానికి సిద్ధమయ్యారు. ఈ చిత్రాన్ని ప్రస్తుతం రెమో చిత్రాన్ని నిర్మిస్తున్న 24 ఏఎం.స్టూడియోస్ అధినేత ఎండీ.రాజా నిర్మించనున్నారు. ఇందులో శివకార్తికేయన్, నయనతార జంటగా నటించనున్నారు. ఈ చిత్రంలో నటి స్నేహ ఒక కీలక పాత్రను పోషించనున్నారట. దీని గురించి నిర్మాత తెలుపుతూ ఇందులో స్నేహ అక్కగానో, చెల్లెలిగానో నటించడం లేదన్నారు. చాలా ముఖ్యమైన పాత్రను చేస్తున్నారని, చిత్రం అంతా ఉండే ఈ పాత్ర ఆమె కెరీర్‌లో లైఫ్‌టైమ్ పాత్రగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. ఇందులో మలయాళ నటుడు ఫాహద్ ఫాజిల్, సతీష్, ఆర్‌జే.బాలాజి ముఖ్యపాత్రలను పోషించనున్నారట.

పరిపాలించడంకన్నా, ఒకరికి విధేయుడుగా వుండటమే అన్ని విధాల ఉత్తమం. -థామస్ ఎ.కెంపిస్



హై హై నావికా

భారతదేశంలో నౌకాదళానికి 5,600 సంవత్సరాల చరిత్ర ఉంది. సింధు నాగరికత కాలంలోనే నౌకలు నిర్మించిన ఆనవాళ్లు ఉన్నాయి. భారతలో నౌకాయాన ప్రస్థానం చిన్న చిన్న రవాణా నౌకలతో ప్రారంభమైంది. యుద్ధ నౌకల రంగప్రవేశంతో ఒక మలుపు తిరిగింది. ఛత్రపతి శివాజీ కాలంలో నౌకాదళం పాత్ర అంతకుముందెన్నడూ ఎరుగని స్థాయికి చేరింది. బ్రిటీష్‌వారి హయాంలో రాయల్ ఇండియన్ నేవీ పేరిట మనకు పూర్తిస్థాయి నౌకాదళం ఏర్పడింది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత అది భారత నౌకాదళంగా మారింది. ప్రస్తుతం 219 నౌకలు, 213 విమానాలతో ప్రపంచంలో అతి పెద్ద నౌకాదళాల్లో మనది ఏడో స్థానంలో ఉంది. నేడు భారత నావికా దళ దినోత్సవం...ఈ సందర్భంగా ఇండియన్ నేవీ గురించి ప్రత్యేక కథనం...





-నేడు ఇండియన్ నేవీ డే

నౌకాదళంలో కార్వెట్స్, ఫ్రిగేట్స్, డిస్ట్రయర్స్, క్రూయిజర్స్ వంటి అనేక రకాల యుద్ధ నౌకలు ఉంటాయి. అయితే ఒక యుద్ధాన్ని పూర్తిగా మలుపు తిప్పగల సత్తా ఉన్న యుద్ధనౌక..

ఎయిర్‌క్రాఫ్ట్ క్యారియర్: ఎయిర్‌క్రాఫ్ట్ క్యారియర్! అంటే విమాన వాహక యుద్ధనౌక. యుద్ధ విమానాలు నడవాలంటే ఎయిర్‌బేస్ (వైమానిక స్థావరం) కావాలి. వైమానిక స్థావరాల్ని శత్రు దేశానికి సమీపంలో ఏర్పాటు చేసుకుంటేనే యుద్ధ విమానాలు శత్రు దేశం లోపలికి వెళ్లి దాడులు చేయగలుగుతాయి. శత్రువుకు అతి సమీపానికి వెళ్లగల మొబైల్ వైమానిక స్థావరం ఈ క్యారియర్. భారత నౌకాదళ అమ్ములపొదిలో ప్రస్తుతం ఐఎన్ఎస్ విరాట్, ఐఎన్ఎస్ విక్రమాదిత్య అనే రెండు క్యారియర్స్ ఉన్నాయి. అయితే భారతదేశానికి మూడు వైపులా సముద్రం ఉంది. తూర్పున బంగాళాఖాతంలో, పశ్చిమాన అరేబియా సముద్రంలో, దక్షిణాన హిందూ మహాసముద్రంలో మూడు క్యారియర్స్‌ను మోహరించాలనేది ఎప్పటినుంచో భారత నౌకాదళం లక్ష్యం. కానీ ఆ లక్ష్యానికి భారత ఎప్పుడూ ఆమడదూరంలోనే ఆగిపోతూ వస్తోంది.

ఐఎన్ఎస్ విక్రాంత్: భారత మొదటి క్యారియర్ ఐఎన్ఎస్ విక్రాంత్... ఇది 1961లో మన నౌకాదళంలోకి ప్రవేశించింది. 1971లో పాకిస్థాన్‌తో జరిగిన యుద్ధంలో కరాచీ హార్బర్‌ను అష్ట దిగ్బంధం చేసి భారతకు ఘన విజయం సాధించిపెట్టడంలో దీని పాత్ర ప్రధానమైనది. ఆ తర్వాత 1987లో ఐఎన్ఎస్ విరాట్ క్యారియర్ కూడా భారత నౌకాదళంలో చేరింది. పదేళ్లపాటు ఈ రెండు క్యారియర్లూ కలిసి నౌకాదళానికి సేవలందించాయి. అయితే విక్రాంత్ పాతబడిపోయి 1997లో రిటైరవ్వడంతో చాలాకాలంపాటు ఒక క్యారియర్‌తోనే నౌకాదళం నెట్టుకొచ్చింది. 2013లో రష్యా నుంచి కొనుగోలు చేసిన ఐఎన్ఎస్ విక్రమాదిత్య కూడా తోడవ్వడంతో ఇప్పుడు మళ్లీ రెండు క్యారియర్లు నడుస్తున్నాయి. కానీ విరాట్ పాతబడిపోవడంతో త్వరలోనే అది రిటైర్ కాబోతోంది. భారత దేశీయంగా నిర్మిస్తున్న ఐఎన్ఎస్ విక్రాంత్ (మళ్లీ అదే పేరుతో) 2018లోగానీ అందుబాటులోకి రాదు. వచ్చినా వెంటనే సేవలకు సిద్ధంగా ఉండదు. దీంతో భారత మళ్లీ ఒక క్యారియర్‌తో సరిపెట్టుకోవాల్సి వస్తుంది.

పొంచివున్న పొరుగు ముప్పు: భారతకు ప్రధాన శత్రు దేశాలైన పాకిస్థాన్, చైనాల వద్ద గతంలో ఒక్క క్యారియర్ కూడా ఉండేది కాదు. అయితే ఇటీవల చైనా లియావోనింగ్ పేరిట ఒక క్యారియర్‌ను సమకూర్చుకుంది. దేశీయంగా మరో క్యారియర్‌ను తయారుచేసే పనిలో నిమగ్నమయింది. భవిష్యత్తులో మరిన్ని క్యారియర్లను కూడా నిర్మించాలని భావిస్తోంది. ప్రస్తుతం పది క్యారియర్లతో అతి శక్తిమంతమైన నేవీగా ఉన్న అమెరికాకు దీటుగా తయారవ్వాలన్నది చైనా దీర్ఘకాలిక లక్ష్యం. ప్రస్తుతం పాక్ వద్ద క్యారియర్లేవీ లేనప్పటికీ భవిష్యత్తులో చైనా క్యారియర్లు పాతబడ్డాక అవి పాక్‌కు చేరే అవకాశాల్ని తోసిపుచ్చలేం. మరోవైపు, ఐఎన్ఎస్ విక్రాంత్ తర్వాత ఐఎన్ఎస్ విశాల్ పేరిట ఒక భారీ క్యారియర్‌ను నిర్మించడానికి భారత ప్రయత్నాలు చేస్తోంది. 2025 నాటికి దీనిని సిద్ధం చేయాలనేది ప్రణాళిక.

ప్రస్తుత పరిస్థితి: భారత్ ప్రస్తుతం నడుపుతున్న ఐఎన్ఎస్ విరాట్ యుద్ధనౌకపై మోహరించి ఉండే సీ హ్యారియర్ విమానాలు చాలా పాతకాలానివి. చాలా దేశాల్లో సీహ్యారియర్లు రిటైర్ కాగా భారత నౌకాదళం మాత్రం వాటిని ఇప్పటికీ నడుపుతోంది. వాటి రేంజ్ 1,000 కిలోమీటర్లు మాత్రమే. అంటే యుద్ధనౌకపై నుంచి అవి 500 కిలోమీటర్లు మాత్రమే వెళ్లి దాడి చేయగలవు. అంతకంటే ఎక్కువ దూరం వెళ్లాలంటే అవి వేరేచోట ల్యాండ్ కావాల్సి ఉంటుంది. భారత్ తాజాగా సమకూర్చుకున్న ఐఎన్ఎస్ విక్రమాదిత్యపై మోహరించి ఉండే మిగ్-29కె విమానాలు వీటి కంటే శక్తిమంతమైనవి. వాటి రేంజ్ 2,000 కిలోమీటర్ల వరకూ ఉంటుంది. దీనివల్ల శత్రుదేశం లోపలికి వెళ్లి దాడులు చేయడానికి వీలవుతుంది.

అయితే చైనా క్యారియర్ లియావోనింగ్‌పై మోహరించే జె-15 యుద్ధ విమానాల రేంజ్ 3,500 కిలోమీటర్లు. వాటి వేగం కూడా మిగ్-29కె కంటే ఎక్కువ. 3,700 కిలోమీటర్ల రేంజ్ కలిగిన ఫ్రెంచ్ రాఫెల్ యుద్ధ విమానాల కొనుగోలు ద్వారా ఈ లోటును పూడ్చుకోవాలని భారత భావించింది. భవిష్యత్తులో రాఫెల్ నౌకాదళ వెర్షన్‌ను ఫ్రాన్స్ నుంచి కొనుగోలు చేయాలని, లేదా టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్‌తో దేశీయంగా వాటిని నిర్మించాలని ప్రణాళికలు రచించింది. కానీ ఒప్పందం ఇబ్బందుల్లో పడడం, ఫ్రాన్స్ నుంచి భారత కొనే విమానాల సంఖ్య తగ్గిపోవడంతో ఈ ప్రణాళికలు అనుమానంలో పడ్డాయి. దీంతో, దేశీయంగా రూపొందించిన ఎల్‌సీఏ (తేజస్) విమానాన్ని నౌకాదళ అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్ది క్యారియర్లపై మోహరించే యత్నాలు జరుగుతున్నాయి.

భారత్-అమెరికా చర్చలు: యుద్ధ విమానాలు టేకాఫ్ కావాలంటే వాటికి పొడవయిన రన్‌వేలు అవసరమవుతాయి. కానీ యుద్ధ నౌకలపై అంత జాగా ఉండదు. అందువల్ల యుద్ధ నౌకలపై నుంచి విమానాల్ని గాలిలోకి లేపడానికి, ల్యాండ్ చేయడానికి స్కైజంప్, స్టోబార్, వీటీవోఎల్, ఎస్‌టీవోవీఎల్, కాటోబార్ వంటి వివిధ రకాల టెక్నాలజీలు వాడుతుంటారు. భారత క్యారియర్ ఐఎన్ఎస్ విక్రమాదిత్యలో స్టోబార్ (షార్ట్ టేకాఫ్ బట్ అరెస్టెడ్ రికవరీ) టెక్నాలజీని వినియోగిస్తున్నారు. ఇందులో రన్‌వే బల్లపరుపుగా ఉండకుండా, చివర్లో ఎత్తుగా ఉంటుంది. దీనివల్ల విమానం పొట్టి రన్‌వేపైనే గాలిలోకి ఎగరగలుగుతుంది. ల్యాండింగ్‌లో మాత్రం అరెస్టింగ్ వైర్లను ఉపయోగిస్తారు. నౌకపై దిగిన విమానాన్ని ఈ వైర్లు పట్టుకుని ఎక్కువ దూరం ముందుకు వెళ్లకుండా నిలువరిస్తాయి. ఈ విషయాల్లో అమెరికా ఆధునిక టెక్నాలజీని వినియోగిస్తోంది. దీంతో, భవిష్యత్తులో సంయుక్తంగా క్యారియర్లను నిర్మించే విషయమై భారత, అమెరికా చర్చిస్తున్నాయి.

భారత నావికాదళ ప్రత్యేకతలు:

భారతదేశ త్రివిధ దళాల్లో నావికాదళం ఒకటి. వేల కిలోమీటర్ల సాగరతీరం ఉన్న మన దేశంలో సముద్ర మార్గం గుండా పొంచిఉండే ముప్పును సమర్థంగా ఎదుర్కొనేందుకు ఇది సర్వదా సిద్ధంగా ఉంటుంది. భారత నావికాదళం అమ్ములపొదిలో అత్యంత కీలకమైనవి యుద్ధనౌకలు, జలాంతర్గాములు. సముద్రజలాల మీద, లోపల కూడా పహారా కాస్తూ రక్షణ రంగంలో ప్రముఖపాత్ర పోషిస్తున్నాయి. ఇంతటి కీలకమైన జలాంతర్గాముల నిర్మాణం ఎలా ఉంటుంది? ఇవి ఎలా పనిచేస్తాయి? యుద్ధనౌకలు ఏం చేస్తాయి? భారత జలాంతర్గాములు, యుద్ధనౌకల ప్రత్యేకతలేమిటి? తెలుసుకుందాం...

సుదీర్ఘ తీర రేఖ: భారతదేశం ఒక ద్వీపకల్పం. భారత తీరరేఖ పొడవు 7516.6 కిలో మీటర్లు (చుట్టూ ఉండే దీవులతో కలిపి). ప్రధాన భూభాగం, సముద్రాన్ని కలిపే తీరం పొడవు 6,100 కి.మీ. సముద్రం మీదుగా వచ్చే విపత్తులను, శత్రువుల దాడులను సమర్థంగా ఎదుర్కోవడానికి భారత నావికాదళం సిద్ధంగా ఉంది. నావికాదళానికి యుద్ధ నౌకలు గుర్రాలైతే.. **జలాంతర్గాములు (సబ్‌మెరైన్‌లు):** రోబోల వంటి తిమింగలాలు. ఇవి శత్రువులకు కనిపించకుండా కొన్ని నెలల పాటు నీటిలో మునిగి ఉండగలవు. కొన్ని సంవత్సరాలపాటు ఇంధనాన్ని తిరిగి నింపాల్సిన అవసరం లేని న్యూక్లియర్ జలాంతర్గాములను కూడా కనుక్కుంటున్నారు.

జలాంతర్గామి (సబ్‌మెరైన్): జలాంతర్గామి నీటి ఉపరితలంపైనే కాకుండా.. నీటి అడుగు భాగాన కూడా ప్రయాణిస్తుంది. వేగంగా, నిశ్శబ్దంగా నీటిలో ప్రయాణించే ఈ సబ్‌మెరైన్‌లు.. శత్రువులకు చెందిన నౌకలను, విమాన వాహకనౌకలను, జలాంతర్గాములను కూడా ధ్వంసం చేస్తాయి. క్షిపణి ప్రయోగ వేదికలుగా, పరిశోధన శాలలుగా, పర్యటక వాహనాలుగా కూడా ఉపయోగపడతాయి.

నిర్మాణం: జలాంతర్గామి ఒక పెద్ద స్తూపాకార నిర్మాణం. దీని రెండు చివరలు అర్ధగోళాకారంలో ఉంటాయి. మధ్య భాగంలో పొడవాటి స్తూపాకార నిర్మాణం (టవర్) ఉంటుంది. దీనిలో ప్రధానంగా సమాచార వ్యవస్థ, పెరిస్కోప్ సెన్సింగ్ (గుర్తించే) పరికరాలు ఉంటాయి. సబ్‌మెరైన్ దిశను మార్చేందుకు చేప మొప్పలను పోలిన నిర్మాణాలుంటాయి.

జలాంతర్గామిలోని బ్యాలస్ట్ ట్యాంకులను సముద్రపు నీటితో నింపితే అది పూర్తిగా నీటిలో మునిగి ప్రయాణిస్తుంది. ట్యాంకులను ఖాళీ చేసి గాలితో నింపితే నౌకలా పూర్తిగా నీటిపైకి తేలుతుంది. పాక్షికంగా గాలితోనూ, నీటితోనూ నింపితే సబ్‌మెరైన్ సగం మునిగి, సగం తేలుతుంది. పూర్తిగా మునిగినప్పుడు దాని సాంద్రత పెరుగుతుంది. ట్యాంకులు గాలితో నిండినప్పుడు సాంద్రత తగ్గిపోతుంది.

సైనికులకు ఆక్సిజన్ ఎలా? నీటిలో మునిగి ఉండే సబ్‌మెరైన్‌లలోని సైనికులు తమకు కావాల్సిన ఆక్సిజన్‌ను నీటిని విద్యుత్ విశ్లేషణం (ఎలక్ట్రాలిసిస్) చేయడం ద్వారా పొందుతారు. ఆధునిక న్యూక్లియర్ ఆధారిత సబ్‌మెరైన్‌లు న్యూక్లియర్ రియాక్టర్లను కలిగి ఉంటాయి. ఇవి సబ్‌మెరైన్‌కి కావాల్సిన విద్యుత్తును సరఫరా చేస్తాయి. కొన్ని కిలోల రేడియోధార్మిక ఇంధనం కొన్ని సంవత్సరాల వరకు సబ్‌మెరైన్‌లను నడిపించగలదు. అందులోని సైనికులు సముద్రపు నీటిని శుద్ధిచేసి తాగునీటిని సమకూర్చుకుంటారు.

జలాంతర్గాముల ప్రయాణానికి గైరోస్కోప్ ఆధారిత జడత్వ మార్గదర్శనం (ఇనర్షియల్ గైడెన్స్), పెరిస్కోప్, శాటిలైట్ ఆధారిత జీపీఎస్ వ్యవస్థ, సోనార్, రాడార్లు తోడ్పడతాయి.

ఇతర సబ్‌మెరైన్ల నుంచి ప్రయోగించిన క్షిపణులు (మిస్సైల్స్), సముద్రంలో దాచిన మందుపాతరలు, సబ్‌మెరైన్‌లలో జరిగే పేలుళ్లు, అగ్ని ప్రమాదాలు సబ్‌మెరైన్లను ధ్వంసం చేస్తాయి.

భారత్ బలగం: ప్రస్తుతం భారతదేశంలో 15 సబ్‌మెరైన్లు మాత్రమే ఉన్నాయి. వీటి సంఖ్యను 2020 నాటికి 21కి పెంచాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఉన్న సబ్‌మెరైన్లలో 9 కిలోక్లాస్ (డీజిల్-ఎలక్ట్రిక్) రకానికి, 4 జర్మనీ తయారీ (హెచ్‌డీడబ్ల్యూ) రకానికి చెందినవి. ఒకటి రష్యా నుంచి అద్దెకు తెచ్చిన 'అకుల' రకానికి చెందిన కేంద్రక శక్తి ఆధారిత న్యూక్లియర్ పవర్డ్ సబ్‌మెరైన్ (ఎస్ఎస్ఎన్). భారత్ దేశీయ పరిజ్ఞానంతో అభివృద్ధి చేసిన తొలి న్యూక్లియర్ జలాంతర్గామి 'ఐఎన్ఎస్-అరిహంత్'ను ప్రస్తుతం సముద్రంలో పరీక్షిస్తున్నారు.

భారత ప్రభుత్వ రక్షణ రంగ సంస్థ మజగావ్ డాక్ షిప్‌బిల్డర్స్ లిమిటెడ్ (ఎండీఎల్) ముంబై, స్కార్పియన్ తరగతికి చెందిన 'కల్వరి' అనే సబ్‌మెరైన్‌ని అభివృద్ధి చేస్తోంది. దీన్ని ఇటీవల జల ప్రవేశం చేయించి విస్తృతంగా పరీక్షిస్తున్నారు. ప్రాజెక్ట్ 75లో భాగంగా 2020 నాటికి నావికా దళానికి ఇలాంటివి మరో ఐదింటిని సమకూర్చనున్నారు.

ప్రధాన యుద్ధ నౌకలు:

ఐఎన్ఎస్ విక్రమాదిత్య: ఇది అతిపెద్ద యుద్ధ వాహక నౌక. ఒకేసారి 36 యుద్ధ విమానాలను తీసుకెళ్లగలదు. 1987లో నిర్మించిన ఈ నౌక యూఎస్ఎస్ఆర్, రష్యా దేశాల్లో సేవలందించి 2014లో భారత్‌కు చేరింది. దీన్ని ప్రధానమంత్రి నరేంద్రమోదీ 2014 జూన్ 14న భారత నావికా దళానికి అంకితం చేశారు.

ఐఎన్ఎస్ విక్రాంత్: భారత్ నిర్మించిన తొలి యుద్ధ విమాన వాహక నౌక ఐఎన్ఎస్ విక్రాంత్. దీన్ని కొచ్చిన్ షిప్‌యార్డ్ లిమిటెడ్ నిర్మించింది. 2013 ఆగస్టులో ఇది జలప్రవేశం చేసింది.

ఐఎన్ఎస్ చక్ర: సంప్రదాయ జలాంతర్గామికి భిన్నంగా న్యూక్లియర్ శక్తితో పనిచేసే ఐఎన్ఎస్ చక్ర సబ్‌మెరైన్‌ని రష్యా నుంచి 10 సంవత్సరాల కాలం పాటు లీజుకు తీసుకున్నారు. దీన్ని 2012 ఏప్రిల్‌లో భారత నావికా దళానికి అప్పగించారు. ఇది శత్రు నౌకలను వేటాడి, చంపే (హంట్ అండ్ కిల్) రకానికి చెందింది.

ఐఎన్ఎస్ కల్వరి: భారత్‌లో తయారైన తొలి స్కార్పియన్ రకానికి చెందిన సబ్‌మెరైన్. దీన్ని ఫ్రాన్స్ సహకారంతో మజగావ్ డాక్ లిమిటెడ్ తయారు చేసింది. 2020 నాటికి ఈ తరహాకి చెందిన మరో 5 జలాంతర్గాములను నిర్మించనున్నారు. ఇది సముద్రం లోపల 50 రోజులపాటు సుమారు 12,000 కి.మీ. దూరం ప్రయాణిస్తుంది. 2015 ఏప్రిల్ 6న దీన్ని జలప్రవేశం చేయించారు. 2016 జూన్ నాటికి భారత నావికాదళంలో చేరింది.

ఐఎన్ఎస్ అరిహంత్: విశాఖపట్నంలోని నేవీ షిప్ బిల్డింగ్ సెంటర్ దేశీయ పరిజ్ఞానంతో నిర్మించింది. ఇది న్యూక్లియర్ శక్తితో నడిచే తొలి బాలిస్టిక్ మిస్సైల్ సబ్‌మెరైన్. దీన్ని నడిపించేందుకు వాడే 83 మెగా వాట్ల శక్తి ఉన్న ప్రెషరైజ్డ్ వాటర్ రియాక్టర్ (పీడబ్ల్యూఆర్)ని బాబా అటామిక్ రిసెర్చ్ సెంటర్(బార్క్) కల్పకంలో అభివృద్ధి చేశారు.

ఐఎన్ఎస్ విశాఖపట్నం: భారతదేశ అత్యధిక శక్తిమంతమైన, భయానక విధ్వంసకారి (డెస్ట్రోయర్). దీన్ని 2015 ఏప్రిల్ 21న నావికా దళాధిపతి అడ్మిరల్ ఆర్.కె.ధోవన్ భార్య మిను ధోవన్ ముంబైలో జలప్రవేశం చేశారు. 2018 నాటికి నావికాదళంలో చేరనుంది. దీనిలో ఉపరితలం నుంచి ఉపరితలానికి ప్రయోగించే సూపర్‌సోనిక్ క్షిపణులు, ఉపరితలం నుంచి గగన తలానికి ప్రయోగించే బరాక్-8 క్షిపణులను అమరుస్తారు. భారతదేశంలో ఉత్పత్తి అయిన ఉక్కుతో డైరెక్టరేట్ ఆఫ్ నావల్ డిజైన్ దీన్ని రూపొందించింది.

ఐఎన్ఎస్ అస్త్రధరణి: దీన్ని ఎన్ఎస్‌టీఎల్ తయారు చేసింది. ఇది ఆయుధాలను నీటిలో పరీక్షించేందుకు, తిరిగి వాటిని పొందేందుకు ఉపయోగపడుతుంది. తొలిసారిగా ప్రైవేటు షిప్‌యార్డ్‌లో తయారైన యుద్ధనౌక. ఇది 2015 అక్టోబరు 6న విశాఖపట్నంలో జల ప్రవేశం చేసింది.

ఐఎన్ఎస్ చక్ర: సంప్రదాయ జలాంతర్గామికి భిన్నంగా న్యూక్లియర్ శక్తితో పనిచేసే ఐఎన్ఎస్ చక్ర సబ్‌మెరైన్‌ని రష్యా నుంచి 10 సంవత్సరాల కాలం పాటు లీజుకు తీసుకున్నారు. దీన్ని 2012 ఏప్రిల్‌లో భారత నావికా దళానికి అప్పగించారు. ఇది శత్రు నౌకలను వేటాడి, చంపే (హంట్ అండ్ కిల్) రకానికి చెందింది.







మనసుని ఆహ్లాదకరమైన ఆలోచనలతో నింపితే జీవితం సుఖమయం అవుతుంది - విల్కిన్స్

సమయాన్ని సరిగా వినియోగించుకోలేని వ్యక్తులు ఏ రంగంలోనూ విజయం సాధించలేరు - షేక్స్‌స్పియర్

వింతలు- విడ్డూరాలు




డైనోసార్లలో సుమారు **700** జాతులు ఉండేవని అంచనా!

Dianosaur



రాక్షసబల్లులు 20 కోట్ల నుంచి ఆరు కోట్ల సంవత్సరాల కిందట ఉండేవి. అప్పుడు భూమి మీద వీటిదే రాజ్యం. భూమి వాతావరణం వేగంగా మారిపోయినందువల్లే ఇవి అంతరించాయి.

collected / dr.seshagirirao(srikakulam)



నీలం, కెంపు రాళ్లకన్నా వజ్రం 140 రెట్లు దృఢంగా ఉంటుంది!



'డిన్నర్' అనే పదం ఫ్రెంచ్ పదం డిస్నర్ నుంచి పుట్టింది. దానికి అర్థం అల్పాహారం (బ్రేక్‌ఫాస్ట్). కానీ దాన్నిప్పుడు మనం 'రాత్రి భోజనం' అనే అర్థంలో వాడుతున్నాం.





అదో దీవి... ఒకప్పుడు నిండా జనం... పదంతస్తుల మేడలు... కానీ ఇప్పుడు ఎవరూ లేరు... ఎందుకు? ఏమిటా కథ?

దూరం నుంచి చూస్తే భారీ యుద్ధనౌకలా కనిపిస్తుంది. దగ్గరికెళితే కానీ అదో దీవని తెలీదు. అదే 'గుంకాంజిమా' ఐలాండ్. జపాన్ భాషలో యుద్ధనౌక అని అర్థం. యునెస్కో, ప్రపంచ వారసత్వ సంపద గుర్తింపు పొందిన దీన్నంతా దెయ్యాల దీవి అని పిలుస్తారు. ఎందుకో తెలుసుకోవాలంటే మొదట దీని కథాకమామిషు తెలియాలి.

- నాగసాకి నగరానికి దగ్గర్లో ఉన్న ఈ చిన్న దీవి సుమారు 16 ఎకరాల స్థలంలో విస్తరించి ఉంది.
- ఈ దీవి నిండా బహుళ అంతస్తుల భవనాలే కనిపిస్తాయి. అయితే ఇప్పుడు జనాబా మాత్రం ఒక్కరు కూడా ఉండరు.
- దీంట్లో ఒకప్పుడు బొగ్గు గనులు ఉండేవి. దాంట్లో పనిచేయడానికి వేలాది కార్మికులు నివసించేవారు. మొదట 1887లో దీంట్లో బొగ్గు నిక్షేపాలు పుష్కలంగా ఉన్నట్టు తెలిసింది. తవ్వకాలు మొదలయ్యాయి. ఇందులో పనిచేసే వారి సంఖ్య 6వేలకు చేరింది. దీవి చాలా చిన్నది కావడంతో పదంతస్తుల భవనాలు నిర్మించి కంపెనీలు ఉద్యోగులకు వసతి కల్పించాయి. దుకాణాలు, రెస్టారెంట్లు, పాఠశాలలు ఇలా అన్ని సౌకర్యాలతో ఇది కళకళలాడేది. ఈ దీవి చుట్టూ సురక్షితమైన ఓ గోడ కూడా ఉండేది. అప్పట్లో ప్రపంచంలోనే ఎక్కువ జనసాంద్రత కల్గిన ప్రాంతంగా ఇది రికార్డు కొట్టింది.
- కానీ 1974 కల్లా దీంట్లో బొగ్గు నిల్వలు పూర్తిగా తగ్గిపోయాయి. ప్రజలంతా ఈ దీవిని వదిలి వెళ్లిపోవడంతో ఇళ్లన్నీ పాడుబడ్డాయి. అప్పటి నుంచీ దీన్నంతా 'దెయ్యం దీవి' అని పిలుస్తున్నారు.
- గత కొన్నేళ్ల వరకు ఈ దీవిని ఎవరూ తొంగి చూడలేదు. అయితే 2009 నుంచి పర్యటక ప్రాంతంగా అభివృద్ధి చేశారు. ప్రపంచ వారసత్వ గుర్తింపు కూడా వచ్చింది. ఇప్పుడు రోజూ వందలాది దేశదేశాల యాత్రికులు ఈ దీవిని సందర్శిస్తున్నారు.



కురిసింది వాన... చీకటిలోన...!

ఉరుములంటే ఉగాండావాసులకి అస్సలు భయంలేదు. ఏమంటే ఏడాదికి 250 సార్లకు పైగా అక్కడ మేఘాలు గర్జిస్తూనే ఉంటాయి.

* హవాయి ద్వీపంలోని వాయలీలే పర్వతంమీద ఏడాదిలో 350 రోజులూ వర్షమే. అదే చిలీలోని అటకామా ఎడారిలో కలామా దగ్గరయితే దాదాపు 400 సంవత్సరాలపాటు ఒక్క చినుకూ పడలేదు.

India

ప్రస్తుతం దేశవ్యాప్తంగా సుమారు 60 వేల విడాకుల కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. ఇటీవలికాలంలో ఏటా సగటున 7,500 కేసులు ముంబైలోనూ, 9000 ఢిల్లీలోనూ, 3000 బెంగళూరులోనూ నమోదవుతున్నాయి




Divorce cases in India

✤ ప్రపంచవ్యాప్తంగా కేవలం ఒక్కరోజులో

30 మీటర్ల

తీరప్రాంతం కనుమరుగవుతోంది!







డాల్ఫిన్లు నీటిపై 20 అడుగుల వరకు ఎగరగలవు.

తనకి తాను యజమాని కాలేని మనిషి ఎన్నటికీ స్వతంత్రుడు కాలేడు - ఎపిక్టిలస్

కథ

గోదావరి తీరం కథలు

గోపాలరావు పేరు వింటే ఆ ఊళ్లో పసిపిల్లలు పాలు తాగరు. ఆడవాళ్లు వీధి ముఖం చూడరు. అతనికో అందాల కూతురు ఉంది. కుందనపు బొమ్మ. పేరు అమ్మడు. అమ్మడనేది ముద్దుపే ర్లెండి. కాలేజీలో డిగ్రీ రెండో సంవత్సరం చదువుకుంటోంది. తల్లిలేని పిల్ల. ఒక రోజు ఓ కొంటె కుర్రాడొకడు ఆమె క్లాసులోంచి బైటకొస్తుంటే ఎదురుగా వెళ్లి అమ్మడిని ఢీ కొట్టాడు. అంతే ఆ వార్త అమ్మడు తండ్రి గోపాలరావు చెవిన పడేసింది. ఆ సాయంకాలం అరుగంట లకు ఆ విద్యార్థి వీపంతా తాటలు లేచింది.



తనదాకా వస్తేగానీ

ఆ రోజు మొదలు ఆ పిల్లవైపు కన్నెత్తి చూడగల మగధీరుడు లేకుండా పోయాడు.


నరుడికి నాలుగు కాపాలాలంటారు పెద్దలు. అలాగే దుర్మార్గుడి ఆగడాలకు కూడా పాపం పండేవరకూ అని చెబుతారు. అలాగని అంతా అదేదో నీతి కథలోలాగ ధర్మం జయించి అధర్మం మట్టిలో కలిసిపోతుందనుకునేరు సుమా! పాపీ చిరాయువని అన్నారు మరికొందరు పెద్దలు.

ఒకరోజు ఎడతెరపి లేకుండా వర్షం కుండపోతగా ఆకాశానికి చిల్లుపడిందా అన్నట్లు...మినిస్టర్‌గారి చవకబారు ఉపన్యాసం తాలూకు ధారలా వచ్చేస్తోంది పగలే చీకటి వ్యాపించినట్లయింది. కాలేజీలో క్లాసులు క్యాన్సిల్ చేశారు. అమ్మడు తిరిగి వస్తూ వర్షం తగ్గేదాకా స్నేహితురాలి ఇంటి దగ్గర ఆగిపోయింది. పెందరాళే ఇంటికెళ్దామని ఎంత ప్రయత్నించినా వాన తగ్గలేదు. అమ్మడు స్నేహితురాలు ఈ రాత్రికి తమ ఇంటి దగ్గరే ఉండిపొమ్మని అడిగింది.

గోపాలరావు ఇంటి దగ్గర కూతురి రాక కోసం కాలుగాలిన పిల్లిలా తిరుగుతున్నాడు. నమ్మినబంటు సోపుల్ని దగ్గరకు పిల్చి 'ఒరేయ్! అమ్మాయిగారు పొద్దున్ననగా పోయింది. ఈ పాటికి తిరిగొచ్చేసేయాలి. కొద్దిగా దాని ఆచూకీ తెలుసుకుని తొందరగా కూడా వెంటబెట్టుకొచ్చెయ్! మళ్లీ దార్లో ఏ కల్లు కొట్టో కనబడితే అక్కడాగితే రే నీ పీక తెగ్గోసి సింహద్వారానికి ఏలాడ గట్టించేత్తా! అంటూ హుకుం జారీ చేశాడు గోపాల్రావ్.

అమ్మడి కోసం బయల్దేరిన సోపులికి కల్లుకొట్టు కరుణించిన దేవతలా కనిపించింది. దగ్గరకి రమ్మన్నట్లు కన్నుగొట్టినట్లయింది. అంత చలిలో వేడి కోసమన్నా తాగాలనిపించి దగ్గరున్నది పదిరూపాయలదీ తాగేశాడు. తూలిపోతూ ఊడుతున్న లుంగీ సర్దుకుంటూ వానలో తడుస్తున్నాడు. కంఒద్దిగా వర్షం తగ్గుముఖం పట్టింది. అలాగని జడి పడటం మాత్రం మానలేదు. కొంతదూరం వెళ్లే టప్పటికి అమ్మడు వాడికి ఎదురుగా సదురూ బెదురూ లేకుండా వస్తూ కనిపించింది. సోపులు పట్టరాని ఆనందంతో రండమ్మాయిగో...రూ! త...తవురి కో...కోసం నాన్నగోరు...అంపారు...అంటూ ముద్దుముద్దుగా మత్తు మత్తుగా మందు మజాలో తేలిపోతూ, కళ్లు వాలిపోతూ మాట్లాడుతున్నాడు.

ఆమె దగ్గరకు రాగానే ఆకాశంలో ఢమరుక ధ్వని చేస్తూ మెరుపు మెరిసి దూరంగా ఎక్కడో పిడుగు పడింది. అమ్ము భయంతో వెళ్లి సోపులి గుండెలమీద వాలి తలదాచుకుంది. ఇరువురి వేడి వేడి నిట్టూర్పుల మధ్య కాలం సాగిపోతుంది. అంతే ఆమెకు కోతికి కొబ్బరి చెక్క దొరికినట్లుగా ఎత్తుకుని పక్కనున్న పాడుబడ్డ బంగ్లాలోనికి తీసుకుని చక్కాపోయాడు. దూరం నుంచి కొందరు ఆ దృశ్యాన్ని చూస్తున్నా వాడిని ప్రతిఘటించగల శక్తి లేక నోరు వెళ్లబెట్టుకుని నిలబడిపోయారు. తొందరపడి తామెటువంటి పని చేసినా వాడు పచ్చినెత్తురు తాగుతాడు. కొందరు తమకెందుకీ రంధి అన్నట్లు తలుపులు బిడాయించుకుని కిటికీల గుండా సందుల్లోంచి చూడసాగారు.



శీలాన్ని పోగొట్టుకున్న అమ్మడు బొట్టు చెరిగి, బట్టలు చిరిగి, చెదిరిన కుంకుమతో భారంగా నడుస్తూ ఇంటికెళ్లింది. ఎదురుగా గోపాలరావు కనిపించాడు అమ్మడు రూపుదాల్చిన శోక దేవతలా అతడికి కనిపించింది. అతడు ఏదో జరగరానిది జరిగి ఉంటుందని భావించాడు. పరుగున వెళ్లి తండ్రి గుండెల్లో తలదాచుకుని కుళ్లి కుళ్లి ఏడుస్తూ నాన్నా! నాన్నా! వాడు వాడు న...న్ను అంటూ ఆపై మాటలు చెప్పడానికి గొంతు పెగల్లేదు. ఆమె కంటతడి ఆగలేదు. పరిస్థితి సాంతం అర్థం చేసుకోవడానికి గోపాలరావుకు అట్టే సేపు పట్టలేదు. అమ్మడిని లోనికి వెళ్లమని సైగచేశాడు.

పిడికిలి బిగుసుకుంది. కళ్లు చింతనిప్పులయ్యాయి. వేగంగా ఇంట్లోకి నడిచి తన డ్రాయర్ సొరుగులో ఉన్న రివాల్వర్ తీశబూడు. బుల్లెట్స్ నింపాడు. చీకట్లో కోపంతో కలిసిపోయాడు. అరగంటలో తిరిగి వచ్చేశాడు. అంతే! సోపులు ప్రాణాలు గోపాలరావు ఈ అనంతవాయువుల్లో కలిపేశాడన్నమాట. రివాల్వర్ డ్రాయర్ సొరుగులో పెట్టాడు. కూతురి గదిలోకి వెళ్లేటప్పటికీ ఊహించని దృశ్యం సాక్షాత్కరించింది. అప్పికే అమ్మడు ఫ్యాన్‌కి చీర కొంగు కట్టి పీకకు ఉరి పోసుకుని ప్రాణం పోయి అచేతనంగా వ్రేలాడుతూ కనిపించింది. దూరంగా క్రిందికి తన్నబడిన ముక్కాలి పీట వెక్కిరిస్తూ దర్శనమిచ్చింది. దిక్కులు పిక్కటిల్లేలా...అమ్మడూ! ఎంత పని చేశావు! అంటూ అరిచాడు. అప్పటికిగాని గోపాలరావుకి తను ఎంత మంది ఆడ కూతుళ్ల శీలాలతో ఆడుకున్నదీ జ్ఞప్తికి రాలేదు.



–డా. మంతెన సూర్యనారాయణ రాజు

ఎన్నికలంటే రాయతీల వరాల జల్లులు దిద్దుకోలేని పెద్ద తప్పు

గ్రేటర్ హైద రాబాద్ వాసులకు ప్రభుత్వం వరాలు ప్రకటించింది, సాధారణ, మధ్యతరగతి వర్గాలకు ఆస్తిపన్ను రూ. 1200 లోపు ఆస్తిపన్ను చెల్లింపుదారులు ఇక నుంచి కేవలం రూ.101 చెల్లిస్తే సరిపోతుంది. దీంతో మొత్తం అయిదు లక్షల పైన కుటుంబాలకు పాత బకాయిలతో దాదాపు రూ.86 కోట్లమేర ప్రయోజనం చేకూరనుంది. గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ ఎన్నికలను పురస్కరించుకొని ప్రభుత్వం గ్రేటర్ వాసులపై వరాల జల్లు కురిపించింది. అందుకు ప్రభుత్వం ఉత్తర్యులు జారీ చేసింది. ఇల్లు అలకగానే పండగ కాదు అన్నట్లు, మన ముఖ్య మంత్రి గారు ఇంకోటి గుర్తు పెట్టుకోవాలి. ఇలా రాయతీలు ప్రకటిస్తే రేపు రాష్ట్రంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా ఇలాగే రాయతీలు ఇస్తూ పోతూ ఉంటే అప్పుడు తెలంగాణా ధనిక రాష్ట్రం కాస్తా నిధుల కొరతతో పురోగతి లేని రాష్ట్రం అవటం తథ్యం. ప్రజలకి కూడా ఎన్నికలంటే ప్రభుత్వ రాయతీల రాజకీయ వరాల జల్లులు అని భావిస్తారు, ఆశిస్తారు. రాజకీయ లబ్ధికి రాయతీలు ఇవ్వటం అంటే పార్టీ అభివృద్ధికి అవరోధం కల్పించటం అవుతుంది. ఈ బాటన నడిచిన ఎన్నో ప్రముఖ పార్టీలు గతంలో అడ్రస్ లేకుండా పోయాయి.

చామర్తి వెంకట రామ కృష్ణ
1-9-714 /-201 ,హైదరాబాద్ 500044

ఇంటి నుండి పట్నానికి ఎంత దూరం?

అప్పారావు పట్నం నుండి షేరింగ్ కారులో సగం దూరం ప్రయాణించాడు, షేరింగ్ ఆటోలో 18% ప్రయాణించాడు,ఫ్రెండ్ మోటార్ సైకిల్ మీద 19% ప్రయాణించాడు, మిగిలిన ఆరున్నర కిలోమీటర్లు పొలాల గట్ల మీద నడుకుంటూ ఇంటికి చేరాడు ఆ దారిలో ఏ వాహనం నడవవు. అతడి ఇంటి నుండి పట్నానికి ఎంత దూరం?

చామర్తి వెంకట రామ కృష్ణ
1-9-714 /-201
అడిక్మెట్, హైదరాబాద్ 500044

జవాబు::: ఇంటి నుండి పట్నానికి దూరం 50 కిలోమీటర్లు.


రాము, సోముకు ఎన్నెన్ని మార్కులు వచ్చాయి?

రాముకు గణితంలో సోము కంటే 20% ఎక్కువ వచ్చాయి, కాని సోముకు ఇంగ్లీష్ లో రాము కన్నా 15% ఎక్కువ ఇంగ్లీష్ లో వచ్చాయి. ఇద్దరికీ మొత్తం మార్కులు 261 వచ్చాయి. అయితే రాముకు, సోముకు ఒక్కొక్క సబ్జెక్టు లో ఎన్నెన్ని మార్కులు వచ్చాయి?

జవాబు ::: రాముకు గణితంలో 72 ఇంగ్లీష్ లో 60 సోముకుగణితంలో 60 ఇంగ్లీష్ లో 69 మార్కులు వచ్చాయి.

ప్రతిభ, ప్రావీణ్యం, మేథస్సు అనేవి ఎప్పటికయినా బయటపడితీరుతాయి. -సిమర్స్

సూర్య బుడత



పేరు తెచ్చిన తంటా?

వెంకయ్య కి ప్రతీ సంవత్సరం తిరుపతికి వెళ్ళటం ఆనవాయితి, ఒక శుభ ముహూర్తాన స్వామి దర్శనం చేసుకోటానికి కుటుంబంతో తిరుపతికి పయన మయ్యాడు. వీరు వెళ్ళిన రోజు విపరీతమైన జనం గుడికి వచ్చారు, ఆ జనం గుంపులో భార్యకు కొడుకు గోవిందను జాగర్త గా చూసుకో అని అప్పగించాడు, తను కూతురు పద్మతో గుడికి వెళ్లారు. ఆ విపరీతమైన జనం తోపిడిలో తల్లి కొడుకు విడిపోయారు అయినా గోవిందా జాగర్త నన్నే చూస్తూ నడు, తొందర పడి గమ్మున ఎక్కడికి వెళ్ళకు అని మాటి మాటికి తల్లి గోవిందునితో అంటూనే స్వామి దర్సనం చేసుకొన్నారు. ఒక సందర్భంలో ఇద్దరి మద్య దూరం కంటికి కనిపించ నంత దూరం ఏర్పడింది. ఇక దర్శనం కాగానే గుడి ముందు బయటకు వచ్చి గోవిందా గోవిందా అంటూ అరవసాగింది. ఓ పావుగంట తరువాత వెంకయ్య కూతురు పద్మతో గుడి బయటకు వచ్చారు. భార్య ఒక్కతే గోవిందా గోవిందా అంటూ అరుస్తుంటే గుడిలో నుండి బయటకు వచ్చే భక్తులు కూడా గోవిందాకి వంత కలపసాగారు వారి గొవింద స్మరణకి తల్లి కి దుఖం ఆగక ఏడుపు వచ్చింది. భక్తుల గోవిందుని నామం స్మరణకి, వెంకయ్య, కూతురూ గోవిందా నామంకి వంత పాడారు, తరువాత భార్య ద్వారా సంగతి తెలిసి, వెంకయ్య, కూతురు, భార్య ముగ్గురూ ఆ ప్రాంతం లో తిరుగుతూ గోవిందా అంటూ అరుస్తూ గోవిందుని కోసం వెతక సాగారు. ఓ గంట తరువాత మొత్తానికి గోవిందుని వెదికి పట్టుకోగలిగారు. వెంకయ్య, తిరుపతిలో జరిగిన సంఘటన తమ ఊరి వెంకటేశ్వర స్వామి గుడి పూజారికి చెప్పాడు, వెంకయ్యా నీకు ఒక మంచి సలహా ఇస్తాను, ఇక ముందు ఎప్పుడు తిరుపతి కి వెళ్ళాలన్నా ఇంటి నుండి బయలు దేరి, మరల ఇంటికి వచ్చే వరకు మీ అబ్బాయిని గోవిందా బదులు శ్రీనివాస్ అని పిలవండి, ఇంకో ముఖ్య విషయం ఏదైనా రద్దీ ప్రదేశాలకి వెళ్లే ముందుగానే అందరూ ఒక నియమం పాటించాలి, అదేమిటంటే, ఎవరు తప్పిపోయినా ముందుగానే నిర్ణయించుకొన్న ఏదో ఒక ప్రదేశం అది ఒక షాప్, చెట్టు, గేటు, బోర్డు అనుకోని అందరూ వచ్చేవరకు అక్కడే వుండాలి, అంతే గాని ఎక్కడ పడితే అక్కడ ఇతరుల గురించి వెతకకూడదు. అప్పుడు ఎటువంటి భయం, శ్రమ, ఆదుర్దా, టైం వృధా లేకుండా అందరూ చక్కగా ఆనందంగా ఎక్కడికైనా వెళ్ళచ్చు, ఈ సలహా పిల్లకే కాదు పెద్దవాలకి కుడా చక్కగా ఉపయోగ పడుతుంది. ఇక ముందు మీరు చెప్పినట్లే పాటిస్తా పూజారి గారు అని నమస్కారం పెట్టి ఆనందంగా ఇంటికి వెళ్ళాడు వెంకయ్య.

చామర్తి వెంకట రామ కృష్ణ , హైదరాబాద్

ఎన్ని అట్ట పెట్టెలు కావాలి?

ఒక అట్టపెట్టెలో 32 చెప్పులు పెట్టచ్చు, 192 జతల చెప్పులు పెట్టాలంటే ఎన్ని అట్ట పెట్టెలు కావాలి?

జవాబు: 1922 32 = 12

పురుషుల స్త్రీల పిల్లల సంఖ్య ఎంత?

ఒక ఫంక్షన్ లో 72 మంది పాల్గొన్నారు, అందులో పురుషుల కన్నా స్త్రీలు రెండురెట్లు, స్త్రీలకు ఒకటిన్నర రెట్లు పిల్లలు పాల్గొన్నారు. అయితే వారి సంఖ్య విడి విడి గా ఎంత?

జవాబు:: 12 పురుషులు, 24 స్త్రీలు, 36 మంది పిల్లలు

వాన్ లో ఎన్ని గ్లాసులు పెట్టారు?

ఒక రవాణాసరుకు డెలివరీ వాన్ డ్రైవర్ నిర్లక్ష్యానికి, 42 గ్లాసులు పగిలిపోయాయి. అవి ఆ వాన్ లో ఉన్న సరుకు లో 8 శాతం. అయితే ఆ వాన్ బయలు దేరే టప్పుడు మొత్తం ఎన్ని గ్లాసులు పెట్టారు?

చామర్తి వెంకట రామ కృష్ణ
-201 మర్కజ్ మర్యాద అపార్ట్మెంట్స్
అడిక్మెట్, హైదరాబాద్ 500044

జవాబు: 42 8 100 = 525

దారిని చూపండి




కోకో కోలా కథాకమామిషు..!

సమాజంలో కొన్ని సంపన్న వర్గాలు మంచి నీళ్ళు కూడా తాగడం మానేసి కోకోలా తాగుతున్న రోజులివి. మరీ అంతగా కాకపోయిన అన్ని తరగతులవారికీ కోకో కోలా అంటే పిచ్చి! ఈ కూల్ డ్రింక్ లో రసాయన ఎరువులు ఉన్నాయనీ అందువల్ల ఇది తాగితే ప్రమాదమని గతంలో పెద్దస్థాయిలో వార్తలొచ్చాయి. ఈ వార్తల్లో నిజాలున్నప్పటికీ మనం దీనిని తాగడం మానలేదు. ప్రపంచం మొత్తాన్ని ఇంత తీవ్రంగా బానిసలుగా చేసుకున్న ఈ శీతలపానియాన్ని డాక్టర్ జాన్ స్టిత్ పెంబర్ టన్ (1830–1888) అనే ఆయన కనిపె ట్టాడు. ఈయనది అమెరికాలోని అట్లాంటా లో ఉన్న జార్జియా టౌన్. వృత్తి రీత్యా ఫార్మాసిస్ట్ అ యిన పెంబర్టన్ రకర కాల పానియాలను తయారు చేస్తుండేవాడు. కోకా ఆకులను ఉపయోగించి అతడు తయారు చేసిన ఫ్రెంచ్ వైన్ ఆ రోజుల్లో చాలా ఆదరణ పొందింది. అయితే 1885లో అట్లాంటాలో ఫ్రెంచ్ వైన్ వంటి మత్తుపానియాలను నిషేధించారు. దాంతో పెంబర్టన్ రాబడిపోయింది. అప్పుడతడు మత్తు స్వభావం లేని కొత్త పానియాన్ని కనిపెట్టాలని నిశ్చయించుకున్నాడు. ఆ తర్వాత అతడు కోకా ఆకులకు, కోల నట్ను కలిపి, దానికి చక్కెర, సిట్రిక్ ఆసిడ్ మరికొన్ని సుగంధ ద్రవ్యాలను జత చేసి మే 8, 1886న కోకో కోలాను తయారు చేసి అమ్మడం మొదలె ట్టాడు. ఎంతో ప్రసిద్ధి పొందిన ఈ పానియాన్ని అతడు ఫ్రాంక్ రాబిన్సన్, డేవిడ్రో అనే మిత్రు లతో కలిసి తయారు చేసి అమ్మ డం మొదలెట్టడు. ఆ తర్వాత ఆ మిత్రులతో గొడవ రావడంతో కోకా కోలా ఫార్ములాను వాళ్ళకు అమ్మే శాడు. ఇప్పుడు మనం తాగుతు న్న కోకో కోలాకు, పెంబర్టన్ ఒరిజినల్ కోకో కోలాకు రుచిలో ఎంతో మార్పు వచ్చింది. కాలా నుగుణంగా కోకో కోలా రుచి మార్చుకున్నా దాని 'ఫార్ములా' ఇప్పటికీ సీక్రెట్ గానే ఉంది.



రంగులు వేయండి



తేడాలు గుర్తించండి



చూడ్డానికి బొమ్మలు ఒకేలా ఉన్నా.. వీటిలో తేడాలున్నాయి. అవేంటో కనుక్కోండి చూద్దాం!

ఒక పవిత్ర ప్రదేశంలో స్వచ్ఛంగా, తెల్లగా వెలిగే జ్యోతిలాంటిదే వయసు మళ్ళినవారి మొహంలో కనిపించే సౌందర్యం. -జోసెఫ్ కాంప్బెల్

వాత్సాయన



భార్య భర్తలు ఇద్దరూ కొన్ని జాగ్రత్తలు పాటించాలి. 1. అన్ని వేళలా సెక్స్ సామర్థ్యం ఒకేలా ఉండదు. 2. రసభరితంగా సెక్స్ చేయడానికి అనేక కారణాలు ఉన్నట్లే, అప్పుడప్పుడు రతిలో వైఫల్యం ఏర్పడడానికి కూడా పలు కారణాలు ఉంటాయి. 3. వాతావరణం, అనారోగ్యం, ఉద్యోగంలో ఒత్తిడి, అలసట, తప్పనిసరిగా పాల్గొనాల్సిన పరిస్థితి ఏర్పడడం... వంటి కారణాల వల్ల రతిలో సరిగ్గా పాల్గొనక పోవడం జరుగుతుంది. 4. రతిలో వైఫల్యం ఎదురవ్వగానే షాక్ అవకుండా, నిదానంగా ఆలోచించాలి. 5. సొంత నిర్ణయాలు తీసుకోవడం, స్వయంగా పరీక్షించుకోవడం వంటివి చేయరాదు. 6. సంబంధిత నిపుణులను సంప్రదించాలి. 7. జీవిత భాగస్వామితో నిస్సంకోచంగా చెప్పటం అలవర్చుకోవాలి. 8. అలాగే భాగస్వామి చెప్పిన విషయాలను అర్థం చేసుకోవడానికి ప్రయత్నించాలి. 9. మానసికంగా దూరం పెరగడానికి ఎవరి బాధ్యత ఎంత వరకు మీకు పడకపోవడం వల్ల ఇలాంటి అలెర్జీలు ఏర్పడతా యి. యోని వద్ద ఫంగస్ ఇన్‌ఫెక్షన్ వల్ల కూడా ఇలా జరగ వచ్చు. అయితే ఇది ఎక్కువ ఆందోళనపడాల్సిన విషయం కాదు.

అలెర్జీలను నివారించడానికి అనేక ఆధునిక మందులు అందుబాటులో వున్నాయి. మీరిద్దరూ వెంటనే డాక్టర్‌ను కలవండి. సొంతంగా వైద్యం చేసుకోవద్దు.

లైంగిక జీవితం పట్ల ఏర్పడినన్ని సందేహాలు, దురాభిప్రాయాలు ఎక్కడా వుండవు. మీకు కూడా అలాంటి సందేహాలు ఎక్కువనిపిస్తోంది. ప్రసవానంతరం యోని బిగువును కోల్పోతుందనుకోవడం పూర్తిగా మీ సందేహం మాత్రమే, వాస్తవం కాదు. స్త్రీ పునరుత్పత్తి అంగాల అమరిక



ఇబ్బందికర పరిస్థితులను తెచ్చుకోకండి

దంపతుల మధ్య అనేక రకాలయిన సమస్యలు ఏర్పడుతాయి. ముఖ్యంగా సెక్స్ విషయంలో ఒకరి పట్ల మరొకరికి అవగాహన లేకపోవడం వల్ల అనేక అపార్థాలు ఏర్పడుతాయి. భర్త అయినా భార్య అయినా, తమ వ్యక్తిగత అభిప్రాయాలను సరిగ్గా విశ్లేషించుకోవాలి. తమ లైంగికత పట్ల పరిజ్ఞానం పెంచుకోవాలి. అలాగే తన గురించి భాగస్వామికి ఉన్న అభిప్రాయం ఏమిటో తెలుసుకోవాలి. తనకు ఆ భాగస్వామి పట్ల ఉన్న అభిప్రాయాన్ని స్వేచ్ఛగా వెలిబుచ్చాలి. ఈ ప్రక్రియలో ఎక్కడ గ్యాప్ వచ్చినా, ఇద్దరి మధ్యా కమ్యూనికేషన్ గ్యాప్ ఏర్పడి అది అంతకంతకు పెరిగిపోతుంది. అందువల్ల ఉందో స్నేహ పూర్వకంగా తెలుసుకోవాలి. 10. అన్నిటికన్నా దంపతులు ఏకాంతంగా ఎక్కువ సేపు గడపటానికి మనోభావాలను పంచుకోవడానికి ప్రయత్నించాలి.

కచ్చితంగా. సెక్స్‌లో పాల్గొన్న ప్రతిసారీ గర్భం వచ్చే అవకాశం వుంది. వివిధ కుటుంబనియంత్రణ పద్ధతులు గర్భం వచ్చే అవకాశాలను గణనీయంగా తగ్గిస్తూ ఉన్నప్పటికీ, నూటికి నూరుశాతం ఫలితాన్ని ఇస్తాయని చెప్పలేం. సెక్స్‌కు దూరంగా వుండడం మినహా మరో మార్గం లేదు.

మీరు లైంగిక సంబంధం పెట్టుకున్న స్త్రీ యోని స్రావాలు కారణంగా ప్రసవ సమయంలో యోని కండరాలు ఎక్కువగా వెడల్పును పొంది, తర్వాత యథాస్థితికి వచ్చేస్తాయి. అంతకు ముందులాగానే సెక్స్‌లో పాల్గొనవచ్చు. మీ వారికి ఇందు మూలంగా ఏట్లాంటి అసౌకర్యం కలుగదు. కేవలం ఈ కారణం చేత పిల్లలు వద్దనుకోవడం సరియైన నిర్ణయం కాదు.




వాస్తు విజ్ఞానం

మరొక పద్ధతి

తొమ్మిది గళ్ల చక్రంలో మొదటి వరుసలోని మూడు గళ్లలో వరుసగా 27, 28; 1,2,3; 14,15 నక్షత్రాలు, రెండవ వరుసలోని గళ్లలో వరుసగా 26,7, 25, 8; 6,5,4, 9,10,11; 13,16, 12,17 నక్షత్రాలు; మూడవ వరుసలోని గళ్లలో వరుసగా 24,23; 22, 21,20; 19, 18 నక్షత్రాలుంటాయి.

ప్రశ్న సమయానికి ఉన్న లగ్న నక్షత్రాన్ని పై చక్రంలో 1 ఉన్న చోట రాసి, తరువాత నక్షత్రాలను క్రమంగా 2 నుంచి 8 సంఖ్యలున్న స్థానాల్లో రాయాలి. తత్కాల గ్రహ స్థితి అనుసరించి, ఆయా నక్షత్రాల్లో ఉన్న గ్రహాలను కూడా రాయాల్సి ఉంటుంది. ఏ నక్షత్రంలో చంద్రుడు ఉంటాడో ఆ నక్షత్రం స్థానంలో శల్యాలు ఉంటాయని సచిత్ర జ్యోతిష్యం తెలిపింది.



జ్యోతిస్సంహితార్ణవం గ్రంథం ప్రకారం

1. యజమాని ప్రశ్న మొదటి అక్షరం అ నుంచి అం, అ: వరకు గల 16 అక్షరాల్లో ఒక అక్షరమైన, తూర్పు దిశలో రెండు హస్తాల లోతున (36 అంగుళాలు) ఆవు లేదా ఎద్దు ఎముకలుంటా యి.
2. యజమాని ప్రశ్న మొదటి అక్షరం క నుంచి జ వరకు గల 5 అక్షరాల్లో ఒక అక్షరమైన, ఆగ్నేయ దిశలో 18 అంగుళాల లోతులో పిల్లి లేదా మేక ఎముకలుంటాయి.
3. యజమాని ప్రశ్న మొదటి అక్షరం చ నుంచి ఞ వరకు గల 5 అక్షరాల్లో ఒక అక్షరమైన, దక్షిణ దిశలో 18 అంగుళాల లోతులో గుర్రం లేదా దున్నపోతు ఎముకలుంటాయి.
4. యజమాని ప్రశ్న మొదటి అక్షరం ట నుంచి ణ వరకు గల 5 అక్షరాల్లో ఒక అక్షరమైన, నైరుతి దిశలో 24 అంగుళాల లోతులో కుక్క లేదా మనిషి ఎముకలుం టాయి.
5. యజమాని ప్రశ్న మొదటి అక్షరం త నుంచి న వరకు గల 5 అక్షరాల్లో ఒక అక్షరమైన, పశ్చిమ దిశలో 36 అంగుళాల లోతులో సర్ప లేదా పక్షి శల్యాలుగాని ఉంటాయి.
6. యజమాని ప్రశ్న మొదటి అక్షరం ప నుంచి మ వరకు గల 5 అక్షరాల్లో ఒక అక్షరమైన, వాయువ్య దిశలో 18 అంగుళాల లోతులో పంది కొక్కు లేదా గుడ్ల గూబ ఎముకలుంటాయి.
7. యజమాని ప్రశ్న మొదటి అక్షరం య నుంచి వ వరకు గల 4 అక్షరాల్లో ఒక అక్షరమైన, ఉత్తర దిశలో పురుష ప్రమాణం లోతులో ఏనుగు లేదా గుర్రపు ఎముకలుంటాయి.
8. యజమాని ప్రశ్న మొదటి అక్షరం శ నుంచి క్ష వరకు గల 5 అక్షరాల్లో ఒక అక్షరమైన, ఈశాన్య దిశలో 36 అంగుళాల లోతులో చెవుల పిల్లి లేదా ఎలుగుబంటి ఎముకలుంటాయి.
9. యజమాని ప్రశ్నలో దేవుని పేరు ఉన్నట్లయితే, బ్రహ్మ స్థానంలో రాజు యొక్క శల్యాలుగాని గ్రద్ద యొక్క శల్యాలు గాని పురుష ప్రమాణంలో ఉంటాయి.

ఎంత లోతులో ఉన్న శల్యాలు దోషాన్ని కలిగిస్తాయి?

భూమిలో పురుష ప్రమాణంలో ఉన్న శల్యాలు దోషాన్ని కలిగిస్తాయి. అంతకు మించి ఉన్న శల్యాలు దోషాలు కలిగించవు. అయినా దోషం కలి గించడంలో ఈ శల్యాలు ఎంతో కొంత ఫలితాలను ఇస్తూనే ఉంటాయి. పురుష ప్రమాణం అంటే 120 అంగుళాలు.

శల్యోద్ధార క్రమం

శల్యాలను గుర్తించిన తర్వాత, గణపతి పూజ, భూతోచ్చాటన, నవగ్రహ ఆవాహన తదితర పూజలు చేయాలి. తర్వాత అష్టదిగ్బంధన చేసి భూమిని ప్రార్థించాలి.

ఓం ధరణీ విదారిణీ భూత్యై నమ: స్వాహ

అనే మంత్రాన్ని 21 జపించాలి. తర్వాత శల్యాలను వెలికి తీయాలి. పసుపు, కుంకుమ, అక్షతలు, పుష్పాలతో మరల అదే మంత్రంతో పంచ పూజలు చేయాలి.

దేవతాభ్య: పితృభ్యశ్చ భూతే భ్యస్సహజంతుభి:

ఏతత్ స్థాన నివాసిభ్య: ప్రయచ్ఛామి బలిం దదాత్ అనే మంత్రంతో బలి (నివేదన) ఇవ్వాలి.

తర్వాత భూదేవిని ప్రార్థించి, శల్యోద్ధారణ చేసిన ప్రదేశంలో దోషం గల ఆ మట్టిని తీసివేసి, మరలా మంచి మట్టిని ఆ ప్రదేశంలో నింపాలి. ఈ శల్యో ద్ధార క్రమంలో కూడా పలు మత భేదాలున్నాయి. వాటిని దేశ, కాల భేదా లను అనుసరించి శల్యోద్ధారణ చేయాలి.

-సుసర్ల బాబురావు
ఎం.ఏ (ఆస్ట్రాలజీ)

జాతకం

ప్రతిదినం సూర్యోదయ, సూర్యాస్తమయ కాలాన్నిబట్టి ఒక గంట కాలం కలుపుకొని ఫలం చూడాలి. సూర్యోదయ, సూర్యాస్తమయ మధ్య కాలాన్ని 12చే భాగించగా ఎంతకాలం (టైమ్) వస్తునో చూసుకుంటూ 12 కాలాలు చూసి ఫలాన్ని తెలుసుకోవాలి. అలాగే రాత్రి కాలం ఫలాన్ని చూసుకోవాలి. ఈ హోరా కాలము ఆపద అనే సముద్రాన్ని దాటించే పడవ వంటిది. ప్రయాణకాలంలో మంత్రిలాగా ఆలోచనలను తెలుపుతుంది. దీనికి మించిన శాస్త్రమే లేదంటారు పెద్దలు. ప్రతిరోజూ దీన్ని చూసి ప్రయాణించడం సమస్త కార్యాలు చేయం శుభం. శుభగ్రహ హోరలు శుభాన్ని, పాపగ్రహ హోరలు పాప ఫలాన్ని ఇస్తాయి.

రవి: దావాలు, అప్పీళ్ళు చేయడానికి, ఉత్తరాలు, దస్తావేజులకు, నోట్లు వ్రాయడానికి, సన్మానాలు కోరడానికి, కొనుటకు, తిరుగుటకు, ఉద్యోగం కొరకు అప్లికేషన్ పెట్టటానికి మంచిది. న్యాయ మైన పనులకు, రాజకీయ వ్యవహారములు, అధి కారులను కలుసుకోవడానికి, ఉద్యోగ ప్రయ త్నాలు, వ్యవహారాలకు మంచిది.

చంద్ర: గృహారంభం, గృహప్రవేశం, నగలు ధరించడం, ఒకరివద్ద క్రొత్తగా ప్రవేశించడా నికి, పొగాకు, దున్నలకు కాడిగట్టడం, తైల వ్యాపా రాలు, గానుగ వేయడం, నీచ వృత్తికి మంచిది.

తారాబలము...

జన్మ నక్షత్రము నుండి నిత్య నక్షత్రము వరకు గణన చేసి 9 చే భాగించగా శేషము 1. జన్మ తార, 2. సంపత్తార, 3. విపత్తార, 4. క్షేమతార, 5. ప్రత్యక్తార, 6. సాధనతార, 7. నైధనతార, 8. మిత్రతార, 9. పరమ మిత్రతార అగును.

హోరకాలంలో ఏం చేయొచ్చంటే

వ్యవసాయారంభం, తోటలు పాతడానికి, స్త్రీ సౌఖ్యం పొందటానికి, గొప్పవారిని దర్శించటా నికి, నీటి ప్రయాణం చేయడానికి, కొత్త పాత్రల్లో భుజించడానికి మంచిది. నౌకాయానం, వ్యాపా రాలు ఉప్పు, ప్రత్తి, వెండి, కంచు, పశువులు, బెల్లం, పంచదార మొదలగు తెల్ల రంగు వస్త వులు కొనుటకు మంచిది.

కుజ: పాప గ్రహం. కష్టనష్టాలు, చిక్కులు కలు గుతుంటాయి. ఏ మంచి పని ఆరంభించకూ డదు. విఘాతం, రక్త దర్శనం అవుతుంది. యుద్ధాలకు, సాహస కృత్యాలకు, భూ సంబం ధమైన విషయాలు మాట్లాడుకోవడానికి, సువర్ణ, తామ్ర, కంబళ, రస మొదలయిన వస్తువులు కొనడానికి మంచిది. ఇందుకు సంబంధం చిన వ్యాపారాలకు కూడా మంచిది.

బుధ: నూతన వర్తకం, దానికి సంబంధించిన వ్యాపారాలకు, విద్యకు సంబంధించిన పను లకు, సమస్త శుభకార్యాలకు, దస్తావేజులు మొదలైన వ్రాత పనులకు మంచిది, నూతన వ్యాపారం, ఆటలు, అప్పుతీర్చడం, ముద్రణ, సువర్ణం, వస్త్రాలు, ప్రత్తి, నూలు, చర్మం మొద లగు వ్యాపారాలకు మంచిది.

గురు: పిల్లలకు సంబంధించిన ఉయ్యాలలో పెట్టడం, ముక్కు చెవులు కుట్టడానికి, శుభాలకు, గొప్పవారిని దర్శించి బహుమతులు పొందడా నికి. ఉద్యోగ సంబంధమైన విషయాలు, బాకీ లు వసూలు చేయడానికి, ఏ వస్తువైనా కొనడా నికి, లాటరీ, పజిల్స్ వేయడానికి, నూత న వస్త్రాలు ధరించడానికి, విద్యాసం బంధమైన సర్వ కార్యాలకు మంచిది. వివాహం, ఉప నయనం, అప తేవడం, తీర్థడం, గ్రంథ రచన, ఉద్యోగంలో చేరడానికి, స్త్రీ సౌఖ్యానికి మంచిది.

శుక్ర: సం బంధాలు నిశ్చయించ డానికి, సంత కాలు పెట్ట డానికి, ఔషధ సేవకు, స్త్రీ లతో మెల గడానికి, రై లు ప్రయాణా నికి, నూతన వస్త్రాలు ధరిం చడానికి, సమస్త శుభకార్యాలకు, నిశ్చ య తాంబూలాలకు మంచిది. న వ్వులు, నూనె, మినుములు, ఇనుము, నేతి వస్తు లు మొదలగు వ్యాపారాలకి మంచిది.



శని: భూమి అమ్మడానికి చాలా మంచిది. తైల సంబంధ వ్యాపారాలకు శుభం. మిగ తా ఏ వ్యాపారాలకు పనికి రాదు. మద్య శాల (వైన్స్ షాపు) ఆరంభానికి, చౌర్యం,

2,4,6,8,9 తారలు శుభప్రదములు. 1,3,5,7 తారలు అశుభ ప్రదములు. జన్మతార యందు 3వ పాదము, విపత్తారయందు 1వ పాదము, ప్రత్యక్తారయందు 4వ పాదము నైధన తార యందు 2వ పాదము అశుభకరములు. కావు న ఈ పాదములను కాక మిగిలిన వాటిని దాన పూర్వకముగ గ్రహించవచ్చును.

తారా ఫలితములు...1. జన్మతార: దేహపీడ, కార్యహాని, చికాకులు.

2. సంపత్తార: ఆర్థిక సదుపాయం, బాకీల వసూలు, ఋణ సౌకర్యం, ఋణతీర్మాణం, బ్యాంకు వ్యవహారాలు, కొనుగోళ్ళు, వ్యాపార వ్యవహార లాభం, వస్తుప్రాప్తి సౌఖ్యం, మనోవి కాసం, ప్రయోజనసిద్ధి.

3. విపత్తార: ఆపద, అపాయం, గాయాలు, శ్రమ, నిర్బంధం, అనారోగ్యం, ఆందోళన, భయం, ఆటంకం, నష్టం, అవమానం, చిక్కులు, కష్టాలు, ప్రమాదాలు.

4. క్షేమతార: ఆరోగ్యం, సౌకర్యం, రక్షణ, భద్రత, ప్రయాణం, కష్ట విమోచనం, కార్యాను కూలత, శ్రేయోభిలాషుల సహకారం, నిర పాయ స్థితి, శుభకార్యం, నూతన కార్యా రంభం.

5. ప్రత్యక్ తార: ఆశాభంగం, విపరీతాలు, దుఃఖం, నిరాశ, కార్యభంగం, ఆటంకాలు, ఓటమి, అవమానం, నష్టం, కష్టం, మనోవ్యాకులత.

మీ సందేహాలని క్లుప్తంగా (మనిషికి 1 ప్రశ్న మాత్రమే) ఈ క్రింది వివరాలు వ్రాసి పంపండి. (పుట్టిన తేదీ వివరాలు లేనివారు 108 లోగా ఒక సంఖ్య వ్రాసి పంపండి. ఇది ప్రశ్న పద్ధతి, మనిషికి ఒక్క ప్రశ్న మాత్రమే)

పేరు : ....

పుట్టిన తేదీ : ....

పుట్టిన సమయం : ....

పుట్టిన ఊరు (మండలం) : ....

ప్రశ్న : ....

పై వివరాలతో కూడిన లెటర్‌ను ఈ క్రింది అడ్రస్‌కు పంపండి...

'జాతకం' 'సూర్య' ఆదివారం

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, AyyappaSociety Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

4-12-2016 నుండి 10-12-2016 రాశిఫలం




మేషం: Aries (అశ్విని, భరణి, కృత్తిక - 1) : దన ధాన్య అభివృద్ధి, నూతన వస్త్రప్రాప్తి. బంధువుల నుండి సహకారం లభిస్తుంది. ఆకస్మిక ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నది కావున సాహస, ప్రమాదకరమైన వృత్తులలో ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలి. ఆదాయం పెరుగుతుంది. శుభకార్య ప్రయత్నాలు ఫలిస్తాయి.



వృషభం: Taurus (కృత్తిక - 2,3,4, రోహిణి, మృగశిర - 1,2)::రోహిణి, మృగశిర - 1,2):: సొంత తెలివితో ధనం సంపాదిస్తారు. స్పెక్యులేషన్ కలిసివస్తుంది. భార్యతో విభేదాలు. వృత్తిలో అభివృద్ధి అధికశాతమే. పోటీదారులపై విజయం సాధిస్తారు. విద్యార్థులలో జ్ఞాపకశక్తి పెరిగి విద్యలో అనుకున్న లక్ష్యం సాధిస్తారు.




మిథునం: Gemini (మృగశిర -3,4 ,3,4, వైద్యసేవలు అవసరం అవుతాయి. రాజకీయ నాయకులకు వారి సేవలకు తగిన గుర్తింపు వస్తుంది. వ్యవసాయదారులు ఆశించిన ఫలితం దక్కుతుంది. వ్యక్తిగత ఆరోగ్య విషయంలో ప్రత్యేక శ్రద్ధ అవసరం.



కర్కాటకం: Cancer(పునర్వసు -4, స్థల మార్పు జరుగును. కుటుంబంలో ఒకరి అనారోగ్యం ఆందోళన కలిగిస్తుంది. స్థిరాస్తుల అభివృద్ధికి కృషి చేస్తారు. వృత్తిలో అదనపు ఆదాయం లభిస్తుంది. ఆదాయం పెరుగుతుంది. స్థిరాస్తుల లావాదేవీలలో ఆదాయం లభిస్తుంది.



సింహం: Leo (మఖ, పుబ్బ, ఉత్తర -1): కోర్టు వ్యవహారాల్లో జయం. క్రీడాకారులు పోటీలలో గెలుపొందుతారు. పరాక్రమంతో, సాహసంతో కూడిన కార్యక్రమాలు చేస్తారు. టెక్నికల్ విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు వస్తాయి. మీ తోబుట్టువులకు మంచి ఉద్యోగం లభిస్తుంది.



కన్య: Virgo (ఉత్తర - 2,3,4, హస్త, చిత్త -1,2): : పద్దల నుండి ఆస్తుల గురించి రక్తసంబంధీకులతో గొడవలు పడవలసి వస్తుంది. పెద్దవారి చెప్పుడు మాటలు విని అయినవాళ్లను దూరం చేసుకుంటారు. ఆకస్మిక ప్రయాణాలు చేయాల్సివస్తుంది. కొన్ని కొత్త అవకాశాలు వస్తాయి. అనుకున్న పనులు సకాలంలో పూర్తిచేయలేరు. ప్రభుత్వ ఉద్యోగులకు అధికారుల నుండి ఇబ్బందులు ఎదురవుతాయి. అనారోగ్యం కారణంగా ముఖ్యమైన పనులు వాయిదాపడే అవకాశం ఉన్నది.




తుల: Libra (చిత్త -3,4, స్వాతి, విశాఖ -1,2,3)

పరోపకారం చేయాలనే ఉద్దేశం ఉంటుంది గాని, పరిస్థితి అనుకూలించక చేయలేకపోతారు. అనవసర భయాందోళనలకు గురి అవుతారు. నూతనంగా పరిచయం అయిన స్త్రీతో జాగ్రత్తగా ఉండండి.




వృశ్చికం: Scorpio (విశాఖ -4 అనూరాధ, జ్యేష్ఠ)వృత్తిలో శ్రమ అధికంగా ఉంటుంది. అధికారంలో ఉన్నవారితో శత్రుత్వం వస్తుంది. కోర్టు సమస్యల నుండి పరిష్కారం లభిస్తుంది. పెద్దవారి సలహా విని మంచివారిని దూరం చేసుకుంటారు. విద్యార్థులు అనుకున్న లక్ష్యం పూర్తి చేస్తారు. సంతానం కోరుకునే దంపతులకు సంతానలాభం కలుగుతుంది.



ధనుస్సు: Sagittarius (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ -1): గృహనిర్మాణం కొరకు స్థలం సమకూర్చుకుంటారు. స్థానచలనం కొరకు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. పిల్లల చదువు కొరకు ఎక్కువ ధనం ఖర్చు చేయవలసి వస్తుంది. చెడు వ్యసనాలపై కోరిక కలుగుతుంది. బంధువులు దూషణకు గురి అవుతారు. ఋణ ప్రయత్నాలు ఫలిస్తాయి



మకరం: Capricorn (ఉత్తరాషాఢ -2,3,4, శ్రవణం, ధనిష్ఠ -1,2):వృత్తిలో ఉన్న సమస్యలు పరిష్కారం అవుతాయి. మంచివారి సహకారంతో అనుకున్న లక్ష్యం పూర్తి చేస్తారు. స్థిరాస్తులపై ఆదాయం పెరుగుతుంది. జాయింట్ వ్యాపారం చేసేవారికి భాగస్తుల నుండి వ్యతిరేక ఫలితాలు వస్తాయి. భార్యకు అనారోగ్యం కలుగుతుంది. ఋణదాతల నుండి ఒత్తిడి వస్తుంది. వైద్యం కొరకు ఖర్చులు ఎక్కువగా ఉంటాయి. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయి.



కుంభం: Aquarius (ధనిష్ఠ-3,4, శతభిష, పూర్వాభాద్ర- 1,2,3

ఎద్దుమొత్తంలో ధనం చేతికందుతుంది. పాత మిత్రులతో కలిసి కొన్ని కొత్త కార్యక్రమాల్లో పాల్గొంటారు. ప్రభుత్వ ఉద్యోగులకు అనవసర బదిలీలు జరుగుతాయి. కొత్త వ్యక్తులతో పరిచయాలు కలుగుతాయి. విద్యార్థులు అనుకున్న లక్ష్యాన్ని చేరుకుంటారు. నిరుద్యోగులకు ఉద్యోగం లభిస్తుంది. కుటుంబంలో శుభకార్యం జరుగును. మంచి పనులకు ధనసహాయం చేస్తారు. ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు.



మీనం: Pisces (పూర్వాభాద్ర -4, వృత్తి వ్యవహారాల్లో అనూహ్యమైన అభివృద్ధి లభిస్తుంది. అనారోగ్య సమస్యలు, అనవసర ఖర్చుల నుండి విముక్తి లభిస్తుంది. భార్యతో ఉన్న సమస్యలు పరిష్కారం అవుతాయి. ఉద్యోగస్తులకు కోరుకున్న చోటుకు బదిలీ అవుతుంది. స్త్రీలకు అనారోగ్య సమస్యలు వస్తాయి. విద్యార్థులు అనుకున్న లక్ష్యం పూర్తిచేస్తారు. పుణ్యక్షేత్రాలను సందర్శిస్తారు. నూతన వాహన, వస్త్ర లాభం కలుగుతుంది.

ఆలయం



అంతర్వేది

కృత యుగంలోని మాట ఒకసారి నైమిశారణ్యంలో శౌనకాది మహర్షులు సత్రయాగం చేస్తున్న సమయంలో సూత మహాముని ద్వారా పుణ్యక్షేత్రాల గురించి తెలుసుకొనుచూ ఒకరోజు అంతర్వేది గురించి సూత మహామునిని అడుగగా ఆ మహాముని అంతర్వేది నిగురించి బ్రహ్మ, నారదుల మధ్యజరిగిన సంవాదాన్ని శౌనకాది మహర్షులకు చెప్పుతాడు.


ఆ పేరెలా?: ఒకప్పుడు శివుని పట్ల చేసిన అపచారాలకు ప్రాయశ్చిత్తంగా బ్రహ్మ రుద్రయాగం చేయాలని నిశ్చయించి, యాగానికి వేదికగా ఈ ప్రదేశాన్ని ఎన్నుకొంటాడు. వేదికగా ఎన్నుకోబడిన కారణంగా ఈ ప్రదేశానికి అంతర్వేది (అంతర్, వేదిక) అనే పేరు వచ్చింది అని చెబుతారు. వశిష్టుడు ఇక్కడ యాగం చేసినందు మూలంగా ఇది అంతర్వేదిగా ప్రసిద్ధిగాంచినది.

రక్తవలోచనుని కథ..: ఒకానొక సమయంలో రక్తావలో చనుడు (హిరణ్యాక్షుని కుమారుడు) అనే రాక్షసుడు వశిష్ఠ గోదావరి నది ఒడ్డున వేలాది సంవత్సరాలు తపస్సు చేసి, శివుని నుంచి ఒక వరాన్ని పొందుతాడు. ఆ వరం ప్రకారం, రక్తావలోచనుని శరీరం నుండి పడిన రక్తం ఎన్ని ఇసుక రేణువుల మీద పడుతుందో అన్ని ఇసుక రేణువుల నుండి తనంత పరాక్రమవంతులైన రక్తావలోచనులు ఉద్భ వించాలని కోరుకొంటాడు. ఈ వరగర్వంతో లోక కంట కుడై రక్తావలోచనుడు యజ్ఞయాదులు చేసే బ్రాహ్మణు లను, గోవులను హింసించేవాడు. ఇది ఇలా ఉండగా ఒక సారి విశ్వామిత్రుడుకి, వశిష్ఠుడుకి జరిగిన సమరంలో విశ్వామిత్రుని ఆజ్ఞ పై ఈ రక్తావలోచనుడు వచ్చి భీభత్సం సృష్టించి, వశిష్ఠుడి నూరుగురు కుమారులను సంహరి స్తాడు. వశిష్ఠ మహర్షి శ్రీమహావిష్ణువును ప్రార్థించగా మహా విష్ణువు లక్ష్మీ సమేతుడై, గరుడవాహనం పై నరహరి రూపుడై రక్తావలోచనుని సంహరించడానికి వస్తాడు. నరహరి సుదర్శనమును ప్రయోగించినప్పుడు, శివుడు ఇచ్చిన వరం ప్రకారం రక్తావలోచనుడి రక్తం పడిన ఇసుక రేణువుల నుంచి వేలాది రాక్షసులు జన్మించి, ఇంకా భీభత్సం సృష్టిస్తారు. నరహరి ఈ విషయం గ్రహించి, తన మాయాశక్తిని ఉపయోగించి, రక్తావలోచనుని శరీరం నుండి పారిన రక్తం అంతా నేలపై పడకుండా రక్తకుల్య అనే నదిలోకి ప్రవహించేటట్లు చేసి రక్తావలోచనుడిపై సుదర్శనచక్రాన్ని ప్రయోగించి సంహరిస్తాడు. ఈ రక్తావలోచనుని సంహారం తరువాత, వశిష్ఠుని కోరిక పై నరహరి ఇక్కడ లక్ష్మీనృసింహస్వామిగా వెలిశాడు. ఈ రక్తకుల్యలోనే శ్రీమహావిష్ణువు అసురులను సంహరించిన తన చక్రాయుధమును శుభ్రపరచుకొన్నాడని పురాణాలు చెబుతున్నాయి. ఈ రక్తకుల్యలో పవిత్ర స్నానం చేస్తే సర్వపాపాలు పోతాయి అని చెబుతారు.

ఆలయ విశేషాలు: మొదటి ఆలయము శిధిలపరిస్థితిలో ఉన్నపుడు ఆలయ జీర్ణోర్ధరణకు పాటు పడిన వారిలో ముఖ్యులు శ్రీకొపనాతి కృష్ణమ్మ. ఈయన పెద్దాపురపు జమిందారుల కుటుంబీకుడు. ప్రస్తుతపు ఆలయ నిర్మాణం ఈయన విరాళాలు, కృషి ద్వారానే జరిగి నది. ఆలయ ప్రధాన ముఖద్వారము నకు ముందు ఈయన శిలా విగ్రహము కలదు. ఈ ఆలయము చక్కని నిర్మాణ శైలితో కానవచ్చును. దేవాలయము రెండు అంతస్తులుగా నిర్మిం చారు. దేవాలయ ప్రాకారముగా వరండా (నడవా) మాదిరి నిర్మించి మధ్య మధ్య కొన్ని దేవతా విగ్రహాలను ఏర్పాటు చేసినారు. ప్రాకారము సైతము రెండు అంతస్తుల నిర్మాణముగా ఉండి యాత్రి కులు పైకి వెళ్ళి విశ్రాంతి తీసుకొనుటకు ప్రకృతి తిలకించు టకు అనువుగా నిర్మించినారు. ఆలయమునకు దూరముగా వశిష్టానదికి దగ్గరగా విశాలమైన కాళీస్థల మునందు కళ్యాణ మండపము నిర్మించినారు. ఈవిధంగా కొన్ని వేలమంది స్వామివారి కళ్యాణము తిలకించే ఏర్పాటు చేసి నారు. ఈ ఆలయం క్రీ.శ. 300 కు పూర్వం నిర్మింప బడినదని అక్కడి కొన్ని విగ్రహాలు చెపుతున్నాయి.

వశిష్టాశ్రమము: అంతర్వేది దేవాలయమునకు కొంచెం దూరంగా సముద్రతీరమునకు దగ్గరగా ఈ వశిష్టాశ్రమము కలదు. మొదట తగిన పోషకులు లేకుండుటచే ఆశ్రమ సముదాయమున సరియైన సౌకర్యాలు లేకుండెను. తదుపరి దాతల సహకారములు, దేవస్థాన సహాయములతో ఇక్కడ అందమైన ఆశ్రమము నిర్మించబడినది. ఈ ఆశ్రమము వికసించిన కమలము మాదిరిగా నాలుగు అంతస్తులుగా నిర్మించినారు. చుట్టూ సరోవరము మధ్య కలువపూవు ఆకారమున ఈ ఆశ్రమము అత్యంత అద్భుతమైన కట్టడము. దీనికి సమీపముగా ద్యానమందిరం, పఠనాశాల, యోగశాల, విశ్రాంతి మందిరం మొదలగునవి కలవు. యాత్రికుల విశ్రాంతి కొరకు నిర్మించిన పర్ణశాలల వంటి అందమైన కట్టడములు కలవు.

దీప స్తంభం: దేవాలయానికి దక్షిణంగా సముద్రతీరానికి దగ్గరగా దీప స్తంభం (లైట్ హౌస్) కలదు. దీనిని బ్రిటిష్ పాల కుల కాలంలో



కట్టిన ట్టుగా చెపుతారు. దీని చుట్టూ అందమైన తోటలు, పచ్చక పెంచబడుతున్నది. కేవలం భక్తులు, యాత్రికులే కాక ఇక్కడికి పిక్నిక్, వనభోజనాలు వంటి వాటి కోసం వచ్చే సందర్శకుల, విధ్యార్ధులతో ఈ ప్రాంతం కళ కళలాడుతూ ఉంటుంది. లైట్ హౌస్ పైకివళ్ళి చూసేందుకు ఇక్కడ అనుమతి కలదు. మూడురూపాయల నామమాత్ర రుసుము టికెట్ కొరకు వసూలు చేస్తారు. దీని పనుండి చూస్తే లక్ష్మీనరసింహస్వామి దేవాలయము, వశిష్టాశ్రమము, మిగిలిన దేవాలయములు, దూరదూరంగా కల పల్లెకారుల ఇళ్ళ సముదాయాలు, తీరప్రాం తము వెంబడి కల సర్వితో టలు అత్యద్భుతంగా కానవస్తాయి.



చాలామంది ప్రతిక్షణం నెగిటివ్ థాట్స్‌తో ఇబ్బంది పడుతుంటారు. ఈ నెగిటివ్ థాట్స్ మనశ్శాంతిని కోల్పోయేలా చేస్తాయి. జీవితంలోని ప్రతి విషయాన్నీ అందులోకే లాగి చూస్తుంది మనసు. ఈ ఆలోచనలే కొద్దిరోజులకు భయంగా రూపాంతరం చెందుతుంటాయి. ఏది చేసినా భయం, ఎటుచూసినా భయం, ప్రతిసందర్భం ఆందోళనను కలిగించేదిగా వుంటుంది. అసలు ఈ థాట్స్ ఎక్కడినుండి వుడుతున్నాయి?. వాటినుండి ఎలా భయటపడాలి? ఇవే ఎంతోమందిని వేదిస్తున్న ప్రశ్నలు.

మనం వేసుకున్న ఉచ్చు దైవం విప్పుతుంది



సుఖంగా వున్న జీవితంలో ఒక చిన్న ఆలోచన పెను దుమారాన్ని లేవుతుంది. ఏదో తెలియని ఆందోళన సంతోషంగా కుటుంబంతో గడుపుతున న్నప్పుడు, హాయిగా విశ్రాంతి తీసుకుంటున్నప్పుడు సడెన్ గా ఓ నెగిటివ్ థాట్ చెమట్లుపట్టిస్తుంది. కొందరికి ఆత్మహత్య చేసుకుంటే బాగుంటుంది అనే విధంగా ఆలోచనలను కూడా పురిగొల్పుతుంది ఈ నెగిటివ్ థాట్. అది కాస్తా రానురాను భయంగా మారిపోయి జీవితాన్ని రసవిహీనంగా, పట్టుపాన్పుమీద పడుకున్నా ముళ్ళపాన్పు మీద పడుకున్నట్టుగా చేస్తుంది.

అసలు ఈ నెగిటివ్ థాట్స్ ఎక్కడినుండి పుడుతున్నాయి దీనికి మూలం ఎక్కడుంది అనేది గమనిస్తే ఈ సమస్యకు ఒకింత పరిష్కారాన్ని వెతకవచ్చు. చాలా మంది తమ జీవితాల్లో రొటీన్‌కి అలవాటు పడి ఒక విధమైన బోర్ ఫీలవుతుంటారు. ముఖ్యంగా గృహిణులు, అంతే కాదు మగవారు కూడా. ఎప్పుడైతే మనిషికి బోర్ అనేది మొదలవుతుందో అది నిమ్మదిగా మన మనసును చెదలా తొలి చేయడం మొదలుపెడుతుంది. అప్పుడే సాఫీగా జరిగే విషయాలను పక్కనపెట్టి అసాధారణ విషయాలను వెతకడం మొదలుపెడుతుంది మనసు. ఎదుటివారికి సంబంధించిన సాధారణ విషయాలను గురించి ఆలోచించడం మానేసి అసాధారణమైన వ్యతిరేక విషయాలపట్ల మనసు ఆకర్షించబడుతుంది. అప్పుడే

ఎదుటివారిలో తప్పులు ఎంచడం మొదలవుంది. అక్కడే ప్రమాదంలోకి మొదటి అడుగుపడుతుంది. ఈ తప్పులు ఎంచే తత్వం పెరిగి పెద్దయిన తరువాత ఎక్కడెక్కడో జరిగే దుర్మార్గాలను, అరాచక విషయాలను, నేరాలను గురించి టీవిలు, న్యూస్ పేపర్ల ద్వారా తెలుసుకుని వాటిని గురించి ఆలోచించడం మొదలుపెడుతుంది. ఇలాంటి చర్యలు వ్యక్తిలోని నెగిటివ్ థాట్స్‌కి మూలమయినవి. అవేర్నెస్ కోసం అనే నెపంతో అలాంటి విషయాలపట్ల ఎక్కువ ఆశక్తి చూపిస్తూ రాను రాను తామే అందులో వున్నట్టుగా, తమ వారు అందులోకి వెళుతున్నట్టుగా భయం మొదలవుతుంది. ఇక అది విశ్వరూపం దాల్చిందంటే దేవుడే దిక్కు అనిపిస్తుంది. దీన్నే మానసిక దౌర్భల్యం అంటారు.

ఇలాంటి నెగిటివ్ థాట్స్‌తో లేనిపోని భయాలకు గుర్రై, జీవితాన్ని అగాధంలో పడవేసుకున్నవారు ఎటువంటి మెడికల్ సపోర్ట్ లేకుండా విష్ణు సహస్రపారాయణం చేయడం ద్వారా, లేదంటే వ్యక్తి వున్న కండీషన్‌ని బట్టి కొన్ని మంత్రోచ్చరణలతో సమస్యనుండి బయటపడవచ్చు. విష్ణుసహస్రనామంలో పలికే బీజాక్షరమంత్రాలు మన మనసులో శక్తివంతమైన ప్రకంపనలను సృష్టించి బ్రెయిన్‌ని ఆక్టివేట్ చేస్తాయి. మెదడుకు రక్తప్రసరణ సవ్యంగా జరగటంతో మొదడుపై ఒత్తిడి తగ్గి ఆలోచనల ప్రవాహాన్ని అదుపులో వుంచుతుంది. అంతే కాదు అందులో వున్న దైవికమైన విషయాలు మనలను దౌర్భల్యంనుండి బయటపడే స్తాయి. మానసికమైన ఒత్తిడితో దిగాజారిపో యిన మనసును ఉన్నత స్థితికి తీసు కురావడా నికి విష్ణు సహస్రనామం ఎంతగానో ఉపయోగపడు తుంది. పారాయణం చేయడం వీలుపడనివారు కనీసం రోజు వింటూ వున్నా ఎన్నో మానసిక రోగాల నుండి బయటపడ టానికి ఆస్కారం వుంది. మనం వేసుకున్న ఉచ్చును దైవం విప్పుతే ఆ సమస్య మరో సారి రాకుండాపోతుంది.

ఇలాంటి చర్యలు వ్యక్తిలోని నెగిటివ్ థాట్స్‌కి మూలమయినవి. అవేర్నెస్ కోసం అనే నెపంతో అలాంటి విషయాలపట్ల ఎక్కువ ఆశక్తి చూపిస్తూ రాను రాను తామే అందులో వున్నట్టుగా, తమ వారు అందులోకి వెళుతున్నట్టుగా భయం మొదలవుతుంది.

ఆనందం కలిగినప్పుడు అది నలుగురికీ పంచిపెట్టు. కాని విషాదం సంభవించినప్పుడు మాత్రం అది నీ దగ్గరే దాచుకో. -సుభాషిత రత్నావళి



కాలచక్ర పంచాంగకర్త : త్రికాలజ్ఞాన విభూషణ బిరుదాంకిత

MOHAN PUBLICATIONS

www.granthanidhi blogspot in.

వందలాది ఫ్రీ ఉచిత ఈ బుక్స్‌కై వీక్షించండి..

www.mohanpublications.com

కాలచక్రం©

జ్యోతిష రెమిడీస్ కేలండర్



పంచాంగకర్త:
శ్రీ పొన్నలూరి శ్రీనివాసగార్గేయ

దైవజ్ఞ పొన్నలూరి శ్రీనివాసగార్గేయ, చి॥ నందినీగార్గేయ గార్లచే రచించబడినది. హైద్రాబాద్ ఫోన్ : 9348032385, 9348632385

శ్రీ దుర్ముఖి నామ సంవత్సర పుష్యమాస శుక్ల తదియ ఆదివారం నుంచి మాఘమాస శుక్ల చవితి మంగళవారం వరకు

2017 JANUARY జనవరి

జనవరి 27 శుక్రవారం మౌని అమావాస్య సూర్యోదయం నాటికి ధనూరాశిలో శనిగ్రహం అతిచార సంచారంతో రానున్నది. దీని ప్రభావం ద్వాదశరాశులపై ఉంటుంది. వివరాల కోసం ఈ నెల పండుగల దిగువన చూడండి.

SUN ఆది దుర్ము:సా4.14-4.58 రా.కా: సా4.30-6.00	**1** పుష్యశు.తదియ మ3.33 శ్రవణం సా4.01 వ.రా8.10-9.49	**8** శు.దశమి ఉ7.52 శు.ఏకాదశి తె5.03 భరణి మ12.27 వ.రా11.22-12.49	**15** బ.తదియ మ11.39 మఘ రా10.44 వ.ఉ10.49-12.25	**22** బ.దశమి రా9.59 విశాఖ మ11.03 వ.మ3.32-5.20	**29** శు.విదియ తె5.25 ధనిష్ఠ రా11.03 వ.తె6.16లగాయితు
MON సోమ దుర్ము:మ12.33-1.17 మ2.46-3.30 రా.కా:ఉ7.30-9.00	**2** శు.చవితి మ3.50 ధనిష్ఠ సా4.52 వ.రా12.11-1.49	**9** శు.ద్వాదశి రా2.00 కృత్తిక ఉ10.17 వ.రా12.43-2.09	**16** బ.చవితి మ11.15 పుబ్బ రా11.18 వ.ఉ6.55-8.33	**23** బ.ఏకాదశి రా12.21 అనూరాధ మ1.57 వ.రా8.09-9.56	**30** శు.తదియ తె4.43 శతభిషం రా11.05 శేషవర్జ్యఉ7.52వరకు వ.తె5.23లగాయితు
TUE మంగళ దుర్ము:ఉ8.53-9.37 రా10.54-11.46 రా.కా: మ3.00-4.30	**3** శు.పంచమి మ3.42 శతభిషం సా5.17 వ.రా11.41-1.16	**10** శు.త్రయోదశి రా10.54 రోహిణి ఉ7.56 మృగశిర తె5.33 వ.మ12.58-2.25	**17** బ.పంచమి మ11.39 ఉత్తర రా12.38 వ.ఉ6.54-8.35	**24** బ.ద్వాదశి రా2.22 జ్యేష్ఠ సా4.33 వ.రా1.18-3.03	**31** శు.చవితి రా3.41 పూర్వాభాద్రరా10.45 శేషవర్జ్య ఉ6.58వరకు
WED బుధ దుర్ము:మ11.50-12.34 రా.కా: మ12.00-1.30	**4** శు.షష్ఠి మ3.06 పూర్వాభాద్ర సా5.15 వ.రా2.39-4.13	**11** శు.చతుర్దశి రా7.51 ఆర్ద్ర రా3.17 వ.మ1.09-2.36	**18** బ.షష్ఠి మ12.48 హస్త రా2.38 వ.ఉ9.44-11.28	**25** బ.త్రయోదశి రా3.56 మూల సా6.47 వ.సా5.02-6.47 వ.తె5.05-6.48	
THU గురు దుర్ము:ఉ10.22-11.06 మ2.47-3.32 రా.కా:మ1.30-3.00	**5** శు.సప్తమి మ2.00 ఉత్తరాభాద్ర సా4.45 వ.తె4.15-5.47	**12** ○ పూర్ణిమ సా5.03 పునర్వసు రా1.20 వ.మ2.19-3.47	**19** బ.సప్తమి మ2.37 చిత్ర తె5.11 వ.మ11.28-1.15	**26** బ.చతుర్దశి తె5.01 పూర్వాషాఢ రా8.32 వ.తె4.58-6.39	
FRI శుక్ర దుర్ము:ఉ8.54-9.38 మ12.35-1.19 రా.కా:ఉ10.30-12.00	**6** శు.అష్టమి మ12.25 రేవతి మ3.45 వర్జ్యం లేదు	**13** బ.పాడ్యమి మ2.40 పుష్యమి రా11.50 వ.ఉ8.50-10.20	**20** బ.అష్టమి సా4.54 స్వాతి పూర్తిగా వ.మ11.27-1.15	**● 27** పుష్యఅమావాస్య తె5.36 ఉత్తరాషాఢ రా9.50 వ.రా1.58-3.37	
SAT శని దుర్ము:ఉ6.41-8.10 రా.కా:ఉ9.00-10.30	**7** శు.నవమి ఉ10.21 అశ్వని మ2.18 వ.ఉ10.33-12.03 వ.రా11.10-12.38	**14** బ.విదియ మ12.49 ఆశ్లేష రా10.55 వ.మ12.09-1.41	**21** బ.నవమి రా7.26 స్వాతి ఉ8.04 వ.మ2.22-4.10	**28** మాఘశు.పాడ్యమి తె5.43 శ్రవణం రా10.39 వ.రా2.43-4.21	

పండుగలు

1. ఆంగ్లసంవత్సరాది
8. పుత్రదా(ముక్కోటి) ఏకాదశి రైవతమన్వాది
13. భోగిపండుగ
15. మకరసంక్రాంతి, ఉత్తరాయణప్రారంభం
16. కనుమ, పక్షిపూజ సంకష్టహరచతుర్థి
23. షట్‌తిలైకాదశి
26. రిపబ్లిక్‌డే మాసశివరాత్రి
27. మౌనిఅమావాస్య
29. మాఘచంద్రోదయం
30. జమాదీలవ్వల్ నెలారంభం
31. తిలచతుర్థి

మౌని అమావాస్య నాడు ధనూరాశిలో శని అతిచార ప్రవేశం వలన మానవాళి మనసులపైదాని ప్రభావం అధికంగా ఉంటుంది. అందుచేత ఏయే సమయాలలోమౌనం పాటిస్తూ, ఎలాఉండాలనే వివరాలకై..

www.gargeyam.com

జనవరి శుభసమయములు

శ్రీ దుర్ముఖి పుష్యమాసము

01 ఆది శు.తదియ శ్రవణంఉ7.41-9.32
02 సోమ శు.చవితి ధనిష్ఠ ఉ7.37-9.28
02 సోమ శు.పంచమి శతభిషంసా4.53-6.40
04 బుధ శు.సప్తమిఉత్తరాభాద్ర సా5.16-6.32
05 గురు శు.సప్తమి ఉత్తరాభాద్ర ఉ7.25-9.16
05 గురు శు.సప్తమిఉత్తరాభాద్ర మ11.07-2.15
06 శుక్ర శు.అష్టమి రేవతి ఉ10.52-12.34
06 శుక్ర శు.నవమి అశ్వని సా4.13-6.24
07 శని శు.నవమి అశ్వని ఉ7.17-9.08
07 శని శు.దశమి అశ్వని మ12.04-2.07
09 సోమ శు.ద్వాదశి రోహిణి ఉ10.40-12.35
12 గురు పూర్ణిమ పునర్వసు ఉ6.57-8.48
12 గురు పూర్ణిమ పునర్వసుమ11.10-1.47
13 శుక్ర బ.పాడ్యమి పుష్యమిఉ6.53-8.44
13 శుక్ర బ.పాడ్యమి పుష్యమి ఉ10.24-12.37
13 శుక్ర బ.విదియ పుష్యమి మ3.45-5.56
15 ఆది బ.తదియ మఘ ఉ10.16-10.48
18 బుధ బ.షష్ఠి హస్త మ12.41-1.23
19 గురు బ.సప్తమి చిత్ర ఉ9.59-10.25
20 శుక్ర బ.నవమి స్వాతి రా9.46-11.51
22 ఆది బ.దశమి అనూరాధ సా5.21-7.32

శ్రీ దుర్ముఖి మాఘమాసము

29 ఆది శు.విదియ ధనిష్ఠ ఉ10.55-2.41
29 ఆది శు.విదియ ధనిష్ఠ రా9.12-11.16
30 సోమ శు.తదియ శతభిషంఉ10.51-12.42
30 సోమ శు.తదియ శతభిషం రా9.08-11.12

Engagements

దృగ్గణిత పంచాంగాలు ఖచ్చిత ఋజువునకు సరిపోవుచున్నవి. - మోహన్ పబ్లికేషన్స్

మౌని అమావాస్య సూర్యోదయాన ధనూరాశిలో శనిగ్రహం - ఆచరించాల్సిన ప్రత్యేక పరిహారం

2017 జనవరి 27 శుక్రవారం పుష్య అమావాస్య. దీనినే మౌనిఅమావాస్య అని కూడా పిలుస్తారు. సూర్యుడు, చంద్రుడు ఒకే బిందువులో కలిసినచో ఏర్పడే తిథినే అమావాస్య అంటారు. ప్రతి సంవత్సరం ఉత్తరాయణం ప్రారంభమైన తదుపరి ఈ మౌని అమావాస్య వస్తుంది. అంటే ఉత్తరాషాఢ నక్షత్ర 2వపాదమైన మకరరాశి లోనికి సూర్యుడు ప్రవేశించటాన్ని ఉత్తరాయణ పుణ్యకాలం అంటారు. అదే మకరరాశిలోకి తదుపరి చంద్రుడు వచ్చి సూర్యునితో కలిస్తే వచ్చే తిథి మౌని అమావాస్య.

మనసుకు కారకుడు చంద్రుడు. శనిగ్రహానికి అంతర్గత శత్రువు కూడా చంద్రుడే. మకర రాశికి అధిపతి శనిగ్రహం. జ్యోతిషపరంగా రవి మరియు శనిగ్రహాలు పరస్పర శత్రువులు. ముఖ్యంగా మౌని అమావాస్య పర్వదినాన పుణ్యనదులలోను, సముద్రాలలోను స్నానమాచరించటమే కాక పితరులకు తర్పణ, పిండప్రదానాదులు కూడా ఆచరిస్తుంటారు. కానీ అసలైన అంతర్గత రహస్యం మరొకటి ఉంది. కేవలం స్నానాలు ఆచరించి పిండప్రదానాలు మాత్రమే చేస్తుంటారు తప్ప, రహస్యం తెలుసుకోవటానికి ఎవరూ ప్రయత్నించరు.

ఈ రహస్యం తెలుసుకుని తగిన రీతిలో మౌని అమావాస్య పర్వదినాన ప్రతివారు విధి విధానాలతో ఆచరిస్తుంటే... ప్రతి సంవత్సరం వారి వారి జీవనస్థితిగతులలో కొన్ని అనుకూల మార్పులు వస్తాయని పురాతన గ్రంథాలు తెలియజేస్తున్నాయి. ప్రతి సంవత్సరం వచ్చే మౌని అమావాస్యకు ఈసారి వచ్చే మౌని అమావాస్యకు చాలా వ్యత్యాసం ఉంది. ప్రస్తుతం శనిగ్రహం వృశ్చికరాశిలో సంచారం సాగిస్తూ, ఏదో ఒకరోజున ధనస్సు రాశిలోకి ప్రవేశిస్తాడు. ఈ ప్రవేశం అనేది అతిచారంతో ఉండవచ్చు, సహజగమనంతో ఉండచ్చు.

చారమంటే నడక, గమనమన్నా నడకే. సహజధోరణిలో మనం అతిగా మాట్లాడవద్దు అని సంబోధిస్తుంటాం. అంటే మాట్లాడవలసిన స్థాయికన్నా అధికంగా మాట్లాడటాన్ని అతి అంటారు. మరొక అర్థంలో ఎక్కువ అని కూడా అర్థము. అతిగా తినటము... అతిగా మాట్లాడము, అతిగా నిద్రపోవటము.. ఈ విధంగా సాధారణ స్థితి కంటే ఎక్కువ చేసే దానిని అతి అంటారు. ఈ విధమైన అతి వలన సమస్యలు కూడా అధికంగా ఉంటాయనే విషయాన్ని సర్వులు గమనించాలి. ఈ అమావాస్యకు శని అతిచార గమనము తోడవుతుంది.

(మిగిలినది వెనుక పేజీలో)



మేషరాశి



శ్రీ దుర్ముఖి : ఆదాయం:2, వ్యయం:8, రాజ్యపూజ్యం:1, అవమానం: 7	
శ్రీ హేమలంబ : ఆదాయం:8, వ్యయం:14, రాజ్యపూజ్యం:4, అవమానం: 3	

జనవరి: వస్త్ర భూషణ లాభాదులుండును. వైద్యపరంగా ధనవ్యయమున్నది. కీలక బాధ్యతలను జాగ్రత్తగా నిర్వహిస్తారు. దీర్ఘకాల సమస్యలపై దృష్టి సారిస్తారు. సంతాన విషయంలో అధికశ్రద్ధ తీసుకుంటారు. వాహనకొనుగోలు వాయిదా. మాసం మధ్య నుంచి నిత్య దినచర్యలో తరచూ మార్పులు. సహచరులతో విభేదాలు ఉండవు. మాసాంతంలో శరీర శ్రమ అధికం. సామర్థ్యం గుర్తించి విజయాన్ని పొందుతారు. 3వ వారంలో సంయమనం అవసరం. జనవరి 21 తె4.18 నుంచి 24 సాయంత్రం 4.33 వరకు వ్యతిరేక సమయమని భావించాలి.

ఫిబ్రవరి : హామీలు, పూచీలతో ఋణయత్నాలు సఫలం. ప్రతిభకు తగిన గుర్తింపు లభించును. అకాలభోజనాలచే అనారోగ్యం. ధర్మకార్యాలపై ఆసక్తి చూపిస్తారు. భార్యాభర్తల మధ్య ప్రతిబంధక సమస్యలుండును. 2వ వారంలో శరీరానికి వైద్యసేవలవసరం. ముఖ్యకార్యాలను వాయిదా వేస్తారు. స్నేహిత బాధ్యతను స్వీకరించలేరు. కపటస్వభావుల ఆంతర్యం తెలియును. దీర్ఘాలోచనలతో ఓ సమస్య పరిష్కారం. ఫిబ్రవరి 18 మధ్యాహ్నం 12.27 నుంచి 20 రాత్రి 12.53 వరకు ప్రతికూలం.

మార్చి : పితృవిషయాలపై దృష్టి సారిస్తారు. ధైర్య సాహసాలతో ఆర్థికాభివృద్ధి. రెండవపక్షంలో ఇష్టకార్యసిద్ధి. భార్య, మిత్రాదుల నుంచి శుభకర వార్తలు. కళారంగవాసులకు మాసాంతంలో వెసలుబాటు. ఆరోపణలు, విమర్శలు పట్టించుకోరు. చేదు అనుభవాలుండవు. శతృభయం తగ్గును. కీర్తి ప్రతిష్ఠలు పెరుగును. 3వ వారంలో రాజీధోరణికి ప్రాధాన్యత ఇవ్వాలి. అనవసర హామీలు పెరుగును. మంగళకార్యములకు సిద్ధం కావాలి. మార్చి 17 రాత్రి 8.38 నుంచి 20 ఉదయం 9.10 వరకు ప్రతికూలం.

ఏప్రిల్ : సంతాన సౌఖ్యములు పెరుగును. వాగ్ధోరణిలో మార్పు లేర్పడును. హడావుడి నిర్ణయాలతో ధననష్టం. స్వయంవృత్తులవారికి ఆశాజనకం. ఆరోగ్య విషయంలో తాత్సారం వద్దు. స్పెక్యులేషన్‌చే నష్టం. బంధుప్రీతి మెండు. 2వ పక్షంలో స్థిరనిర్ణయాలు. ప్రతిబంధక వ్యవహారాలు వాయిదా పడును. నరాల, భుజాల తీపు అధికము. మాసం చివరలో విజయపంథాలో లాభార్జన. సాహసప్రయత్నాలు ఫలించును. ఏప్రిల్ 13 రా.తె 4.06 నుంచి 16 సాయంత్రం 4.39 వరకు అనుకూల సమయం కాదు.

మే : జాయింట్ వ్యాపారాలలో నమ్మకద్రోహ సూచన కలదు. స్థిరనిర్ణయాలు వాయిదా. బంధుప్రేరణకు ప్రాధాన్యత ఇవ్వరు. ఆర్థికమాంద్యం తగ్గును. విమర్శలు, నిందలు అధికమగును. పుకార్లు నమ్మి ధనవ్యయం. అన్యసహాయం కోసం కాలయాపన. న్యాయస్థాన లావాదేవీలు ఉపశమనం. స్థానచలనంలో లబ్ధి. భయాందోళనలు తగ్గును. ఎదుటివారిపై ఆగ్రహం వద్దు. మే 11 ఉదయం 10.38 నుంచి 13 రాత్రి 11.11 వరకు వ్యతిరేక సమయమని గ్రహించాలి.

జూన్ : గృహవాతావరణం ఆశాజనకం. వృత్తి వ్యాపారాదులలో లోపాలు సరిచేసుకుంటారు. శరీరతేజస్సు తగ్గును. అవివాహితులకు అనుకూలం. మాసం మధ్యలో చిక్కుముడి నుంచి విముక్తి. మాసాంతంలో కోపం అధికం. నిద్రాసౌఖ్యం ఉండదు. అనవసరఖర్చులు తగ్గిస్తారు. దూరప్రయాణాలు లాభిస్తాయి. జీవనస్థితిపై మెరుగైన ఆలోచనలు. జూన్ 7 సాయంత్రం 4.36 నుంచి 9 రా.తె.5.12 వరకు ప్రతికూలసమయం.

జూలై : స్వవృత్తుల వారికి ఊరట లభించును. నరముల, భుజముల తీపు పెరుగును. హామీ సంతకాలు పెట్టవద్దు. కీలకనిర్ణయాలలో ముఖ్యవ్యక్తిగా ఉండకండి. రహస్య సమాచారాన్ని బహిర్గతం చేయాలనే సంకల్పం విడనాడాలి. శతృసమస్యలను పరిశీలిస్తారు. కుటుంబ మనస్పర్ధలు స్వల్పంగా పెరుగును. సంజాయిషీ, క్షమాపణలు సిద్ధంగా ఉంటాయి. ఋణదాతలపై ఆగ్రహం వద్దు. స్థిర నిర్ణయాలు వాయిదా పడును. జూలై 4 రాత్రి 10.44 నుంచి 7 మధ్యాహ్నం 11.21 వరకు వ్యతిరేక సమయంగా భావించాలి.

ఆగస్టు : జాయింట్ వ్యాపారాలలో లోపాలు తగ్గును. సాహసప్రయత్నాలు ఫలిస్తాయి. శరీరఆరోగ్యంపై శ్రద్ధ ఉంచాలి. ఋణదాతల వత్తిడి అధికం. అసత్య ఆరోపణలు తగ్గించండి. న్యాయపోరాటం చేయాలని తలచవద్దు. ఊహాగానాలతో పయనిస్తారు. మాసాంతంలో శరీర శ్రమ అధికం. శుభకార్య నిర్వహణకు మార్గం కుదురును. అధికారుల బెడద అధికం. ఆగస్టు 1 ఉదయం 5.40 నుంచి 3 సాయంత్రం 6.13 వరకు తిరిగి 28 మధ్యాహ్నం 1.33 నుంచి 30 రాత్రి 1.54 వరకు సమయాలు అనుకూలం కాదని గమనించాలి.

సెప్టెంబరు : గౌరవమర్యాదలు కాపాడుకుందురు. శరీర తేజస్సు పెరుగును. శుభ కార్య నిర్వహణకు మార్గం సిద్ధం. ఆత్మవిశ్వాసం సన్నగిల్లును. ఋణబాధలు తగ్గును. న్యాయ అంశాలతో మనశ్శాంతి. స్నేహసంబంధాలు పెరుగును. ధనం మంచినీళ్ల ప్రాయంగా ఖర్చు పెడుదురు. స్వవృత్తుల వారికి ఆశాజనకం. వివాదాలలో తలదూర్చవద్దు. సెప్టెంబరు 24 రాత్రి 9.53 నుంచి 27 ఉదయం 9.58 వరకు వ్యతిరేక సమయమని గ్రహించాలి.

అక్టోబరు : అవివాహితులకు స్వల్ప ఊరట. ఆధిపత్య సంభాషణలతో కార్యసిద్ధి. అంతర్గత కలహాలను తగ్గించండి. బంధుప్రీతిలో లోపం గ్రహిస్తారు. అనారోగ్య బాధలు పెరుగును. వాగ్దాన భంగములుండవు. మనోవ్యాకులత్వం తగ్గును. స్థానచలన అవకాశములుండవు. వ్యక్తిగత విమర్శలు తగ్గిస్తారు. స్పెక్యులేషన్ వద్దు. అక్టోబరు 22 ఉదయం 5.51 నుంచి 24 సాయంత్రం 5.45 వరకు అన్నీ అంశాలలో జాగ్రత్తలవసరం.

నవంబరు : బంధుప్రీతిని స్వాగతిస్తారు. అకాలభోజనాలుండవు. దీర్ఘాలోచన చేసి చేదు అనుభవాలను పట్టించుకోరు. ప్రయత్న పూర్వక కార్యసిద్ధులు. తోబుట్టువుల మధ్య అంగీకారం కుదురును. ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళుదురు. అన్యులద్వారా సహాయం అందును. నవంబరు 18 మధ్యాహ్నం 12.51 నుంచి 20 రాత్రి 12.48 వరకు వ్యతిరేక సమయం.

డిశంబరు : కార్యదీక్షా బాధ్యతను తీసుకుంటారు. గృహవాతావరణం ఆశాజనకం. విచార సంఘటనలను పదేపదే తలచవద్దు. సమయస్ఫూర్తిని పాటించండి. మనోవాంఛలు నెరవేరును. వాదనాపటిమ పెరుగును. శతృసమస్యలను ఛేధిస్తారు. స్పెక్యులేషన్‌లో స్వల్పంగా లబ్ధి. అంతర్గత కలహాలు ఉండవు. ఋణభారం స్వల్పంగా పెరుగుదల. డిశంబరు 15 సాయంత్రం 6.54 నుంచి 18 ఉదయం 7.07 వరకు ప్రతికూల సమయం.

మౌని అమావాస్య సూర్యోదయాన ధనూరాశిలో శనిగ్రహం - ఆచరించాల్సిన ప్రత్యేక పరిహారం

ప్రస్తుతం వృశ్చికరాశిలో సంచారం చేస్తున్న శనిగ్రహం సహజ గమనంతో ధనస్సు రాశిలోనికి 2017 అక్టోబరు 26న ప్రవేశించవలసి ఉన్నది. కానీ ఈలోపలే అతి గమనంతో హడావుడిగా 2017 జనవరి 26 రాత్రి 7గంటల 31నిముషానికి ధనస్సురాశి లోనికి ప్రవేశిస్తాడు. ఇలా ప్రవేశించిన శని తిరిగి వృశ్చికరాశిలోనికి జూన్ 21వతేదికి చేరుకుంటాడు. వృశ్చికరాశిలో కొంతకాలం పాటు ఉండి సహజగమనంతో అక్టోబరు 26న ధనస్సురాశిలోకి తిరిగి ప్రవేశిస్తాడు.

అయితే 2017 అక్టోబరు 26 అతిచార ప్రవేశం తదుపరి కొద్ది గంటలకే మౌని అమావాస్య ప్రారంభం. ధనూరాశి ప్రవేశం ప్రతి 30 సంవత్సరాలకు ఒకసారి జరుగుతుంది. అయితే ధనస్సురాశిలో శని ఉన్న రెండున్నర సంవత్సరాల కాలంలో 2 లేక 3సార్లు మౌని అమావాస్య వస్తుంటుంది. కానీ అతిచార గమనంతో ధనూరాశిలో ప్రవేశ సమయంలో వచ్చే మౌని అమావాస్య మాత్రం అత్యంత అరుదైనది.

మౌని అమావాస్య పర్వదినాన స్నానాలు, తర్పణాలు, పిండప్రదానాదులు ఆచరించటం ఆనవాయితీ. ఇక అసలైన రహస్య విషయానికి వస్తే...పురాణగాధలు అనేకం ఉన్నప్పటికీ మౌని అమావాస్య రోజున జ్యోతిషపరంగా ముఖ్యంగా మౌనం వహించటం ప్రధానమైన అంశం. మౌనం ఎందుకు వహించాలి అనే విషయం తెలుసుకోవాలి. మనసునకు కారకుడు చంద్రుడు. అమావాస్య రోజున చంద్రుడు రవితో కలిసి ఉన్నందున, ప్రకాశాన్ని కోల్పోయి ఉంటాడు. అంతేకాక రవి, చంద్రుల కలయిక శని క్షేత్రంలో జరుగుతుంది.

జ్యోతిషపరంగా శని ఆయుష్కారకుడు. ఆయుష్షు అంటే.. కేవలం ఒకవ్యక్తి ప్రాణంతో అధికకాలం జీవించటాన్ని మాత్రమే ఆయుష్షు అనటం కాదు. ఈ ఒక్క జీవించే అంశమే కాకుండా బంధుత్వాలకి, బాంధవ్యాలకి, మిత్రత్వాలకి, వస్తువులకి, వ్యవహారాలకి, వ్యాపకాలకి కూడా ఆయుష్షు అనే మాట వర్తిస్తుంది.

ఎలాగంటే ఒక వ్యక్తి మరొక వ్యక్తితో స్నేహితంగా ఉంటున్నాడు. వీరిద్దరి మధ్య ఉన్న స్నేహబంధం ఒకే ఒకమాటతోనే చెదిరిపోయింది. జీవితంలో తిరిగి వీరివురు కలిసి మాట్లాడుకోవటం జరగలేదు. వారిద్దరి బంధాన్ని చెదరగొట్టినది కేవలం ఒక వాక్కు మాత్రమే. ఈ వాక్కుకు వెనక సూత్రధారి, పాత్రధారిగా ఉండే గ్రహం చంద్రుడు. పొరపాటున కావచ్చు, కావాలని కావచ్చు, నోటిద్వారా అన్న మాట ఆ ఇరువురి స్నేహిత బంధం అనే ఆయుష్షుకు గండిపడింది.

ఇలాగే బంధుత్వాలకి, కుటుంబంలో ఒకరినొకరికి, సంఘంలో పలకరించే సన్నిహితులకి... ఈవిధంగా చెప్పుకుంటూ పోతుంటే ఉద్యోగ, వ్యాపార, వ్యవహారాలలో తారసపడే ఎంతోమంది వ్యక్తులతో సంబంధ బాంధవ్యాలు ఉంటూ ఉంటాయి.

పైవిధంగా అనివార్య కారణాల వలన ఆయుష్షునే బంధం చెదిరిపోవటానికి వాక్కు తోడ్పడుతుంది. ఇతరులని మంచితనంతో రంజింప చేయాలన్నా, ఇతరులను బాధించే విధంగా తప్పు మాటలు చెప్పినా... కేవలం వాక్కు వలన మాత్రమే సాధ్యం.

ఓ ఖరీదైన కారుని ఓ వ్యక్తి కొన్నాడనుకుందాం. ఆ కారు అనేది ఇనుప వస్తువు. ఈ ఇనుముని శనిగా భావిస్తాం. అంత ఖరీదైన కారు... తనంతట తానుగా వెళ్లి ప్రమాదానికి గురి కాదు. దానిని ఒక సక్రమంగా నడపక పోతే ప్రమాదం వాటిల్లి, కారు రూపమే చెదిరిపోవును. అంటే వ్యక్తి ఏదో ఆలోచనతో ఉన్నందువలన లేక నిద్ర వలన లేక ఎదురుగా అనాలోచనతో వచ్చిన మరో డ్యాష్ ఇచ్చిన కారణంగా ఈ వాహనం దెబ్బతిన్నది. అందుకే శనికి అంతర్గత శతృవు చంద్రుడయ్యాడు.

కనుక ఉద్యోగ, వ్యాపార, వ్యవహార, వాహన, జీవన, స్నేహిత అనే అనేక రంగాలలో అత్యధిక కాలం ఉండకుండా మధ్యలోనే చెడిపోవటమో, చెదిరిపోవటమో లేక నాశనమవ్వటమో, లేక మరణించటమో జరిగితే... ఆయుష్షు పోయింది అంటారు. ఇట్టి ఆయుష్షు కారకుడైన శనిని ముప్పు తిప్పలు పెట్టేవాడే చంద్రుడు.

జ్యోతిషపరంగా ఆయుష్షుకారకుడైన శనియొక్క క్షేత్రంలో... అంతర్గత శతృవైన చంద్రుడు, శనికి బద్ధశతృవైన శనితో కలిసిన మహా పర్వదినమైన మౌని అమావాస్య రోజున ప్రతి ఒక్కరూ సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం వరకు మౌనం వహించినచో ఆ సంవత్సరానికి కొంతమేర సమస్యలు సన్నగిల్లి...మానవాళి మంచి అంశాలతో ముందుకు వెళ్లటానికి అవకాశాలు ఉంటాయనేదే మౌని అమావాస్య ప్రధాన ఉద్దేశ్యం.

అయితే ఈ 2017 జనవరి నెలలో వచ్చే మౌని అమావాస్య పర్వదినానే అతిచారంతో వచ్చిన శనిగ్రహం ఉంది గనుక అత్యంత విశ్వాసంతో పగటి సమయమంతా కంపల్సరీగా మౌనం పాటించినవారందరికీ పరోక్ష శుభాలు ఉంటాయి.

అయితే ఈ మౌనం ఈ సంవత్సర గ్రహసంచార స్థితిగతుల ప్రకారం మూడు రకాలుగా ఉన్నాయి. సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం వరకు 1వ పద్ధతి, అలాకాక ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు, తిరిగి మధ్యాహ్నం 2.30 నుంచి 5.30 వరకు మౌనం పాటింపు రెండవ పద్ధతి. ఇలాకాక కేవలం మధ్యాహ్నం 2.30 నుంచి 5.30 వరకు మౌనం పాటింపు మూడవ పద్ధతి. పై మూడు పద్ధతులలో 1వ పద్ధతి ఉత్తమోత్తమం, 2వ పద్ధతి ఉత్తమం, 3వ పద్ధతి మధ్యమం. అసలు మౌనం పాటించకుండా ఉండటం అధమం. తర్పణ పిండప్రదానాదులు మౌనంతోనే ఆచరిస్తూ... తమకున్న దినచర్యలలో ఆపుకొనకుండా ఆచరించవచ్చు. మరిన్ని వివరాల కోసంగా జనవరిలో పోస్టింగ్ చేసే వ్యాసాలకై www.gargeyam.com వీక్షించండి.

కాలచక్ర పంచాంగకర్త : త్రికాలజ్ఞాన విభూషణ బిరుదాంకిత

mohan PUBLICATIONS

www.granthanidhi blogspot in.

వందలాది ఫ్రీ ఉచిత ఈ బుక్స్‌కై వీక్షించండి..

www.mohanpublications.com

కాలచక్రం©

జ్యోతిష రెమిడీస్ కేలండర్



పంచాంగకర్త:

శ్రీ పొన్నలూరి శ్రీనివాసగార్గేయ

దైవజ్ఞ పొన్నలూరి శ్రీనివాసగార్గేయ, చి॥ నందినీగార్గేయ గార్లచే రచించబడినది. హైదరాబాద్ ఫోన్ : 9348032385, 9348632385

శ్రీ దుర్ముఖి నామ సంవత్సర మాఘమాస శుక్ల పంచమి బుధవారం నుంచి ఫాల్గుణమాస శుక్ల విదియ మంగళవారం వరకు

2017 FEBRUARY ఫిబ్రవరి

26 ఫిబ్రవరి మాఘ అమావాస్య రోజున కంకణ సూర్యగ్రహణం ఖగోళంలో సంభవించనుంది. ఈ గ్రహణం భారతదేశంలో కనపడదు. ఇతర వివరాల కోసం 28వ తేది దిగువన పరిశీలించండి.

పండుగలు

1. వసంతపంచమి
2. వరుణషష్ఠి
3. రథసప్తమి
వైవస్వతమన్వంతరాది
4. భీష్మాష్టమి
5. మధ్వనవమి, భానుకృత్తిక
7. భీష్మఏకాదశి (జయ)
9. విశ్వకర్మజయంతి
10. మాఘపూర్ణిమ
13. కుంభసంక్రాంతి
14. సంకష్టహరచతుర్థి
22. విజయేకాదశి
24. మహాశివరాత్రి
26. ద్వాపరయుగాది
28. ఫాల్గుణచంద్రోదయం

SUN ఆది దుర్ము:సా4.31-5.16 రా.కా: సా4.30-6.00		**5** శు.నవమి సా6.29 కృత్తిక సా5.07 శేషవర్జ్యం ఉ7.23వరకు	**12** బ.విదియ తె4.41 మఘ ఉ8.40 వ.సా4.46-6.24	**19** బ.అష్టమి మ2.17 అనూరాధ రా10.07 వ.తె4.22-6.09	**●26** మాఘఅమావాస్యరా8.28 ధనిష్ఠ ఉ7.16 వ.మ2.20-3.55
MON సోమ దుర్ము:మ12.44-1.29 మ3.00-3.46 రా.కా:ఉ7.30-9.00		**6** శు.దశమి సా4.09 రోహిణి మ3.29 వ.ఉ8.02-9.31 వ.రా8.42-10.11	**13** బ.తదియ తె4.56 పుబ్బ ఉ8.59 వ.సా4.29-6.08	**20** బ.నవమి సా4.41 జ్యేష్ఠ రా12.53 వర్జ్యం లేదు	**27** ఫాల్గుణశు.పాడ్యమిరా7.06 శతభిషం ఉ6.50 పూర్వాభాద్ర తె5.57 వ.మ1.00-2.37
TUE మంగళ దుర్ము:ఉ8.56-9.42 రా11.05-11.56 రా.కా: మ3.00-4.30		**7** శు.ఏకాదశి మ1.47 మృగశిర మ1.49 వ.రా9.40-11.09	**14** బ.చవితి తె5.51 ఉత్తర ఉ9.57 వ.సా6.54-8.36	**21** బ.దశమి సా6.45 మూల రా3.18 వ.ఉ9.41-11.27 వ.రా1.32-3.18	**28** శు.విదియ సా5.20 ఉత్తరాభాద్ర తె4.44 వ.మ3.04-4.35
WED బుధ దుర్ము:మ11.58-12.43 రా.కా: మ12.00-1.30	**1** శు.పంచమి రా2.20 ఉత్తరాభాద్ర రా10.07 వ.ఉ8.06-9.39	**8** శు.ద్వాదశి మ11.29 ఆర్ద్ర మ12.14 వ.రా11.31-1.01	**15** బ.పంచమి పూర్తిగా హస్త మ11.32 వ.రా8.15-10.00	**22** బ.ఏకాదశి రా8.19 పూర్వాషాఢ తె5.12 వ.మ1.39-3.23	
THU గురు దుర్ము:ఉ10.28-11.13 మ2.59-3.45 రా.కా:మ1.30-3.00	**2** శు.షష్ఠి రా12.42 రేవతి రా9.12 వ.ఉ9.39-11.11	**9** శు.త్రయోదశి ఉ9.21 పునర్వసు ఉ10.48 వ.సా5.25-7.57	**16** బ.పంచమి ఉ7.23 చిత్ర మ1.41 వ.రా7.54-9.40	**23** బ.ద్వాదశి రా9.18 ఉత్తరాషాఢ తె6.30 వ.మ1.38-3.19	
FRI శుక్ర దుర్ము:ఉ8.57-9.42 మ12.44-1.29 రా.కా:ఉ10.30-12.00	**3** శు.సప్తమి రా10.49 అశ్విని రా8.02 వ.సా4.13-5.45 వ.తె5.05-6.35	**10○** శు.చతుర్దశి ఉ7.30 పూర్ణిమ తె6.02 పుష్యమి ఉ9.40 వ.రా10.04-11.37	**17** బ.షష్ఠి ఉ9.25 స్వాతి సా4.18 వ.రా10.34-12.22	**24** బ.త్రయోదశి రా9.38 శ్రవణం పూర్తిగా వ.ఉ10.37-12.15	
SAT శని దుర్ము:ఉ6.41-8.12 రా.కా:ఉ9.00-10.30	**4** శు.అష్టమి రా8.44 భరణి సా6.39 వ.తె5.53లగాయితు	**11** బ.పాడ్యమి తె5.04 ఆశ్లేష ఉ8.55 వ.రా8.47-10.22	**18** బ.సప్తమి మ11.48 విశాఖ రా7.11 వ.రా11.40-1.28	**25** బ.చతుర్దశి రా9.20 శ్రవణం ఉ7.11 వ.మ11.12-12.48	

2016 జనవరి 29న రాహువు సింహరాశిలోనికి ప్రవేశించి గురుగ్రహానికి గురుచండాలయోగం కల్గించాడు. అయితే ఈ చండాల యోగం శతాబ్దాల తర్వాత అరుదుగా వచ్చేది. ఈ చండాలయోగం సింహ రాశిలో జరగటం, అధిపతి సూర్యగ్రహానికి 2016 మార్చి 9, సెప్టెంబరు 1, 2017 ఫిబ్రవరి 26న సంపూర్ణ సూర్యగ్రహణాలు ఉన్నవి. ఈ నాగబంధన ప్రభావం సమయంలోనే కుజ,శనుల సంఘర్షణ.. ఇతర వ్యతిరేక స్థితిగతులు ఉండబట్టే దీని ప్రభావం, ఆర్థికసంక్షోభంపై ఉండునని 2016 జూన్ 25నే తెలియజేయటమైనది. దీని ప్రభావంఇంకెతకాలమనే వివరాలకే www.gargeyam.com

ఫిబ్రవరి శుభసమయములు

శ్రీ దుర్ముఖి మాఘమాసము

01	బుధ	శు.పంచమి	ఉత్తరాభాద్ర	ఉ10.43-11.57
01	బుధ	శు.పంచమి	ఉత్తరాభాద్ర	సా4.42-6.53
03	శుక్ర	శు.సప్తమి	అశ్విని	ఉ10.35-12.43
03	శుక్ర	శు.సప్తమి	అశ్విని	సా5.46-6.45
05	ఆది	శు.నవమి	రోహిణి	సా5.17-6.29
05	ఆది	శు.దశమి	రోహిణి	రా8.44-10.48
06	సోమ	శు.దశమి	రోహిణి	ఉ10.23-12.43
06	సోమ	శు.ఏకాదశి	మృగశిర	సా4.22-6.33
08	బుధ	శు.త్రయోదశి	పునర్వసు	రా8.32-10.36
09	గురు	శు.చతుర్దశి	పుష్యమి	రా8.28-10.32
11	శని	బ.పాడ్యమి	మఘ	ఉ10.03-మ1.49
11	శని	బ.పాడ్యమి	మఘ	రా8.20-8.46
13	సోమ	బ.తదియ	ఉత్తర	ఉ9.55-మ12.43
13	సోమ	బ.తదియ	ఉత్తర	రా8.12-10.16
15	బుధ	బ.పంచమి	హస్త	ఉ9.47-11.57
17	శుక్ర	బ.సప్తమి	స్వాతి	ఉ9.41-మ12.43
18	శని	బ.అష్టమి	అనూరాధ	రా7.52-9.56
19	ఆది	బ.అష్టమి	అనూరాధ	మ11.17-1.17
19	ఆది	బ.నవమి	అనూరాధ	రా7.48-9.52

Engagements

దృగ్గణిత పంచాంగాలు ఖచ్చిత ఋజువునకు సరిపోవుచున్నవి. - మోహన్ పబ్లికేషన్స్

మాఘ అమావాస్యకు కుంభరాశిలో కంకణ సూర్యగ్రహణం

శ్రీ దుర్ముఖి సంవత్సర మాఘ అమావాస్య 26 ఫిబ్రవరి 2017 ఆదివారం కుంభరాశిలో రాహు నక్షత్రమైన శతభిషా నక్షత్ర ద్వితీయ మరియు తృతీయ పాదములలో కేతుగ్రస్తంగా కంకణ సూర్యగ్రహణం సంభవించును. ఈ కంకణ సూర్యగ్రహణం అనగా సూర్యునికి సంపూర్ణ గ్రహణము సంభవించును. అనగా నల్లని సూర్యబింబము ఉండును. వజ్రపుటుంగరాన్ని పోలిన విధంగా ఈ నల్లని బింబమునకు, చుట్టూ కంకణములా ప్రకాశవంతమైన వెలుగు ఉండును.

ఒకే డిగ్రీలో సూర్య చంద్రులు కలిసిపోవటాన్నే అమావాస్య అంటారు. సూర్యబింబము కంటే చంద్రబింబము సైజులో తక్కువగా ఉన్నచో, మిగిలిన భాగము కంకణముగా కనపడును. కనుకనే దీనిని కంకణ సూర్యగ్రహణము అంటారు.

సింహరాశిలో గురు,రాహు నాగబంధనం 2016 జూన్ 24 ఏర్పడింది. సింహరాశికి అధిపతి అయిన సూర్యగ్రహానికి 2016 మార్చి 9 సంపూర్ణ గ్రహణము, సెప్టెంబరు 1 కంకణ సూర్యగ్రహణం ఏర్పడటము, తిరిగి 2017 ఫిబ్రవరి మరో కంకణ సూర్యగ్రహణం ఏర్పడటం జరిగింది. ఈ మూడు గ్రహణాల ప్రభావము మరియు నాగబంధన ప్రభావము చేతనే... ఆర్థిక సంక్షోభము ఏర్పడి భారతీయ రిజర్వ్ బ్యాంక్‌పై దాని ప్రభావం ఉండునని 2016 జూన్ 24నే తెలియజేయటమైనది. ఈ వివరము Sreenivasa Gargeya Ponnaluri అను నా ఫేస్‌బుక్ పేజీలో ఇవ్వటం జరిగినది. అయితే నాగబంధన ప్రభావమే కాక ఇతర వ్యతిరేక గ్రహస్థితుల ప్రభావం కూడా 2018 జూన్ వరకు కొంత వ్యతిరేకంగానే ఉండును. ఈ కంకణ సూర్యగ్రహణం భారతదేశంలో కనపడదు. ఆఫ్రికా, అట్లాంటిక్, అంటార్కిటికా ఖండాలతోపాటు దక్షిణ అమెరికాలో కూడా కనపడును. భారతకాలమాన ప్రకారం సాయంత్రం 6గం॥45ని॥లకు గ్రహణం ప్రారంభమై, రాత్రి 10గం॥01ని॥తో గ్రహణం ముగియును. సూర్యగ్రహణ స్పర్శ సమయానికి భారతదేశంలో సూర్యుడు అస్తమించును. కనుక కనపడదు. దక్షిణ అమెరికాలోని వెనుజులా, కొలంబియా నగరాలలో మాత్రం గ్రహణం గోచరించదు. ఫసిఫిక్ మహాసముద్రంపై సంపూర్ణ గ్రహణము మరియు కంకణము గోచరించును.

ఈ దిగువ తెల్పిన నగరాలలో మాత్రం పాక్షికంగానే గ్రహణం కనపడును. అర్జెంటినాలో స్పర్శ ఉ9.29, ముగింపు మ12.17. బ్రెజిల్‌లో స్పర్శ ఉ10.03, ముగింపు మ12.58. చిలీలో స్పర్శ ఉ8.19, ముగింపు ఉ10.52. పెరులో స్పర్శ ఉ7.50, ముగింపు ఉ9.11. ఈ గ్రహణము యొక్క పూర్వాపరాలను www.gargeyam.com లో వీక్షించండి.



వృషభరాశి



శ్రీ దుర్ముఖి : ఆదాయం:11, వ్యయం:4, రాజ్యపూజ్యం:4, అవమానం:7

శ్రీ హేమలంబ : ఆదాయం:2, వ్యయం:8, రాజ్యపూజ్యం:7, అవమానం:3

జనవరి : స్థిరమైన ఆదాయం ఉండేలా ఆలోచనను స్థిరం చేస్తారు. ఆంతరంగికుల సలహాలను స్వీకరిస్తారు. ఉద్యోగస్థులకు అధికారుల అండదండలుండును. చర్మసంబంధ రుగ్మత రాగల సూచన కలదు. న్యాయస్థాన విషయాలు వాయిదా పడతాయి. ముఖ్య కార్యాలలో విజయం సాధిస్తారు. మాసాంతానికి స్వల్ప మనస్తాపం. శత్రువులపై కాలుదువ్వవద్దు. దైవకార్యాలపై శ్రద్ధ ఎక్కువ. ఆర్భాటాలకు, ఆడంబరాలకు దూరం. జనవరి 24 సాయంత్రం 4.33 నుంచి 26 రాత్రి 2.51 వరకు వ్యతిరేకసమయం.

ఫిబ్రవరి : సంతానంపై మనోవ్యాకులత్వమేర్పడును. జాయింటు దారులతో సామరస్యంగా మాట్లాడలేరు. బంధుమిత్ర సంబంధాలకు ఎదురు దెబ్బ తగిలే అవకాశం. 2వవారంలో ఇష్టార్థసిద్ధి కల్గును. పుణ్యకార్యాచరణము కష్టంతో చేయుదురు. కీలక అంశాలపై దృష్టి ఉంచ లేరు. మేనమామ సహాయంతో కార్యసిద్ధి. కృతనిశ్చయం బలంగా ఉంటుంది. విధాన నిర్ణయాలలో లోపాలు తగ్గును. న్యాయలావాదేవీలు అనుకూలము. ఫిబ్రవరి 20 రాత్రి 12.53 నుంచి 23 మ11.31 వరకు వ్యతిరేక సమయమని భావించాలి.

మార్చి : ఆర్థికస్థితి మెరుగుపడును. స్పెక్యులేషన్‌లో స్వల్ప రాణింపు. భోజనసౌఖ్యముతో ఆనందం. దూరప్రాంత ప్రయాణాలతో అలసట, అనవసర ధనవ్యయం. తొట్రుపాటు నిర్ణయాలకు స్వస్తి చెబుతారు. శరీర తేజస్సు పెరుగును. వివాద అంశాలు సమసిపోవును. మనో వాంఛలు నెరవేరును. ఈర్ష్యా ద్వేషాలు తగ్గును. 2వవారంలో సోదరవర్గంపై ఆగ్రహాలు వద్దు. వ్యవహారశైలిలో మార్పులు చేయుదురు. స్థానచలన అవకాశాలు ఉండవు. మార్చి 20 ఉ9.10 నుంచి 22 రాత్రి 8.32 వరకు ప్రతికూల సమయము.

ఏప్రిల్ : సంయమనం పాటించాలి. ఋణదాతల వత్తిడి అధికం. అసత్యాలతో అపజయాలు ఎదురగును. శుభకార్య నిర్వహణ చర్చలు విజయవంతం. స్పెక్యులేషన్ యోగం కాదు. అవివాహితులకు శుభవార్తలు. స్వయంరంగాల వారికి బాగా అనుకూలం. మాసాంతంలో మనోవాంఛలు సిద్ధించును. సంతాన అంశాలు సజావుగా సాగును. ఏప్రిల్ 16 సాయంత్రం 4.39 నుంచి 18 రా.తె 4.43 వరకు అనుకూల సమయం కాదు.

మే : కుటుంబ వ్యవహారాలలో పెద్దల జోక్యం ఉండును. శరీర, మానసిక వత్తిడులు మాసాంతంలో తగ్గును. సోదరసంఘీ భావం పెరుగును. లౌకిక విషయాలపై శ్రద్ధ ఉంచ తారు. కార్యదీక్షాబాధ్యతను నెరవేర్చుదురు. శుభకార్యాచరణకు అవకాశాలు అధికము. ఆరోపణలు, విమర్శలు తగ్గును. బంధుసమాగమం కలదు. మానసికి దౌర్బల్యాన్ని తగ్గిస్తారు. మే 13 రాత్రి 11.11 నుంచి 16 మధ్యాహ్నం 11.34 వరకు ప్రతికూల సమయం.

జూన్ : మిత్రత్వ సంభాషణలచే లబ్ధి. పూచీకత్తుకై సంతకాలు వద్దు. గౌరవమర్యాదలకు భంగం వాటిల్లు అవకాశం ఉంది. మనోసంకటాలు పెరుగును. అనవసర రాద్ధాంతాలకు వెళ్లకండి. విసుగు, విమర్శలు పెరుగును. వివాదాంశాలపై సాహసాలు చేయవద్దు. ధనక్షయం జరుగును. మాసం మధ్య నుంచి ప్రతిష్ఠాత్మక నిర్ణయాలు విజయవంతం. శుభ చర్చలను స్వాగతిస్తారు. స్పెక్యులేషన్ లాభించును. జూన్ 9 రా.తె 5.12 నుంచి 12 సాయంత్రం 5.28 వరకు వ్యతిరేక సమయంగా గ్రహించాలి.

జూలై : కీలక నిర్ణయాలు అధికంగా ఉండును. శుభచర్చలలో పాల్గొని పితృవర్గం వారిని సంతోషపెడుదురు. స్థిరాస్తి అంశాలలో మాసాంతంలో నిర్ణయాలు తీసుకుంటారు. బంధువులతో శత్రుత్వాలు వద్దు. రాజీ ధోరణితో ముందుకు వెళుదురు. భాగస్వామ్య నిర్ణయాలు నెరవేరును. స్వయంవృత్తుల వారికి ఆశాజనకం. జూలై 7 సాయంత్రం 6.03 నుంచి 9 రాత్రి 11.23 వరకు అన్ని అంశాలలో జాగ్రత్తలవసరం.

ఆగస్టు : ఆదాయానికి మించిన ఖర్చులు. నూతన ఒప్పందాలు రాణిస్తాయి. సంతానంచే అమితోత్సాహం. ప్రతిబంధక అంశాలపై నిర్ణయం వద్దు. మాసాంతంలో ఇష్టార్థసిద్ధి కల్గును. జ్ఞాపకశక్తిని పెంచండి. మునుజేతి సమస్య తీరును. భూ, గృహ,ధన విషయాలలో లబ్ధి అధికము. ఆగస్టు 3 సాయంత్రం 6.13 నుంచి 6 ఉదయం 6.08 వరకు తిరిగి 30 రాత్రి 1.54 నుంచి సెప్టెంబరు 2 మధ్యాహ్నం 1.58 వరకు ప్రతికూల సమయాలుగా గ్రహించాలి.

సెప్టెంబరు : ఉదరలోపం పెరుగును. మానసిక సుఖం సన్నగిల్లును. శత్రువర్గీయు లను తక్కువ అంచనా వేయవద్దు. స్పెక్యులేషన్‌లో దూకుడు తగ్గించండి. సోదరలబ్ధి కలదు. శుభకార్య చర్చలు వాయిదా. పాతమిత్రత్వం కోరుకోవద్దు. ముఖ్యవ్యవహారాలు తల్లక్రిందు లవుతాయనే భయం వద్దు. రహస్య చర్చలు మానుదురు. ఆరోపణలు, విమర్శలు ఎక్కువ. సెప్టెంబరు 27 ఉ9.58 నుంచి 29 రాత్రి 10.25 వరకు వ్యతిరేక సమయంగా గ్రహించాలి.

అక్టోబరు : ఆర్థికపరిపుష్టి అధికము. సునాయాస ప్రయత్నాలు కఠినము. కల్పనాశక్తి పెరగటంతో ఆర్థికలబ్ధి. దైవకార్యాచరణపై ఆసక్తి మెండు. భూ, గృహ, ధన విషయములలో లబ్ధిని సాధిస్తారు. సమయస్ఫూర్తితో విజయాలను స్వాగతిస్తారు. భాగస్వామ్య నిర్ణయాలలో లోపాలుండును. ఆరోగ్య రీత్యా వైద్యసేవలవసరము. అక్టోబరు 24 సాయంత్రం 5.45 నుంచి 27 ఉదయం 6.34 వరకు అనుకూల సమయం కాదు.

నవంబరు : ఆచితూచి సంభాషిస్తారు. ప్రణాళికాబద్ధంగా రూపకల్పన చేయుదురు. శత్రుపీడ తగ్గును. సంతానంచే విజయప్రాప్తి. వృత్తిరీత్యా ఉన్నతులుండుదురు. గౌరవ ప్రతిష్ఠలకు భంగం రాదు. జీవనసమస్యలకు ఎదురీదుతారు. స్త్రీ మూలకంగా లబ్ధి కల్గును. ప్రత్యేక ప్రతిపత్తిని సఫలం చేసుకుందురు. దూరప్రయాణాలతో అలసట. నవంబరు 20 రాత్రి 12.48 నుంచి 23 మధ్యాహ్నం 1.45 వరకు ప్రతికూల సమయం.

డిశంబరు : స్థిరాదాయం తగ్గును. ఖర్చులు పెరుగును. ఋణదాతల వత్తిడి కూడా అధికము. సంతానం వలన శుభవార్తలు. అన్యోన్యతానురాగాలతో కుటుంబంలో మనశ్శాంతి. ఎంతటి కార్యభారమైననూ సాధిస్తామనే ధైర్యం. మాసం మధ్య నుంచి స్వవృత్తులవారికి ఆశాభంగ ములుండవు. సహాయ సహకారాలపై ఆలోచనలధికం. అవివాహితులకు వివాహయోగం. ఉద్యోగస్తులపై అధికారుల దయ పెరుగును. న్యాయ అంశాలు వాయిదా. దైవకార్యాలతో సమయం గడుపుతారు. డిశంబరు 18 ఉదయం 7.07 నుంచి 20 రాత్రి 8.01 వరకు అనుకూల సమయం కాదు.

2016లోని నాగబంధన ప్రభావం ఇంకెంతకాలం ఉంటుంది?

శుభగ్రహమైన గురువు రాహువుతో కలవటాన్నే నాగబంధనం అంటారు. ఈ నాగబంధన ప్రభావం సంతాన అంశాలపై చూపిస్తుంటుంది. సంతానం అంటే ఎవరు? మనం ఒకరికి సంతానం. మనకు తిరిగి సంతానముంటుంది. అంటే ప్రస్తుతం జీవించి ఉన్న వారందరిపైన నాగబంధన ప్రభావం ఉన్నదని అర్థము.

ఇక వివరాలలోకి వెళ్తే ప్రతి 6 సంవత్సరాలకి ఓసారి గురువు, రాహువు ఏదో ఒకరాశిలో కలుస్తుంటారు. కానీ శతాబ్దాల తర్వాత అరుదుగా వచ్చిన నాగబంధనమే గత 2016లో ఏర్పడింది. గురువు 2016 జనవరి నాటికి సింహరాశిలో సంచారం చేస్తున్నాడు. 29 జనవరిన రాహువు సింహరాశిలోకి ప్రవేశించాడు. ఒకేరాశిలో గురువు, రాహువు సంచారాన్ని గురుచండాలయోగమని పిలుస్తారు. 24 జూన్ ఇదే సింహరాశిలో గురువు, రాహువు ఒకే బిందువు వద్ద కలిసిపోయారు. ఈ కలిసిపోవటాన్నే నాగబంధనం అంటారు.

సింహరాశిలో జరిగిన ఈ నాగబంధనానికి ప్రారంభంలో సింహరాశి అధిపతి అయిన రవికి ఓ సంపూర్ణ సూర్యగ్రహణం జరగటము, తిరిగి సింహరాశిలోకి రాగానే మరో కంకణ సూర్యగ్రహణం జరగటము, ఈ రెండు గ్రహణాల మధ్య శని,కుజులు ఏక బిందువులో కలిసిపోవటమనే వ్యతిరేక గ్రహస్థితులు ఏర్పడ్డాయి.

పైన ఏర్పడిన నాగబంధన ప్రభావం ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక, సామాజిక, వైమానిక, భూకంప, సరిహద్దు అంశాలపైన మాత్రమే కాక... రెండు దేశాల మధ్య యుద్ధభయ వాతావరణం వంటిది ఏర్పడుతుందని 2016 మార్చి 2 నాటి ఆంధ్రప్రదేశ్ దినపత్రికలలో ముందుగా తెలియజేయటం జరిగింది.

అయితే నాగబంధనం ఏర్పడిన 2016 జూన్ 24 నాడే ఐరోపా సమాఖ్య కుప్పకూలి పోవటము, ఈ సమాఖ్య నుంచి యునైటెడ్ కింగ్‌డమ్ వైదొలగటంతో ఆర్థిక సంక్షోభానికి తెరతీయటం జరిగింది. ఆరోజే భారతీయ జనతాపార్టీ అధ్యక్షుడు అమిత్‌షా గారు ఏమన్నారంటే... ఎలాంటి ఆర్థిక సంక్షోభాలు వచ్చిననూ ఎదుర్కోవటానికి భారతదేశం సిద్ధంగా ఉన్నదని మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శించారు. దీనిని పురస్కరించుకొని 2016 జూన్ 24, 25 తేదీలలోని sreenivasa gargeya ponnaluri అనబడే నా ఫేస్‌బుక్‌లోను మరియు దిన పత్రికలలోను స్పష్టంగా మరికొన్ని వివరాలు ఇవ్వటం జరిగింది.

ఏమనగా, ఐరోపా సమాఖ్య కుప్పకూలిన దానికి వచ్చిన సంక్షోభం కంటే... రాబోయే నాల్గు మాసాలలో భారతదేశం పూర్తిగా ఆర్థిక సంక్షోభంలో చిక్కుకుంటుందని, అంతేకాక రిజర్వ్ బ్యాంక్ గవర్నర్‌గా ఉన్న రఘురామ్‌రాజన్ గారు కూడా నిష్క్రమించినందున, అనేక సమస్యలు భారతదేశం ఎదుర్కొనవలసి వస్తుందని... కాలమే నిర్ణయిస్తుంది అని 26,27 తేదీలలో నరేంద్రమోదీ గారి జాతక విశ్లేషణను అందిస్తూ నర్మగర్భంగా తెలియ జేశాను. ఆ తర్వాత పరిస్థితి అందరికీ తెలిసినదే. అయితే ఇది ఇలా ఉండగా విపరీతంగా భూకంపాలు వంటివి రావటాలు, తరచుగా విమాన ప్రమాదాలు చోటుచేసుకోవటాలు కూడా ఈ నాగబంధనం వలనే అన్న విషయాన్ని మరువకూడదు.

జూన్ 24 జరిగిన నాగబంధనం ప్రభావం 2018 జూన్ వరకు పరోక్షంగా కొనసాగుతూనే ఉంటుంది. అంతేకాక గురువు సింహరాశి నుంచి కన్యకి వచ్చిన తర్వాత వక్రశని, వక్రగురువులు ఒకే సమయంలో ఉంటూ, గురు స్థానం నుంచే వక్ర శని.. వక్ర గురువుని అధికకాలం వీక్షించటం జరిగింది. ఇవే కాకుండా అనేక ఇతర వ్యతిరేక గ్రహ సంచార స్థితిగతులు కూడా ఈ 2017 ప్రారంభం నుంచే మొదలయ్యాయి.

ఆర్థిక, సామాజిక, రాజకీయ, వైద్య, విద్య, కార్మిక, కర్షక, మహిళ, సినిమా, సంగీత, సాహిత్య, కంప్యూటర్ రంగాలతో పాటు బంగారు రంగంపై కూడా దీని ప్రభావం అధికం. ముఖ్యంగా ఈ ఫిబ్రవరి 3,4 వారాలు, మార్చి మొదటివారంలో నాగబంధన ప్రభావం పాతాళలోకం దగ్గర నుంచి ప్రభావాన్ని చూపించనుంది. దీని వలన చిలీ, పెరూ, అర్జెంటినా, బ్రెజిల్ ప్రాంతాలలో భూకంప రూపంలో నాగబంధనం ప్రభావాన్ని చూపు సూచన కలదు. కనుక ద్వాదశరాశుల వారు తమ తమ ఆలోచనా విధి విధానాలను తప్పుగా తీసుకోకుండా మన దేశానికి మాత్రమే కాకుండా, ప్రపంచానికి కూడా సమస్యలు ఉండకూడదని భక్తి, విశ్వాసాలతో భగవతిని ప్రార్థించటం సర్వదా శ్రేయోదాయకం.

కనుకనే శ్రీచక్రంలోని 8వ ఆవరణగా ఉండే సర్వసిద్ధిప్రదచక్రంలో వేంచేసి ఉన్న 15 మంది దేవతలను ఆయా తిథులలో సాయంత్ర సమయంలో ప్రార్థిస్తూ... లలితా సహస్రనామంలో ఉన్న 240 అతిరహస్య అష్టాక్షరీ నామాలను సాయంత్ర సమయాలలో పారాయణం చేయటం వలన... పరోక్షంగా ప్రతివారికి లబ్ధి కల్గగలదు.

శుక్ల పాడ్యమి నుంచి దేవీకళ మొదలై... కామేశ్వరీ, భగమాలినీ, నిత్యక్లిన్నా, భేరుండా, వహ్నివాసినీ, మహావజ్రేశ్వరీ, శివదూతీ, త్వరితా, కులసుందరీ, నిత్యా, నీలపతాకా, విజయా, సర్వమంగళా, జ్వాలామాలినీ, చిత్రా అనే నిత్యతిథి దేవతలు ఉంటారు. తిరిగి కృష్ణపక్షంలో ఈ దేవతలే వెనుక నుంచి వరుసగా విచిత్రా, జ్వాలామాలినీ, సర్వమంగళా, విజయా, నీలపతాకా, నిత్యా, కులసుందరీ, త్వరితా, శివదూతీ, మహావజ్రేశ్వరీ, వహ్నివాసినీ, భేరుండా, నిత్యక్లిన్నా, భగమాలినీ, కామేశ్వరీ నిత్య తిథి దేవతలుగా చంద్రకళలు ఉంటాయి. ప్రక్క పేజీలలో ఒక్కో దేవతకు సంబంధించిన 16 నామాలను ఇవ్వటం జరిగింది. కనుక ద్వాదశ రాశులవారు ఈ నామాలను పారాయణం చేసేది.

ఫిబ్రవరి

కాలచక్ర పంచాంగకర్త : త్రికాలజ్ఞాన విభూషణ బిరుదాంకిత

MOHAN PUBLICATIONS

www.granthanidhi blogspot in.

వందలాది ఫ్రీ ఉచిత ఈ బుక్స్‌కై వీక్షించండి..

www.mohanpublications.com

కాలచక్రం©

జ్యోతిష రెమిడీస్ కేలండర్



పంచాంగకర్త:

శ్రీ పొన్నలూరి శ్రీనివాసగార్గేయ

దైవజ్ఞ పొన్నలూరి శ్రీనివాసగార్గేయ, చి॥ నందినీగార్గేయ గార్లచే రచించబడినది. హైద్రాబాద్ ఫోన్ : 9348032385, 9348632385

శ్రీ దుర్ముఖి నామ సంవత్సర ఫాల్గుణమాస శుక్ల తదియ బుధవారం నుంచి శ్రీ హేమలంబ సంవత్సర చైత్ర శుక్ల చవితి శుక్రవారం వరకు

2017 MARCH మార్చి

భారత ప్రభుత్వ ఆమోదితమైన, ఖచ్చితమైన, ప్రత్యక్ష ప్రామాణికం గల పంచాంగమే దృగ్గణిత పంచాంగము. దృగ్గణిత పంచాంగ రీత్యా సాధించిన తిథి నక్షత్రాదులలో ఆచరించే శుభ కార్యములు సత్ఫలితాలను అందించును.

SUN ఆది దుర్ము:సా4.37-5.24 రా.కా: సా4.30-6.00		5 శు.అష్టమి రా3.59 రోహిణి రా9.01 వ.మ1.30-3.00 వ.రా2.19-3.49	○ 12 ఫాల్గుణపూర్ణిమరా8.23 పుబ్బ సా5.41 వ.రా1.12-2.52	19 బ.సప్తమి పూర్తిగా జ్యేష్ఠ పూర్తిగా వ.మ12.31-2.19	26 బ.త్రయోదశిమ12.29 శతభిషం సా4.29 వ.రా10.34-12.06
MON సోమ దుర్ము:మ12.42-1.29 మ3.03-3.50 రా.కా:ఉ7.30-9.00		6 శు.నవమి రా2.01 మృగశిర రా7.42 వ.రా3.43-5.15	13 బ.పాడ్యమి రా8.51 ఉత్తర సా6.42 వ.రా3.38-5.20	20 బ.సప్తమి ఉ8.19 జ్యేష్ఠ ఉ9.10 వ.సా6.03-7.50	27 బ.చతుర్దశి ఉ10.45 పూర్వాభాద్రమ3.20 వ.రా12.17-1.46
TUE మంగళ దుర్ము:ఉ8.46-9.33 రా11.05-11.53 రా.కా: మ3.00-4.30		7 శు.దశమి రా12.17 ఆర్ద్ర సా6.37 వ.తె6.11లగాయితు	14 బ.విదియ రా9.49 హస్త రా8.12 వ.తె4.52లగాయితు	21 బ.అష్టమి ఉ10.31 మూల మ11.51 వ.ఉ10.04-11.51 వ.రా10.22-12.07	● 28 ఫాల్గుణఅమావాస్య ఉ8.26 చైత్ర శు.పాడ్యమి తె5.44 ఉత్తరాభాద్ర మ1.41 వ.రా12.40-2.08
WED బుధ దుర్ము:మ11.56-12.43 రా.కా: మ12.00-1.30	1 శు.తదియ మ3.17 రేవతి రా3.16 వ.సా4.00-5.30	8 శు.ఏకాదశి రా10.49 పునర్వసు సా5.46 శేషవర్జ్య ఉ7.44వరకు వ.రా1.35-3.08	15 బ.తదియ రా11.17 చిత్ర రా10.11 శేషవర్జ్య ఉ6.36వరకు వ.తె4.20-6.06	22 బ.నవమి మ12.18 పూర్వాషాఢ మ2.07 వ.రా10.41-12.23	29 శు.విదియ రా2.46 రేవతి మ11.39 వ.తె5.47లగాయితు
THU గురు దుర్ము:ఉ10.22-11.09 మ3.03-3.50 రా.కా:మ1.30-3.00	2 శు.చవితి మ1.03 అశ్వని రా1.41 వ.రా9.57-11.27	9 శు.ద్వాదశి రా9.39 పుష్యమి సా5.12 వ.తె5.53లగాయితు	16 బ.చవితి రా1.11 స్వాతి రా12.35 వర్జ్యం లేదు	23 బ.దశమి మ1.27 ఉత్తరాషాఢ మ3.47 వ.రా7.57-9.37	30 శు.తదియ రా11.42 అశ్వని ఉ9.24 శేషవర్జ్యఉ7.14వరకు వ.సా6.05-7.32
FRI శుక్ర దుర్ము:ఉ8.48-9.35 మ12.42-1.29 రా.కా:ఉ10.30-12.00	3 శు.పంచమి ఉ10.43 భరణి రా12.04 వ.ఉ10.38-12.08	10 శు.త్రయోదశి రా8.49 ఆశ్లేష సా4.59 వ.తె5.03-6.40	17 బ.పంచమి రా3.26 విశాఖ రా3.19 వ.ఉ6.49-8.36	24 బ.ఏకాదశి మ1.53 శ్రవణం సా4.45 వ.రా8.47-10.24	31 శు.చవితి రా8.40 భరణి ఉ7.06 కృత్తిక తె4.53 వ.సా5.59-7.27
SAT శని దుర్ము:ఉ6.26-8.00 రా.కా:ఉ9.00-10.30	4 శు.షష్ఠి ఉ8.23 శు.సప్తమి తె6.07 కృత్తిక రా10.29 వ.మ11.17-12.46	11 శు.చతుర్దశి రా8.23 మఘ సా5.07 వ.రా1.19-2.57	18 బ.షష్ఠి తె5.52 అనూరాధ తె6.15 వ.ఉ7.48-9.36	25 బ.ద్వాదశి మ1.33 ధనిష్ఠ సా4.59 వ.రా12.02-1.36	మార్చి 28నే సశాస్త్రీయ శ్రీ హేమలంబ ఉగాది

పండుగలు

1. జమాదీసానినెలారంభం
2. పుత్రగణపతి వ్రతం
3. శ్రీకంఠజయంతి
8. అమలకి ఏకాదశి
9. శ్రీనృసింహద్వాదశి
12. కామదహనం, హోళీ,మదనపూర్ణిమ బ్రహ్మసావర్ణికమన్వాది
13. శ్రీమహాలక్ష్మి జన్మదినం వసంతోత్సవం
16. సంకష్టహరచతుర్థి
20. శుక్రమౌఢ్యారంభం
24. పాపమోచన ఏకాదశి
26. మాసశివరాత్రి
28. శ్రీ హేమలంబ ఉగాది వసంతనవరాత్రారంభం
29. చైత్రమాసచంద్రోదయం
30. రజ్జబ్ నెల ప్రారంభం శుక్రమౌఢ్యత్యాగం
31. గణేశదమనపూజ

మార్చి శుభసమయములు

శ్రీ దుర్ముఖి ఫాల్గుణమాసము

01 బుధ శు.తదియ రేవతి ఉ8.51-మ11.55
02 గురు శు.చవితి అశ్వని ఉ7.13-8.46
05 ఆది శు.అష్టమి రోహిణిఉ7.01-8.34
06 సోమ శు.నవమి మృగశిర ఉ6.57-8.30
06 సోమ శు.నవమి మృగశిర ఉ10.17-2.29
08 బుధ శు.ఏకాదశి పునర్వసు ఉ6.49-8.22
08 బుధ శు.ఏకాదశి పునర్వసు ఉ10.09-11.53
08 బుధ శు.ఏకాదశి పుష్యమి రా8.45-10.54
09 గురు శు.ద్వాదశి పుష్యమిఉ6.45-8.18
10 శుక్ర శు.చతుర్దశి మఘ రా8.50-10.46
11 శని శు.చతుర్దశి మఘ ఉ7.57-8.10
11 శని శు.చతుర్దశి మఘ ఉ9.57-మ2.09
12 ఆది బ.పాడ్యమి ఉత్తర రా8.29-10.38
13 సోమ బ.పాడ్యమి ఉత్తర ఉ6.29-8.02
13 సోమ బ.పాడ్యమి ఉత్తర ఉ9.49-మ12.39
13 సోమ బ.విదియ హస్త రా8.52-10.34
15 బుధ బ.తదియ చిత్ర ఉ9.41-మ11.51
15 బుధ బ.తదియ చిత్ర రా8.17-10.26
18 శని బ.షష్ఠి అనూరాధ ఉ9.37-మ1.41
22 శుక్ర బ.దశమి ఉత్తరాషాఢ రా7.49-9.58
23 శని బ.దశమి ఉత్తరాషాఢ ఉ9.09-10.12
24 ఆది బ.ఏకాదశి శ్రవణంఉ9.26-11.05

Engagements

దృగ్గణిత పంచాంగాలు ఖచ్చిత ఋజువునకు సరిపోవుచున్నవి. - మోహన్ పబ్లికేషన్స్

మార్చి 28 నే శ్రీ హేమలంబ ఉగాది పర్వదినం

శ్రీ హేమలంబ ఉగాది పర్వదినము 2017 మార్చి 28 మంగళవారం ఆచరించాలి. నిర్ణయసింధు, నారదసంహిత, దైవజ్ఞకర్ణామృతం, దైవజ్ఞ రంజనమ్, జ్యోతిర్విద్యాభరణం, అగ్నిపురాణం, బృహత్సంహిత, చతుర్వర్గచింతామణి, శాంతి కమలాకరమ్, వీరమిత్రోదయం, పంచాంగసరళి, పంచాంగ పీఠిక మున్నగు గ్రంథముల నిర్ణయానుసారంగా 2017 మార్చి 28న ప్రారంభమయ్యే తెలుగు సంవత్సరాది పేరు 'శ్రీ హేమలంబ'.

భారత ప్రభుత్వ ఆమోదిత గణితమైన దృక్సిద్ధాంత పంచాంగరీత్యా మార్చి 28నే ఉగాది పర్వదినాన్ని ఆచరించాలి. శాస్త్రీయం కానటువంటి, ప్రామాణికం లేనటువంటి,ప్రత్యక్ష ఋజువునకు నిలబడని గణితమును పూర్వగణితము అంటారు. ఈ పూర్వగణితం ద్వారా ఉగాది పండుగను మార్చి 29గా ప్రకటిస్తారు.

కానీ పంచాంగాలలో దృగ్గణితము, పూర్వగణితము అను రెండు గణితములు ఉన్నవి. దృగ్గణిత పంచాంగములోని తిథి నక్షత్ర సమయములు ఖచ్చితమైన ప్రత్యక్షఋజువునకు నిలబడును. పూర్వగణితము ప్రత్యక్ష ఋజువునకు నిలబడదు. అందుచేత ఎన్నోసార్లు ప్రత్యక్ష ఋజువునకు నిలబడిన దృగ్గణిత పంచాంగగణిత ప్రకారంగా శ్రీ హేమలంబ ఉగాది మార్చి 28నే.

సూర్య గ్రహము, చంద్రగ్రహమునకు మధ్య ఉండే దూరమును తిథి అంటారు. కనుక 12 డిగ్రీలు వరకు పాడ్యమి తిథి అని, 12 పైన 24 డిగ్రీల వరకు విదియ తిథి అని లెక్క. అనగా ఒక్కో తిథికి 12 డిగ్రీల ప్రమాణంగా, శుక్లపక్షంలోని 15 తిథులు, కృష్ణపక్షంలోని 15 తిథులు, వెరసి 30 తిథులకు కలిపి 360 డిగ్రీలుగా భచక్రముండును (ఖగోళము).

సూర్యుడు ఎన్ని డిగ్రీలలో, చంద్రుడు ఎన్ని డిగ్రీలలో ఉన్నారనే ఖచ్చిత స్థితిని దృగ్గణిత పంచాంగం ద్వారా తెలుసుకోవచ్చు. దృగ్గణిత రీత్యా సాధించిన తిథ్యాదుల సమయాలు, అమెరికాలోని నాసావారి సమయాలతో ఏకీభవించును. అంటే నాసావారు పంచాంగం రాస్తారు అని అర్థం కాదు, ఖగోళ పరిశోధన సంస్థ అయిన నాసావారి గణాంకాల వివరాల ప్రకారం చంద్రోదయం, పూర్ణిమ ప్రారంభము, పూర్ణిమ ముగింపు, అమావాస్య ప్రారంభము స్పష్టంగా తెలియును. ఇట్టి గణాంకాలే అతి ఖచ్చితమైనవి. అంతేకాక ఖగోళంలో ఏర్పడే సూర్యచంద్ర గ్రహణ సమయాలను దృగ్గణితం ప్రకారం సాధించ వచ్చును. పూర్వగణితం ప్రకారం సాధించిన సూర్యచంద్ర గ్రహణ సమయాలు, ఆకాశంలో కనపడే గ్రహణ సమయాలతో ఏకీభవించవు. కనుక ఆస్తికులైన పాఠకులందరూ ప్రత్యక్ష ప్రామాణికమున్న దృగ్గణిత పంచాంగ గణిత ప్రకారంగా 2016 మార్చి 28 ఉగాదిగా పేర్కొనాలి. మార్చి 29న పంచాంగ పఠనం చేసినా సంకల్పంలో శుక్ల విదియను స్వాగతిస్తూ పంచాంగ పఠనం చేసుకుంటారు. సంవత్సర నిర్ణయంపై పండిత సభలో తిరుమల సిద్ధాంతి గారి నిర్ణయానికి ఏప్రిల్ పేజీలో దిగువన చూడండి.



మిధునరాశి



శ్రీ దుర్ముఖి : ఆదాయం:14, వ్యయం:11, రాజ్యపూజ్యం:7, అవమానం:3

శ్రీ హేమలంబ : ఆదాయం:5, వ్యయం:5, రాజ్యపూజ్యం:3, అవమానం:6

జనవరి : సంతానంచే ప్రశంసలు, విమర్శలుండును. కపటస్వభావులతో స్నేహం ఉండును. నిరుద్యోగులకు తీపివార్తలు. నమ్మినవారి వలన నష్టమేమి లేదు. స్పెక్యులేషన్ వద్దు. ఆచితూచి సంభాషిస్తుంటారు. దైవకార్యాచరణపై ఆసక్తి. సామరస్యధోరణి వైపు వెళ్లలేరు. అసత్యాలతో పనులు ఆగును. స్వార్థం పెరిగి, ఆదాయం తగ్గును. గృహవాతావరణం అనుకూలం కాదు. వ్యక్తిగత ఆకర్షణలకు ధనవ్యయం. జనవరి 26 రాత్రి 2.51 నుంచి 29 ఉదయం 10.51 వరకు ప్రతికూల సమయము.

ఫిబ్రవరి : మొదటిపక్షంలో అధికవ్యయం. ఆశ్రిత పక్షపాతంచే నిందలు తప్పవు. పాత పద్ధతులను మానుకోలేరు. శుభకరచర్చలు వాయిదా పడును. స్పెక్యులేషన్ సాధారణం. 2వ పక్షంలో విమర్శలధికం. ఋణదాతల వత్తిడి పెరుగును. మానసిక, శారీరక సంఘర్షణలు సాధారణం. నూతన ఆలోచనలు కలిసివస్తాయి. ఆర్థికస్థితి సాధారణం. ఫిబ్రవరి 23 మధ్యాహ్నం 11.31 నుంచి 25 రాత్రి 7.13 వరకు ప్రతికూలం.

మార్చి : తోబుట్టువులు సహకరిస్తారు. వృత్తి వ్యాపారాదులలో ఇతరుల జోక్యం పెరుగును. దీర్ఘకాల సమస్యలకు మోక్షం కల్గును. ఆత్మవిశ్వాసంతో అడుగులు ముందుకు వేస్తారు. ఎదుటివారి బాధ్యతలను తీసుకుంటారు. భేషజాలకు వెళ్లరు. 2వవారం నుంచి చలాకీతనం పెరుగును. మాసం మధ్య నుంచి మనశ్శాంతి లభించును. కుటుంబంలో సుఖశాంతులు పరిఢవిల్లును. మార్చి 22 రాత్రి 8.32 నుంచి 24 అర్ధరాత్రి తదుపరి 4.52 వరకు వ్యతిరేకసమయం.

ఏప్రిల్: పరోపకారం, సత్సాంగత్యం పెరుగును. అనవసర విరోధాలు తగ్గిస్తారు. లేనిపోని వ్యవహారాలలో కీలకబాధ్యతలను తీసుకోరు. వివేకంతో ఆదాయమార్గాలను అన్వేషించి లాభం చెందుదురు. విధాన నిర్ణయాలలో లోపాలు కనపడును. స్థిరాస్తులలో జాగ్రత్తలు తీసుకోవాలి. కార్యదీక్షా దక్షత బాధ్యతను పెంచుకుంటారు. సంపాదనలో ముందంజ. మనోనిబ్బరం పెరుగును. అంకితభావానికి పెద్దపీట వేయుదురు. ఏప్రిల్ 18 రా.తె 4.43 నుంచి 21 మధ్యాహ్నం 2.13 వరకు సమయం అనుకూలం కాదు.

మే : లోభత్వం ఎక్కువ. శతృబెడద తగ్గును. ఋణప్రయత్నాలు ఫలించును. ప్రతిబంధక సమస్యలు తొలగును. అవివాహితులకు శుభవార్తలున్నవి. ఆలస్య ఒప్పందాలు అనుకోకుండా ఫలిస్తాయి. కృతనిశ్చయం బలంగా ఉండాలి. కాంట్రాక్ట్‌లు, స్పెక్యులేషన్‌లచే స్వల్ప నష్టం. జీవనోపాధి విషయంలో స్థిరత్వం. మే 16 మధ్యాహ్నం 11.34 నుంచి 18 రాత్రి 10.07 వరకు ప్రతికూల సమయమని భావించాలి.

జూన్ : పితృవర్గం వారితో స్వల్ప మనస్పర్థలుండును. ఆర్థికస్థితి ఆశాజనకం. స్పెక్యులేషన్‌లు తప్పుదారి పట్టించును. 3వవారంలో ప్రయాణాలలో జాగ్రత్తలు తీసుకోవాలి. ఆత్మవిశ్వాసం సన్నగిల్లకుండా జాగ్రత్తపడతారు. పాతమిత్రత్వం తిరిగి ప్రారంభం. హామీలచే గౌరవప్రశంసలు. తోబుట్టువులచే నిందలుండవు. ఒప్పందాలచే ఆర్థిక లబ్ధి. విందు వినోదాలలో పాల్గొంటారు. జూన్ 12 సాయంత్రం 5.28 నుంచి 14 రా.తె4.24 వరకు వ్యతిరేక సమయమని గ్రహించి జాగ్రత్తలు తీసుకోవాలి.

జూలై : స్వయంవృత్తుల వారికి పూర్తిగా అనుకూలం. కీలకనిర్ణయాలు తీసుకోవటంలో ఆలస్యం చేయరు. శస్త్రచికిత్సకు అవకాశం కలదు. గౌరవ ప్రతిష్ఠలకు భంగం రాదు. సమస్యలకు ఎదురీదతారు. నిర్మాణాత్మక శక్తిని పెంచుదురు. ధర్మకార్యాలు వాయిదా పడును. స్వయంవృత్తుల వారికి లబ్ధి. చివరి వారంలో తొట్రుపాటు నిర్ణయాలతో జాగ్రత్తలవసరం. జూలై 9 రాత్రి 11.23 నుంచి 12 ఉదయం 10.00 వరకు అన్నీ అంశాలలో వ్యతిరేకతలు అవసరం.

ఆగస్టు : సజ్జన సహచర్యంచే విజయప్రాప్తి. సంకల్పబలం నెరవేరును. శక్తియుక్తులు, హుందాతనం ప్రదర్శిస్తారు. విజయపంథాలో నడుస్తారు. శుభకార్యబాధ్యతను స్వీకరిస్తారు. స్పెక్యులేషన్ జోలికి వెళ్లరు. ఆర్థిక శతృవిజయాలతో ముందంజ. మాసం మధ్యలో అధిక ఖర్చులు. సాయపడే వారిని గమనించి మసలుకోవాలి. సంతాన అంశాలలో ముందు జాగ్రత్తలు పాటించాలి. పంతాలకు వెళ్లకండి. ఆశలు నిరాశలు కావు. ఆగస్టు 6 ఉదయం 6.08 నుంచి 8 సాయంత్రం 4.13 వరకు ప్రతికూల సమయాలు.

సెప్టెంబరు : ప్రణాళికాబద్ధంగా మసులుకుంటారు. నేత్రలోపం ఉందని గ్రహించాలి. జాయింట్ వ్యాపారస్తులకు బాగా అనుకూలం. అకాలభోజనాదులు కలవు. మనోవాంఛలు స్వల్పంగా నెరవేరును. ఉన్నత వ్యక్తుల పరిచయాలతో కార్యసిద్ధి. చంచలత్వం తగ్గును. ప్రతిభకు గుర్తింపు లభించును. సెప్టెంబరు 2 మధ్యాహ్నం 1.58 నుంచి 4 రాత్రి 11.51 వరకు తిరిగి 29 రాత్రి 10.25 నుంచి అక్టోబరు 2 ఉదయం 8.46 వరకు అనుకూల సమయాలు కాదు.

అక్టోబరు : మానసిక వత్తిడి తట్టుకుంటారు. స్థిరాస్తి అంశాలలో సరైన నిర్ణయాలుండును. బుద్ధిబలం పెరుగును. రాజీధోరణి ఉండును. మృదు సంభాషణలు అధికము. స్వయంరంగం వారు సహనం పాటించాలి. శుభకార్యాచరణపై ఆసక్తి. ఉద్యోగస్తులకు ఊరట. ప్రతిభకు గుర్తింపు లభించును. మాసాంతంలో మనోనిబ్బరం మాత్రం తగ్గును. ఆచితూచి సంభాషిస్తుంటారు. అక్టోబరు 27 ఉదయం 6.34 నుంచి 29 సాయంత్రం 5.53 వరకు వ్యతిరేక సమయంగా భావించాలి.

నవంబరు : పుణ్యకార్యాచరణం కొరకు సమయం కేటాయింపు. తరచూ నిద్రాభంగములు. మనోవ్యాకులత పెరుగును. ప్రతివిషయంలో అప్రమత్తత అవసరము. వ్యక్తిగత కక్షలను పెంచవద్దు. ఆగ్రహంతో సంభాషించవద్దు. 2వపక్షంలో అధికారుల అండచే విజయప్రాప్తి. నవంబరు 23 మధ్యాహ్నం 1.45 నుంచి 25 రాత్రి 1.56 వరకు ప్రతికూల సమయమని గ్రహించాలి.

డిశంబరు : సంతానం ద్వారా విజయప్రాప్తి. స్పెక్యులేషన్ ఆశాజనకం కాదు. అనవసర పైరవీలు చేసి విసుగు చెందుతారు. దైవ కార్యాలపై శ్రద్ధ చూపిస్తారు. రహస్య మంతనాలు వివాదం కాకుండా చూసుకోవాలి. భుజముల తీపు పెరుగును. మిత్రశతృత్వాలు గమనించాలి. ప్రయాణాలలో నూతన పరిచయాలు పెరిగి ఆర్థిక నష్టం. డిశంబరు 20 రాత్రి 8.01 నుంచి 23 ఉదయం 8.27 వరకు వ్యతిరేక సమయం.

నిత్యం పారాయణకై తిధుల వారీగా శ్రీ లలితా దేవీ అతి రహస్య నామాలు

మత్స్య పురాణంలో 'లక్ష్మీర్మేధా ధరా పుష్టిః గౌరీ తుష్టిః ప్రభా ధృతిః ఏతాభిః పాహి తనుభి రష్టాభిర్మాం సరస్వతీ' అని సరస్వతీ దేవి 8 విధములైన ప్రాణస్వరూపిణిగా చెప్పబడింది. 'ప్రాణశక్తి సరస్వతీ' అని వేదం చెప్పింది. ఈ ప్రాణశక్తి ప్రపంచమంతా వ్యాపించి 8 విధాలుగా మనల్ని రక్షిస్తున్నది.

సరస్వతి అనే శబ్దానికి ప్రవాహమని అర్థము. శరీరంలో ప్రతి అణువు నందు ఈ ప్రవాహలక్షణము ప్రసరిస్తుంటుంది. ఇట్టి ప్రాణస్వరూపిణిగా నున్న అష్టమూర్తిత్వంలో లక్ష్మీ అనగా ఐశ్వర్యము సంపద, మేధా అంటే బుద్ధిశక్తి, ధరా అంటే ధరించునది అనగా భూమి. పుష్టి అంటే ఇంద్రియాలకు కావల్సిన శక్తి, గౌరీ అనగా వాక్స్వరూపిణీ, తుష్టి అనగా తృప్తి, ప్రభ అనగా వెలుగు, ధృతి అనగా ధైర్యమని అర్థములు.

ఈ 8 శక్తులు మానవులకు సహకరించి రక్షిస్తుంటాయి. యోగశాస్త్రం ప్రకారం ఆత్మకు కూడా జీవాత్మ, అంతరాత్మ, పరమాత్మ, నిర్మలాత్మ, సిద్ధాత్మ, జ్ఞానాత్మ, మహాత్మ, భూతాత్మ అనబడే ఎనిమిది రూపములున్నవి.

శ్రీచక్రంలో కూడా 8వ ఆవరణంలో అనంగకుసుమ, అనంగమేఖలా, అనంగమదనా, అనంగమదనాతురా, అనంగరేఖా, అనంగవేగినీ, అనంగాంకుశా, అనంగమాలినీ అనే 8 దేవతలుండి రక్షిస్తున్నారు.

బ్రాహ్మీ, మాహేశ్వరీ, కౌమారీ, వైష్ణవీ, వారాహీ, ఇంద్రాణి, చాముండీ, మహాలక్ష్మీ అనే అష్టమాతృకా దేవతలు ఉన్నారు. అలాగే కామాక్షీ దేవిని కూడా ధరణిమయీ, భరణిమయీ, పవనమయీ, గగనమయీ, దహనమయీ, హవనమయీ, అంబుమయీ, ఇందుమయీ అనే 8 రూపాలలో ప్రార్థిస్తుంటాం.

దక్షిణామూర్తి స్తోత్రంలో భవ శర్వ ఈశాన పశుపతి రుద్ర ఉగ్ర భీమ మహాదేవ అనే 8పేర్లను అష్టమూర్తులుగా తెలియజేశారు. అష్టమూర్తులకు సంబంధించిన శక్తి అమ్మవార్లే భవాని శర్వాణి ఈశాని పశుపాశవిమోచని రుద్రాణి ఉగ్రాణి భీమాణి మహాదేవీ అను 8 శివుని యొక్క శక్తులు. ప్రత్యక్షంగా మనం అర్థం చేసుకుంటే ఈ 8 అంకెలో ఉన్నటువంటిదంతా సాక్షాత్తు శక్తి స్వరూపిణి అయిన జగన్మాతే అని స్పష్టము.

శుక్లపక్షంలోని పాడ్యమి నుంచి పూర్ణిమ వరకు నిత్యం చంద్రుడు క్రమ క్రమంగా పెరుగుతూ తిరిగి కృష్ణపక్షంలోని పాడ్యమి నుంచి అమావాస్య వరకు చంద్రుడు క్రమక్రమంగా క్షీణిస్తూ ఉండటం అందరికీ తెలిసిందే. మాసం 30 తిథులలో... ఒక్కోతిథి నాడు ఒక్కొక్క కళతో జగన్మాత ప్రకాశిస్తూ నిత్యా దేవతగా ఆరాధింపబడుతుంటుంది.

శుక్లపక్ష పాడ్యమి నుంచి దేవీకళ మొదలై కామేశ్వరీ, భగమాలినీ, నిత్యక్లిన్నా, భేరుండా, వహ్నివాసినీ, మహా వజ్రేశ్వరీ, శివదూతీ, త్వరితా, కులసుందరీ, నిత్యా, నీలపతాకా, విజయా, సర్వమంగళా, జ్వాలామాలినీ, చిత్రా అనే 15 నిత్యదేవతలు ఆరాధింపబడుతుంటారు. అలాగే కృష్ణపక్షంలో వెనుక నుంచి వరుసగా చిత్రా, జ్వాలామాలినీ, సర్వమంగళా, విజయా, నీలపతాకా, నిత్యా, కులసుందరీ, త్వరితా, శివదూతీ, మహావజ్రేశ్వరీ, వహ్నివాసినీ, భేరుండా, నిత్యక్లిన్నా, భగమాలినీ, కామేశ్వరీ నిత్యతిథి దేవతలుగా చంద్రకళలు ఉంటాయి.

శుక్లపక్షంలో వచ్చే 15 దేవతలలో 8వ(శుక్లఅష్టమికి) నిత్యా దేవత త్వరితా. కృష్ణపక్షంలో 8వ(బహుళ అష్టమి) నిత్యాదేవత త్వరితా. మిగిలిన అన్నీ తిధులకు వేరు వేరు నిత్యాదేవతలు ఉంటారు. శుక్ల అష్టమి,బహుళ అష్టమి తిధులలో మాత్రం త్వరితా మాత్రమే ఉండును. అష్టమితిథి నాడు తిధి దేవత మారదు. ఈ 8వ చంద్రకళకు ఎంతో ప్రాముఖ్యం ఉన్నది.

అందుకే 'అష్టమీచంద్రవిభ్రాజదలికస్థలశోభితా' అను శ్రీ లలితా సహస్రనామావళిలోని 15వ నామంలో 8వ తిధి అయిన అష్టమి నాడు ప్రకాశించు చంద్రుని కళవలె ప్రకాశించు తల్లి అని భావము. అష్టమంటే భయపడతారు. అష్టమి ప్రశస్తమైనదని చాలామందికి తెలియదు. ప్రశస్తమైన ఈ 8 అక్షరాలతో కలిసిన 240 నామాలు శ్రీ లలితా సహస్ర నామ స్తోత్రంలో ఉన్నాయి. ఇవి అతి రహస్య నామాలు. వీటికి ముందు ఓం బీజాక్షరాన్ని, చివరన నమఃను కలుపుతాము. ఇలా కలిపే సందర్భంలో కొన్ని నామాలు సంధితో కలిపి నప్పుడు 9 అక్షరాలుగా వస్తాయి. కానీ వాస్తవానికి నామానికి ఉన్న అక్షరాలు మాత్రం 8 గానే భావించాలి.

కనుక ప్రతిమాసంలో శుక్ల పాడ్యమి నుంచి అమావాస్య వరకు ప్రతిరోజు సాయంత్రం సూర్యాస్తమయం తదుపరి 2 గంటలు వరకు(అనగా 5 ఘడియలు). దిగువ తెల్పిన నిత్య తిధిదేవత నామాలను పారాయణం చేసేది. మొత్తం 240 నామాలను 15 మంది దేవతలకు విభజించగా, ఒక్కో దేవతకు 16 నామాలు వచ్చును. కనుక ఈ క్రింది పట్టికలో ఇచ్చిన రీతిగా ఏయే తిధులలో ఏయే దేవతలో తెలుసుకోవచ్చు.

నిత్యతిధి దేవత	తిధులు
కామేశ్వరీ	శుక్ల పాడ్యమి / అమావాస్య
భగమాలినీ	శుక్ల విదియ /బహుళ చతుర్దశి
నిత్యక్లిన్నా	శుక్లతదియ/బహుళ త్రయోదశి
భేరుండా	శుక్ల చవితి/ బహుళ ద్వాదశి
వహ్నివాసినీ	శుక్లపంచమి/ బహుళ ఏకాదశి
మహావజ్రేశ్వరీ	శుక్ల షష్ఠి / బహుళ దశమి
శివదూతీ	శుక్ల సప్తమి / బహుళ నవమి
త్వరితా	శుక్ల అష్టమి / బహుళ అష్టమి
కులసుందరీ	శుక్ల నవమి / బహుళ సప్తమి
నిత్యా	శుక్ల దశమి / బహుళ షష్ఠి
నీలపతాకా	శుక్ల ఏకాదశి/బహుళ పంచమి
విజయా	శుక్ల ద్వాదశి / బహుళ చవితి
సర్వమంగళా	శుక్లత్రయోదశి/బహుళ తదియ
జ్వాలామాలినీ	శుక్ల చతుర్దశి / బహుళ విదియ
చిత్రా	పూర్ణిమ / బహుళ పాడ్యమి

మార్చి

కాలచక్ర పంచాంగకర్త : త్రికాలజ్ఞాన విభూషణ బిరుదాంకిత

MOHAN PUBLICATIONS

www.granthanidhi blogspot in.

వందలాది ఫ్రీ ఉచిత ఈ బుక్స్ కై వీక్షించండి..

www.mohanpublications.com

కాలచక్రం©

జ్యోతిష రెమిడీస్ కేలండర్



పంచాంగకర్త:

శ్రీ పొన్నలూరి శ్రీనివాసగార్గేయ

దైవజ్ఞ పొన్నలూరి శ్రీనివాసగార్గేయ, చి॥ నందినీగార్గేయ గార్లచే రచించబడినది. హైద్రాబాద్ ఫోన్ : 9348032385, 9348632385

శ్రీ హేమలంబ నామ సంవత్సర చైత్రమాస శుక్ల పంచమి శనివారం నుంచి వైశాఖమాస శుక్ల పంచమి ఆదివారం వరకు

2017 APRIL ఏప్రిల్

ఈ నెలలో గురువు కన్యారాశిలోనే వక్రంతో ఉండి, ధనస్సు రాశి నుంచి వక్ర శనిచేత వీక్షించబడటం జరిగింది. పూర్తి వివరాలకై క్లిక్ చేయండి. www.gargeyam.com

SUN ఆది దుర్ము:సా4.39-5.28 రా.కా: సా4.30-6.00	**30** శు.పంచమిరా12.49 మృగశిర ఉ8.33 వ.సా4.17-5.45	**2** శు.షష్ఠి మ3.16 మృగశిర రా1.14 వ.ఉ8.07-9.36	**9** శు.త్రయోదశి ఉ9.29 ఉత్తర రా1.54 వ.ఉ8.09-9.51	**16** బ.పంచమి రా10.15 జ్యేష్ఠ సా4.39 వ.రా1.37-3.25	**23** బ.ద్వాదశి రా2.26 పూర్వాభాద్ర రా1.40 వ.ఉ8.43-10.15
MON సోమ దుర్ము: మ12.35-1.24 మ3.01-3.50 రా.కా: ఉ7.30-9.00		**3** శు.సప్తమి మ1.05 ఆర్ద్ర రా12.00 వ.ఉ9.12-10.43	**10** శు.చతుర్దశి ఉ10.22 హస్త రా3.38 వ.ఉ10.54-12.37	**17** బ.షష్ఠి రా12.36 మూల రా7.33 వ.సా5.45-7.33	**24** బ.త్రయోదశి రా12.04 ఉత్తరాభాద్ర రా12.05 వ.ఉ10.38-12.08
TUE మంగళ దుర్ము: ఉ8.30-9.19 రా10.59-11.46 రా.కా: మ3.00-4.30		**4** శు.అష్టమి మ11.20 పునర్వసు రా11.12 వ.మ11.36-1.09	**11** ○ చైత్రపూర్ణిమ మ11.37 చిత్త తె5.42 వ.మ12.19-2.03	**18** బ.సప్తమి రా2.37 పూర్వాషాఢరా10.11 వ.ఉ6.12-7.59	**25** బ.చతుర్దశి రా9.08 రేవతి రా9.55 వ.మ11.00-12.28
WED బుధ దుర్ము:మ11.45-12.34 రా.కా: మ12.00-1.30		**5** శు.నవమి ఉ10.03 పుష్యమి రా10.52 వ.ఉ7.05-8.40	**12** బ.పాడ్యమి మ1.14 స్వాతి పూర్తిగా వ.మ11.51-12.37	**19** బ.అష్టమి తె4.06 ఉత్తరాషాఢ మ12.20 వ.ఉ6.54-8.39 వ.తె4.36 లగాయితు	**●26** చైత్రఅమావాస్యసా5.45 అశ్వని రా7.20 వ.మ3.46-5.11 వ.రా3.48-5.13
THU గురు దుర్ము:ఉ10.07-10.56 మ3.01-3.50 రా.కా:మ1.30-3.00		**6** శు.దశమి ఉ9.15 ఆశ్లేష రా11.00 వ.మ11.45-1.21	**13** బ.విదియ మ3.10 స్వాతి ఉ8.06 వ.మ2.19-4.06	**20** బ.నవమి తె4.54 శ్రవణం రా1.51 శేషవర్జ్యం ఉ6.18వరకు	**27** వైశాఖమాసప్రారంభం శు.పాడ్యమి మ2.09 భరణి సా4.31 వ.రా3.05-4.30
FRI శుక్ర దుర్ము:ఉ8.28-9.17 మ12.34-1.23 రా.కా:ఉ10.30-12.00		**7** శు.ఏకాదశి ఉ8.54 మఘ రా11.34 వ.మ11.17-12.56	**14** బ.తదియ సా5.23 విశాఖ ఉ10.47 వ.మ3.16-5.03	**21** బ.దశమి తె4.54 ధనిష్ఠ రా2.36 వ.ఉ5.59-7.38	**28** శు.విదియ ఉ10.29 కృత్తిక మ1.39 వ.రా3.51-5.16
SAT శని దుర్ము:ఉ6.05-7.43 రా.కా:ఉ9.00-10.30	**1** శు.పంచమి సా5.49 రోహిణి రా2.54 వ.రా7.34-9.02	**8** శు.ద్వాదశి ఉ9.00 పుబ్బ రా12.33 వ.ఉ7.54-9.34	**15** బ.చవితి రా7.48 అనూరాధ మ1.40 వ.రా7.58-9.46	**22** బ.ఏకాదశి తె4.04 శతభిషం రా2.32 వ.ఉ9.47-11.23	**29** శు.తదియ ఉ6.55 శు.చవితి రా3.39 రోహిణి ఉ10.57 వ.మ3.59-5.26

పండుగలు

1. శాలిహోత్రహయ5మి, శ్రీవ్రతం,కూర్మకల్పాది
2. రమణమహర్షిజయంతి యమునాజయంతి(మధుర) భానుషష్ఠి
4. శ్రీరామనవమి అశోకాష్టమి
5. శ్రీరామజయంతి భద్రాద్రిలో కల్యాణం
6. ధర్మరాజదశమి
7. కామదాఏకాదశి
8. వామనద్వాదశి శనిత్రయోదశిప్రదోషం అనంగత్రయోదశి (పూర్వవిద్ధ గ్రాహ్య)
9. మహావీరజయంతి ఒంటిమిట్ట రామకల్యాణం
10. హనుమద్విజయోత్సవం
11. మహాచైత్రి
14. మేషసంక్రాంతి, విషు(కేరళ), గుడ్‌ఫ్రైడే తమిళసంవత్సరాది, సంకష్టహరచతుర్థి
16. ఈస్టర్‌సండే
22. వరూధినీఏకాదశి
25. వరాహజయంతి మాసశివరాత్రి కృష్ణఅంగారక చతుర్దశి
27. వైశాఖచంద్రోదయం
28. త్రేతాయుగాది అక్షయతదియ, పరశురామజయంతి షాబాన్‌నెలప్రారంభం సింహాచల చందనోత్సవం
30. శ్రీ శంకరజయంతి

ఏప్రిల్ శుభసమయములు

శ్రీ హేమలంబ చైత్రమాసము

01	శని	శు.పంచమి	రోహిణి	ఉ8.32-12.45		
01	శని	శు.షష్ఠి	రోహిణి	రా9.18-11.32		
02	ఆది	శు.షష్ఠి	మృగశిర	ఉ9.37-12.41		
02	ఆది	శు.సప్తమి	మృగశిర	రా11.28-1.14		
05	బుధ	శు.దశమి	పుష్యమి	ఉ10.17-11.44		
05	బుధ	శు.దశమి	పుష్యమి	రా9.02-10.52		
07	శుక్ర	శు.ఏకాదశి	మఘ	ఉ8.08-8.27		
07	శుక్ర	శు.ద్వాదశి	మఘ	ఉ9.18-11.16		
07	శుక్ర	శు.ద్వాదశి	మఘ	రా8.54-11.08		
09	ఆది	శు.చతుర్దశి	ఉత్తర	రా9.52-2.25		
09	ఆది	శు.చతుర్దశి	ఉత్తర	రా8.46-11.00		
10	సోమ	శు.చతుర్దశి	హస్త	ఉ7.56-10.22		
10	సోమ	పూర్ణిమ	హస్త	ఉ10.23 -10.53		
10	సోమ	పూర్ణిమ	హస్త	సా6.32-10.56		
12	బుధ	బ.పాడ్యమి	స్వాతి	ఉ7.50-11.42		
12	బుధ	బ.విదియ	స్వాతి	రా8.35-10.49		
14	శుక్ర	బ.తదియ	అనూరాధ	ఉ10.48-12.31		
15	శని	బ.చవితి	అనూరాధ	ఉ9.39-మ1.40		
16	ఆది	బ.పంచమి	మూల	రా8.20-10.34		
17	సోమ	బ.షష్ఠి	మూల	ఉ9.32-మ12.31		
19	బుధ	బ.అష్టమి	ఉత్తరాషాఢ	మ11.35-1.47		
19	బుధ	బ.అష్టమి	ఉత్తరాషాఢ	రా8.08-10.22		
20	గురు	బ.నవమి	శ్రవణం	మ11.31-1.43		
20	గురు	బ.నవమి	శ్రవణం	రా8.04-10.18		
21	శుక్ర	బ.దశమి	ధనిష్ఠ	మ11.27-12.30		
21	శుక్ర	బ.దశమి	ధనిష్ఠ	రా8.00-10.14		
22	శని	బ.ఏకాదశి	శతభిషం	ఉ9.11-9.46		
22	శని	బ.ఏకాదశి	శతభిషం	రా7.56-10.10		
		శ్రీ హేమలంబ వైశాఖమాసము				
28	శుక్ర	శు.తదియ	రోహిణి	రా7.32-9.46		
29	శని	శు.చవితి	రోహిణి	ఉ8.43-10.55		
29	శని	శు.చవితి	మృగశిర	ఉ10.58-మ1.07		
29	శని	శు.చవితి	మృగశిర	రా7.28-9.42		

Engagements

దృగ్గణిత పంచాంగాలు ఖచ్చిత ఋజువునకు సరిపోవుచున్నవి. - మోహన్ పబ్లికేషన్స్


సభలో ఒకలా, బయట మరొకలా ప్రవర్తించే పండితులు

ఈ మార్చి 28 నుంచి ప్రారంభమైన శ్రీ హేమలంబ సంవత్సర విషయమై జగద్గురువులు, శ్రీ కంచి పీఠాధీశ్వరుల సమక్షంలో 2016 ఆగస్టు 9న విజయవాడలో జరిగిన పంచాంగ పండిత సదస్సులో తమిళ తెలుగు ప్రాంతాలకు చెందిన పూర్వపద్ధతి, దృక్పద్ధతి పంచాంగకర్తలు కొంతమంది పాల్గొన్నారు. ఇందులో తిరుమల దేవస్థాన ఆస్థాన సిద్ధాంతి గారు కూడా పాల్గొన్నారు. ఈ సభలో జరిగిన నిర్ణయములన్నింటికీ రెండు గణిత పంచాంగకర్తలు ఆమోదం తెలిపారు. కానీ బయటకు వచ్చి వారి ఇష్టమైన రీతిలో పంచాంగాలు అచ్చు వేస్తున్నారు.

సభా మర్యాద తెలియని వారు ఇటువంటి సభలకు ఎందుకు రావాలి ? సభలో ఉగాది విషయము, సంవత్సర పేరు విషయము, మహాశివరాత్రి విషయాలలో చర్చ జరిగినప్పుడు సరైన ఆధారమివ్వకుండా సభలో చెప్పిన నిర్ణయాన్ని ఒప్పుకున్నట్లుగా సమాధానం లేక మౌనం వహించి, బయటకొచ్చి వారి ఇష్టానురీతిగా పంచాంగ ముద్రణకు గణితం ఇవ్వటం సభా మర్యాద కానేకాదు. ఆ సభలో ప్రస్తుత తెలుగు సంవత్సరం 'హేమలంబ' అని నిర్ణయించగా, ఒప్పుకుని, తద్విరుద్ధంగా హేమలంబి అని ముద్రణకు తిరుమల సిద్ధాంతి గారు ఇచ్చారు.

అంతేకాక సభలో ఉగాది 2017 మార్చి 28 నిర్ణయించగా, తిరుమల సిద్ధాంతి గారు 2017 మార్చి 29గా ముద్రణచేయించారు. అలాగే 2018 ఫిబ్రవరి 14 మహాశివరాత్రిగా సభలో నిర్ణయించారు. దానికి కూడా తిరుమల సిద్ధాంతి గారు ఒప్పుకుని, తద్విరుద్ధంగా 2018 మార్చి 13 అని ముద్రణ చేయించారు. **తిరుమల సిద్ధాంతి గారిని గ్రహణ గణితమడిగితే, తమ పద్ధతి ప్రకారం చేస్తే ఎలా వస్తుందో తెలియదండి, అందుకే కంప్యూటర్ సాఫ్ట్‌వేర్ నుండి డౌన్‌లోడ్ చేసి తెచ్చామని చెప్పారు. సభా ప్రారంభం నుండి అంత్యం వరకు జరిగిన సంభాషణ పూర్తిగా రికార్డు చేయటం జరిగినది.** తిథులలో గంటలకొద్దీ, పండుగలలో మరిన్ని తేడాలతో ముద్రణకు ఇస్తున్న ఈ తిరుమల దేవస్థాన పంచాంగకర్తలు మాత్రం సరికొత్త పంథాలో వ్యవహరిస్తున్నారు. ఏమంటే గ్రహణం అందరికీ కనపడుతుందని కాబోలు దృక్ ప్రకారమే వేశారు. వారి గణితంలో గ్రహణాల కాలం ఎలా వచ్చిందో? లోగుట్టు పెరుమాళ్ళకే ఎరుక.

గత సర్వజిత్ ఉగాది తేదీ నిర్ణయంలో నలుగురు ఐఎఎస్ ఆఫీసర్ల (శ్రీ కె.వి.రమణాచారి, శ్రీ.పి.వి.ఆర్.కె.ప్రసాద్, శ్రీ ఐ.వి.సుబ్బారావు, శ్రీ సుందరకుమార్ గార్లు) ముందు, దృక్ పంచాంగకర్తలతో, ఆనాటి తిరుమల పంచాంగకర్త గారు కూర్చుని ఖచ్చిత ప్రత్యక్ష ఋజువులను చూపించలేక దృగ్గణిత తేదీ నిర్ణయానికే బద్ధులైనానని సంతకం చేయటం జరిగింది. కనుక పాఠకులు ఇది గమనించి ప్రామాణికం గల దృగ్గణిత పంచాంగాలనే విశ్వసించండి.



కర్కాటకరాశి



శ్రీ దుర్ముఖి : ఆదాయం:8, వ్యయం:11, రాజ్యపూజ్యం:3, అవమానం: 3

శ్రీ హేమలంబ : ఆదాయం:14, వ్యయం:2, రాజ్యపూజ్యం:6, అవమానం: 6

జనవరి : కృషికి తగిన ఫలితమధికము. విశేష వ్యక్తుల పరిచయాలచే లబ్ధి. విమర్శలు, ఆరోపణలుండవు. దైవకార్యాచరణపై ఆసక్తి మెండు. కుటుంబ నిర్ణయాలు ఫలించును. ఆదాయానికి గండి పడదు. వాస్తవ అంశాలలో గోప్యత పాటిస్తారు. స్వల్ప ఆరోగ్య భంగములు. స్వార్థబుద్ధిని తగ్గించి ఆదాయం పెంచుదురు. జనవరి 1 అర్ధరాత్రి తదుపరి 4.26 నుంచి 4 మధ్యాహ్నం 11.15 వరకు తిరిగి 29 ఉదయం 10.51 నుంచి 31 సాయంత్రం 4.50 వరకు అనుకూల సమయం కాదు.

ఫిబ్రవరి : సజ్జన సహచర్యం కలదు. స్వయంరంగాల వారికి సానుభూతి. శుభ కార్యాచరణకు సంకేతాలు. ప్రణాళికలో నూతన మార్పులుండును. సంకల్పబలం నెరవేరును. స్పెక్యులేషన్ దారితప్పును. జాయింటు వ్యాపార నిర్ణయాలు వాయిదా పడును. సంతాన అవాంతరములు ఉండవు. స్థానచలన ఆశలలో నిరాశలున్నవి. ఫిబ్రవరి 25 రాత్రి 7.13 నుంచి 27 రాత్రి 12.10 వరకు ప్రతికూలమని గమనించాలి.

మార్చి : ఆందోళన భయం ఉండదు. కార్యబాధ్యతలు సజావుగా సాగును. శక్తి యుక్తులతో కార్యసిద్ధి. శాంత స్వభావంతో అనుకూలతలు. స్పెక్యులేషన్‌చే రాణింపు. భాగస్వామ్యులకు ఆశాజనకం. స్థిరాస్తి అంశాలలో అనుకూల నిర్ణయాలు ఉండును. స్త్రీలకు శుభకరం. న్యాయసలహాలకై సమయం కేటాయింపు. సోమరితనం వ్యాప్తి హెచ్చు. మార్చి 24 అర్ధరాత్రి తదుపరి 4.52 నుంచి 27 ఉదయం 9.37 వరకు వ్యతిరేక సమయమని గమనించాలి.

ఏప్రిల్ : వృత్తిరీత్యా ఉన్నతులు పొందుదురు. శుభకర చర్చలు కలిసివస్తాయి. ఆత్మ పరిశోధనకు ప్రాధాన్యత ఇస్తారు. స్పెక్యులేషన్ సాధారణం. నిర్భీతిగా వ్యవహరిస్తారు. ఋణదాతల వత్తిడి అధికం. వివాద అంశాలు కనుమరుగు. వాహన మరమ్మత్తులకై ధనవ్యయం. మనోనిబ్బరం పాటిస్తారు. వృథా ప్రయాణాలు మెండు. ఏప్రిల్ 21 మధ్యాహ్నం 2.13 నుంచి 23 రాత్రి 7.53 వరకు అనుకూల సమయం కాదు.

మే : భూలావాదేవీలు ఫలించును. కార్యసిద్ధికై ఆటంకాలు ఉండవు. రోగబాధలు ఉపశమించును. దూరప్రయాణాలు రద్దగును. నిదానంతో నిర్ణయాలు తీసుకుంటారు. బుద్ధిబలం పెరుగును. మానసిక వత్తిడి తగ్గును. మార్పులకై అన్వేషిస్తారు. పాతమిత్రత్వం కోరుకుంటారు. ప్రత్యేక ప్రతిపత్తిని ఆశిస్తారు. ప్రతిబంధక సమస్యలకు పరిష్కారాలు కనపడును. మిత్రశతృత్వాలు గమనిస్తారు. శుభకార్యాచరణకు సమయం కేటాయింపు. మే 18 రాత్రి 10.07 నుంచి 20 రా.తె 5.15 వరకు ప్రతికూల సమయమని భావించాలి.

జూన్ : ముఖ్యవ్యక్తికి ప్రాధాన్యత ఇవ్వలేరు. ఆర్థిక విషయాలలో హామీలు వద్దు. ప్రయాణంలో సమయం వృథా. వ్యక్తిగత విమర్శలు తట్టుకుంటారు. మాటల ధోరణిలో మార్పులుండును. కీలక నిర్ణయాలలో పైచేయిగా ఉంటారు. మనోసంకటాలపై పోరాటం వద్దు. సునాయాస ప్రయత్నాలు కూడా మాసాంతంలో కఠినమగును. జూన్ 14 రా.తె 4.24 నుంచి 17 మధ్యాహ్నం 12.41 వరకు ముఖ్య అంశాలకు ప్రాధాన్యత ఇవ్వవద్దు.

జూలై : వృత్తి, ఉద్యోగ, వ్యాపారాదులలో లోపాలు సరిచేసుకోవాలి. స్పెక్యులేషన్ తగ్గిస్తారు. విసుగును, కోపాన్ని తగ్గించుకోవాలి. శరీర తేజస్సు తగ్గును. అవివాహితులకు అనుకూల సమయం. సంతానసౌఖ్యం లాభించును. భూ గృహ ధన అంశాలలో విజయలబ్ధి. మాసం మధ్యలో అనవసర కలహాలు. తరచూ శతృత్వాలు ఎదురగును. సాహసప్రయత్నాలు వద్దు. కీలకనిర్ణయాలలో అసత్యాలు వద్దు. జూలై 12 ఉదయం 10.00 నుంచి 14 సాయంత్రం 6.30 వరకు వ్యతిరేక సమయం.

ఆగస్టు : ఉద్యోగ నిర్ణయాలలో స్వల్ప ఆటంకాలు. అలౌకిక విషయాలపై ఆసక్తి మెండు. అవివాహితులకు అనుకూలం. మానసిక చింతన తగ్గిస్తారు. స్పెక్యులేషన్ స్వల్పంగా రాణింపు. శుభచర్చలలో సానుకూలం. తెరచాటు నిర్ణయాలు సఫలం కావు. ఋణాల వత్తిడి తగ్గును. కుటుంబ అన్యోన్యత పెరుగును. కార్యభారాన్ని మోస్తారు. ప్రశంసలకు, ఆర్భాటాలకు ప్రాధాన్యత వద్దు. ఆగస్టు 8 సాయంత్రం 4.13 నుంచి 10 రాత్రి 12.06 వరకు ముఖ్య అంశాలలో తొందరపాటు వద్దు.

సెప్టెంబరు : వైరాగ్యపు ధోరణితో సంభాషించవద్దు. స్థిరాస్తి నిర్ణయాలు నిదానంగా చర్చించండి. హడావుడి నిర్ణయాలు కార్యరూపం దాల్చవు. బంధువులతో ప్రీతిగా మాట్లాడండి. నిద్రాసౌఖ్యం ఉండదు. శరీరానికి వైద్యసేవలవసరం. స్పెక్యులేషన్ వద్దు. పిత్రార్జిత సమస్యలు ఓ కొలిక్కి వచ్చును. సోదరమైత్రి పెరుగును. జ్ఞాపకశక్తి పెంచాలి. ఆందోళన, భయం తగ్గును. ఋణవిముక్తికి మార్గం సుగమం. సెప్టెంబరు 4 రాత్రి 11.51 నుంచి 7 ఉదయం 6.57 వరకు ప్రతికూల సమయమని గ్రహించాలి.

అక్టోబరు : ప్రతిబంధక సమస్యలచే శారీరకంగా అలసట చెందుదురు. 2వ వారంలో వాగ్దాన భంగములు. 3వ వారంలో నూతన అంశాలకు తెరతీయవద్దు. మాతృ వర్గీయులచే ఆర్థిక ప్రాప్తి. వివాద అంశాలు సమసిపోవును. సంతాన, కుటుంబ సఖ్యతతో మానసికోల్లాసం. విందు, వినోదాలతో సమయం గడుపుతారు. అక్టోబరు 2 ఉదయం 8.46 నుంచి 4 మధ్యాహ్నం 3.43 వరకు తిరిగి 29 సాయంత్రం 5.53 నుంచి 31 రాత్రి 1.40 వరకు ఆవేశాలకు లోనుకాకుండా నిర్ణయాలు దాటవేసే ధోరణిలో ఉండాలి.

నవంబరు : స్వయంవృత్తుల వారికి కార్యసిద్ధి. జీవనస్థితిపై మార్పులుండును. హామీ సంతకాలలో లోపాలు తలెత్తును. చలాకీతనం తగ్గును. నిర్వహణ బాధ్యతలో లోపాలుండును. ఆరోగ్య నిర్ణయాలు తీసుకుంటారు. కుటుంబ వ్యవహారాలలో ఇతరుల జోక్యం ఉండును. మనోనిబ్బరం ఉండును. కోపం, నైరాశ్యం తగ్గును. నవంబరు 25 రాత్రి 1.56 నుంచి 28 మధ్యాహ్నం 11.10 వరకు ప్రతికూల సమయమని గ్రహించాలి.

డిశంబరు : శతృవర్గ వైషమ్యాల ప్రభావం తగ్గును. స్వీయకల్పనాశక్తి పెరుగును. సంతానంచే శుభవార్తలు. మితృత్వ సంభాషణలచే లబ్ధి. వ్యూహాత్మక ఆలోచనలు ఫలించును. ముఖ్య ఒప్పందాలు బుద్ధిబలంతో ఫలించును. అసత్యాలతో కార్యసిద్ధి జరగదని గుర్తిస్తారు. హాస్యవచనాలు వద్దు. వృత్తి ఉద్యోగాలలో శుభవార్తలు. డిశంబరు 23 ఉదయం 8.27 నుంచి 25 సాయంత్రం 6.48 వరకు ప్రతికూల సమయములు.

శుక్ల పాడ్యమి అమావాస్య తిథులలో 'కామేశ్వరి' నిత్యా దేవత పారాయణ నామాలు

ఈ దేవత ఎరుపు మాణిక్యం పొదిగిన కిరీటాన్ని ధరించి, ఎరుపు వస్త్రాలతో కుడికాలు మడిచి, ఎడమకాలు జారవిడిచి పీఠంపై ఆసీనురాలై మూడు కన్నులు, ఆరు చేతులు, శిరస్సుపై చంద్రవంకను కల్గి చిరుమందహాసంతో ఉండును. చెరకు విల్లు, పుష్పబాణాలు, పాశము, అంకుశము, తేనెతో నింపిన బంగారుపాత్ర, వరముద్రను కల్గి ముంజేతికి మెడకు నడుముకు స్వర్ణాభరణాలు ధరించి ఉండును.

సంపద సంతోషాలకు, మానసిక శాంతి కొరకు, కుటుంబ సఖ్యత అభివృద్ధి దిశలో ఉండుటకు, సమంజసమైన కోరికలు తీరుటకై ప్రతి నెలలో వచ్చే శుక్ల పాడ్యమి, అమావాస్య తిథులలో సాయంత్ర సమయాలలో శ్రీలలితాదేవిలోకామేశ్వరీ దేవతను భావిస్తూ ఆరాధించేది.

ఓం శ్రీమత్సింహాసనేశ్వర్యై నమః (03)
ఓం చిదగ్నికుండసమ్భూతాయై నమః (04)
ఓం దేవకార్యసముద్యతాయై నమః (05)
ఓం ఉద్యద్భానుసహస్రాభాయై నమః (06)
ఓం చతుర్బాహుసమన్వితాయై నమః (07)
ఓం రాగస్వరూపపాశాఢ్యాయై నమః (08)
ఓం క్రోధాకారాంకుశోజ్జ్వలాయై నమః (09)
ఓం మనోరూపేక్షుకోదండాయై నమః (10)
ఓం పంచతన్మాత్రసాయకాయై నమః (11)
ఓం మరాళీమందగమనాయై నమః (47)
ఓం మహాలావణ్యశేవధయే నమః (48)
ఓం సర్వాభరణభూషితాయై నమః (51)
ఓం శివకామేశ్వరాంకస్థాయై నమః (52)
ఓం సుమేరుమధ్యశృంగస్థాయై నమః (55)
ఓం శ్రీమన్నగరనాయికాయై నమః (56)
ఓం చింతామణిగృహాంతస్థాయై నమః (57)

శుక్ల విదియ, బహుళ చతుర్దశి తిథులలో 'భగమాలినీ' నిత్యా దేవత పారాయణ నామాలు

ఈ దేవత ఎరుపు వర్ణ దుస్తులు ధరించి, చిరునగు మోముతో ఉన్న సౌందర్యవతి. కుడికాలు మడిచి, ఎడమ కాలు కిందకిఉంచి పద్మంపై ఆసీనురాలై మూడు కన్నులు, ఆరు చేతులు కల్గి ఉండును. అంకుశము, పద్మము, పాశము, చెరకుగడ విల్లు, రాత్రి వికసించే లిల్లీ పుష్పము, పుష్పబాణాలు చేతులలో ధరించి ఉండును.

శతృజయానికి కావాల్సిన శక్తి పొందుటకు, పదిమందిలో ఆకర్షణ శక్తికి, గర్భవతుల పిండసంరక్షణకు తగిన తోడ్పాటుకై, దంపతులు సంతాన భాగ్యముల కొరకు ప్రతి నెలలో వచ్చే శుక్ల విదియ, బహుళ చతుర్దశి తిథులలో సాయంత్ర సమయా లలో శ్రీ లలితాదేవిలో భగమాలినీ దేవతను భావిస్తూ, ఈ క్రింది నామాలతో ఆరాధించాలి.

ఓం పంచబ్రహ్మాసనస్థితాయై నమః (58)
ఓం మహాపద్మాటవీసంస్థాయై నమః (59)
ఓం కదంబవాసిన్యై నమః (60)
ఓం సుధాసాగరమధ్యస్థాయై నమః (61)
ఓం కుళామృతైకరసికాయై నమః (90)
ఓం కులసంకేతపాలిన్యై నమః (91)
ఓం సమయాచారతత్పరాయై నమః (98)
ఓం మూలాధారైకనిలయాయై నమః (99)
ఓం బ్రహ్మగ్రంథివిభేదిన్యై నమః (100)
ఓం మణిపూరాంతరుదితాయై నమః (101)
ఓం విష్ణుగ్రంథివిభేదిన్యై నమః (102)
ఓం ఆజ్ఞాచక్రాంతరాళస్థాయై నమః (103)
ఓం రుద్రగ్రంథివిభేదిన్యై నమః (104)
ఓం సహస్రారాంబుజారూఢాయై నమః (105)
ఓం సుధాసారాభివర్షిణ్యై నమః (106)
ఓం తటిల్లతాసమరుచ్యై నమః (107)

శుక్ల తదియ, బహుళ త్రయోదశి తిథులలో 'నిత్యక్లిన్నా' నిత్యా దేవత పారాయణ నామాలు

ఈ దేవత ఎరుపు వర్ణ మేనిఛాయ కల్గి, ఎర్రచందన లేపనము శరీరమునకు పూసుకుని, మూడు కన్నులు నాల్గు చేతులతో ఎరుపుదుస్తులను ధరించి నుదుటిపైన అర్ధచంద్రాకార చంద్రబింబమును కల్గి ఉండును. ఓ చేతిలో పాయసపాత్ర కల్గి, పాశము, అంకుశాలతో పాటు అభయహస్తంతో ఉండును.

కుటుంబ సభ్యులలో ఒక్కొక్కరి మధ్య ప్రేమానురాగాలు పరిఢవిల్లి, ఆత్మీయత అనురాగాలతో పాటు కుటుంబంలో కలహాలు లేకుండా ఉండుటకై ప్రతినెలలో వచ్చే శుక్ల తదియ, బహుళ త్రయోదశి తిథులలో వచ్చే సాయంత్ర సమయాలలో శ్రీలలితా పరమేశ్వరిలో నిత్యక్లిన్నా దేవతను భావిస్తూ, భక్తి విశ్వాసాలు కల్గి ఈ క్రింది నామాలతో ఆ దేవిని ఆరాధించాలి.

ఓం షట్చక్రోపరిసంస్థితాయై నమః (108)
ఓం బిసతంతుతనీయస్యై నమః (111)
ఓం భవారణ్యకుఠారికాయై నమః (114)
ఓం భక్తసౌభాగ్యదాయిన్యై నమః (117)
ఓం శరచ్చంద్రనిభాననాయై నమః (129)
ఓం సమానాధికవర్జితాయై నమః (198)
ఓం సర్వమంత్రస్వరూపిణ్యై నమః (204)
ఓం మహాపాతకనాశిన్యై నమః (214)
ఓం మహాయోగీశ్వరేశ్వర్యై నమః (225)
ఓం మహాయాగక్రమారాధ్యాయై నమః (230)
ఓం మహాభైరవపూజితాయై నమః (231)
ఓం మహాకామేశమహిష్యై నమః (233)
ఓం మహాత్రిపురసుందర్యై నమః (234)
ఓం చతుష్షష్ట్యుపచారాఢ్యాయై నమః (235)
ఓం చతుష్షష్టికళామయ్యై నమః (236)
ఓం చంద్రమండలమధ్యగాయై నమః (240)

కాలచక్ర పంచాంగకర్త : త్రికాలజ్ఞాన విభూషణ బిరుదాంకిత

mohan PUBLICATIONS

www.granthanidhi blogspot in.

వందలాది ఫ్రీ ఉచిత ఈ బుక్స్‌కై వీక్షించండి..

www.mohanpublications.com

కాలచక్రం©

జ్యోతిష రెమిడీస్ కేలండర్



పంచాంగకర్త:

శ్రీ పొన్నలూరి శ్రీనివాసగార్గేయ

దైవజ్ఞ పొన్నలూరి శ్రీనివాసగార్గేయ, చి॥ నందినీగార్గేయ గార్లచే రచించబడినది. హైద్రాబాద్ ఫోన్ : 9348032385, 9348632385

శ్రీ హేమలంబ నామ సంవత్సర వైశాఖమాస శుక్ల షష్ఠి సోమవారం నుంచి జ్యేష్ఠమాస శుక్ల షష్ఠి బుధవారం వరకు

2017 MAY మే

ఈ మే నెలలో కూడా ధనస్సురాశి నుంచి వక్రశని వక్ర గురువుపై తీవ్ర వీక్షణలు, కుజ శశుల పరస్పర వీక్షణలున్నవి. పరిహార వివరాలకై www.gargeyam.com చూడండి.

SUN ఆది దుర్ము: సా4.43-5.34 రా.కా: సా4.30-6.00	**పండుగలు** 1. కార్మికదినోత్సవం 4. వాస్తుకర్తరి ప్రారంభం 5. శ్రీవాసవీజయంతి, శ్రీవీరబ్రహ్మేంద్రజయంతి	**7** శు.ద్వాదశి రా9.42 ఉత్తర ఉ7.45 వ.సా4.51-6.34	**14** బ.తదియ ఉ10.17 మూల రా2.08 వ.ఉ8.10-9.58 వ.రా12.21-2.08	**21** బ.దశమి సా4.41 పూర్వాభాద్ర మ11.12 వ.రా8.23-9.55	**28** శు.తదియ మ2.04 ఆర్ద్ర మ3.31 వ.రా2.28-3.56
MON సోమ దుర్ము: మ12.29-1.20 మ3.01-3.51 రా.కా: ఉ7.30-9.00	**1** శు.షష్ఠి రా10.31 ఆర్ద్ర ఉ6.37 పునర్వసు తె5.16 వ.సా5.57-7.27	**8** శు.త్రయోదశిరా11.16 హస్త ఉ9.44 వ.సా6.30-8.15	**15** బ.చవితి మ12.38 పూర్వాషాఢ తె4.57 వ.మ12.52-2.39	**22** బ.ఏకాదశి మ2.43 ఉత్తరాభాద్ర ఉ10.10 శేషవర్జ్యం తె7.06వరకు వ.రా9.17-10.46	**29** శు.చవితి మ11.07 పునర్వసు మ1.25 వ.రా8.56-10.26
TUE మంగళ దుర్ము: ఉ8.17-9.07 రా10.56-11.41 రా.కా: మ3.00-4.30	**2** శు.సప్తమి రా8.51 పుష్యమి తె4.33 వ.మ1.02-2.35	**9** శు.చతుర్దశి రా1.07 చిత్ర మ12.02 వ.సా6.13-8.00	**16** బ.పంచమి మ2.46 ఉత్తరాషాఢ పూర్తిగా వ.మ1.46-3.32	**23** బ.ద్వాదశి మ12.03 రేవతి ఉ8.24 వ.రా2.26-3.53	**30** శు.పంచమి ఉ8.47 పుష్యమి మ11.57 వ.రా12.22-1.55
WED బుధ దుర్ము:మ11.39-12.29 రా.కా: మ12.00-1.30	**3** శు.అష్టమి రా7.51 ఆశ్లేష తె4.29 వ.సా5.19-6.54	**10**○ వైశాఖపూర్ణిమరా3.12 స్వాతి మ2.35 వ.రా8.49-10.36	**17** బ.షష్ఠి సా4.31 ఉత్తరాషాఢ ఉ7.26 వ.మ11.46-1.30	**24** బ.త్రయోదశి ఉ8.47 బ.చతుర్దశి తె5.07 అశ్వని ఉ6.02భరణి రా3.14 వ.మ2.31-3.56	**31** శు.షష్ఠి ఉ7.10 ఆశ్లేష మ11.14 వ.రా11.14-12.51
THU గురు దుర్ము:ఉ9.57-10.48 మ3.01-3.52 రా.కా:మ1.30-3.00	**4** శు.నవమి రా7.29 మఘ తె5.02 వ.సా4.46-6.24	**11** బ.పాడ్యమి తె5.28 విశాఖ సా5.19 వ.రా9.48-11.36	**18** బ.సప్తమి సా5.42 శ్రవణం ఉ9.26 వ.మ1.40-3.21	**●25** వైశాఖఅమావాస్యరా1.14 కృత్తిక రా12.11 వ.మ1.42-3.06	5. తిరుచానూర్ శ్రీపద్మావతీ కళ్యాణోత్సవం 6. మోహినీఏకాదశి అన్నవరసత్యదేవకల్యాణం 7. పరశురామద్వాదశి 9. శ్రీ నృసింహజయంతి 10.మహావైశాఖి,బుద్ధపూర్ణిమ, శ్రీఅన్నమయ్యజయంతి మదర్స్‌డే, కూర్మజయంతి
FRI శుక్ర దుర్ము:ఉ8.16-9.07 మ12.29-1.20 రా.కా:ఉ10.30-12.00	**5** శు.దశమి రా7.44 పూర్వఫల్గుణిపూర్తిగా వ.మ1.25-3.05	**12** బ.విదియ పూర్తిగా అనూరాధ రా8.13 వ.రా2.31-4.19	**19** బ.అష్టమి సా6.11 ధనిష్ఠ ఉ10.48 వ.సా6.11-7.49	**26** జ్యేష్ఠ శు.పాడ్యమిరా9.18 రోహిణిరా9.05 వ.మ2.07-3.30 వ.రా1.59-3.24	11.నిజకర్తరి ప్రారంభం 14.సంకష్టహరచతుర్థి వృషభసంక్రాంతి 21.శ్రీ హనుమజ్జయంతి 22.అపరైకాదశి
SAT శని దుర్ము:ఉ5.43-7.25 రా.కా:ఉ9.00-10.30	**6** శు.ఏకాదశి రా8.30 పూర్వఫల్గుణి ఉ6.09 వ.మ1.50-3.32	**13** బ.విదియ ఉ7.51 జ్యేష్ఠ రా11.11 వర్జ్యం లేదు	**20** బ.నవమి సా5.51 శతభిషం మ11.24 వ.సా5.45-7.20	**27** శు.విదియ సా5.31 మృగశిర సా6.08 వ.రా1.37-3.02	24.మాసశివరాత్రి 25.శనిజయంతి 27.జ్యేష్ఠమాసచంద్రోదయం 28.వాస్తుకర్తరిత్యాగం రంజాన్‌నెల ప్రారంభం 29.ఉమాచతుర్థి 30.ఆరణ్యకగౌరీవ్రతం

దృగ్గణిత పంచాంగాలు ఖచ్చిత ఋజువునకు సరిపోవుచున్నవి. - మోహన్ పబ్లికేషన్స్

మే శుభసమయములు

శ్రీ హేమలంబ వైశాఖమాసము

01	సోమ శు.షష్ఠి పునర్వసు ఉ8.35-మ12.28
04	గురు శు.నవమి మఘ ఉ8.23-9.56
04	గురు శు.నవమి మఘ ఉ10.50-12.47
04	గురు శు.దశమి మఘ రా7.30-9.22
06	శని శు.ఏకాదశి ఉత్తర ఉ8.15-12.39
06	శని శు.ఏకాదశి ఉత్తర రా7.00-8.30
07	ఆది శు.ద్వాదశి హస్త ఉ8.11-12.35
07	ఆది శు.ద్వాదశి హస్త సా6.56-9.10
08	సోమ శు.త్రయోదశి హస్త ఉ8.07-9.44
08	సోమ శు.త్రయోదశి చిత్ర ఉ9.45 -12.28
08	సోమ శు.త్రయోదశి చిత్ర రా8.16-9.06
10	బుధ పూర్ణిమ స్వాతి ఉ7.59-11.37
11	గురు బ.పాడ్యమి అనూరాధ సా6.40-8.54
12	శుక్ర బ.విదియ అనూరాధ ఉ9.06-12.15
12	శుక్ర బ.విదియ అనూరాధ సా6.36-8.13
14	ఆది బ.తదియ మూల ఉ7.43-8.09
14	ఆది బ.చవితి మూల ఉ10.18-12.07
14	ఆది బ.చవితి మూల సా6.28-8.42
17	బుధ బ.షష్ఠి శ్రవణం ఉ9.43-11.37
17	బుధ బ.సప్తమి శ్రవణం సా6.16-8.30
18	గురు బ.సప్తమి ధనిష్ఠ ఉ10.48-11.51
18	గురు బ.అష్టమి ధనిష్ఠ సా6.12-8.26
19	శుక్ర బ.అష్టమి ధనిష్ఠ ఉ7.23 -8.12
19	శుక్ర బ.అష్టమి ధనిష్ఠ ఉ9.05-9.35
19	శుక్ర బ.నవమి శతభిషం రా7.50-8.22
20	శని బ.నవమి శతభిషం ఉ7.22-9.31
21	ఆది బ.ఏకాదశి ఉత్తరాభాద్ర సా6.00-8.14
22	సోమ బ.ఏకాదశి ఉత్తరాభాద్ర ఉ7.11-10.10
22	సోమ బ.ఏకాదశి రేవతి ఉ10.11-11.35

శ్రీ హేమలంబ జ్యేష్ఠమాసము

26	శుక్ర శు.పాడ్యమి రోహిణి ఉ6.55-8.11
26	శుక్ర శు.పాడ్యమి రోహిణి ఉ9.07-11.19
26	శుక్ర శు.పాడ్యమి రోహిణి సా5.40-7.54
27	శని శు.విదియ మృగశిర ఉ9.03-11.15
28	ఆది శు.చవితి పునర్వసు మ3.32-4.47
28	ఆది శు.చవితి పునర్వసు రా9.55-11.47
29	సోమ శు.చవితి పునర్వసు ఉ8.55-11.07
29	సోమ శు.పంచమి పుష్యమి మ3.58-5.28
29	సోమ శు.పంచమి పుష్యమి రా10.27-11.43
31	బుధ శు.సప్తమి మఘ మ3.11-5.20

Engagements

వివాహ పొంతనలలో పాయింట్ల పట్టిక అశాస్త్రీయం

వధూవరుల జన్మనక్షత్రాలచే వధూవర గుణమేళన పట్టిక ద్వారా వివాహ నిర్ణయాలను చేస్తుంటారు. 18 లేక అంతకంటే అధికంగా, గుణమేళన పట్టికలో పాయింట్లు వస్తే ఇరువురికీ వివాహం అనుకూలమని, 18 కంటే తక్కువ ఉంటే వివాహం చేయకూడదనేది... వధూవర గుణమేళన పట్టిక భావం. అనుభవంలో పరిశీలించగా.... 18 పాయింట్ల కంటే ఎక్కువ వచ్చి వివాహమైన వారిలో అధికులు మనస్పర్దలు, అభిప్రాయబేధాలు, దాంపత్యభంగములు ఏర్పడి, విడాకులు తీసుకోవటము, ద్వితీయవివాహాలు చేసుకోవటము జరిగింది. 18 కంటే తక్కువ వచ్చి షష్ఠి పూర్తి కార్యములు జరుపుకున్న దంపతులు కూడా ఉన్నారు.

అనుభవంలో వేలాది దంపతుల స్థితిగతులను పరిశీలిస్తే వధూవర గుణమేళన పట్టిక పూర్తి అశాస్త్రీయమని ఋజువైనది. కనుక తల్లిదండ్రులు తమ సంతానానికి వివాహం చేసే సమయంలో వధూవర గుణమేళన పట్టికను చూడవద్దు. యువతీ యువకుల జాతకాలలో సంతాన, కళత్ర, ఆయుస్థాన అధిపతులు మిత్రశతృత్వాలు పరిశీలించి, ఇతర దోషాలు లేకుండా చూసుకుని వివాహ నిర్ణయాలను చేసుకోవాలి. వధూవరులిరువురికీ తారాబలం ఎలా ఉందో గమనించాల్సిన అవసరం ఉంది. సహజంగా తారాబలంలో క్షేమతారను శుభకరంగా గుర్తిస్తాం. కానీ.... అమ్మాయికి అబ్బాయికి తారాబలాలు చూస్తుంటే... ఒక వైపు నుంచి క్షేమతారాబలం ఉండి.... మరోవైపు నుంచి ప్రమాదకర నైధనతారాబలం ఉంటుంది. మరి ఇట్టి స్థితిలో క్షేమతార ఉందని స్వీకరించాలా? నైధనతారాబలం ఉందని విసర్జించాలా?

ఇలాంటి అనుమానాలు చాలామందికి వస్తుంటాయి. అనుభవంలో పరిశీలిస్తే... క్షేమతార, నైధనతారలతో చేసిన వివాహాలు.... కొంతకాలానికి అనుకోని కారణాలచే సమస్యలు రావటము, అభిప్రాయబేధాలు వచ్చి విడాకులు తీసుకోవటము జరిగింది. కనుక వివాహ పొంతనకు క్షేమతారాబలాన్ని విసర్జించండి. కేవలం ముహూర్తాలకు మాత్రం క్షేమతారను స్వీకరించండి.

నూటికి 75శాతం వరకు క్షేమతార, నైధనతారలతో ఉన్న జంటలు సమస్యల వలయాల లోనే ఉంటూ... జీవితాలు సాగిస్తున్నారు. 25 శాతం జంటలు కొంత ఆశాజనకమైన పరిస్థితితో ఉంటున్నారు. కనుక 27 నక్షత్రాలలో జన్మించిన వారు వివాహ నిర్ణయాలలో ఏయే నక్షత్రాలలో జన్మించిన వారిని వివాహం చేసుకొనాలని తెల్పే పూర్తి పట్టికలను ఈ క్యాలెండర్‌లోని వెనుక పేజీలలో ఇవ్వటం జరిగింది. పొంతనలలో 27 నక్షత్రాలకు క్షేమతారలు, నైధనతారలు, అష్టమచంద్రదోషాన్నిచ్చే తారలను విసర్జించి పూర్తిగా అనుకూల నక్షత్రాల వివరాలను ఇవ్వటం జరిగింది. కనుక పాఠకులు అవసరమైన నక్షత్రాన్ని ఎంచుకున్నప్పటికీ, ఆ నక్షత్రంతో... ఇరువురి జాతకపొంతన సరిచూసుకోవటం మంచిది.

సింహరాశి

శ్రీ దుర్ముఖి : ఆదాయం:11, వ్యయం:5, రాజ్యపూజ్యం:6, అవమానం:3

శ్రీ హేమలంబ : ఆదాయం:2, వ్యయం:14, రాజ్యపూజ్యం:2, అవమానం:2

జనవరి : నూతన ఒప్పందాలు ఆలస్యంగా ఫలించును. సంతానంచే అమితోత్సాహం. వాగ్దానాలను తగ్గిస్తారు. స్వవృత్తుల వారికి ఆశాజనకం. మేధాశక్తితో అన్వేషణను అధికం చేస్తారు. ముఖ్య విషయాలలో హామీలు తీసుకుంటారు. ప్రశంసలు అధికం. రాజకీయ వర్గీయులకు అనుకూలములు. నమ్మినవారిలో శత్రువులున్నారని గ్రహించాలి. సంతాన ఆలోచనలచే కార్యసిద్ధి. అవివాహితులకు వివాహయోగం. 4 మధ్యాహ్నం 11.15 నుంచి 6 మధ్యాహ్నం 3.45 వరకు వ్యతిరేకరోజులని గ్రహించాలి.

ఫిబ్రవరి : శత్రువర్గీయులను అంచనా వేయగలరు. 2వ పక్షంలో వ్యూహాత్మక పావులు కదుపుదురు. స్నేహసంబంధాలు పెరుగును. నూతన అగ్రిమెంట్లు ఫలించును. సంతానంచే లబ్ధి కలదు. హాస్యంచే గౌరవం తగ్గునని భావించండి. శక్తికి మించిన కార్యాలు వద్దు. మృదువాక్కులతో మాసం చివరలో ఆకట్టుకుంటారు. గతనెల 31 సాయంత్రం 4.50 నుంచి ఫిబ్రవరి 2 రాత్రి 9.12 వరకు తిరిగి 27 రాత్రి 12.10 నుంచి మార్చి 1 అర్ధరాత్రి 3.16 వరకు అనుకూలం కాదు.

మార్చి : వ్యక్తిగత కక్షలను తగ్గిస్తారు. హడావుడి నిర్ణయాలతో ధననష్టం. వివాద విషయాలలో జోక్యం చేసుకుందురు. అవివాహితులకు శుభయోగం. నేత్ర దంత రుగ్మతలు ఏర్పడు సూచన. మాసాం మధ్యలో ఆధిపత్య పోరు తగ్గును. జీవన సరళిలో విజయముండును. ధైర్య సాహసాలు తగ్గిననూ నష్టాలు రావు. మాసాంతంలో సంజాయిషీలు,విమర్శలు అధిక మగును. 27 ఉదయం 9.37 నుంచి 29 మధ్యాహ్నం 11.39 వరకు ప్రతికూలం.

ఏప్రిల్ : ఆశాజనక పరిస్థితులున్ననూ ముఖ్య వ్యవహారాలను వాయిదా వేసుకుందురు. మానసిక దౌర్భల్యాన్ని తగ్గిస్తారు. ఆచితూచి సంభాషించి ఎదుటివారిని ఆకట్టుకుంటారు. ధైర్యం పెరిగిననూ, సమయస్ఫూర్తి లోపించును. కార్యదీక్షా భాధ్యత పెంచుదురు. విలాసాలు, వాహనమరమ్మత్తులకు ఆర్ధిక వనరులు కరువగును. దూరప్రయాణాలుండును. ఏప్రిల్ 23 రాత్రి 7.53 నుంచి 25 రాత్రి 9.55 వరకు అనుకూల సమయం కాదు.

మే : కుటుంబకలహం ఉండదు. మాసాంతంలో మనోక్లేశము. వృత్తి ఉద్యోగాదులు తృప్తిగా ఉండును. నిరుద్యోగులకు శుభవార్తలు. ఋణవత్తిడి తగ్గును. ముఖ్య వ్యవహారాలలో శీఘ్రనిర్ణయాలు తీసుకోలేరు. ప్రతిభకు గుర్తింపు ఉన్ననూ మనశ్శాంతి కరువగును. అభివృద్ధి అంశాలపై దృష్టి ఉంచాలి. తోబుట్టువులతో సామరస్య సంభాషణలు. మే 20 రా.తె 5.15 నుంచి 23 ఉదయం 8.24 వరకు వ్యతిరేక సమయమని గ్రహించాలి.

జూన్ : వ్యూహాత్మక శక్తులను పెంచుకుంటారు. ఆర్ధికంగా బలం పెరుగును. మనశ్శాంతి లాభించును. ఇష్టకార్యసిద్ధి. సుఖసంతోషాదులు. శుభకార్యాచరణకు సిద్ధం. సోమరితనం తగ్గించాలి. వ్యాపారవర్గీయులకు అనవసర కాలయాపన. కళత్ర సలహాలను పెడచెవిన పెడతారు. దీర్ఘాలోచనలు అధికము. విమర్శల జోలికి వెళ్లకండి. జూన్ 17 మధ్యాహ్నం 12.41 నుంచి 19 సాయంత్రం 5.27 వరకు ప్రతికూల సమయం.

జూలై : ఈర్ష్యాద్వేషాలు తగ్గును. సాహసంతో ప్రతిపని చేయుదురు. పాతమిత్రత్వంచే నిర్ణయాలలో మార్పులు కల్గును. కుటుంబ అంశాలలో రాజీపోకడలు నెరవేరును. ఆరోగ్య విషయంలో జాగ్రత్త తప్పదు. అసత్య ఆరోపణలు అధికము. స్థిరాలోచనలకై దృష్టి ఉం చండి. నిద్రాసౌఖ్యంచే 2వపక్షంలో ఉల్లాసంగా ఉంటారు. ప్రాధాన్యత వ్యక్తులను గౌరవించ లేరు. క్షణికావేశంతో ధనవ్యయం. జూలై 14 సాయంత్రం 6.30 నుంచి 16 రాత్రి 12.20 వరకు ప్రతి విషయంలోను జాగ్రత్తలు అవసరం.

ఆగస్టు : వివాదాస్పద అంశాలు సమసిపోవును. స్పెక్యులేషన్‌కు దూరంగా ఉండాలి. స్థిరాదాయం తగ్గును. వృధా ప్రయాణాలు. స్త్రీ మూలక సమస్యలు, మానసిక శారీరక చిక్కులు తగ్గును. మనోవాంఛలు నెరవేరును. సంతాన విజయాలతో సౌఖ్యం. రోగబాధలు ఉపశమనం. 2వ పక్షంలో పరనిందారోపణలచే సమస్యలున్నవి. విధాన పాలనా నిర్ణయాలు సజావుగా సాగును. స్థానచలన అవకాశాలు లేవు. ఆగస్టు 10 రాత్రి 12.06 నుంచి 12 రా.తె 5.50 వరకు ప్రతికూల సమయమని గ్రహించాలి.

సెప్టెంబరు : స్పెక్యులేషన్ స్వల్పంగా లబ్ధి. కీలక నిర్ణయాలలో జాగ్రత్తలు తీసుకుందురు. వ్యవహారశైలిలో మార్పులు చేయుదురు. స్వయంవృత్తుల వారికి లబ్ధి చేకూరును. సమయ స్ఫూర్తి సంయమనం అవసరం. ఆశలు నిరాశలు కావు. హామీలు ఇవ్వవద్దు. ఋణవిషయంలో అప్రమత్తత అవసరము. స్థిరాస్తి అంశాలలో జాప్యం. కుటుంబసఖ్యత తగ్గును. సెప్టెంబరు 7 ఉదయం 6.57 నుంచి 9 మధ్యాహ్నం 11.43 వరకు అనుకూల సమయం కాదు.

అక్టోబరు : వినోదకాలక్షేపాలున్ననూ ధర్మకార్యాలలో పాల్గొందురు. ఋణసేకరణ అనుకూలించును. స్థిరాస్తి నిర్ణయాలలో వాయిదా. గౌరవ,ప్రతిష్ఠలు పెరుగును. నిర్ణయా లను నిర్భయంగా చెప్పగలరు. శత్రువర్గ ప్రభావం తగ్గును. శారీరక అలసట పెరుగును. రాజీ ప్రయత్నాలను విరమిస్తారు. కుటుంబ పరిస్థితులు చక్కబడును. అక్టోబరు 4 మధ్యాహ్నం 3.43 నుంచి 6 రాత్రి 7.31 వరకు సమయం వ్యతిరేకమని గ్రహించాలి.

నవంబరు : ఉద్యోగవ్యాపారాదులలో నూతన నిర్ణయాలు. శత్రువుల పోకడలను గమనిస్తూ సరియైన నిర్ణయాలు తీసుకోండి. భయాందోళనలు విడనాడండి. 2,3వారాలలో ఆశాభావంతోనే గడపండి. సోదరవ్యతిరేకం తగ్గును. ప్రతిబంధక వ్యవహారాలపై చర్చలు వద్దు. మనోసంకటం సడలును. ముంజేతి సమస్య తీరును. దైవకార్యాలపై శ్రద్ధ అధికము. గతనెల 31 రాత్రి 1.40 నుంచి 2 రా.తె5.29 వరకు అనుకూల సమయం కాదు.

డిశంబరు: శరీర అలసత్వం తగదు. రహస్యచర్చలకు దూరం కావాలి. శీఘ్రనిర్ణయాలు తగ్గును. మార్పులకై అన్వేషణ. సాహసప్రయత్నాలు వద్దు. మిత్రబేధాలుండును గాన జాగ్రత్త. అవివాహితులకు శుభవార్తలు. భాగస్వామ్య నిర్ణయాలలో మార్పులు. సమయస్ఫూర్తితో ఉన్ననూ విమర్శలు కలవు. గతమాసం కంటే అధికలాభం. తోబుట్టువులతో సహకరించండి. దూరప్రయాణాలచే శారీరక అలసట. 3వవారంలో వైద్యసేవలను జాప్యం చేయవద్దు. డిశంబరు 25 సాయంత్రం 6.48 నుంచి 27 రాత్రి 1.37 వరకు సమయం వ్యతిరేకము.

శుక్ల చవితి, బహుళ ద్వాదశి తిధులలో 'భేరుండా' నిత్యా దేవత పారాయణ నామాలు

ఈ దేవత మూడు కనులు, ఎనిమిది చేతులతో పోతపోసిన బంగారు విగ్రహం వలె ప్రకాశవంతంగా ఉండి, చిరుమంద హాసంతో ఉండును. పాశ అంకుశాలు, కవచము, గద, ధనస్సు, బాణాలు, కత్తి, వజ్రాయుధములను ధరించి ఉండును.

భక్తి విశ్వాసాలతో ఈదేవత ఆరాధనచే విషప్రాణులు, విషజంతువుల కాటు నుంచి, మూలికా విషం నుంచి మరియు కృత్రిమ ఆయుధాల ద్వారా కల్గే ప్రమాదముల నుంచి రక్షణ కల్గుతుంది (మనము చేయవలసినవి ఆచరిస్తూ, భారాన్ని దేవతపై ఉంచాలి). ప్రతినెలలో వచ్చే శుక్ల చవితి, బహుళ ద్వాదశి తిధుల సాయంత్ర సమయాలలో శ్రీ లలితాపరమేశ్వరిలో భేరుండా దేవతను భావిస్తూ, ఈ క్రింది నామాలతో ఆరాధించేది.

ఓం చారుచంద్రకళాధరాయై నమః (243)
ఓం చక్రరాజనికేతనాయై నమః (245)
ఓం పద్మరాగసమప్రభాయై నమః (248)
ఓం పంచప్రేతాసనాసీనాయై నమః (249)
ఓం పంచబ్రహ్మస్వరూపిణ్యై నమః (250)
ఓం విజ్ఞానఘనరూపిణ్యై నమః (253)
ఓం ధ్యానధ్యాతృధ్యేయరూపాయై నమః (254)
ఓం ధర్మాధర్మవివర్జితాయై నమః (255)
ఓం సర్వావస్థావివర్జితాయై నమః (263)
ఓం పంచకృత్యపరాయణాయై నమః (274)
ఓం భానుమండలమధ్యస్థాయై నమః (275)
ఓం పద్మనాభసహోదర్యై నమః (280)
ఓం సహస్రశీర్షవదనాయై నమః (282)
ఓం ఆబ్రహ్మకీటజనన్యై నమః (285)
ఓం వర్ణాశ్రమవిధాయిన్యై నమః (286)
ఓం నిజాజ్ఞారూపనిగమాయై నమః (287)

శుక్ల పంచమి, బహుళ ఏకాదశి తిధులలో 'వహ్నివాసినీ' నిత్యా దేవత పారాయణ నామాలు

ఈ దేవత బంగారువర్ణ మేనిఛాయ కల్గి పసుపురంగు పట్టు పీతాంబరాలను ధరించిన యవ్వనవతి. మూడు కన్నులు, ఎనిమిది చేతులు కల్గి చిరుమందహాసంతో ఉండును.

ఈ దేవత చేతిలో పద్మము, శంఖము, చెరకుగడ, విల్లు, పూర్ణకలశము, తెల్ల లిల్లీపుష్పము, బంగారుకొమ్ము, పుష్పబాణాలు, దబ్బ పండును కల్గి ఉండును.

ఈ దేవతను ప్రార్ధించినచో బాధోపశమనంకల్గి, ప్రాపంచికవిజయాల వైపు అడుగిడే విధంగా శక్తిని అందించును. ప్రతినెలలో వచ్చే శుక్ల పంచమి, బహుళ ఏకాదశి తిధుల సాయంత్ర సమయాలలో ఈ దేవతను ఆరాధించాలి. తిధి విషయంలో పూర్వగణిత పంచాంగాన్ని చూడకుండా దృగ్గణిత పంచాంగ తిధుల ప్రకారంగా పారాయణం చేసేది.

ఓం పుణ్యాపుణ్యఫలప్రదాయై నమః (288)
ఓం హరిబ్రహ్మేంద్రసేవితాయై నమః (297)
ఓం నామరూపవివర్జితాయై నమః (300)
ఓం హేయోపాదేయవర్జితాయై నమః (304)
ఓం రణత్కింకిణిమేఖలాయై నమః (312)
ఓం కదంబకుసుమప్రియాయై నమః (323)
ఓం కరుణారససాగరాయై నమః (326)
ఓం వారుణీమదవిహ్వలాయై నమః (333)
ఓం వింధ్యాచలనివాసిన్యై నమః (336)
ఓం క్షేత్రక్షేత్రజ్ఞపాలిన్యై నమః (343)
ఓం క్షయవృద్ధివినిర్ముక్తాయై నమః (344)
ఓం క్షేత్రపాలసమర్చితాయై నమః (345)
ఓం వందారుజనవత్సలాయై నమః (349)
ఓం వహ్నిమణ్డలవాసిన్యై నమః (352)
ఓం భక్తిమత్కల్పలతికాయై నమః (353)
ఓం పశుపాశవిమోచన్యై నమః (354)

శుక్ల షష్ఠి, బహుళ దశమి తిధులలో 'మహావజ్రేశ్వరీ' నిత్యా దేవత పారాయణ నామాలు

మహావజ్రేశ్వరీ దేవత ఎరుపు వర్ణంతో ఉండి, ఎరుపు రంగు దుస్తులను ధరించి, రక్త సముద్రంలో పయనించే స్వర్ణపడవలోని సింహాసనంపై స్థిరాసనంతో ఉండును. కెంపులు పొదిగిన కిరీటమును, రత్నాలు పొదిగిన నగలను ధరించి 3 కన్నులతో, 4 చేతులు కల్గి ఉండును. పాశము, అంకుశము, చెరకువిల్లు, దానిమ్మపండు ఒక్కో చేతిలో ఉండును.

ఈ దేవతను శుక్ల షష్ఠి, బహుళ దశమి తిధులలో సాయంత్ర సమయంలో ప్రార్ధించి, పారాయణం చేసేది. ఈమె చూపే దయ, దాక్షిణ్యాలు చాలా చల్లగా ఉంటాయి. ఎంతో తెలివి ఉండి అయోమయంలో ఉండేవారికి భూత, పిశాచ, భయాందోళనలతో ఈ తల్లి నుంచి ఉపశమనం కల్గును. ఖచ్చిత తిధులను అందించే దృగ్గణిత పంచాంగ సమయాల ప్రకారం పారాయణం చేయండి.

ఓం సంహృతాశేషపాషండాయై నమః (355)
ఓం సదాచారప్రవర్తికాయై నమః (356)
ఓం చిదేకరసరూపిణ్యై నమః (364)
ఓం భక్తమానసహంసికాయై నమః (372)
ఓం కామేశ్వరప్రాణనాడ్యై నమః (373)
ఓం శృంగారరససంపూర్ణాయై నమః (376)
ఓం ఓడ్యాణపీఠనిలయాయై నమః (379)
ఓం బిందుమండలవాసిన్యై నమః (380)
ఓం రహోయాగక్రమారాధ్యాయై నమః (381)
ఓం రహస్తర్పణతర్పితాయై నమః (382)
ఓం షడంగదేవతాయుక్తాయై నమః (386)
ఓం షాడ్గుణ్యపరిపూరితాయై నమః (387)
ఓం నిర్వాణసుఖదాయిన్యై నమః (390)
ఓం నిత్యాషోడశికారూపాయై నమః (391)
ఓం శ్రీకంఠార్ధశరీరిణ్యై నమః (392)
ఓం వ్యక్తావ్యక్తస్వరూపిణ్యై నమః (399)

మే

కాలచక్ర పంచాంగకర్త : త్రికాలజ్ఞాన విభూషణ బిరుదాంకిత

mohan PUBLICATIONS

www.granthanidhi blogspot in.

వందలాది ఫ్రీ ఉచిత ఈ బుక్స్‌కై వీక్షించండి..

www.mohanpublications.com

కాలచక్రం©

జ్యోతిష రెమిడీస్ కేలండర్



పంచాంగకర్త:

శ్రీ పొన్నలూరి శ్రీనివాసగార్గేయ

దైవజ్ఞ పొన్నలూరి శ్రీనివాసగార్గేయ, చి॥ నందినీగార్గేయ గార్లచే రచించబడినది. హైదరాబాద్ ఫోన్ : 9348032385, 9348632385

శ్రీ హేమలంబ నామ సంవత్సర జ్యేష్ఠమాస శుక్ల సప్తమి గురువారం నుంచి ఆషాఢమాస శుక్ల సప్తమి శుక్రవారం వరకు

2017 JUNE జూన్

జూన్ 21 వరకు వక్రశనిచే రవి, కుజులకు వీక్షణలతో పాటు జూన్ 21 శని వృశ్చికరాశి లోనికి ప్రవేశం జరుగును. రాశులపై దీని ప్రభావం కొరకై www.gargeyam.com వీక్షించండి.

SUN ఆది దుర్ము: సా4.50-5.42 రా.కా: సా4.30-6.00		**4** శు.దశమి ఉ8.03 హస్త మ3.25 వ.రా12.12-1.58	**11** బ.విదియ రా11.15 మూల ఉ8.05 వ.ఉ6.18-8.05 వ.సా6.47-8.34	**18** బ.నవమి రా3.16 ఉత్తరాభాద్ర సా6.29 వ.శేషం ఉ5.51వరకు	**25** శు.విదియ రా1.01 పునర్వసు రా11.26 వ.మ12.42-2.08
MON సోమ దుర్ము: మ12.32-1.23 మ3.07-3.59 రా.కా: ఉ7.30-9.00		**5** శు.ఏకాదశి ఉ9.42 చిత్ర సా5.48 వ.రా12.01-1.48	**12** బ.తదియ రా1.18 పూర్వాషాఢ ఉ10.51 వ.రా7.41-9.27	**19** బ.దశమి రా1.11 రేవతి సా5.27 వ.ఉ5.58-7.30	**26** శు.తదియ రా10.12 పుష్యమి రా9.23 వ.ఉ6.45-8.12
TUE మంగళ దుర్ము: ఉ8.13-9.04 రా11.00-11.44 రా.కా: మ3.00-4.30		**6** శు.ద్వాదశి మ11.42 స్వాతి రా8.28 వ.రా2.44-4.31	**13** బ.చవితి రా3.02 ఉత్తరాషాఢ మ1.22 వ.సా5.44-7.29	**20** బ.ఏకాదశి రా10.28 అశ్వని మ3.44 వ.మ12.01-1.30 వ.రా12.25-1.52	**27** శు.చవితి రా8.00 ఆశ్లేష రా7.58 వ.ఉ9.26-10.56
WED బుధ దుర్ము:మ11.40-12.32 రా.కా: మ12.00-1.30		**7** శు.త్రయోదశిమ1.56 విశాఖ రా11.19 వ.రా3.48-5.36	**14** బ.పంచమి తె4.22 శ్రవణం మ3.33 వ.రా7.50-9.33	**21** బ.ద్వాదశి రా7.14 భరణి మ1.27 వ.రా12.06-1.31	**28** శు.పంచమి సా6.33 మఘ రా7.17 వ.ఉ7.38-9.11 వ.రా3.19-4.56
THU గురు దుర్ము:ఉ9.56-10.47 మ3.06-3.58 రా.కా:మ1.30-3.00	**1** శు.సప్తమి ఉ6.20 మఘ మ11.15 వ.రా7.31-9.10	**8** శు.చతుర్దశి సా4.16 అనూరాధ రా2.15 వర్జ్యం లేదు	**15** బ.షష్ఠి తె5.08 ధనిష్ఠ సా5.15 వ.రా12.47-2.28	**22** బ.త్రయోదశి మ3.38 కృత్తిక ఉ10.45 వ.రా12.48-2.17	**29** శు.షష్ఠి సా5.53 పూర్వఫల్గుణిరా7.24 వ.రా2.51-4.31
FRI శుక్ర దుర్ము:ఉ8.12-9.04 మ12.31-1.23 రా.కా:ఉ10.30-12.00	**2** శు.అష్టమి ఉ6.14 పూర్వఫల్గుణిమ12.01 వ.రా7.39-9.21	○ **9** జ్యేష్ఠ పూర్ణిమ సా6.39 జ్యేష్ఠ తె5.12 వ.ఉ8.32-10.20	**16** బ.సప్తమి తె5.15 శతభిషం సా6.22 వ.రా12.53-2.31	**23** బ.చతుర్దశి మ11.49 రోహిణి ఉ7.49 మృగశిర తె4.49 వ.మ12.43-2.07	**30** శు.సప్తమి సా6.00 ఉత్తర రా8.16 ఉ.తె5.13 లగాయితు
SAT శని దుర్ము:ఉ5.37-7.21 రా.కా:ఉ9.00-10.30	**3** శు.నవమి ఉ6.51 ఉత్తర మ1.27 వ.రా10.32-12.16	**10** బ.పాడ్యమి రా9.00 మూల పూర్తిగా వ.మ2.10-3.57	**17** బ.అష్టమి తె4.38 పూర్వాభాద్ర సా6.48 వ.తె4.16లగాయితు	● **24** జ్యేష్ఠఅమావాస్య ఉ8.00 ఆషాఢ శు.పాడ్యమి తె4.21 ఆర్ద్ర రా1.58 వ.మ12.13-1.38	జూన్ 21న శనిగ్రహం వృశ్చికరాశిలో ప్రవేశిస్తాడు. అక్టోబరు 26 వరకు వృశ్చిక రాశిలోనే ఉండి తదుపరి ఋజుగమనంతో ధనస్సురాశి ప్రవేశం.

పండుగలు

2. త్రిలోచనాష్టమి, ధూమవతీజయంతి
4. దశపాపహరదశమి
5. నిర్జలైకాదశి
శ్రీశంకర కైలాసగమనం
6. చంపకద్వాదశి
9. ఏరువాకపున్నమి, భౌచ్యమన్వాది మహాజ్యేష్ఠి పూరీ జగన్నాథుని పున్నమిస్నానం
13. సంకష్టహరచతుర్థి
15. మిథునసంక్రమణం
17. శీతలాష్టమి
20. యోగిన్యేకాదశి
22. మాసశివరాత్రి
23. వటసావిత్రీవ్రతం
25. ఆషాఢచంద్రోదయం పూరీజగన్నాథ రథయాత్ర
26. షవ్వాల్‌నెల ప్రారంభం రంజాన్‌పండుగ
28. స్కంధపంచమి
29. తెలంగాణా బోనాలారంభం, కుమారషష్ఠి
30. వివస్వతసప్తమి

జూన్ శుభసమయములు

శ్రీ హేమలంబ జ్యేష్ఠమాసము

01 గురు శు.అష్టమి మఘ ఉ8.43-9.55
02 శుక్ర శు.నవమి ఉత్తర మ3.03-5.12
03 శని శు.దశమి ఉత్తర ఉ8.35-10.47
03 శని శు.దశమి హస్త మ2.58-5.08
03 శని శు.దశమి హస్త రా9.31-10.31
04 ఆది శు.ఏకాదశి హస్త ఉ8.31-10.43
04 ఆది శు.ఏకాదశి చిత్ర మ3.26-4.49
04 ఆది శు.ఏకాదశి చిత్ర రా9.27-11.19
05 సోమ శు.ఏకాదశి చిత్ర ఉ8.27 -9.42
05 సోమ శు.ద్వాదశి చిత్ర ఉ9.43-10.39
08 గురు శు.చతుర్దశి అనూరాధ ఉ8.15-9.56
08 గురు పూర్ణిమ అనూరాధ సా4.17-4.48
08 గురు పూర్ణిమ అనూరాధ రా9.11-11.03
10 శని బ.పాడ్యమి మూల ఉ8.07-10.19
10 శని బ.విదియ మూల రా9.03-10.55
14 బుధ బ.పంచమి శ్రవణం ఉ7.51-10.03
14 బుధ బ.పంచమి శ్రవణం మ2.15-3.33
15 గురు బ.షష్ఠి శతభిషం రా8.44-10.36
16 శుక్ర బ.సప్తమి శతభిషం మ2.07-4.17
17 శని బ.నవమి ఉత్తరాభాద్ర రా8.36-10.28
18 ఆది బ.నవమి ఉత్తరాభాద్ర ఉ7.36-9.48
18 ఆది బ.నవమి ఉత్తరాభాద్ర మ2.00-4.09
18 ఆది బ.నవమి రేవతి రా8.32-10.24
19 సోమ బ.దశమి రేవతి ఉ7.32-9.44
19 సోమ బ.దశమి అశ్వని రా8.28-10.20

శ్రీ హేమలంబ ఆషాఢమాసము

25 ఆది శు.విదియ పునర్వసు ఉ7.08-9.20
25 ఆది శు.విదియ పునర్వసు రా8.04-9.56
26 సోమ శు.తదియ పుష్యమి ఉ8.13-9.16
26 సోమశు.తదియ పుష్యమి మ11.22-12.35
26 సోమ శు.తదియ పుష్యమి రా8.00-9.52
28 బుధ శు.పంచమి మఘఉ6.56-7.37
28 బుధ శు.పంచమి మఘ మ11.14-11.43
28 బుధ శు.పంచమి మఘ సా5.43-6.33
30 శుక్ర శు.సప్తమి ఉత్తర ఉ6.48 -8.16
30 శుక్ర శు.సప్తమి ఉత్తర మ11.06-12.36
30 శుక్ర శు.అష్టమి ఉత్తర సా6.01-8.16

Engagements

దృగ్గణిత పంచాంగాలు ఖచ్చిత ఋజువునకు సరిపోవుచున్నవి. - మోహన్ పబ్లికేషన్స్

నరఘోష నివృత్తికి అద్భుత పరిహారం

నరఘోషతో బాధపడేవారు ఉంటారు. నివృత్తికై తంత్రశాస్త్ర పలు పద్ధతులున్నవి.ప్రత్యేకతిధి వారం కలిసిన రోజులలో ఆచరిస్తే నరఘోష పరిహారమగును. శుక్లత్రయోదశి కూడిన సోమవార రాహుకాలం, పూర్ణిమ కూడిన శనివార రాహుకాలం, శుక్లపంచమితో కూడిన శుక్రవార రాహు కాలం, శుక్లఏకాదశితో కూడిన బుధవార రాహుకాల సమయాలలోనే ఈ పరిహారాన్ని పాటించాలి.

పై నాల్గు రోజులకు వారం ముందుగా నిమ్మకాయను కోసి ఒక పాత్రలో రసం పిండండి. అందులో చిటికెడు ఇంగువను కలపండి. తెలుపు చేతి రుమాలు సైజు నూతన వస్త్రాన్ని తీసుకుని... ఇంగువ కలిపిన నిమ్మరసంలో ముంచండి. వస్త్రం రసాన్నంతటినీ పీల్చుకుంటుంది. తదుపరి తెలుపు వస్త్రాన్ని నీడలో ఆరనివ్వండి. ఈ నాల్గురోజుల నాటి రాహుకాల సమయాలకు ఓ గంట ముందుగా... అంతకు ముందే ఆరబెట్టి భద్రపరిచిన తెలుపు వస్త్రంలో ఎండిన కొబ్బరి కురిడినీ మూట కట్టండి. ఈ కట్టినమూటకు పసుపు, కుంకుమలు పెట్టవద్దు.

ఈ మూటను సింహద్వారానికి గానీ లేక సింహద్వారానికి ముందుండే వరండాలో సీలింగ్‌కు కట్టుకొనండి. కుటుంబంలో ఎవరైనానూ దీనిని కట్టవచ్చు. మూట కట్టిన వ్యక్తి పాద ప్రక్షాళన తప్పక చేసుకోవాలి. పాటించాల్సిన నియమాలు ఏమియును లేవు. సహజంగా అధికశాతం గుమ్మడికాయలను కడుతుంటారు. ఆ కట్టే మేకుకే ఈ మూటను కూడా కట్టండి.

ఒకసారి కొబ్బరికురిడి మూటను సీలింగ్‌కు కడితే... దాని ప్రభావం అప్పటినుంచి 11 నెలలు మాత్రమే ఉండును. పై నాల్గు రోజులలో ఏరోజు కట్టినను...11 మాసాల తదుపరి సీలింగ్ నుంచి కొబ్బరికురిడి మూటను విసర్జించటం మాత్రం సోమవారం నాడే చేయాలి. మిగిలిన వారాలలో సీలింగ్ నుంచి తీసి విసర్జించవద్దు. జాతాశౌచ, మృతాశౌచ దినాలలో వచ్చే తిధి, నక్షత్రరోజులలో ఈ పరిహారమును పాటించవద్దు.

సీలింగ్‌కు కట్టినప్పటినుంచి 11 మాసాలలో... మధ్యకాలంలో ఎప్పుడైనా ఆదివారం అమావాస్య సూర్యగ్రహణం వచ్చినచో.... సోమవారం నాడు ఈ మూటను విసర్జించండి. ఆరోజు అవకాశం లేకపోయినా ఆ తదుపరి సోమవారమైనా విసర్జించండి. ఈ నరఘోష పరిహారానికి ఆచరించే దాని కాలపరిమితి 11 మాసాలైనప్పటికీ... ఆదివారం అమావాస్య సూర్యగ్రహణం వస్తే... ఈ వస్త్రంలో ఉండే కొబ్బరికురిడీ... దాని ప్రభావాన్ని కోల్పోవును. చంద్రగ్రహణంతో సంబంధం లేదు. సూర్యగ్రహణమైనందున విసర్జిస్తారు కనుక, మరల పై 4వారాలు, తిధి కలిసిన రాహుకాల సమయాలలోనే మరో వస్త్రంతో కురిడీని ఇంటిముందు కట్టుకొనాలి. ఆదివారం అమావాస్య సూర్యగ్రహణం భారతదేశంలో కనపడితేనే వర్తించును.



కన్యారాశి



శ్రీ దుర్ముఖి : ఆదాయం:14, వ్యయం:11, రాజ్యపూజ్యం:2, అవమానం:6

శ్రీ హేమలంబ : ఆదాయం:5, వ్యయం:5, రాజ్యపూజ్యం:5, అవమానం:2

జనవరి : కఠిననిర్ణయాలు తీసుకుందురు. పుకార్లను నమ్మి నష్టపోతారు. స్పెక్యులేషన్ అనుకూలం కాదు. మానసిక చింతన పెరుగును. ఆదాయానికి గండి. స్వయంరంగాల వారికి స్వల్ప లోపాలు. దైవకార్యాలపై శ్రద్ధ చూపిస్తారు. ఇతరులపై విమర్శలు, దూషణలు అధికం. మాసం మధ్యలో సజ్జన సహచర్యం లబ్దిని అందించును. ధైర్యసాహసాలతో శత్రుజయం ఏర్పడును. జనవరి 6 మ3.45 నుంచి 8 సా 5.54 వరకు అనుకూలం కాదు.

ఫిబ్రవరి : సంతానంచే విజయవార్తలు. భయాందోళనలు తగ్గును. ప్రతిష్ఠాత్మక నిర్ణయాలు విజయవంతం. మనోనిబ్బరం కొనసాగిస్తారు. పితృవర్గం వారితో పేచీలుండవు. ఆర్థిక పరిపుష్టి కల్గును. అకాల భోజనాలు, నిద్రలేమి అధికం. పాతమిత్రత్వం కోరుకుంటారు. 3వ వారంలో పాలనా నిర్ణయాలు సజావుగా సాగవు. రాబడి విషయాలలో నిర్ణయాలు మార్పు. ఫిబ్రవరి 2 రాత్రి 9.12 నుంచి 4 అర్ధరాత్రి 12.16 వరకు ప్రతికూల సమయం.

మార్చి : స్థిరాదాయం తగ్గును. ఖర్చులు, విమర్శలు, విసుగు పెరుగును. స్పెక్యులేషన్ యోగించదు. వ్యవహారశైలిలో మార్పులుండును. హడావుడి నిర్ణయాలు తీసుకోలేరు. సంయమనంతో విజయాన్ని పొందుదురు. మాసాంతంలో వ్యతిరేకరోజులున్నాయని గ్రహించాలి. మాసం మధ్యలో ఆర్థిక లావాదేవీలలో మతిమరపు. మార్చి 1 రాత్రి 3.16 నుంచి 4 ఉదయం 5.40 వరకు తిరిగి 29 మ11.39 నుంచి 31 మధ్యాహ్నం 12.32 వ్యతిరేకము.

ఏప్రిల్ : తోబుట్టువులతో స్వల్ప విరోధం. లోభగుణం తగ్గించండి. రహస్యమంతనాలు, పట్టింపులు దూరంగా ఉంచండి. న్యాయపోరాటాలు మానండి. వాగ్ధోరణిని తగ్గించండి. స్నేహిత వర్గీయులతో ప్రశాంతంగా గడుపుదురు. స్పెక్యులేషన్ లాభించును. అంతర్గత శత్రుబెడదలు ఉండును. శక్తియుక్తులతో, హుందాతనంతో అనుకున్న కార్యాలు సాధిస్తారు. భాగస్వామ్య నిర్ణయాలు వాయిదా పడును. ఏప్రిల్ 25 రాత్రి 9.55 నుంచి 27 రాత్రి 9.48 వరకు ప్రతికూల సమయమని భావించాలి.

మే : ఈమాస ప్రణాళికలో మార్పుచేర్పులుండును. నిర్మాణాత్మక శక్తి పెరుగును. నూతన ఆలోచనలు లాభించును. ధైర్యంతో అడుగులు వేయుదురు. స్థానచలనములుండవు. మనోవ్యాకులత్వం తగ్గును. అధికారులతో జాగ్రత్తగా ఉంటారు. శుభకార్యాచరణకు సంకేతాలు. వృత్తి వ్యాపారాదులలో ఇతరుల జోక్యం పెరుగును. ఎదుటివారి బాధ్యతలను తీసుకుంటారు. జూదవ్యాపారాలు రాణించవు. మే 23 ఉదయం 8.24 నుంచి 25 ఉదయం 8.28 వరకు సమయం వ్యతిరేకము.

జూన్ : అనవసర ఖర్చులు పెరుగును. క్రమశిక్షణాయుత పద్ధతిని పాటిస్తారు. వాగ్దాన భంగములుండవు. అంచనాలు తారుమారు కావు. వివాద విషయాలలో తలదూర్చవద్దు. సంకల్పబలం నెరవేరును. ఉదర సమస్య రాగల సూచన. సంతానసౌఖ్యం కల్గును. పంతాలకు వెళ్లినందున లబ్ది తగ్గును. ఆందోళన, విసుగు అధికమగును. కపట స్వభావులు చేసే మోసంతో ఆర్థిక నష్టం. మనోనిబ్బరాన్ని పెంచుకోవాలి. అసత్యాలధికము. జూన్ 19 సాయంత్రం 5.27 నుంచి 21 సాయంత్రం 6.46 వరకు అనుకూల సమయం కాదు.

జూలై : మానసిక వత్తిడి తగ్గును. స్థిర లావాదేవీలలో లోపాలు సరిచేస్తారు. ఆదాయానికి పడిన గండిని పూడ్చుకుంటారు. అనవసర ఖర్చును తగ్గిస్తారు. సంతానంపై శ్రద్ధ చూపిస్తారు. వ్యక్తిగత ప్రతిష్ఠలకు వెళ్లవద్దు. పైరవీలచే లబ్ది తగ్గును. మిత్రశతృత్వాలను గమనించలేరు. జాయింట్ వ్యాపార నిర్ణయాలు వాయిదాపడును. చర్మ సంబంధ సమస్య రాగల సూచన. రాజకీయవాసులకు అనుకూలం కాదు. పరనిందారోపణలు వద్దు. జూలై 16 రాత్రి 12.20 నుంచి 18 రాత్రి 3.15 వరకు ముఖ్య అంశాలలో జాగ్రత్త అవసరం.

ఆగస్టు : సోదర అంశాలు మెరుగుపడును. ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుదురు. శరీరంపై గాయాలు రాగల సూచన. ఆశ్రిత పక్షపాతం వలన నిందలు తప్పవు. పుణ్యకార్యాచరణపై మక్కువ పెరుగును. శస్త్రచికిత్స రాగల సూచన. వాగ్ధోరణిలో అదుపు తప్పుదురు. స్థిరాస్తులలో లోపాలున్నవని గమనించాలి. వాగ్దానాల జోరును తగ్గిస్తారు. శాంత స్వభావంతో అనుకూలతలు లభించును. విమర్శలను ప్రతిఘటిస్తారు. ఆగస్టు 12 రా.తె 5.50 నుంచి 15 ఉదయం 9.35 వరకు ప్రతికూల సమయమని గమనించాలి.

సెప్టెంబరు : తలచిన కార్యములు ఆలస్యమగును. రాని బాకీలపై పరిష్కారాలు చేయాలి. సోమరితనం పెరుగును. శస్త్రచికిత్స ఉందని భయపడవద్దు. హాస్యానికి వెళ్లవద్దు. క్షమాపణలకి ప్రాధాన్యత ఇవ్వండి. స్థిరాదాయం తగ్గును. సంతానంపై వ్యాకులత్వం ఏర్పడును. వివేకంతో వ్యవహరించలేరు. సమయస్ఫూర్తితో గుప్తసమాచారాన్ని సేకరిస్తారు. నిద్రలేమి ఉండును. మాసాంతంలో ఆర్థికలబ్ధి. సెప్టెంబరు 9 మధ్యాహ్నం 11.43 నుంచి 11 మధ్యాహ్నం 2.59 వరకు అనుకూల సమయం కాదు.

అక్టోబరు : అమూల్యవిశేషాలను రహస్యంగా తెలుసుకుంటారు. ఋణవిముక్తికి మార్గం ఏర్పడును. శరీరానికి వైద్యసేవలు అవసరం. మాసం మధ్యలో స్తంభించిన వ్యవహారాలు కార్యరూపం దాల్చును. అకాల భోజనాదులు కలవు. జీవనోపాధి విషయంలో సరైన నిర్ణయం ఉండును. తోబుట్టువులు సహకరిస్తారు. విమర్శలకు దూరంగా ఉంటారు. కుటుంబ నిర్ణయాలని శిరసావహిస్తారు. భేషజాలకు వెళ్లరు. అక్టోబరు 6 రాత్రి 7.31 నుంచి 8 రాత్రి 9.59 వరకు సమయం వ్యతిరేకమని గ్రహించాలి.

నవంబరు : కార్యదీక్షా బాధ్యతలను సజావుగా నిర్వహిస్తారు. అశాంతితో తీసుకున్న నిర్ణయాలు ఫలించవు. రాజీధోరణితో వెళ్లుట ఉత్తమం. సంతానం ద్వారా శుభవార్తలు. కుటుంబ కలతలు సమసిపోవును. దూరప్రాంత ప్రయాణాలు విజయం చేకూర్చును. నవంబరు 2 రా.తె 5.29 నుంచి 5 ఉదయం 6.27 వరకు తిరిగి 30 సాయంత్రం 4.13 నుంచి డిశంబరు 2 సాయంత్రం 5.25 వరకు అన్నీ అంశాలలో జాగ్రత్తలు తీసుకోవాలి.

డిశంబరు : స్వయంరంగాల వారికి లబ్ది. రానిబాకీలపై పరిష్కారాలు తెలుసుకుందురు. శుభకార్యాలలో నూతన పరిచయాలు ఏర్పడును. పితృవర్గం వారితో స్వల్ప పేచీ. ఉద్యోగుల పైన నిఘా కలదు. హామీలచే నష్టముండును. స్తంభించిన వ్యవహారాలు కార్యరూపం దాల్చును. స్థానచలన అవకాశాలు లేవు. డిశంబరు 27 రాత్రి 1.37 నుంచి 29 రా.తె 4.22 వరకు సమయం అనుకూలం కాదు.

శుక్ల సప్తమి, బహుళ నవమి తిధులలో 'శివదూతీ' నిత్యా దేవత పారాయణ నామాలు

ఈ దేవత ఎరుపు వస్త్రాలు ధరించి నవరత్నాలు పొదిగిన కిరీటంతోను 3 కన్నులు, 8 చేతులు కల్గి భగభగమండే మండుటెండలో వెలిగే సూర్యబింబంలా ప్రకాశించును. అంకుశము, గద, కొమ్ము, గొడ్డలి, కత్తి, కమలము, కవచము, పాయసపాత్ర చేతులలో ఉండును.

శుక్ల సప్తమి, బహుళ నవమి తిథులలో సాయంత్ర సమయంలో ఈ దేవతని ప్రార్థించాలి. అన్యాయ, అక్రమాలు చేసే వారిని దరికి చేరనివ్వదు. గొంతెమ్మ కోర్కెలు కాకుండా న్యాయపరమైన, సమంజసమైన కోర్కెలను తీర్చును.

పూర్వగణిత పంచాంగ సమయాలు ఖచ్చితములు కావు. అందుచేత ఈ దేవతల అనుగ్రహం పొందాలంటే పాటించే తిధి సమయం ఖచ్చితమై ఉండాలి.

ఓం విద్యావిద్యాస్వరూపిణ్యై నమః (402)
ఓం మనోవాచామగోచరాయై నమః (415)
ఓం ద్విజబృందనిషేవితాయై నమః (423)
ఓం పంచకోశాంతరస్థితాయై నమః (428)
ఓం మదఘూర్ణితరక్తాక్ష్యై నమః (432)
ఓం మదపాటలగండభువే నమః (433)
ఓం చందనద్రవదిగ్ధాంగ్యై నమః (434)
ఓం చాంపేయకుసుమప్రియాయై నమః(435)
ఓం కుమారగణనాథాంబాయై నమః (442)
ఓం లోలాక్షీకామరూపిణ్యై నమః (454)
ఓం మలయాచలవాసిన్యై నమః (458)
ఓం వయోవస్థావివర్జితాయై నమః (470)
ఓం విశుద్ధచక్రనిలయాయై నమః (475)
ఓం ఖట్వాంగాదిప్రహరణాయై నమః (478)
ఓం వదనైకసమన్వితాయై నమః (479)
ఓం పశులోకభయంకర్యై నమః (482)

శుక్ల అష్టమి, బహుళ అష్టమి తిధులలో 'త్వరితా' నిత్యా దేవత పారాయణ నామాలు

త్వరిత దేవత 3 నేత్రాలు, 4 చేతులతో పద్మముఖంతో శాంతస్వరూపిణై పద్మాసనంతో ఆసీనురాలై చిరుమంద హాసం చేస్తూ సుగంధాలు వెదజల్లే శరీరంతో ఉండును. తలపై కిరీటరూపంలో 5 నెమలిపింఛములు కల్గి నాల్గు విధాలైన 8 గొప్ప సర్పాలను ముంజేతి గాజులుగా, కర్ణాభర ణములుగా, వడ్డాణముగా, కాలి ఆభరణాలుగా ధరించి ఉండును. శుక్ల బహుళ అష్టమి తిధులలో ప్రార్థించాలి.

విద్య, ఉద్యోగం, ఆరోగ్యం, సంపద, దీర్ఘాయువు కల్గుటే కాక శరీరకాంతిని అందించి విషశస్త్ర భయం నుంచి దూరం చేయును. ఖచ్చితమైన సమయాలతో ఉన్న దృగ్గణిత పంచాంగంలోని తిథి సమయాలనే పాటించండి. పూర్వ గణిత పంచాంగాలలోని తిధులు ఋజువునకు సరిరావు.

ఓం అనాహతాబ్జనిలయాయై నమః (485)
ఓం మహావీరేంద్రవరదాయై నమః (493)
ఓం రాకిన్యంబాస్వరూపిణ్యై నమః (494)
ఓం మణిపూరాబ్జనిలయాయై నమః (495)
ఓం వదనత్రయసంయుతాయై నమః (496)
ఓం వజ్రాదికాయుధోపేతాయై నమః (497)
ఓం డామర్యాదిభిరావృతాయై నమః (498)
ఓం గుడాన్నప్రీతమానసాయై నమః (501)
ఓం సమస్తభక్తసుఖదాయై నమః (502)
ఓం లాకిన్యంబాస్వరూపిణ్యై నమః (503)
ఓం స్వాధిష్ఠానాంబుజగతాయై నమః (504)
ఓం చతుర్వక్త్రమనోహరాయై నమః (505)
ఓం శూలాద్యాయుధసంపన్నాయై నమః (506)
ఓం బందిన్యాదిసమన్వితాయై నమః (511)
ఓం దధ్యన్నాసక్తహృదయాయై నమః (512)
ఓం కాకినీరూపధారిణ్యై నమః (513)

శుక్ల నవమి, బహుళ సప్తమి తిధులలో 'కులసుందరీ' నిత్యా దేవేత పారాయణ నామాలు

కులసుందరి దేవత 6 ముఖాలు కల్గి, ఒక్కో ముఖానికి 3 కనుల చొప్పున 18 నేత్రాలతో, 12 చేతులతో ఎర్రని దుస్తులు ధరించి, ఎరుపు ఆభరణాలతో మాణిక్యాలు పొదిగిన కిరీటమును శిరస్సుపై ఉంచుకొని శరీరానికి ఎర్రని లేపనమును గంధముగా పూసుకొని ప్రసన్న వదనురాలై చిరు మందహాసం చేసస్తూ ఎర్రకమలంపై ఆసీనురాలై ఉండును. పగడపు మాల, పద్మము, బంగారునాణెముల పాత్ర, దబ్బపండు, కమండలము, పుస్తకము, ఎర్ర కమలము, స్వర్ణ కలము, రత్నమాల, శంఖములను కల్గి ఒక చేతితో వర ముద్రతోను మరియు చిన్ముద్ర కల్గి ఉండును. వ్యక్తులకు వారి వారి రంగాలలో విశేష ప్రజ్ఞా పాటవాలను అందించి పలువురి చేత సర్వజ్ఞుడిగా కీర్తింపబడేలా అనుగ్రహించును.

ఓం మూలాధారాంబుజారూఢాయై నమః(514)
ఓం అంకుశాదిప్రహరణాయై నమః (517)
ఓం వరదాదినిషేవితాయై నమః (518)
ఓం ముద్గౌదనాసక్తచిత్తాయై నమః (519)
ఓం సాకిన్యంబాస్వరూపిణ్యై నమః (520)
ఓం ఆజ్ఞాచక్రాబ్జనిలయాయై నమః (521)
ఓం హరిద్రాన్నైకరసికాయై నమః (526)
ఓం హాకినీరూపధారిణ్యై నమః (527)
ఓం సహస్రదళపద్మస్థాయై నమః (528)
ఓం సర్వవర్ణోపశోభితాయై నమః (529)
ఓం సర్వౌదనప్రీతచిత్తాయై నమః (533)
ఓం యాకిన్యంబాస్వరూపిణ్యై నమః (534)
ఓం పుణ్యశ్రవణకీర్తనాయై నమః (544)
ఓం వియదాదిజగత్ప్రసువే నమః (550)
ఓం సర్వవ్యాధిప్రశమన్యై నమః (551)
ఓం సర్వమృత్యునివారిణ్యై నమః (552)

కాలచక్ర పంచాంగకర్త : త్రికాలజ్ఞాన విభూషణ బిరుదాంకిత

కాలచక్రం©

జ్యోతిష రెమిడీస్ కేలండర్

mohan PUBLICATIONS

www.granthanidhi blogspot in.

వందలాది ఫ్రీ ఉచిత ఈ బుక్స్ కై వీక్షించండి..

www.mohanpublications.com



పంచాంగకర్త:

శ్రీ పొన్నలూరి శ్రీనివాసగార్గేయ

దైవజ్ఞ పొన్నలూరి శ్రీనివాసగార్గేయ, చి॥ నందినీగార్గేయ గార్లచే రచించబడినది. హైద్రాబాద్ ఫోన్ : 9348032385, 9348632385

శ్రీ హేమలంబ నామ సంవత్సర ఆషాఢమాస శుక్ల అష్టమి శనివారం నుంచి శ్రావణమాస శుక్ల అష్టమి సోమవారం వరకు

2017 JULY జూలై

ఆషాఢ పూర్ణిమ వరకు రవి, కుజులు మిధున రాశిలో కలిసి సంచారం చేస్తారు. దీని ప్రభావం ద్వాదశరాశులపై ఎలా ఉంటుందో ఆ సమయానికి www.gargeyam.com క్లిక్ చేయండి.

SUN ఆది దుర్ము: సా4.56-5.48 రా.కా: సా4.30-6.00	30 శు.సప్తమి ఉ8.06 చిత్ర ఉ7.23 వ.మ1.31-3.16	2 శు.నవమి రా8.19 చిత్ర రా12.00 వ.ఉ6.34-8.19	○9 ఆషాఢపూర్ణిమ ఉ9.36 పూర్వాషాఢ సా4.48 వ.రా1.35-3.21	16 బ.సప్తమి మ1.37 రేవతి రా12.20 వ.మ12.34-2.00	23● ఆషాఢఅమావాస్యమ3.15 పునర్వసు ఉ9.53 వ.సా5.10-6.37
MON సోమ దుర్ము:మ12.37-1.29 మ3.13-4.05 రా.కా:ఉ7.30-9.00	31 శు.అష్టమి ఉ9.46 స్వాతి ఉ9.40 వ.మ3.53-5.40	3 శు.దశమి రా10.15 స్వాతి రా2.36 వ.ఉ6.13-7.59	10 బ.పాడ్యమి మ11.25 ఉత్తరాషాఢ రా7.09 వ.రా11.30-1.14	17 బ.అష్టమి మ12.05 అశ్వని రా11.19 వ.రా7.29-9.01	24 శ్రావణమాసారంభం శు.పాడ్యమి మ12.22 పుష్యమి ఉ7.44 వ.రా7.37-9.06
TUE మంగళ దుర్ము: ఉ8.18-9.10 రా11.05-11.50 రా.కా: మ3.00-4.30		4 శు.ఏకాదశి రా12.29 విశాఖ తె5.27 వ.ఉ8.52-10.39	11 బ.విదియ మ12.56 శ్రవణం రా9.11 వ.రా1.27-3.10	18 బ.నవమి ఉ10.00 భరణి రా9.45 వ.ఉ8.17-9.47	25 శు.విదియ ఉ9.57 ఆశ్లేష ఉ6.01 మఘ తె4.52 వ.సా5.26-6.58
WED బుధ దుర్ము:మ11.46-12.38 రా.కా: మ12.00-1.30		5 శు.ద్వాదశి రా2.51 అనూరాధ పూర్తిగా వ.ఉ9.57-11.44	12 బ.తదియ మ2.03 ధనిష్ఠ రా10.49 వర్జ్యం లేదు	19 బ.దశమి ఉ7.25 బ.ఏకాదశి తె4.27 కృత్తిక రా7.45 వ.ఉ8.45-10.13	26 శు.తదియ ఉ8.08 పూర్వఫల్గుణి తె4.24 వ.మ12.43-2.17
THU గురు దుర్ము:ఉ10.02-10.54 మ3.13-4.05 రా.కా:మ1.30-3.00		6 శు.త్రయోదశి తె5.14 అనూరాధ ఉ8.25 వ.మ2.42-4.30	13 బ.చవితి మ2.44 శతభిషం రా12.00 వ.ఉ6.23-8.03	20 బ.ద్వాదశి రా1.12 రోహిణి సా5.25 వ.ఉ10.12-11.38 వ.రా10.26-11.52	27 శు.చవితి ఉ7.01 ఉత్తర తె4.40 వ.మ11.41-1.18
FRI శుక్ర దుర్ము:ఉ8.19-9.11 మ12.38-1.30 రా.కా:ఉ10.30-12.00		7 శు.చతుర్దశి పూర్తిగా జ్యేష్ఠ మ11.21 వ.రా8.18-10.05	14 బ.పంచమి మ2.55 పూర్వాభాద్రరా12.41 వ.ఉ6.35-8.14	21 బ.త్రయోదశి రా9.49 మృగశిర మ2.53 వ.రా10.24-11.49	28 శు.పంచమి ఉ6.38 హస్త తె5.41 వ.మ1.25-3.05
SAT శని దుర్ము:ఉ5.42-7.26 రా.కా:ఉ9.00-10.30	1 శు.అష్టమి సా6.51 హస్త రా9.51 శేషవర్జ్యం ఉ6.55వరకు	8 శు.చతుర్దశి ఉ7.31 మూల మ2.11 వ.మ12.23-2.11 వ.రా12.50-2.36	15 బ.షష్ఠి మ2.33 ఉత్తరాభాద్రరా12.48 వ.ఉ10.20-11.56	22 బ.చతుర్దశి సా6.27 ఆర్ద్ర మ12.20 వ.రా11.06-12.33	29 శు.షష్ఠి ఉ7.01 చిత్ర పూర్తిగా వ.మ2.15-3.58

పండుగలు

3. మహాలక్ష్మి వ్రతారంభం
4. శయనే(తొలి)ఏకాదశి
చాతుర్మాస్యవ్రతారంభం
5. వాసుదేవద్వాదశి
8. కోకిలావ్రతం
9. గురుపూర్ణిమ,మహాషాఢి
సికింద్రాబాద్
మహంకాళీ జాతర
11. ఆడిపదినెట్టు
12. సంకష్టహరచతుర్థి
16. రుద్రసావర్ణిక మన్వాది
కర్కాటకసంక్రమణం
దక్షిణాయనప్రారంభం
భానుసప్తమి
19. ఆడికృత్తిక
కామికాఏకాదశి
22. మాసశివరాత్రి
సాయందీపస్తంభారాధన
24. శ్రావణచంద్రోదయం
25. జిల్హాజ్‌నెల ప్రారంభం
26. మధుశ్రవావ్రతం
నాగచతుర్థి (మ.వ్యాప్తి)
దూర్వాగణపతి వ్రతం
27. గరుడపంచమి
28. సామవేదఉపాకర్మ
29. సూర్యషష్ఠి
30. భానుసప్తమి

జూలై శుభసమయములు

శ్రీ హేమలంబ ఆషాఢమాసము

01 శని శు.అష్టమి హస్త ఉ07.27-8.56
01 శని శు.అష్టమి హస్త మ11.02-1.07
01 శని శు.నవమి హస్త సా6.52-9.32
02 ఆది శు.నవమి చిత్ర ఉ10.58-1.03
02 ఆది శు.నవమి చిత్ర సా5.49-8.19
03 సోమ శు.దశమి స్వాతి ఉ8.00-8.48
03 సోమ శు.దశమి స్వాతి ఉ10.54-12.36
03 సోమ శు.దశమి స్వాతి సా5.23-9.24
05 బుధ శు.ద్వాదశి అనూరాధ ఉ6.28-8.40
05 బుధ శు.ద్వాదశి అనూరాధ సా5.15-9.16
06 గురు శు.త్రయోదశి అనూరాధ ఉ6.24-8.25
07 శుక్ర శు.చతుర్దశి మూల మ11.22-12.37
07 శుక్ర శు.చతుర్దశి మూల సా5.07-8.17
08 శని శు.చతుర్దశి మూల ఉ6.16-7.31
08 శని పూర్ణిమ మూల ఉ7.32-10.34
09 ఆది బ.పాడ్యమి ఉత్తరాషాఢ సా5.50-9.00
10 సోమ బ.పాడ్యమి ఉత్తరాషాఢ ఉ6.08-8.20
10 సోమ బ.విదియ ఉత్తరాషాఢ మ11.26-12.31
10 సోమ బ.విదియ ఉత్తరాషాఢ సా4.55-7.09
10 సోమ బ.విదియ శ్రవణం రా7.10-8.56
12 బుధ బ.తదియ ధనిష్ఠ ఉ10.18-11.46
12 బుధ బ.చవితి ధనిష్ఠ సా6.56-8.48
13 గురు బ.చవితి శతభిషం ఉ10.56-12.19
13 గురు బ.పంచమి శతభిషం సా6.52-8.44
15 శని బ.సప్తమి ఉత్తరాభాద్ర సా6.44-8.36
16 ఆది బ.సప్తమి రేవతి ఉ10.02-12.07
16 ఆది బ.అష్టమి రేవతి సా6.40-8.32
17 సోమ బ.నవమి అశ్వని సా6.36-7.28
19 బుధ బ.ఏకాదశి రోహిణి రా7.46-8.20

శ్రీ హేమలంబ శ్రావణమాసము

27 గురు శు.పంచమి ఉత్తర ఉ9.18-10.05
27 గురు శు.పంచమి ఉత్తర ఉ10.58-11.40
27 గురు శు.పంచమి ఉత్తర సా5.56-7.48
28 శుక్ర శు.షష్ఠి హస్త ఉ9.16-12.38
28 శుక్ర శు.షష్ఠి హస్త సా5.52-7.44
29 శని శు.సప్తమి చిత్ర ఉ9.10-మ1.25
29 శని శు.సప్తమి చిత్ర సా5.48-7.40
30 ఆది శు.అష్టమి స్వాతి ఉ9.06-మ1.21
30 ఆది శు.అష్టమి స్వాతి సా5.48-7.36
31 సోమ శు.అష్టమి స్వాతి ఉ9.02-9.39

Engagements

దృగ్గణిత పంచాంగాలు ఖచ్చిత ఋజువునకు సరిపోవుచున్నవి. - మోహన్ పబ్లికేషన్స్

చవితి, అష్టమి, నవమి ముహూర్తాలు దోషములు కావు

పంచాంగాలలో ఉండే చవితి షష్ఠి అష్టమి నవమి ద్వాదశి చతుర్దశి తిథులనగానే సహజంగానే ప్రజలు ఆందోళన చెందుతూ, భయపడుతుంటారు. ఈ తిథులలో శుభ కార్యములు ఆచరించకూడదని పలువురు విశ్వసిస్తుంటారు. ఈ తిథి సమయాలలో సుముహూర్తములను పంచాంగకర్తలు నిర్ణయించి తమ తమ పంచాంగాలలో ముద్రిస్తుంటారు.

ఈ తిథులలో ముహూర్తాలు చేయకూడదని చాలా మంది భావిస్తుంటారు. ఇది పొరపాటు. ముహూర్తం నిర్ణయించిన నాటి గ్రహబలాబలాలను గ్రహించే, ముహూర్తాలను పండితులు నిర్ణయిస్తారు. చవితి ప్రారంభమైన 10గంటల తదుపరి, షష్ఠి ప్రారంభమైన 2 గంటల తదుపరి, అష్టమి ద్వాదశి తిథులు ప్రారంభమైన 5గం॥36నిముషాల తదుపరి, నవమి చతుర్దశి తిథులు ప్రారంభమైన 4గం॥24నిముషాల తదుపరి శుభప్రద సమయమని శాస్త్ర నిర్దేశము. ఒకవేళ పై సమయాలకి ముందున్న సమయంలో ముహూర్తాలున్ననూ దోషం కానేకాదు. ఎందుకంటే గురువు, శుక్రుడు, బుధుడు అనే శుభగ్రహాల స్థితిగతులను బట్టి ముహూర్త దోషాలు ఉండవని శాస్త్రనిర్దేశము. గనుక పాఠకులు గమనించేది.

త్రిజ్యేష్ఠ, జ్యేష్ఠా చతుష్టయం, జ్యేష్ఠా పంచకములు

జ్యేష్ఠులనగా తొలిచూలు పిల్లలని అర్ధము. వధువు కంటే, వరుని కంటే ముందు ఒకరు లేక చాలామంది జన్మించి మరణించినచో ఆ మరణించిన వారిలో ప్రధములే జ్యేష్ఠులగుదురు. జీవించి ఉన్న వారిననుసరించి జ్యేష్ఠా నిర్ణయములు చేయరాదు. జన్మ క్రమం విడిచి స్త్రీ పురుషులలో జ్యేష్ఠా నిర్ణయము శాస్త్ర విరుద్ధము. జీవించి ఉన్ననూ, మరణించిననూ ప్రధమ గర్భమున జన్మించినటువంటి వారే జ్యేష్ఠులని భావము. 1. వధూవరులిరువురూ జ్యేష్ఠులై జ్యేష్ఠమాసములో వివాహం చేయటాన్ని త్రిజ్యేష్ఠ అంటారు. 2. వధూవరులలో ఒకరు జ్యేష్ఠులై, వారిలో ఒకరిది జ్యేష్ఠా నక్షత్రమై, జ్యేష్ఠమాసంలో వివాహం చేయటం త్రిజ్యేష్ఠే.

3. వధూవరులిరువురూ జ్యేష్ఠులు కాకున్ననూ జ్యేష్ఠమాసంలో జన్మించి, జ్యేష్ఠంలో వివాహం జరగటం త్రిజ్యేష్ఠే. 4. వధూవరులిరువురూ జ్యేష్ఠులుగాకున్ననూ వారి జన్మనక్షత్రాలు జ్యేష్ఠలై జ్యేష్ఠమాసంలో వివాహం త్రిజ్యేష్ఠయే. 5. వధూవరులు ఇరువురునూ జ్యేష్ఠులై వారిలో ఒకరిది జ్యేష్ఠానక్షత్రమై జ్యేష్ఠమాస వివాహం జ్యేష్ఠా చతుష్టయమగును. 6. వధూవరులు ఇరువురూ జ్యేష్ఠులై ఇరువురి నక్షత్రములు జ్యేష్ఠలై జ్యేష్ఠమాస వివాహాన్ని జ్యేష్ఠా పంచకమందురు.

తులారాశి

శ్రీ దుర్ముఖి : ఆదాయం:11, వ్యయం:4, రాజ్యపూజ్యం:5, అవమానం:6

శ్రీ హేమలంబ : ఆదాయం:2, వ్యయం:8, రాజ్యపూజ్యం:1, అవమానం:5

జనవరి: ముఖ్యకార్యాలను వాయిదా వేస్తారు. ధనం మంచినీళ్ల ప్రాయంగా ఖర్చగును. సహచరులతో విభేదాలు తగ్గును. 3వవారంలో మనస్థైర్యం సన్నగిల్లును. అవివాహితులు నిర్ణయాలు తీసుకోలేరు. సెటిల్‌మెంట్ వ్యవహారంలో లోపాలు పెరుగును. ప్రతిభకు రాణింపు కలదు. వ్యక్తిగత విమర్శలచే న్యాయపోరాటం వద్దు. జనవరి 8 సాయంత్రం 5.54 నుంచి 10 సాయంత్రం 6.44 వరకు ప్రతికూలం.

ఫిబ్రవరి: సొంతవారిని విభేదించవద్దు. చలాకీతనం, కళాకాంతులు తగ్గును. జాయింట్ నిర్వహణలో లోపాలు కనపడును. సోదర సమన్వయం అవసరమని గ్రహిస్తారు. ఆత్మపరిశోధనకు ప్రాధాన్యత ఇస్తారు. స్పెక్యులేషన్ లాభసాటి కాదు. శుభకార్యాలలో సమస్యలున్ననూ విజయం సిద్ధించును. గర్వభంగములుండును. సంయమనం, సమయస్ఫూర్తి మాసాంతంలో అవసరం. ఫిబ్రవరి 4 అర్ధరాత్రి 12.16 నుంచి 6 అర్ధరాత్రి 2.39 వరకు వ్యతిరేకము.

మార్చి: మానసిక వత్తిడి తగ్గును. స్వీయకల్పనాశక్తి పెరుగును. శుభకార్యాచరణకు రంగం సిద్ధం. వృధా ప్రయాణాలు ఉండవు. స్థానచలన అవకాశములు లేవు. స్పెక్యులేషన్ రాణింపు కలదు. ఆడంబరాలకు ధనవ్యయం. వివాదాంశాలు మటుమాయం. ప్రయత్న పూర్వకంగా కార్యసిద్ధి ఉండదు. వాగ్ధోరణిలో అసత్యాలు దొర్లును. బుద్ధిబలం, మనోబలాన్ని పెంచుకోవాలి. మార్చి 4 ఉదయం 5.40 నుంచి 6 ఉదయం 8.21 వరకు అనుకూల సమయం కాదు.

ఏప్రిల్ : వాగ్ధోరణిలో అనుకూల మార్పులు. బుద్ధిబలం, ఋణభారం పెరుగును. నూతన నిర్ణయాలతో గాలి పీల్చుకుంటారు. స్థిర సంభాషణల వైపు మగ్గుదురు. రహస్య అంశాలను బహిర్గతం చేయవద్దు. స్వయంవృత్తుల వారికి పెట్టుబడి అధికంగా లభించును. మగత నిద్ర వలన నష్టం. గతనెల 31 మధ్యాహ్నం 12.32 నుంచి ఏప్రిల్ 2 మధ్యాహ్నం 2.04 వరకు తిరిగి 27 రాత్రి 9.48 నుంచి 29 రాత్రి 9.45 వరకు సమయములు అనుకూలం కాదని గమనించాలి.

మే : మాతృవర్గీయులచే లబ్ది. కీర్తిప్రతిష్ఠలను రక్షించుకుంటారు. వాతరోగబాధలు 2వ పక్షంలో అధికము. ధనక్షయానికి అడ్డుకట్ట వేస్తారు. అంచనాలు తారుమారు కాకుండా చూస్తారు. ఆగ్రహావేశాలు తగ్గును. బంధువుల ఆదరణ సంపాదిస్తారు. దూరప్రయాణాలు మరియు విధి విధానాలలో మార్పులు కల్గును. ఆర్ధిక సామాజిక విలువలపై శ్రద్ధ పెరుగును. వ్యూహాత్మక అంశాలను ఛేదిస్తారు. మే 25 ఉదయం 8.28 నుంచి 27 ఉదయం 7.36 వరకు ప్రతికూల సమయమని భావించాలి.

జూన్ : వేధింపు జనుల విమర్శలను తట్టుకుందురు. కపట స్వభావుల మాటలకు లొంగవద్దు. రాజీధోరణిని అవలంబించాలి. స్పెక్యులేషన్‌లో తరచూ అపజయాలున్నవి. స్థిరాస్తులలో జాగ్రత్తలవసరం. భ్రాంతితో తరచూ వ్యవహరిస్తారు. 2వవారం నుంచి ఉన్నత వ్యక్తులచే కార్యసిద్ధి. రావలసిన బాకీలు వసూలగును. నూతన తేజస్సును పొందుదురు. జూన్ 21 సాయంత్రం 6.46 నుంచి 23 సాయంత్రం 6.19 వరకు ప్రతికూల సమయము.

జూలై : వివాద అంశాలపై సాహసాలు చేయవద్దు. ధనక్షయం జరుగును. ఆరోపణలు, విమర్శలు అధికం. స్వీయనిర్ణయాలు ఫలించవు. అంచనాలు తారుమారు కాగలవు. మాసం చివరలో ఆర్ధికంగా లబ్ది కల్గును. శరీర అలసత్వానికి గురిచేయవద్దు. విధి విధాన మార్పులచే విజయం చేకూరును. ఎత్తులకు పై ఎత్తులు వేయగలరు. కళత్రంచే లబ్ది అధికము. పుకార్లచే సమస్యలు పెరిగిననూ ధైర్యంగా ఉంటారు. వ్యాపార అంశాలలో పావులు కదుపుతారు. జూలై 18 రాత్రి 3.15 నుంచి 20 రా.తె 4.09 వరకు అనుకూల సమయం కాదు.

ఆగస్టు : న్యాయవ్యవహారాలపై మక్కువ పెంచండి. పరిష్కారం కాని సమస్య తెరపైకి వచ్చును. స్పెక్యులేషన్‌లో స్వల్ప లాభం. కఠినవాక్కులతో స్నేహితుల మనసును గాయపరుచుదురు. ఆశ్రిత పక్షపాతం పెరుగును. స్వయంవృత్తుల వారికి పురోగమనం. వాగ్దానాలు భంగము కాకుండా జాగ్రత్త పడాలి. రాజీప్రయత్నాలు నెరవేరును. ఆగస్టు 15 ఉదయం 9.35 నుంచి 17 మధ్యాహ్నం 11.54 వరకు వ్యతిరేక సమయంగా గ్రహించాలి.

సెప్టెంబరు: స్థిరాదాయం తగ్గును. అనవసర ఖర్చులు పెరుగును. ఐననూ మనోవాంఛలు నెరవేరును. అకాల భోజనాదులుండును. సంతానంచే శుభవార్తలు. మానసికచింతన తగ్గించండి. శతృవులపై కాలుదువ్వవద్దు. ఆశాజనకంతో సమయం గడుపుదురు. లబ్ది పొందుదురు. అవివాహితులకు యోగం తక్కువ. ఉదరలోపాలకై వైద్యం అవసరం. సెప్టెంబరు 11 మధ్యాహ్నం 2.59 నుంచి 13 సాయంత్రం 5.44 వరకు అన్నీ అంశాలలో జాగ్రత్తలవసరం.

అక్టోబరు: సోమరితనం పెరుగును. నిర్వహణలో బాధ్యతలు పెరుగును. నిద్రలేమి, అకాల భోజనాదులు అధికము. సామరస్య ధోరణిని అవలంబించాలి. ఆంతరంగిక అంశాలను బహిర్గతం చేస్తారు. వీటిచే విమర్శలు, శతృబెడదలు అధికం. పట్టుదలకు వెళ్లి ఆర్ధిక నష్టాన్ని చవిచూడవద్దు. నూతన వ్యాపారాలపై ఆసక్తి చూపవద్దు. సోదర సంభాషణలను రహస్యంగా ఉంచండి. అక్టోబరు 8 రాత్రి 9.59 నుంచి 10 రాత్రి 11.17 వరకు సమయం ప్రతికూలమని గ్రహించాలి.

నవంబరు: వృత్తివ్యాపారాదులలో ఇతరుల పర్యవేక్షణ చోటుచేసుకొనును. ఉదర లోపములు కలవు. మానసికవత్తిడులు, చికాకులు పెరుగును. బంధుఐక్యానికి ప్రయత్నించండి. మాసాంతంలో ఆశాజనక పరిస్థితులు. అవివాహితులకు శుభకాలము. ఋణసదుపాయం ఏర్పడును. సామర్ధ్యం లేని వ్యక్తులచే విమర్శలు. సెంటిమెంట్ బలాన్ని పెంచుకుంటారు. నవంబరు 5 ఉదయం 6.27 నుంచి 7 ఉదయం 6.43 వరకు ముఖ్య విషయాలలో జాగ్రత్తలవసరం.

డిశంబరు : అభివృద్ధి అంశాలపై దృష్టి పెడుదురు. మానసిక చింత తగ్గును. వ్యక్తిగత విమర్శలను తట్టుకుంటారు. ముఖ్యప్రయాణాలు రద్దు కాగలవు. ఆర్ధిక అంశాలపై పట్టు సాధిస్తారు. పాత మిత్రత్వం కోరుకుంటారు. పంతాలకు వెళ్లవద్దు. పెద్దల నిర్ణయాలను గౌరవిస్తారు. డిశంబరు 2 సాయంత్రం 5.25 నుంచి 4 సాయంత్రం 4.51 వరకు తిరిగి 29 రా.తె4.22 నుంచి 31 రా.తె 4.23 వరకు సమయములు అనుకూలం కాదు.

శుక్ల దశమి, బహుళ షష్ఠి తిథులలో 'నిత్యా' నిత్యా దేవత పారాయణ నామాలు

నిత్యా దేవత 6 ముఖాలు కల్గి, ఒక్కో ముఖానికి 3 కనుల చొప్పున 18 నేత్రాలతో, 12 చేతులతో ఎర్రని దుస్తులు ధరించి ఎరుపు ఆభరణాలను మాణిక్యాలను ధరించి ఉండును. ఈ దేవత చేతులలో పాశము, అంకుశము, తెల్ల కలువ, చెరకు విల్లు, కవచము, త్రిశూలము, పుస్తకము, పుష్పబాణాలు, కత్తి, అభయ వర ముద్రలతో ప్రమిద వంటి పాత్రను పట్టుకుని ఉండును.

ఈ దేవతను ఆరాధించినందున శారీరక శక్తిని పెంపొం దించి, వాక్శుద్ధితో పాటు మృదు సంభాషణా నైపుణ్యమును అలవరింపచేయును. ప్రతినెలలో వచ్చే శుక్ల దశమి, బహుళ షష్ఠి తిథులు ఉన్న సాయంత్ర సమయాలలో ధ్యానించేది. పూర్వగణిత పంచాంగంలోని తిథి సమయాలు కాకుండా, ఖచ్చిత తిథులున్న దృగ్గణిత పంచాంగాలను వినియోగించండి.

ఓం కలికల్మషనాశిన్యై నమః	**(555)**
ఓం కమలాక్షనిషేవితాయై నమః	**(558)**
ఓం తాంబూలపూరితముఖ్యై నమః	**(559)**
ఓం డాడిమీకుసుమప్రభాయై నమః	**(560)**
ఓం మైత్ర్యాదివాసనాలభ్యాయై నమః	**(570)**
ఓం మహాప్రళయసాక్షిణ్యై నమః	**(571)**
ఓం ప్రజ్ఞానఘనరూపిణ్యై నమః	**(574)**
ఓం మాతృకావర్ణరూపిణ్యై నమః	**(577)**
ఓం మహాకైలాసనిలయాయై నమః	**(578)**
ఓం మృణాలమృదుదోర్లతాయై నమః	**(579)**
ఓం మహాసామ్రాజ్యశాలిన్యై నమః	**(582)**
ఓం శ్రీషోడశాక్షరీవిద్యాయై నమః	**(587)**
ఓం త్రికోణాంతరదీపికాయై నమః	**(597)**
ఓం దక్షయజ్ఞవినాశిన్యై నమః	**(600)**
ఓం దరాందోళితదీర్ఘాక్ష్యై నమః	**(601)**
ఓం దరహాసోజ్జ్వలన్ముఖ్యై నమః	**(602)**

శుక్ల ఏకాదశి, బహుళ పంచమి తిథులలో 'నీలపతాకా' నిత్యా దేవత పారాయణ నామాలు

నీలపతాక దేవత ఇంద్రనీల వర్ణముతో ఉండి, ఒక్కో శిరస్సుకు మూడు నేత్రములు చొప్పున 5 శిరస్సులు కల్గి ఎరుపు వర్ణ దుస్తులను అందమైన వజ్రాభరణములను ధరించి చిరుమందహాసంతో 10 చేతులను కల్గి ఉండును. పాశము, పతాకము, కవచము, ధనస్సు, వరముద్ర, అంకుశము, కత్తి, బాణాలు, అభయముద్ర శక్తి ఆయుధములు ఉండును.

వర్తక,వాణిజ్యములయందు విజయప్రాప్తి సిద్ధించే విధంగా, చక్కని ఆలోచనలను అందించటమే కాక ఒక్కోసారి జీవనపోరాటంలో నెగ్గుటకు సమయస్ఫూర్తితో ఆలోచనలు అందించును. ప్రతినెలలో వచ్చే శుక్ల ఏకాదశి, బహుళ పంచమి తిథుల సాయంత్ర సమయంలో ప్రార్ధించేది. పూర్వ గణిత పంచాంగ తిథి సమయాలను స్వీకరించవద్దు. ఖచ్చిత తిథులు ఉన్నప్పుడు మాత్రమే అనుగ్రహం లభించును.

ఓం దహరాకాశరూపిణ్యై నమః	**(609)**
ఓం కావ్యాలాపవినోదిన్యై నమః	**(613)**
ఓం కైవల్యపదదాయిన్యై నమః	**(625)**
ఓం సింధూరతిలకాంచితాయై నమః	**(632)**
ఓం సర్వవేదాంతసంవేద్యాయై నమః	**(645)**
ఓం సత్యానందస్వరూపిణ్యై నమః	**(646)**
ఓం లోపాముద్రార్చితాయై నమః	**(647)**
ఓం సదసద్రూపధారిణ్యై నమః	**(661)**
ఓం లోకయాత్రావిధాయిన్యై నమః	**(664)**
ఓం బ్రహ్మాత్మైక్యస్వరూపిణ్యై నమః	**(672)**
ఓం భావాభావవివర్జితాయై నమః	**(680)**
ఓం శోభనాసులభాగత్యై నమః	**(683)**
ఓం చతురంగబలేశ్వర్యై నమః	**(691)**
ఓం సర్వలోకవశంకర్యై నమః	**(697)**
ఓం సచ్చిదానందరూపిణ్యై నమః	**(700)**
ఓం దేశకాలాపరిచ్ఛిన్నాయై నమః	**(701)**

శుక్ల ద్వాదశి, బహుళ చవితి తిథులలో 'విజయా' నిత్యా దేవత పారాయణ నామాలు

అరుణవర్ణముతో ఉండి ఒక్కో శిరస్సునకు 3 నేత్రాలు చొప్పున చిరునవ్వు చిందించే 5 శిరస్సులతో 10 భుజములు కల్గి ఉండును. ఆకుపచ్చ, పసుపు మిళితమైన రంగు దుస్తులు ధరించును. కిరీటముపై చంద్రవంక ఉండును. శంఖము, పాశము, కవచము, ధనస్సు, లిల్లీ, చక్రము, అంకుశము, బాణాలు, దబ్బపండు, కత్తి చేతులలో కల్గి ఉండును. వ్యక్తులు ఆచరించే వ్యవహార సరళియందు విజయో త్సాహములు అందిస్తూ సక్రమ మార్గంలో జీవింపచేయును.

ప్రతినెలలో వచ్చే శుక్ల ద్వాదశి, బహుళ చవితి తిథుల సాయంత్ర సమయంలో ప్రార్ధించేది. పూర్వగణిత పంచాంగ తిథి సమయాలను స్వీకరించవద్దు. ఖచ్చిత తిథులు ఉన్నప్పుడు మాత్రమే అనుగ్రహం లభించును. కనుక దృగ్గణిత పంచాంగాలనే వినియోగించండి. పూర్వగణితం వద్దు.

ఓం సర్వోపాధివినిర్ముక్తాయై నమః	**(708)**
ఓం సదాశివపతివ్రతాయై నమః	**(709)**
ఓం గురుమండలరూపిణ్యై నమః	**(713)**
ఓం దక్షిణామూర్తిరూపిణ్యై నమః	**(725)**
ఓం సనకాదిసమారాధ్యాయై నమః	**(726)**
ఓం శివజ్ఞానప్రదాయిన్యై నమః	**(727)**
ఓం నామపారాయణప్రీతాయై నమః	**(732)**
ఓం మిథ్యాజగదధిష్ఠానాయై నమః	**(735)**
ఓం భవదావసుధావృష్ట్యై నమః	**(742)**
ఓం పాపారణ్యదవానలాయై నమః	**(743)**
ఓం దౌర్భాగ్యతూలవాతూలాయై నమః	**(744)**
ఓం జరాధ్వాంతరవిప్రభాయై నమః	**(745)**
ఓం రోగపర్వతదంభోల్యై నమః	**(748)**
ఓం మృత్యుదారుకుఠారికాయై నమః	**(749)**
ఓం జపాపుష్పనిభాకృత్యై నమః	**(766)**
ఓం పాటలీకుసుమప్రియాయై నమః	**(773)**

జూలై

కాలచక్ర పంచాంగకర్త : త్రికాలజ్ఞాన విభూషణ బిరుదాంకిత

MOHAN PUBLICATIONS

www.granthanidhi blogspot in.

వందలాది ఫ్రీ ఉచిత ఈ బుక్స్‌కై వీక్షించండి..

www.mohanpublications.com

కాలచక్రం©

జ్యోతిష రెమిడీస్ కేలండర్



పంచాంగకర్త:

శ్రీ పొన్నలూరి శ్రీనివాసగార్గేయ

దైవజ్ఞ పొన్నలూరి శ్రీనివాసగార్గేయ, చి॥ నందినీగార్గేయ గార్లచే రచించబడినది. హైదరాబాద్ ఫోన్ : 9348032385, 9348632385

శ్రీ హేమలంబ నామ సంవత్సర శ్రావణమాస శుక్ల నవమి మంగళవారం నుంచి భాద్రపదమాస శుక్ల దశమి గురువారం వరకు

2017 AUGUST ఆగస్టు

ఆగస్టు 7 శ్రావణపూర్ణిమకు పాక్షిక చంద్రగ్రహణ ఉన్నందున నూతనులు ఉపాకర్మలాచరించరాదు. ఆగస్టు 21 శ్రావణ అమావాస్యకు సంపూర్ణ సూర్యగ్రహణమున్నది. భారత్‌లో కనపడదు.

SUN ఆది దుర్ము: సా4.52-5.42 రా.కా: సా4.30-6.00		**6** శు. చతుర్దశిరా10.28 ఉత్తరాషాఢ రా1.47 వ.ఉ8.19-10.04	**13** బ.షష్ఠి రా9.31 అశ్వని తె5.04 వ.రా1.12-2.45	**20** బ.చతుర్దశి రా2.09 పుష్యమి సా5.23 వ.తె5.22లగాయితు	**27** శు.షష్ఠి రా10.41 స్వాతి సా5.45 వ.రా11.55-1.40
MON సోమ దుర్ము:మ12.38-1.29 మ3.10-4.01 రా.కా:ఉ7.30-9.00		**7** ○ శ్రావణపూర్ణిమరా11.40 శ్రవణం రా3.33 వ.ఉ6.04-7.47	**14** బ.సప్తమి రా7.45 భరణి రా3.57 వ.మ2.13-3.45	**•21** శ్రావణఅమావాస్యరా11.59 ఆశ్లేష మ3.51 శేషవర్జ్యం ఉ6.52వరకు వ.రా3.17-4.49	**28** శు.సప్తమి:రా12.36 విశాఖ:రా8.10 వ.రా12.38-2.25
TUE మంగళ దుర్ము: ఉ8.24-9.15 రా11.06-11.51 రా.కా: మ3.00-4.30	**1** శు.నవమి మ11.53 విశాఖ మ12.21 వ.సా4.51-6.38	**8** బ.పాడ్యమి రా12.25 ధనిష్ఠ తె4.53 వ.ఉ7.46-9.28	**15** బ.అష్టమి సా5.39 కృత్తిక రా2.31 వ.మ3.14-4.44	**22** భాద్రపదమాసారంభం శు.పాడ్యమిరా10.15 మఘ మ2.43 వ.రా10.30-12.04	**29** శు.అష్టమి రా2.52 అనూరాధ రా10.57 వ.తె5.14లగాయితు
WED బుధ దుర్ము:మ11.48-12.39 రా.కా: మ12.00-1.30	**2** శు.దశమి మ2.13 అనూరాధ మ3.16 వ.రా9.34-11.22	**9** బ.విదియ రా12.42 శతభిషం తె5.46 వ.మ12.21-2.00	**16** బ.నవమి మ3.17 రోహిణి రా12.50 వ.సా5.24-6.53	**23** శు.విదియ రా9.02 పూర్వఫల్గుణిమ2.04 వ.రా9.15-10.51	**30** శు.నవమి తె5.17 జ్యేష్ఠ రా1.54 శేషవ.ఉ7.02వరకు
THU గురు దుర్ము:ఉ10.06-10.57 మ3.11-4.02 రా.కా:మ1.30-3.00	**3** శు.ఏకాదశి సా4.36 జ్యేష్ఠ సా6.13 వ.రా3.10-4.57	**10** బ.తదియ రా12.33 పూర్వాభాద్ర పూర్తిగా వ.మ12.17-1.55	**17** బ.దశమి మ12.43 మృగశిర రా10.59 వ.ఉ6.01-7.29	**24** శు.తదియ రా8.27 ఉత్తర మ2.01 వ.రా10.37-12.15	**31** శు.దశమి పూర్తిగా మూల తె4.47 వ.ఉ10.52-12.39 వ.రా3.00-4.47
FRI శుక్ర దుర్ము:ఉ8.24-9.15 మ12.38-1.29 రా.కా:ఉ10.30-12.00	**4** శు.ద్వాదశి సా6.52 మూల రా9.02 వ.రా7.15-9.02	**11** బ.చవితి రా11.57 పూర్వాభాద్ర ఉ6.13 వ.మ3.49-5.25	**18** బ.ఏకాదశి ఉ10.01 ఆర్ద్ర రా9.04 వ.ఉ6.43-8.11	**25** శు.చవితి రా8.31 హస్త మ2.36 వ.రా11.01-12.42	
SAT శని దుర్ము:ఉ5.52-7.34 రా.కా:ఉ9.00-10.30	**5** శు.త్రయోదశిరా8.51 పూర్వాషాఢరా11.35 వ.ఉ7.40-9.26	**12** బ.పంచమి రా10.56 ఉత్తరాభాద్ర ఉ6.14 రేవతి తె5.50 వ.సా6.02-7.37	**19** బ.12శి ఉ7.17 బ.13శి తె4.38 పునర్వసురా7.09 వ.ఉ8.06-9.35 వ.రా2.33-4.02	**26** శు.పంచమి రా9.17 చిత్ర మ3.52 వ.రా9.54-11.38	

పండుగలు

1. కౌమారీదేవీపూజ
2. దధివ్రతారంభం
3. పుత్రదాఏకాదశి
4. వరలక్ష్మీవ్రతం దామోదరద్వాదశి
5. శనిత్రయోదశి
6. కృష్ణయజుర్వేదఉపాకర్మ
7. రక్షాబంధనం, హయగ్రీవజయంతి పాక్షిక చంద్రగ్రహణం
11. సంకష్టహరచతుర్థి
14. శ్రీకృష్ణజన్మాష్టమి
15. భారత స్వాతంత్ర్యదినం
17. సింహసంక్రాంతి
18. అజఏకాదశి
19. శనిత్రయోదశి
20. మాసశివరాత్రి
21. పోలాల అమావాస్య సోమవతీ అమావాస్య సూర్యగ్రహణంభారత్‌లో లేదు
23. భాద్రపదచంద్రోదయం
24. హరితాళికావ్రతం, బలరామజయంతి షోడశోమావ్రతం జిల్లేజ్‌నెల ప్రారంభం
25. వినాయకచతుర్థి
26. ఋషిపంచమి
31. క్షీరవ్రతారంభం, గజలక్ష్మీవ్రతం

ఆగస్టు శుభసమయములు

శ్రీ హేమలంబ శ్రావణమాసము

02	బుధ	శు.దశమి	అనూరాధ	ఉ8.54-11.47
03	గురు	శు.ద్వాదశి	మూల	సా6.14-7.20
04	శుక్ర	శు.ద్వాదశి	మూల	ఉ9.16-మ1.01
04	శుక్ర	శు.ద్వాదశి	మూల	సా5.24-6.52
06	ఆది	శు.చతుర్దశి	ఉత్తరాషాఢ	ఉ10.05-12.53
06	ఆది	శు.చతుర్దశి	ఉత్తరాషాఢ	సా5.45-7.08
07	సోమ	పూర్ణిమ	శ్రవణం	ఉ8.34-మ12.37
07	సోమ	పూర్ణిమ	శ్రవణం	సా5.12-7.04
09	బుధ	బ.విదియ	శతభిషం	ఉ8.26-11.45
09	బుధ	బ.విదియ	శతభిషం	సా5.04-6.56
11	శుక్ర	బ.చవితి	ఉత్తరాభాద్ర	ఉ9.20-మ12.33
11	శుక్ర	బ.చవితి	ఉత్తరాభాద్ర	సా5.26-6.48
12	శని	బ.పంచమి	రేవతి	ఉ8.14-12.29
12	శని	బ.పంచమి	రేవతి	సా4.52-6.01
13	ఆది	బ.షష్ఠి	అశ్వని	ఉ10.15-12.25
13	ఆది	బ.షష్ఠి	అశ్వని	సా5.40-6.36
16	బుధ	బ.నవమి	రోహిణి	ఉ7.58-10.03
16	బుధ	బ.దశమి	రోహిణి	సా4.36-5.23
16	బుధ	బ.దశమి	రోహిణి	రా8.07-11.27
17	గురు	బ.దశమి	మృగశిర	ఉ7.54-9.59
17	గురు	బ.ఏకాదశి	మృగశిర	రా8.03-9.37

శ్రీ హేమలంబ భాద్రపదమాసము

23	బుధ	శు.విదియ	ఉత్తర	సా6.00-9.02
24	గురు	శు.తదియ	ఉత్తర	ఉ7.26-10.01
24	గురు	శు.తదియ	ఉత్తర	ఉ10.56-11.41
24	గురు	శు.తదియ	హస్త	రా7.35-8.27
25	శుక్ర	శు.చవితి	హస్త	ఉ7.22-8.24
25	శుక్ర	శు.చవితి	హస్త	ఉ9.16-11.37
25	శుక్ర	శు.పంచమి	చిత్ర	రా8.32-10.51
26	శని	శు.పంచమి	చిత్ర	రా7.37-11.33
26	శని	శు.పంఛమి	స్వాతి	ఉ5.48-7.27
27	ఆది	శు.షష్ఠి	స్వాతి	ఉ7.14-11.29
28	సోమ	శు.సప్తమి	అనూరాధ	రా8.11-8.53
31	గురు	శు.దశమి	మూల	ఉ6.58-10.03
31	గురు	శు.దశమి	మూల	సా5.28-10.27

Engagements

దృగ్గణిత పంచాంగాలు ఖచ్చిత ఋజువునకు సరిపోవుచున్నవి. - మోహన్ పబ్లికేషన్స్

శ్రావణమాసంలో ఖగోళంలో జంట గ్రహణాలు

స్వస్తిశ్రీ హేమలంబ నామ సంవత్సర శ్రావణపూర్ణిమ సరియగు తేది 2017 ఆగస్టు 7 సోమవారం శ్రవణానక్షత్ర నాల్గవపాదం మకరరాశిలో సూర్యునికి పాక్షిక గ్రహణం సంభవిస్తు న్నది. ఈ పాక్షిక గ్రహణం మీన, మేష లగ్నాలలో భారతదేశంలో కనపడును.

ఆగస్టు 7 సోమవారం నాడు రాత్రి సమయంలో చంద్రుడు పడమర దిక్కు నుంచి తూర్పు దిక్కుగా సంచారం జరిగే సమయంలో, చంద్రునికి దక్షిణపు భాగంలో రాత్రి 10గం॥53ని॥లకు గ్రహణ స్పర్శ కేతుగ్రస్తంగా జరుగును. అర్ధరాత్రికి పూర్వము 11గం॥50ని॥ల వరకు మాత్రమే గ్రహణము పాక్షికముగా కొనసాగును. తదుపరి నుంచి గ్రహణ విడుపు మొదలై 12గం॥48ని॥లకు గ్రహణము పూర్తగును.

ఈ పాక్షిక గ్రహణము కేవలం 115నిముషాలు మాత్రమే కొనసాగును. ఇది భారతదేశం అంతా కనపడును. ఈ గ్రహణము భారతదేశంతో పాటు యూరప్, ఆఫ్రికా, ఆస్ట్రేలియా ఖండములలో కూడా పాక్షికంగానే గోచరించును. **శ్రావణపూర్ణిమ రోజున నూతన వటులు ఉపాకర్మలు ఆచరించరాదు.** ఇతరులు ఉపాకర్మలను ఆచరించవచ్చును.

శ్రీ హేమలంబ నామ సంవత్సర శ్రావణ అమావాస్య సరియగు తేది 21 ఆగస్టు 2017 సోమవారం నాడు ఖగోళంలో సంపూర్ణ సూర్యగ్రహణం సంభవించును. ఈ గ్రహణం భారత దేశంలో కనపడదు. కేవలం ఉత్తర అమెరికాలో మాత్రమే సంపూర్ణ గ్రహణముండును.

శ్రావణమాసంలో శుక్ల పాడ్యమి, పూర్ణిమ, అమావాస్యలు సోమవారాలే రావటము, అందులో పూర్ణిమకు పాక్షిక గ్రహణము సంభవించటము, అమావాస్యకు సంపూర్ణ సూర్య గ్రహణము సంభవించనున్నవి. ఈ సంపూర్ణ గ్రహణం జరిగే రోజు నుంచే శుక్రుడు కర్కాటక రాశిలోనికి ప్రవేశించి రాహువు చెంతకు రానున్నాడు. ఈ రాహువుతో శుక్రుడు సెప్టెంబరు 15 వరకు కలిసే నడుస్తాడు. శ్రావణమాసంలో రాహువు నీచ కుజునితో కూడా వారం రోజుల పాటు సంచారముండును. అయితే పరస్పర బద్ధ శత్రువులైన శని,కుజులు ఒకరినొకరు వీక్షించుకొనటం శ్రావణమాసం నుంచే ప్రారంభమగును.

కనుక ఈ జంటగ్రహణాల కొరకుగా ద్వాదశరాశుల వారు ఆచరించవలసిన పూర్తి విధి విధానాలను www.gargeyam.com లో అందజేయబడును. కనుక ఆస్తికులైన పాఠక మహాశయులు ఈ వెబ్‌సైట్ ద్వారా వివరాలను తెలుసుకొనగలరని ఆశిస్తాను.



వృశ్చికరాశి



శ్రీ దుర్ముఖి : ఆదాయం:2, వ్యయం:8, రాజ్యపూజ్యం:1, అవమానం:2

శ్రీ హేమలంబ : ఆదాయం:8, వ్యయం:14, రాజ్యపూజ్యం:4, అవమానం:5

జనవరి: ఇష్టార్ధసిద్ధి కల్గును. తోబుట్టువులతో మాటపట్టింపులుండవు. అధర్మకార్యాలను ఆపుదురు. ఋణదాతల వత్తిడిని తట్టుకుంటారు. ఊహించని సౌకర్యాలు ఏర్పడును. స్వీయ కల్పనాశక్తి పెరుగును. జీర్ణాశయంలో సమస్య రాగల సూచన. హామీసంతకాలచే ఇతరుల బెడద. ఆధిపత్య పోరుకై ఉపక్రమిస్తారు. దైవ కార్యాలపై శ్రద్ధ పెరుగును. జనవరి 10 సాయంత్రం 6.44 నుంచి 12 రాత్రి 7.49 వరకు వ్యతిరేక రోజులుని గమనించాలి.

ఫిబ్రవరి: అవివాహితులకు ఊహించని వార్తలు. భూ, గృహ మార్పులధికము. గృహ వాతావరణం ఆశాజనకం. ఆర్థిక అంచనాలు తారుమారు కావు. ఆత్మవిశ్వాసం పెరుగును. వ్యూహాత్మక నిర్ణయాలు చేయగలరు. స్థానచలన సూచన కలదు. న్యాయలావాదేవీలు అనుకూలంగా ఉండవు. ఆరోగ్యానికి వైద్యసేవలవసరం. మాసాంతంలో జాయింటు వ్యాపారాలకు ఆదాయంలో గండి. ఫిబ్రవరి 6 అర్ధరాత్రి 2.39 నుంచి 9 ఉ5.09 వరకు అనుకూలం కాదు.

మార్చి : భేషజాలకు వెళ్లరు. శతృవర్గ వైషమ్యాల సమాచారాన్ని సేకరిస్తారు. అవినీతి కార్యాలను వ్యతిరేకిస్తారు. తోబుట్టువుల విమర్శలకు ధీటుగా సమాధానం చెప్తారు. చలాకీతనం, ఉత్సాహంతో సంతాన విజయప్రాప్తి. చర్మసంబంధ రుగ్మత రాగల సూచన కలదు. విమర్శలకు దూరంగా ఉండండి. కపటస్వభావులను గమనించలేరు. బుద్ధిబలంతో నిర్ణయాలు తీసుకుంటారు. రానీబాకీలు వసూలగును. మార్చి 6 ఉదయం 8.21 నుంచి 8 మధ్యాహ్నం 11.58 వరకు ప్రతికూల సమయము.

ఏప్రిల్ : కార్యసిద్ధికై ఖర్చు పెడతారు. బుద్ధిబలంతో నిర్ణయాలు తీసుకుంటారు. కార్యదీక్షాబాధ్యత పెరుగును. బంధు సమాగమంచే సమస్యలు. సమయస్ఫూర్తి ప్రదర్శిస్తారు. వాక్కును అదుపులో ఉంచుకోలేరు. వైరాగ్య తగ్గును. అంతర్లీన భావనలు వ్యక్తిత్వాన్ని దెబ్బతీస్తాయి. వ్యక్తిగత కక్షలను పెంచుకోవద్దు. విశేష పరిచయాలు పెరుగును.ఏప్రిల్ 2 మధ్యాహ్నం 2.04 నుంచి 4 సాయంత్రం 5.24 వరకు తిరిగి 29 రాత్రి 9.45 నుంచి మే 1 రాత్రి 11.36 వరకు ప్రతికూల సమయములని గ్రహించాలి.

మే : సోదరమైత్రి పెరుగును. నిద్రలేమిని తగ్గించండి. ప్రయాణాలలో అసౌకర్యాలు. తరచూ ఆర్థికమాంద్యం. కార్యసిద్ధికి ఆటంకాలు. గుప్తసమచార సేకరణలో ఆలస్యం. అనవసర విషయాలలో ఇతరుల జోక్యం. రెండవపక్షంలో సమస్యల వలయాన్ని చేధిస్తారు. సహచరులతో అభిప్రాయబేధాలు. అంతర్గత వ్యవహారాలు గుట్టురట్టు. స్వయం వృత్తుల వారికి విజయప్రాప్తి. మే 27 ఉదయం 7.36 నుంచి 29 ఉదయం 7.56 వరకు సమయం వ్యతిరేకము.

జూన్ : శరీరం తరచూ అలసత్వంగా ఉండును. నిత్యం ఆశాభావంతోనే ఉంటారు. స్త్రీమూలకంగా లాభిస్తారు. ముఖ్య వ్యవహారాలు తల్లక్రిందులు కావు. అనవసర హామీలు ఇచ్చినందున వత్తిడి పెరుగును. కృషికి తగిన ఫలితం తక్కువ. వ్యూహాత్మక ఆలోచనలు చేయాలి. హాస్యవచనాలతో అసత్యాలతో కాలం గడపలేరు. ప్రతిబంధక సమస్యలను తప్పించాలి. సామరస్యధోరణితో ముందుకు కదలాలి.జూన్ 23 సాయంత్రం 6.19 నుంచి 25 సాయంత్రం 6.04 వరకు అన్నీ అంశాలలో జాగ్రత్తలవసరం.

జూలై : ప్రతిబంధక సంభాషణలచే స్వల్ప నష్టం. మనోక్లేశములుంటాయి. సంజాయిషీలు అధికం. సాహసప్రయత్నాలతో శుభకార్యాచరణ. ఉద్యోగస్తులకు ఊరట. మాసాంతంలో మనోవాంఛలు నేరవేరును. ఆర్థికహామీలు వద్దు. కీర్తి ప్రతిష్ఠలపై విమర్శల వెల్లువ. స్థానచలన సూచన లేదు. పట్టుదలకు పోయి భంగపడుదురు. బంధుప్రీతి అధికము. స్పెక్యులేషన్ రాణింపు. జూలై 20 రా.తె 4.09 నుంచి 22 రా.తె 4.29 వరకు ప్రతికూల సమయం.

ఆగస్టు : స్వీయకల్పనాశక్తి పెరుగును. జీర్ణాశయంలో సమస్య రాగల సూచన. జూద నష్టములు. హామీ సంతకాలచే ఇతరుల బెడద. అందుకు గాను సంజాయిషీలు. ఆధిపత్య పోరుకై ఉపక్రమిస్తారు. దైవకార్యాలపై శ్రద్ధ పెరుగును. న్యాయలావాదేవీలు అనుకూలంగా ఉండవు. ఆరోగ్యానికి వైద్యసేవలవసరం. ఆగస్టు 17 మధ్యాహ్నం 11.54 నుంచి 19 మధ్యాహ్నం 1.37 వరకు అనుకూల సమయం కాదని గ్రహించాలి.

సెప్టెంబరు : శుభకార్యాలకు చర్చలుండను. రాజీధోరణితో వెళ్లాలి. ఋణాన్వేషణకు సమయం కేటాయించాలి. వాహనసౌఖ్యం. మృదువాక్యాలతో ఎదుటివారిని ఆకట్టుకుంటారు. మాసాంతంలో మానసిక ప్రశాంతత. మిత్ర సహాయం అందును. గర్వభంగములుండును. 2వవారంలో దీర్ఘకాల సమస్య పరిష్కారం. ఋణదాతల వత్తిడిపై విమర్శలు వద్దు. స్వవృత్తుల వారికి ఆశాజనకం. సెప్టెంబరు 13 సా 5.44 నుంచి 15 రాత్రి 8.36 వరకు వ్యతిరేక సమయం.

అక్టోబరు : ధర్మావేశం అనుకూలం కాదు. రాజీప్రక్రియలు లాభిస్తాయి. సాహస ప్రయత్నాలు ఫలించును. రాబడి విషయంలో ఖచ్చితాన్ని పాటించలేరు. మాసం మధ్యలో శృంగభంగ ములు. ఆత్మపరిశోధనకు ప్రాధాన్యత ఇస్తారు. పుకార్లను నమ్మి స్వల్ప నష్టం. స్వయం వృత్తుల వారికి లబ్ది. ఋణలావాదేవీలు తగ్గుముఖం. భయాందోళనలు విడనాడండి. స్థానచలన అవకాశములు లేవు. అక్టోబరు 10 రాత్రి 11.17 నుంచి 12 రాత్రి 2.04 వరకు ప్రతికూల సమయంగా గ్రహించాలి.

నవంబరు : రానీబాకీలు వసూలగును. అవివాహితులకు వివాహయోగం. మనో వాంఛలు ఆలస్యంగా సిద్ధించును. సంతాన సమస్యలు తొలగును. మాసాంతంలో కఠిన నిర్ణయాలు తీసుకుంటారు. వర్గ వైషమ్యాలను ప్రోత్సహిస్తారు. శుభకార్య సంకేతాలకై వేచి ఉంటారు. సంకల్పబలంచే లోపాలు తగ్గును. స్పెక్యులేషన్‌లో స్వల్ప లబ్ది. రహస్య మంతనాలచే నష్టం. ఆలోచనా పటిమ పెరుగును. నవంబరు 7 ఉదయం 6.43 నుంచి 9 ఉదయం 8.04 వరకు సమయం వ్యతిరేకమని భావించాలి.

